24 FEB 1956
HYDERABAD

Vol. IX
No. 3

20th November 195
(Wednesday)

Andhra Pradesh Legislative Assembly Debates

Official Report

PART II-Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Request for discussion on the disciplinary proceedings against the Elementary School Teachers deferred	147-148
Leave of Absence for:	149-149
Sri. R. Narayana Reddi, M. L. A.-Granted.	
Sri. S. Rajeswara Rao M. L. A.-Granted.	
The Accident at Padapenki in Bobbili Taluk	149-150
The Andhra Pradesh Land Revenue (Surcharge) Bill 1955-*Passed.*	150-205
The Andhra Pradesh Commercial Crops (Assessment) Bill 1955-*Consideration not Concluded.*	206-234
The Andhra Pradesh Dowry Prohibition Bill 1955 (Mr. A. Bill No. 11of 1955)-*Passed.*	235-264

[illegible] the commencement of the speech before confirmation from the [illegible] not received in time.

[illegible]

The
Andhra Pradesh Legislative Assembly Debates

[*Part II-Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Twenty First Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Wednesday, the 20th November, 1957

The House met at Half Past Eight of the Clock

[*Mr Speaker in the Chair*]

QUESTIONS AND ANSWERS

[*See Part I*]

REQUEST FOR DISCUSSION ON THE DISCIPLINARY PROCEEDINGS AGAINST THE ELEMENTARY SCHOOL TEACHER.

మిస్టర్ స్పీకర్ - 70 నెంబరు మాత్రమేంద శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు ఒక నోటీసు యిచ్చారు అది యీవిధముగాఉన్నది

"The serious situation caused by the recent action by the Education Department in resorting to disciplinary Proceedings against the elementary school teachers under G O No 2130 Education dated 12th September 1956 imposing restrictions on the elementary school teachers under the district boards, making it obligatory on the part of the teachers to obtain previous permission to become members of the teachers union, thus not only violating the Fundamental rights guaranteed

under the Constitution, but even causing to show disrespect and disregard towards the Judgement pron ounced in the High Court on 19thOctober 1951 wherein Their Lordships had observed "It is well established that the exercise of any of the Fundamental rights like the right of free speech, freedom of religion or the right of freedom of association cannot be made subject to the discretionary control of the administrative or the executive authority which can grant or withhold permission "

ఇది ఎన్నాళ్ళనుంచో ఉన్న ప్రశ్న హైకోర్టును ధిక్కరించినట్లయితే అది contempt of court అవవచ్చును ఆ విషయాన్ని మనమిప్పుడు నిర్ణ యించడములేదు ఏది ఎట్లావున్నా మనముFag endకు వచ్చాము ఎడ్యుకేషన్ మినిష్టరుగారు ఇప్పుడు సభలో లేరు అందువల్ల దీనిని డిజ్ఎలవ్ చేయను, ఎలవ్ చేయను Next session లో దీనిని గురించి ఆలోచిద్దాము

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ) – అధ్యక్ష, తమ నిర్ణయము చాలా సమంజసంగా ఉన్నది. అయితే నేను హైకోర్టు జడ్జిమెంటును పురస్కరించు కొని దీనిలో గల కానిస్టిట్యూషన్ పైట్సును రెయిజ్ చేయటంలేదు రోజూ అన్యాయంగా ఉపాధ్యాయులపై డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటున్నారు అది వివిధముగా ఫండమెంటల్ రైట్సును హైకోర్టు జడ్జిమెంటును ధిక్కరిస్తు న్నాయో చూచాను అందువల్ల ఇది అర్జంటు మేటర్ ఆఫ్ పబ్లిక్ ఇంపార్టెన్సు నేను యీ తీర్మానము యిచ్చి 10 రోజులయినది మినిష్టరు గారు ఉన్నారు రికార్డు అంతా నేను సప్లయిచేశాను వారికి, ఎక్కడనుంచి తెచ్చుకోకుండా అలాంటపుడు దీనికి సమాధానము చెప్పడానికి వారు ఎందువల్ల సీటులో లేకుండా పోయినారో తెలియదు

మిస్టర్ స్పీకర్ – 70 వ నిబంధనక్రింద తీసుకోవడానికి - పోనీ ఇద్దామన్నా (ఇవ్వవచ్చునా లేదా అన్నది తరువాత చూద్దాము.) పైము లేదుకదా అందు వల్ల దీనిని 74 వ నిబంధన క్రింద వచ్చే సెషనులో, దీనిని తీసుకుందాము ఇది మొదటినుంచీ ఉన్న వ్యవహారమే ఇపుడు కొత్తగా జరుగుతున్న దేదీలేదు,

LEAVE OF ABSENCE TO SRI R NARAYANA REDDY M L A

Sri P Sundarayya (Gannavaram) - Sir, I beg to move

"That under Rule 265 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri Ravi Narayana Reddi, Member, Andhra Pradesh Legislative Assembly for the present meeting of the Assembly as he is touring Soviet Union"

Mr Speaker - The question is

"That under Rule 265 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri Ravi Narayana Reddi, Member, Andhra Pradesh Legislative Assembly for the present meeting of the Assembly as he is touring Soviet Union"

The motion was adopted

LEAVE OF ABSENCE TO SRI S RAJESWARA RAO

Sri P Sundarayya - I beg to move

"That under Rule 265 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri S. Rajeswara Rao, Member, Andhra Pradesh Legislative Assembly for the present meeting of the Assembly as he is ill"

Mr Speaker - The question is

'That under Rule 265 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri S Rajeswara Rao, Member, Andhra Pradesh Legislative Assembly for the present meeting of the Assembly as he is ill."

The motion was adopted

FIRE ACCEDENT AT PEDAPENKI OF BOBBILI TALUK

(శ్రీ పి సున్నయ్య (పాతపట్నం - రిజర్వుడ్)-అధ్యక్ష, బొబ్బిలి తాలూకా పెద పెంకిలో 162 ఇండ్లు కాలిపోయిన విషయము గురించి మూడవ తేదీన

తమకు వ్రాసియిచ్చాను దానిని గురించి ఇంతవరకు ఏమి చెప్పలేదు అది చాలా ఘోరమైన ప్రమాదము నష్టమునకు గురి అయినవారికి సౌకర్యములు కలుగజేయవలసి యుంది దీనిని గురించి చెప్పటానికి మూడు నిముషాలు వ్యవధి కావాలని కోరుతున్నాను దీనిపై మంత్రిగారు సమాధానము చెప్పవలెనని ప్రార్థిస్తున్నాను

డెప్యూటీమంత్రి (శ్రీ కె వెంకటరావు) - దీనిని గురించి నాదగ్గర ఇన్‌ఫర్‌మేషన్ లేదు. అయినప్పటికీ చెయవలసినటువంటి సహాయము చేయమని కలెక్టరు గారికి ఉత్తరువు పంపుతాను

శ్రీ పి గున్నయ్య - అధ్యక్ష, మంత్రిగారు ఎలాగూ సహాయము చేయిస్తామని చెప్పారు, ఇండ్లు కాలిపోయినవారికి 30 రూపాయలిస్తున్నారు అంతేకాకుండా సాంఘిక సంక్షేమశాఖద్వారా కూడా వారికి కొంత సహాయము చేయించవలసిన దనికూడా కోరుతున్నాను ఆ ప్రజలు చాలా బీదవారు, ఇండ్లు కాలిపోయినాయి ఏమీ మిగలలేదు. కాబట్టి వారికి వెంటనే తగినంత సహాయము అందేటట్లు చూడవలెనని ప్రభుత్వమువారిని ప్రార్థిస్తున్నాను

THE ANDHRA PRADESH LAND REVENUE (SURCHARGE) BILL 1957

Clause 4

Sri K. Venkata Rao - Sir, I beg to move

"In line 2 of Clause 4, for the words 'Revenue Inspector' *substitute* the word 'Tahsildar'"

Mr. Speaker - Amendment moved

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) నేను కూడా ఇటువంటి సవరణనే ఇచ్చాను కాబట్టి అది యిప్పుడు move చేయవలసిన అవసరములేదు

Mr Speaker .- The question is·

"In line 2 of Clause 4, for the words "Revenue Inspector" substitute the word "Tahsildar"

The motion was adopted

Sri B Sriramamurti (Vizianagaram) -Sir, I beg to move that

In line 6 Clause 4, after the words 'Such amount shall be payable' add the following

"together with the land revenue for each fasli year"

Mr Speaker - Amendment moved

శ్రీ బి శ్రీరామమూర్తి - ఈ సర్చార్జి పన్నును 30 రోజులలోపల చెల్లించవలసినదిగా అధికారులు రైతులకు నోటీసు ఇస్తారు కాని ఆ పన్ను విధింపు న్యాయంగా లెకపోతే అప్పీలు చేసుకోటానికి రైతుకు అవకాశము ఉంది కాబట్టి అప్పీలుపై తీర్పు ఇయబడిన తేదినుండి 30 రోజులలోగా పన్ను చెల్లించవలసియుంటుంది కాని సామాన్యముగా రైతువద్ద డిసెంబరునుంచి మార్చివరకూ మాత్రమే డబ్బు ఉంటుంది కాబట్టి ఆ కాలములోనే ల్యాండు రెవెన్యూతోపాటు సర్చార్జిని కూడా వసూలు చేయవలసియుంటుంది కాని రైతువద్ద పైసలు లేని కాలములో నోటీసు జారీచేసి 30 రోజులలో చెల్లించాలి, లేకపోతే జప్తు చేస్తామనేటట్లయితే రైతు చాలా బాధపడుతాడు కాబట్టి రైతువద్ద పంటడబ్బు ఉన్నప్పుడు ల్యాండు రెవెన్యూను వసూలు చేసినప్పుడు సర్చార్జిని కూడా వసూలు చేయడము సరిఅయిన పద్ధతి కనుక నా సవరణను అంగీకరించమని కోరుతున్నాను,

శ్రీ పి సుందరయ్య - ఇది చాలా చిన్న విషయము దీనిని ప్రభుత్వము అంగీకరించక పోవటానికి కారణాలు లేవు, రైతువద్ద డబ్బు ఉన్న రోజులలోనే సర్చార్జిని కూడా ల్యాండు రెవెన్యూతోపాటు వసూలు చేయడమువల్ల రైతుకు అంత ఇబ్బందిగా ఉండదు కాబట్టి యీ సవరణను అంగీకరించవలెనని కోరుతున్నాను

శ్రీ కె వెంకటరావు - రైతువద్దనుంచి మార్చి నెలాఖరువరకు వసూలు చేసుకోవచ్చు ఒకవేళ మార్చి నెలాఖరుకు వసూలు కాకపోయినట్లయితే జూన్ నెలాఖరులోపలనైనా వసూలు చేసుకోవచ్చు అందుచేత ఆ లోపల వసూలు అయినట్లయితే వసూలు అయినట్లు, లేనట్లయితే మరుసటి సంవత్సరము ల్యాండు రెవెన్యూ బకాయిల క్రింద ల్యాండు రెవెన్యూతో పాటు వసూలు చేస్తారు యీ విషయము క్లాజులోనే ఉంది అందువల్ల యీ సవరణ అవసరము లేదు

శ్రీ బి శ్రీరామమూర్తి - నా సవరణను withdraw చేసుకొనుటకు అనుమతించమని కోరుతున్నాను.

The amendment was, by leave of the House, withdrawn

Sri K L Narasimha Rao - Sir, I beg to move

"In line 7 of clause 4, for the words 'thirty days' substitute the words Sixty days' "

Mr Speaker - Amendment moved

శ్రీ కె యల్ నరసింహారావు - అధ్యక్ష, ఈ క్లాజు 4 లో, డబ్బుకొరకు నోటీసు యివ్వడానికి 30 రోజులు మాత్రం ప్రత్యేకించారు ఆ గడువు సరిపోదు కనీసం 60 రోజులు, ఆ నోటీసు యిచ్చిన తరువాత, డబ్బు చెల్లించుకునేందుకు వైము కావాలనే ఉద్దేశంతో యీ అమెండ్‌మెంట్ తీసుకు రాబడింది నోటీసు యివ్వగానే 30 రోజులలో చెల్లించవలెననే నిర్బంధం సరైనది కాదు ఇదివరకు రెవెన్యూ ఇన్స్‌పెక్టరు నోటీసు యిచ్చేవాడు అది రెవెన్యూ సర్కిల్‌కు సంబంధించి ఉంటుంది రెవెన్యూ యిన్స్‌పెక్టరు నోటీసు యిచ్చినట్లయితే 30 రోజులు సరిపోవచ్చును అది ప్రభుత్వ ఉద్దేశం అయి ఉంటుంది కాని యిప్పుడు తాశిల్దారు 30 రోజులు నోటీసు యిస్తే, డబ్బు ఆ గడువులోపల చెల్లించుట సాధ్యమయిన విషయం కాదు రైతులు అనవసరంగా యిబ్బందులకు గురి కావలసివస్తుంది కాబట్టి యీ అమెండ్‌మెంట్‌ను అంగీకరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను

* శ్రీ కె వెంకటరావు - అవసరంలేదు ఒకవేళ మార్చి నెలాఖరుకు పన్ను యివ్వక పోయినా, జూన్ నెలాఖరువరకు automatic గా వైము ఉంటుంది ప్రతి ఏడూ జనవరి నుంచి మార్చివరకు వసూలు చేస్తారు 90 రోజులు వైము ఉంటుంది రూల్సు ఫ్రేమ్ చేసేటప్పుడు, మార్చి, ఏప్రిల్, మే నెలలలోనే వసూలు చేసేటట్లుగా ఏర్పాటు చేస్తాము ఇది postpone చేయుటవల్ల గవర్నమెంటుకు ఏమి నష్టం ఉన్నది?

శ్రీ కె యల్ నరసింహారావు - ఇందులో "such amounts shall be payable within 30 days" అని ఉన్నారు

శ్రీ కె వెంకటరావు - ఆ విధంగా అన్నప్పటికి administiation లో అనేక concessions యిస్తూ వుంటారు "shall be payable after 60 days" అని మార్చిలో నోటీసు యిస్తే మే నెలలో ఎక్కడనుంచి తెచ్చి యిస్తాడు ' జూన్ నెలలో నోటీసు యిస్తే ఆగష్టు నెలలో ఎట్లా యివ్వగలుగుతాడు' కాబట్టి ఈ ఏసూలు అంతా కూడ collection season లోనే జరుగుతుంది కనుక అతనికి బాధ ఉండదు

Mr Speaker - The question is

"In line 7 of clause 4, for the words 'thirty days' substitute the words 'sixty days'"

The motion was negatived

Mr Speaker - The question is

"That Clause 4, as amended, stand part of the Bill,"

The motion was adopted

Clause 4, as amended, was added to the Bill

Clause 5

Sri K L Narasimha Rao – I beg to move

"In line 2 of clause 5, for the words 'fifteen days' substitute the words 'thirty days'"

Mr Speaker - Motion moved

శ్రీ కె యల్ నరసింహారావు - అధ్యక్ష, మంత్రిగారు "60 రోజులు" గడువు యివ్వాలనే సవరణ ఒప్పుకుంటారేమోనని, యీ క్లాజు 5 లో "30 రోజులు" కావలెననే సవరణ తీసుకువచ్చాను క్లాజు 4 క్రింద 30 రోజులు నోటీసు యిస్తారు దానిమీద మురాఫా (అప్పీల్) చేసుకొనుటకు 30 రోజులు టైము యివ్వటం అవసరమని నా అభిప్రాయం 30 రోజులలో చెల్లించుకొనలేక పోతే, తరువాత 30 రోజులలో అప్పీలు చేసుకొనుటకు అవకాశం కల్పించటం మంచిది దీనికి 15 రోజులు ఏమాత్రం సరిపోదు. దీనినైనా మినిష్టరుగారు తప్పక అంగీకరిస్తారని ఆశిస్తున్నాను

శ్రీ పి సుందరయ్య దీనిని అంగీకరించుట అవసరమనుకుంటాను అప్పీలు చేసుకొనుటకు 30 రోజులు చాలా తక్కువ డెప్యూటీ కలెక్టరు, కలెక్టరు వద్దకు వెళ్ళి అప్పీలు చేసుకొనుటకు కొంతవైము పట్టుతుంది 15 రోజులు సరిపోదు 30 రోజులు వైము యిస్తే ప్రభుత్వమునకు నష్టం ఉండదు కాబట్టి ఈ సవరణను తప్పక అంగీకరించాలని కోరుతున్నాను

శ్రీ కె వెంకటరావు రాజీ క్రింద 21 రోజులు అంగీకరిస్తాను తాశిల్దారు దగ్గరకు వెళ్ళాలి కనుక వారు చెప్పినది reasonable గా ఉన్నది

శ్రీ పి సుందరయ్య - నెలరోజులు పెట్టండి

శ్రీ కె వెంకటరావు - 21 రోజులు సరిపోతుంది లేకపోతే administrative complications ఏస్తాయి

Mr Speaker - So, the hon Minister may move an amendment to amendment to the effect, that it should be 21 days instead of 15 days

Sri K Venkata Rao - I beg to move

"In line 2 of clause 5, for the words 'fifteen days' substitute the words 'twenty one days' "

Mr Speaker - Amendment moved

(Pause)

Mr. Speaker - The question is

'In line 2 of clause 5, for the words 'fifteen days substitute the words 'twenty one days' "

The motion was adopted

Sri K. Venkata Rao - I beg to move

"In clause 5, for the word 'Tahsildar', substitute the the word 'Revenue Divisional Officer'

Mr. Speaker - Amendment moved.

శ్రీ యమ్. నాగిరెడ్డి (మాచర్ల) - అధ్యక్ష, ఇప్పుడు తాశిల్దారు డిమాండు వోటీసు యిస్తాడు, కాబట్టి,

"Any person aggrieved by the demand notice of the Tahsildar may appeal to the Revenue Divisional Officer, and any person aggrieved by the R D O shall have an appeal to the District Collector whose decision shall be final" అని ఉంటే బాగుంటుంది

శ్రీ కె వెంకటరావు - ఆ విధంగా అయితే డబ్బు వసూలుకాదు. Calculations చేయుటకు అతనివద్ద పట్టా ఉంటుంది కాబట్టి యీ calculat ons నిమిత్తం రెండు appeals అనవసరం

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - పోనీ కలెక్టరు గారికి appeal చేసుకొనవచ్చునని పెట్టితే చాలునని మనవిచెస్తున్నాను

శ్రీ కె వెంకటరావు - ఇప్పుడు యిచ్చిన పనులే కలెక్టరు గారికి చాలాఉన్నవి ఇది కూడా యిస్తే, ఎప్పటికీ తేలవు

Mr Speaker - The question is

"In clause 5, for the word 'Tahsildar', substitute the word 'Revenue Divisional Officer'"

The motion was adopted

Mr. Speaker - The question is

"That Clause 5, as amended, stand part of the Bill"

The motion was adopted

Clause 5, as amended, was added to the Bill

Clause 6

Mr Speaker - There are no amendments to Clause 6 The question is

"That Clause 6 stand part of the Bill"

The motion was adopted

Clause 6 was added to the Bill

Clause 7

Sri M. Nagi Reddi - I beg to move

"In sub-clause (1) of clause 7 after the words "Andhra Pradesh Gazette" insert the words 'and District Gazettes',"

"In sub clause (3) of clause 7 after the words 'Andhra Pradesh Gazette' insert the words 'and District Gazettes'

Mr. Speaker - Amendments moved

*శ్రీ యమ్. నాగిరెడ్డి - అధ్యక్ష, ఈ బిల్లుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో పబ్లిష్ చేస్తామంటున్నారు ఆగజెట్ ఇంగ్లీషులో ప్రచురింపబడుతుంది ఇంగ్లీషులో ఉంటే అన్ని ప్రాంతాలవారికి అందుబాటులో ఉండదు ఇంగ్లీషులో ప్రచురించినవి అందరికీ తెలియవు ఈ సర్చార్జీ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలనుంచి వసూలు అవుతుంది అందువలన డిస్ట్రిక్టుగజెట్లలో ప్రచురించుట అవసరం అవి తెలుగుభాషలో పబ్లిష్ అవుతాయి డిస్ట్రిక్ట గజెట్లయితే అందరికి అందుబాటులో ఉంటాయి రూల్సు చూచుకొనుటకు వీలుంటుంది ఆంధ్ర అసెంబ్లీ కర్నూలులో ఉండగా, యిటువంటి సందర్భం వచ్చినప్పుడు డిస్ట్రిక్టు గజెటులో ప్రచురించవలెనని కోరగా, అప్పటి రెవిన్యూ మంత్రి శ్రీ చంద్రమౌళిగారు అంగీకరించారు కాబట్టి మంత్రిగారు ఈ సవరణకు ఒప్పుకొని డిస్ట్రిక్టు గజెట్సులో ప్రాంతీయ భాషలో ప్రచురించుటకు అంగీకరించవలెనని కోరుతున్నాను

శ్రీ కె వెంకటరావు - ఈ సవరణ అక్కరలేదు డిస్ట్రిక్టు గజెట్సులో ప్రచురించుటకు అంగీకరిస్తాను

శ్రీ యమ్ నాగిరెడ్డి - అంగీకరిస్తామంటూ, అమెండ్‌మెంట్ అక్కరలేదంటే ఎట్లా ?

(శ్రీ) కె. వెంకటరావు - అధ్యక్ష, డిస్ట్రిక్టు గజెటులో పబ్లిష్ చేయవలెననేది, సవరణరూపంలో వుండవలెనంటే, యిక ప్రతిదీ డిస్ట్రిక్టు గజెటులో ప్రచురిస్తూ వుండాలనే సవరణలు ప్రతి బిల్లులోనూ తీసుకువస్తారు Statutory power ననుసరించి ఆంధ్రప్రదేశ్ గజెటులో పబ్లిష్ చేసి తీరాలి డిస్ట్రిక్టు గజెట్సులో కూడ పబ్లిష్ చేయుటకు గవర్నమెంటు తరపున నేను అంగీకరిస్తున్నాను. దానికి యీ అమెండ్‌మెంట్ అవసరంలేదు. అమెండ్‌మెంట్ ఉండాలని Compulsion లేదు.

శ్రీ కె యల్ నరసింహారావు - డిస్ట్రిక్టు గజెట్సు తెలంగాణాలో లేవు కదా ; ఇక్కడ ప్రజలకు యిటువంటివి ఉండించడానికి, అటువంటి ఏర్పాట్లు ఏమైనా చేస్తారా ?

శ్రీ కె వెంకటరావు - అందుకనే యివస్నీ మనస్సులో ఊహించుకునే, యీ అమెండ్ మెంట్‌ను అంగీకరించుటలేదు. అంగీకరిస్తే తెలంగాణాలో కూడ జిల్లా గజెట్లు అచ్చు వేయవలసి వస్తుంది అందువలన, ఉన్నచోట్ల డిస్ట్రిక్టు గజెట్లలో పబ్లిష్ చేసేందుకు ఏర్పాటుచేస్తామని మనవిచేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (నత్తెనపల్లి) - ఆంధ్ర జిల్లాలలో, జిల్లా గజెట్సు ప్రచురించాలని ఉన్నప్పటికి, ఆంధ్ర రాష్ట్రం వచ్చిన తరువాతగాని, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాతగాని, ప్రింటింగ్ ఏర్పాట్లు లేనందువలన, జిల్లా గజెట్లు రావటంలేదు

మిష్టర్ స్పీకర్ - ఆ విషయం వెరే ప్రభుత్వదృష్టికి తీసుకురావలెనే గాని, అటు వంటివి యిప్పుడు చెప్పవద్దు

శ్రీ యమ్ నాగిరెడ్డి - డిస్ట్రిక్టు గజెట్సులో పబ్లిష్ చేయుటకు మంత్రిగారు రూల్సు లో ఏర్పాటు చేస్తామన్నారు కాబట్టి ఆ హామీని పురస్కరించుకొని withdraw చేస్తున్నాను I beg leave of the House to withdraw my amendments Nos. 52 and 53

The amendments were, by leave of the House, withdrawn

Mr Speaker - The question is.

"That Clause 7 stand part of the Bill"

The motion was adopted

Clause 7 was added to the Bill

Clause 8

Mr. Speaker - The question is

"That Clause 8 Stand part of the Bill"

The motion was adopted

Clause 8 was added to the Bill

Clause 9

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - అధ్యక్ష, నేను క్లాజు 9 delete చేయుటకు సవరణను యిచ్చాను. యీ క్లాజు 9 తీసుకురావటానికి మేము అభ్యంతరము చెప్పుతున్నాము ఒక శాసనంలో ఇంకొక శాసనాన్ని రిపీల్ చెస్తున్నప్పుడు పాయింట్ ఏ విధంగా తీసుకువస్తారో నాకు బోధపడటంలేదు హైదరాబాదు ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ యొక్క ప్రొవిజన్స్ మనం touch చెయరేదు వాటిని మనం చర్చించలేము ఆ విధంగా చర్చించకుండా "ఆ చట్టాన్ని రిపీల్ చేస్తున్నాము," అన్న క్లాజును యీ బిల్లులో తీసుకు వస్తున్నారు యిన్న pass చేసిన వెల్త్ ఎసెస్‌మెంట్ యాక్టు రిపీల్ చేయాలని నేను ఒక అమెండ్‌మెంట్ పెడతాననుకోండి ఆ విధంగా పెట్టటానికి అవకాశం ఉన్నదా అని అడుగుతున్నాను ఒక చట్టంలో ఇంకొక చట్టాన్ని రిపీల్ చేస్తూ ప్రొవిజన్ తీసుకువచ్చే అవకాశం ఉందా?- నేను యీ బిల్లులో మరో చట్టాన్ని రిపీల్ చేస్తూ ప్రొవిజన్స్ తీసుకురాకూడదని చెబుతున్నాను ఎందుకంటే, హైదరాబాదు ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు యాక్టు మన ముందులేదు అది మనం చర్చించలేదు ఆ చట్టంలో ఏ ప్రొవిజన్స్ ఉన్నాయో మనం చూడలేదు ఇదివరకటి సభ్యులు, కొన్ని రోజులు చర్చించి pass చేసిన చట్టాన్ని ఇవాళ ఒక చిన్న క్లాజు ద్వారా రిపీల్ చేయటానికి అవకాశం ఉన్నదా అని అడుగుతున్నాను నేను ఇదే 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' క్రింద రైజ్ చేస్తున్నాను ఈ క్లాజు అవసరం లేదు అని చెబుతున్నాను ఆ ఎట్టం ఎర్పించకుండా, ఆ చట్టంలోని క్లాజెస్, సెక్షన్స్ మాడకుండా యీ బిల్లు ద్వారా దానిని రిపీల్ చేస్తున్నాము ఈ విధంగా ఏ ఇతర శాసనాలలోను జరగలేదు హైదరాబాదు ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సులోని కొన్ని క్లాజులు మనం పూర్వం రిపీల్ చేసి కొన్ని మార్పులు తీసుకువచ్చి ఉంటే, ఇప్పుడు "that act is hereby repealed" అని పెడితే, సబబు, సమంజసంగా ఉండేది ఇప్పుడు యీ బిల్లులో పెట్టిన The Hyderabad Agricultural Income Tax Act, 1950, is hereby repealed అన్న క్లాజుకు మనం ఆమోదించబోయే Land Revenue Surcharge Bill కు ఏ విధమైన సంబంధం లేదని చెబుతున్నాను "దానిమీద Income-tax వేస్తున్నాము, దీనిమీదకూడా tax వేస్తున్నాము" అని చెప్పవచ్చు Agricultural Income Tax ఆదాయంమీద ఆధారపడి ఉంది ఈ బిల్లు surcharge మీద ఆధారపడి ఉంది ఇదీ tax, అదీ tax అని చెప్పినంత మాత్రాన సరిపోదు. ఈరోజున ఒక్కొక్క వస్తువుమీద అనేక taxలు వేస్తున్నాము. ఒక tax వేసినంత మాత్రాన మిగిలిన taxలు

పోతాయా హైదరాబాదు ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు మనం చర్చ చేసిన తర్వాతనే దానిని రిపిల్ చేయటానికి ఆలోచించాలి అలా చేయకుండా ఒక చిన్న క్లాజును యీ బిల్లులో చేర్చటం ద్వారా దానిని రిపీల్ చేయ కూడదని చెబుతూ, అసలు యీ క్లాజు move చేయటానికి వీల్లేదని అంటున్నాను

శ్రీ పి పుంచరయ్య - అధ్యక్ష, నేను యీ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను గుర్తించ వలసిందిగా కోరుతున్నాను ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సుకు సంబంధించిన ప్రొవిజన్స్ మనం చర్చచేసి, ఇప్పటి యీ బిల్లులో అవి కవర్ చేసి ఉంచె, ఆ act ను రిపీర్ చెసేందుకు ఒక ప్రొవిజన్ తేవచ్చును ఒక ఎమెండెడ్ యాక్టు వల్ల అంతకు ముందున్న యాక్టు 'సూపర్ ఫ్లూయస్' అయినపుడు, ఆ యాక్టుకు రిపిలింగ్ సెక్షన్ వస్తుంది అంతేగాని, సర్చార్జికి ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సుకు ఏ మాత్రం సంబంధం లేనప్పుడు, యీ బిల్లులో ఆ యాక్టు రిపీర్ చేయటానికి ప్రొవిజన్ తీసుకురావటానికి అవకాశం లేదు అందువల్ల ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్‌ను యీ బిల్లులోని ఒక సెక్షన్ ద్వారా రిపీల్ చేయటం, యీసర్చార్జి యాక్టుకు out of the scope అవుతుంది కొందరు గౌరవసభ్యులు "ఈ హైదరాబాదు ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్‌ను రిపీల్ చేయకూడదు, దానిని ఆంధ్ర ప్రదేశ్‌కు అంతటికీ వర్తింప చేయాలి" అని ఒక సవరణ యిచ్చారు ఆ సవరణకూడా తేకూడదు అనుకొంటాను ఎందుకంటే ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ యాక్టు ఒక ప్రత్యేకమైన యాక్టు, మనం చర్చిస్తున్నది సర్చార్జి బిల్లు ఆ చట్టంలో ఉన్న ప్రొవిజన్స్ యీ బిల్లులో కవర్ చేయబడలేదు తెలంగాణా ప్రాంతంలో మాగాణి భూములపై సర్చార్జి వేయకుండా మినహాయించారు కాబట్టి యీ సర్చార్జి బిల్లుకు ఏ విధంగాను సంబంధం లేకపోయినా, ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ యాక్టును రద్దు చేయాలని యీ బిల్లులో తీసుకురావటం అనవసరము కాబట్టి యీ క్లాజు యీ బిల్లులో ఉండవలసిందికాదు. ఈ సెక్షన్ యీ బిల్లుకు సంబం ధించింది కాదని, rule out చేయాలని కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అధ్యక్ష, సాధారణంగా ఒక ఆర్డినెన్సు తేబడి, దానికి సంబంధించిన act చేస్తున్నప్పుడు, ఆ ఆర్డినెన్సుకు సంబంధించిన ఒక రిపీలింగ్ సెక్షన్ తీసుకురావటం జరుగుతుంది ఇదివరకు మనం లాండ్‌హోల్డింగ్స్‌కు సంబంధించిన ఆర్డినెన్సు చేశాము ఇప్పుడు మనం

లాండ్‌హోల్డింగ్స్ బిల్లును pass చెసినప్పుడు ఒక రిపీలింగ్ సెక్షన్ ద్వారా ఆ ఆర్డినెన్సును రిపీల్ చేశాము ఈ బిల్లు ఆ ఆర్డినెన్సును re place చేస్తుంది కాబట్టి, ఆర్డినెన్సును రిపీల్ చేయటానికి రిపీలింగ్ సెక్షన్ తీసుకు ఎచ్చారు

మిస్టర్ స్పీకర్ - అంటే ఆర్డినెన్సు తప్పితే ఏదీ రిపీల్ చెయబడ కూడదు అంటారు అంతెనా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - "కంప్లీట్ ఐడింటి కల్"గా ఉన్నవి రిపీల్ చేయవచ్చును కాని ఈ సర్చార్జి బిల్లుకు ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ యాక్టు కంప్లిట్‌గా ఐడింటికల్ కాదు ఇటువంటిదే, యీ మాదిరిదే, ఇదివరకు ఒకచట్టం పాస్ చేసిఉంటే మళ్ళీ యీనాడు అటువంటి శాసనం చేయటం అనవసరం అవుతుంది కనుక పూర్వం చేసిన యాక్టును రిపీల్ చేయటం అన్నది ఉంటుంది కాని, ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ స్వరూపం వెరు. ఈ సర్చార్జి స్వరూపము వేరు సర్చార్జి అంటే ఉన్నటువంటి భూమి మీద ఎకరాలవారీగా ఆదాయం లెక్కకట్టి దానిమీద పన్నువేయడం, ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు అంటె,వచ్చే ఆదాయాన్ని మొత్తంగాలెక్కవేసి పన్నువేయడం. దానికి భూమితో సంబంధంలెదు సర్చార్జి భూమికి సంబంధించింది ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ ఆదాయానికి సంబంధించింది ఈరెండింటి'క్యారెక్టర్' చాలా "డిఫరెంట్"గా ఉంది కనుక యీ క్లాజు, పెట్టటానికి వీలులేదు క్యాబట్టే ఇది "out of order" అని మనవి చేస్తున్నాను

శ్రీ కె వెంకటరావు - అధ్యక్ష, ఇదివరకు పెట్టిన చాలా బిల్లులలో రిపీలింగ్ యాక్టును పెట్టాము ఎబాలిషన్ యాక్టు పెట్టినప్పుడు, 1802 లో ఉన్నటువంటి యాక్టు రిపీల్ చేశాము అది యీ ఎబాలిషన్ యాక్టును పెట్టిననాడు, ఆ శాసన సభ్యులు మళ్ళీవచ్చి డిస్కస్ చేయలేదు జనరల్‌గా వెంకటేశ్వర్లుగారు చెప్పినదానికి సమాధానం ఇది

రెండవ విషయం, - అసలు land tax అన్నది ఒక సంపూర్ణమైన విషయము దానిలో వేరియేషన్స్ ఉన్నాయి ఎకరాలమీద వసూలు చేసేపన్ను ఉంది. నీళ్ళ పన్ను ఉంది డ్రైలాండ్ రేటుఉంది సర్చార్జిఉంది కమర్షియల్ క్రాప్స్ మీద పన్ను ఉన్నది. ఈ విధంగా అవసరాలను బట్టి, అనేక రకాల పన్నులు ఉన్నవి. ఇప్పుడున్న పరిస్థితులు బట్టి ఆదాయంమీద హెచ్చు పన్ను

వేయటంకంటే, ఎకరాలమీద హెచ్చువన్ను వేయడంవల్ల ప్రభుత్వానికి, దేశానికి లాభం కలుగుతుందనే ఉద్దేశంతో ఆ క్లాజు చేర్చుతున్నాము రెండూ ఒకే సారి పెట్టటానికి బరువు అవుతుంది కనుక ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ తగ్గించి సర్‌చార్జి పెట్టుకోవలసిన ఆవశ్యకత ఏర్పడింది కనుక, మేము ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు తీసివేసి సర్‌చార్జి వేస్తున్నాము పైగా ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ ఒక Portion of the State కు సంబంధించిన విషయము అందువల్ల మొత్తం రాష్ట్రానికి యీ సర్‌చార్జి పెడుతున్నాము ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు యీక్షణమే తీసివేస్తేగాని సర్‌చార్జి వేయటానికి వీలుండదు గనుక, ఆ యాక్టును రిపీల్ చేయవలసిన ఆవశ్యకతతో యీ క్లాజు పెట్టాము

Mr Speaker - This Bill applies to the whole of Andhra Pradesh including the Telangana area It deals with the revenue on the lands ఇప్పుడు Agricultural Income Tax తెలంగాణలో అమలులో ఉన్నది ప్రభుత్వం ఇప్పుడు Surcharge on Land Revenue వేస్తామని అంటున్నారు. ఈ రెండింటికి ఒక దానికొకటి సంబంధము ఉన్నది Agricultural Income Tax మీద ఎచ్చేది చాలదని Surcharge on Land Revenue వేస్తున్నప్పుడు Agricultural Income Tax తీసివేసి ఒక్క Surcharge on Land Revenue మాత్రము వేస్తే అందులో నష్టము ఏమీలేదు అని అంటున్నారు Agricultural Income Tax Act is closely connected with this Bill Therefore the repealing clause of this Bill is not Ultra Vires but Intra Vires ఇప్పుడు ఈ Agricultural Income Tax Act repeal చేయటానికి ప్రభుత్వానికి అధికారము ఉన్నదని నేను కూడ ఒప్పుకుంటున్నాను

శ్రీ యమ్ నాగిరెడ్డి - అధ్యక్ష, ఇప్పుడు యీ repealing clause చెల్లుతుందని మీరు రూలింగు యిచ్చారు అనుకోండి Agricultural Income Tax Act తీసివేయవద్దు, అది force లోనే ఉండాలని మేము అభిప్రాయపడుతున్నాము ఎందుకంటే, ఇది తెలంగాణ ప్రాంతమునకు సంబంధించి వప్పటికినీ, దీనిద్వారా ఎక్కువగ ఈ టాక్సు పెద్ద పెద్ద వాళ్ళమీద పడుతుంది

గనుక ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము వస్తుంది. అందువల్ల దీనిని ఆంధ్ర ప్రాంతానికి కూడ అనువర్తింప చేస్తే మంచిది ప్రస్తుతము ఇది తెలంగాణలో force లో ఉన్నది గనుక దీనిని ఉంచడము మంచిదని మా అభిప్రాయము ఇప్పుడు సర్చార్జి వేస్తున్నాము గనుక Agricultural Income-Tax ను కద్దు చేస్తామని మంత్రిగారు బిల్లు తెచ్చారు కాని యిది యింత త్వరలో తీసి వేయటానికి అవసరమువీర్పడలేదు సర్చార్జివిషయము వచ్చేటప్పుడు మామూలుగ Agricultural Income-Tax Act యొక్క scope క్రిందకు రానటువంటివారు అనేకమంది ఉన్నారు Surcharge gradation శిస్తు,పది రూపాయలు శిస్తు కట్టేవారందిరి మీద కూడ పడుతున్నది Agricultural Income Tax పది రూపాయలు రెవిన్యూ శిస్తు కట్టేవారందరి మీద కాకుండా ఎక్కువగ ఆదాయము వచ్చేవారు అందరిమీద కూడ పడుతున్నది దీనివల్ల ప్రభుత్వానికి ఎక్కువగ surcharge కంటే గూడ ఆదాయము వచ్చే అవకాశము ఉన్నది Agricultural Income Tax Act ను గురించి యిప్పుడు యిక్కడ చర్చకు రాలేదు గనుక మాకు దానియొక్క లోతు పాతులు, వివరాలు ఏమీ తెలియవు ఈనాడు కేంద్ర ప్రభుత్వముకూడ Income Tax కు సంబంధించి ఎక్కువగ ఆదాయము వచ్చేవారిపై పన్ను, ఆదాయము కంటే ఎక్కువగ ఖర్చు చేసేటట్లయితే, ఆ ఖర్చుమీద పన్ను వెయటానికి, ఉద్దేశించినట్లు యీ మధ్య ప్యాసుచేసిన బిల్లులో మనకు కన్పిస్తున్నది అదెవిధంగా పెద్ద భూస్వాములు ఎక్కువగ శిస్తు కట్టుతున్నారుగనుక ఆ భూములు గల వారిపై, ఆ గ్రేడులో పన్ను వెయాలని అన్నాము. తెలంగాణ ప్రాంతములో ఎవరెవరైతే జాగీర్దార్లుగాను, దేశముఖ్‌లుగాను చిన్న చిన్న జమీందార్లుగాను, యింకా ఎవరైతే పెద్ద పెద్ద భూస్వాములుగాను, ఉంటున్నారో వారందరిక్రింద యీనాడు వందలు, వేలు ఎకరాలభూమి ఉంటున్నది. మామూలుగా పది ఎకరాలు, ఇరవై ఎకరాలు ఉన్న రైతులకు, ఏ ఎకరమో, రెండు ఎకరాలో మాగాణి భూమి ఉన్నవారికి గూడ సర్చార్జి విషయము వచ్చేటప్పటికి యీ gradation tax క్రిందకు వస్తున్నారు ఎక్కువగ మాగాణీ భూమిగల భూస్వాములు ఎవరైతే వున్నారో, వారికి ఉన్నటువంటి భూములమీద వచ్చే ఆదాయముమీద Agricultural Income Tax వేయటము ఇంతవరకు ఉంటూ ఉన్నది కాని దానిని యిప్పుడు యీ క్లాజు repeal చేయడము వల్ల వారికి యిక యీ

Agricultural Income Tax లెకుండా తప్పించుకుని పోవటానికి అవకాశము ఏర్పడుతున్నది ఇంకొక వైపున మాగాణీ భూములను మినహాయించడము వల్ల సర్చార్జీ విషయము వచ్చేటప్పటికి మరల graded surcharge మాత్రమే కట్టడానికి ఆస్కారము ఉంటున్నది చిన్నచిన్నవారి మీద వేయవలసి వచ్చేటప్పటికి అదే రూపములో సర్చార్జి పడుతున్నది ఎందుకంటే వారికి మాగాణీ భూమి ఎక్కువగా ఉండదు ఒకవేళ ఉంటే, ఏ ఎకరమో అర ఎకరమో ఉంటుంది అసలే వాళ్ళు పేదవాళ్లు గనుక వారి విషయము వచ్చేటప్పటికి సర్చార్జీని మాత్రమే లెక్కలోనికి తీసుకుని graded surcharge పడుతున్నది ఇక పెద్ద పెద్ద భూస్వాములు ఎవరైతే ఉంటున్నారో, వారి క్రింద వందలు, వెలు ఎకరాల భూమి ఉంటున్నప్పటికినీ వారికి మాగాణీ భూములు మినహాయింపు చేయడము ఉంటున్నది అందులో ముఖ్యంగా యిప్పుడు Agricultural Income Tax కూడ దానిని repeal చేయడము ద్వారా, రాకుండా పోతున్నది తద్వారా యీ సర్చార్జీ నుంచి గూడ తప్పించుకోటానికి అవకాశము ప్రభుత్వము కలుగ జేస్తున్నట్లవుతున్నది ప్రస్తుతము అమలులో ఉంటున్న Land Revenue System ఎప్పుడో బ్రిటిషువారి హయాములో ఏర్పాటు చేయబడింది దానిని యింతవరకు మార్చకుండా అదే system లో tax వసూలు చేస్తున్నారు. ఇది చాలా అవకతవకలతో కూడుకుని ఉన్నదని అందరుకూడ చెబుతూనే ఉన్నారు ఈ సిస్టము వల్ల ఎవరైతే శిస్తుల భారము మోయలేకుండా ఉన్నారో వారిమీద మోయగలవారితోబాటు పడుతున్నది పన్నుల భారము మోయగలిగిన వారికి ఆదాయము ఎక్కువగవస్తూ ఉంటుంది గనుక వారికి గూడ అదే రేటులో పడుతున్నది వారికిఎంత పన్ను వేసినను ఎక్కువగ ఆదాయము వస్తుంది గనుక, అది భారము అనిపించదు దీనిని బట్టి తక్కువ ఆదాయము వచ్చేవారికి, ఎక్కువ ఆదాయము వచ్చేవారికి, ఒకే రేటులో శిస్తు వేస్తూంటే, తక్కువ ఆదాయము వచ్చేవారికి పన్నులు వెసే కొద్దీ భారమైపోతున్నది కాబట్టి యీ సిస్టమును మార్పు చేయవలసి ఉంటుంది ప్రభుత్వము దీనిని అంగీకరించడము కూడ జరిగింది ఈ విషయములో ఒక సెలెక్టు కమిటిని వేసి, శిస్తు విధానము సమగ్రమైన రూపములోనికి మార్చటానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదని మంత్రిగారు చెబుతున్నారు. కాని యీ బిల్లుమాత్రము తాత్కాలికమనేనని అంటున్నారు ఇక ప్రతిదీ తాత్కాలికము, తాత్కాలికమని చెబుతునే కాలము జరుపుతునే పోతారు. కర్నూలులో రాజధాని తాత్కాలికమని అన్నారు గుంటూరులో హైకోర్టు

తాత్కాలికమని అన్నారు మద్రాసులో ఆఫీసులు తాత్కాలికమని అన్నారు ఈ విధముగ ప్రతిదీగూడ తాత్కాలికమని చెప్పి, కోట్లకొలది డబ్బు ఆంధ్ర ప్రభుత్వము ఖర్చుచేసినది, మనము చూచాము మనకు యీ తాత్కాలికము అనేది పోయి యిప్పుడు ఏదో ఒక వోటకు చేరుకున్నాము ఇప్పుడు కూడ యింకను యీ తాత్కాలికము అనే పదము పోయేటట్లుగా లేదు ఇంకా ఆ తాత్కాలికము అనేదాన్ని పట్టుకుని ఊగిసలాడడము ఏమాత్రము సమంజ సముగ లేదు ఇక మందైనా యీ తాత్కాలిక పన్నులను ప్రజలమీద వేయ డము విరమించుకుని, యిన్ని రకముల పన్నులు తీసివేసి, యీ పన్నుల విధానము సక్రమమైన పంధాలోనికి తీసుకునిరావాలి పెద్దపెద్ద వారిని పన్నుల నుంచి మినహాయించడము కాకుండా పన్నుల విధానము ఏర్పాటు చేయాలని అంటున్నాను ప్రస్తుతము తెలంగాణాలో అమలులో ఉన్న Agricultural Income Tax Act ను repeal చేయకుండా అట్లాగే ఉంచాలని, ఆ పన్ను విధానము సరియైనదిగ ప్రభుత్వము అమలు జరపాలని కోరుతూ, యీ సవరణ అంగీకరించవలసిందిగా కోరుతున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- అధ్యక్ష, ప్రస్తుతము తెలంగాణాకు సంబంధించిన Hyderabad Agricultural Income Tax Act ను repeal చేయటానికి యీబిల్లులో ఒక క్లాజును చేర్చి మంత్రిగారు ప్రతిపాదించారు ఇది వరకే అక్కడ ప్రజలు ఎక్కువగా పన్నుల భారమును మోస్తున్నారని, యిక మీదట మోయనవసరము లేదు గనుక దానిని రద్దు చేయటానికి ఆయాక్టును repeal చేస్తున్నామని, అందుకు యిందులో ఒక క్లాజును చేర్చా మని అంటున్నారు ఆలాగైతే నేను మంత్రిగారిని ఒక ప్రశ్న వేయదలచుకొని ఆడుగుతున్నాను, దీనికి వారు సమాధానము చెబుతారని ఆశిస్తున్నాను ఈ Agricultural Income Tax హైదరాబాదు వారిలో ఎవరి మీద పడుతున్నది ? అది ఎంత మంది మీద పడుతున్నది ? ఎంత ఎక్కువ మందిమీద పడుతున్నది ? ఇందులో భరించలేని వారు ఎంతమంది ఉన్నారు ? ఒక ప్రక్కన ప్రభుత్వానికి ఆదాయము లేదు గనుక యీ బిల్లు తెచ్చామని చెబుతున్నప్పుడు, ఇదివరకు ఉన్న పన్నును ఎందువల్ల రద్దు చేయటానికి తలపెట్టుతున్నారు ? దాని ద్వారా అయిదులక్షల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయము వస్తున్నదని చెబుతున్నప్పుడు, ఇది repeal చేస్తే ఆ ఆదాయము పోతుంది గదా ? Repeal చేయకుండా ఉంచే, ఆ సొమ్ము ప్రభుత్వానికే మిగులుతోంది గదా? ప్రస్తుతము తెలంగాణలో మూడు వేల

రూపాయలు ఆదాయము వచ్చే వారందరి వద్దనుంచి వసూలు చేయాలని గదా ఆయాక్టుయొక్క ఉద్దేశ్యము ? అలాంటివారు ఎంతమంది ఉంటున్నారు ? వారు వేల సంఖ్యలో ఉన్నారా, లక్షల సంఖ్యలో ఉన్నారా ? మహా పుంటే కొన్ని వేల మంది ఉండవచ్చుననుకుంటాను అలాంటివారు యీపన్ను భరించలేనటువంటి పరిస్థితిలోనికి వచ్చారా? రాష్ట్రములో పన్నులభారమును భరించలేనటువంటివారి మీద పన్ను తీసివేయాలని ప్రభుత్వము తలపెట్టినప్పుడు, అలా వేస్తే అది social justice కాదని అనుకుంటున్నప్పుడు, అదేవిధముగ భరించలేనివారు ఆంధ్రప్రాంతములో గూడ ఎంతోమంది ఉన్నారు గదా ? వారి మీద మాత్రము పన్ను తగ్గించటానికి గాని, రద్దు చేయటానికి గాని, మంత్రిగారు ఎందుకు ప్రయత్నించడము లేదు? ఇలాచేస్తే, యిది Social justice అనిపించుకుంటుందా? పన్నుల భారము భరించలేరు గనుక తీసివేస్తామని ఒక వైపున చెబుతున్నప్పుడు యీ సర్చార్జీపన్ను మాత్రము ఆంధ్రలో భరించలేనివారి మీద కూడ వేయకుండా ఎందువల్ల ప్రయత్నించరు ? ప్రభుత్వము అవలంభించే యీ విధానము సరియైనది కాదని చెప్పవలసి వస్తున్నది ఇప్పుడున్న ప్రధాన సమస్య ఏమిటంటే, రాష్ట్రములో మూడు వెల రూపాయలు ఆదాయము వచ్చేవారు ఎంతసొమ్ము చెల్లిస్తున్నారు ? ఆ రూపేణా ఎంత ఆదాయము వస్తున్నది ? ఎంత proportion లో పన్నుల రూపేణా వారియొక్క డబ్బు పోతున్నది ? దానిని basis గా తీసుకొని తక్కువ ఆదాయము వచ్చేవారు వెయ్యి రూపాయలు, 1500 రూపాయలు వచ్చేవారు, ఏ proportion లో పన్నులు కట్టుతున్నారు ? అంతకంటె ఎక్కువ ఆదాయము వచ్చేవారు ఎంత పన్ను కట్టుతున్నారు ? ఈ పన్నులవల్ల వారు ఎంత మిగుల్చుకోగలుగుతున్నారు అనేది లెక్కలోకి తీసుకోమనండి ఆ వివరాలు తెలుసుకుంటే, ఇందులో పోయేది ఏమీలేదని, వారి నడుములు విరిగేటంత భారము పన్నులరూపేణా మోయడము లేదని స్పష్టముగ తెలుస్తున్నది, అంతేకాదు,Land Reforms అమలు లోనికి వచ్చేటప్పటికి ఈ Agricultural Income Tax కు అవకాశము ఉన్నదని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది ఇప్పటికి మనకు అర్థము అయినంతమటుకు సుమారు మూడు వేల ఆరు వందల రూపాయలకు పైన ఆదాయము వచ్చేవారి అందరిమీద ceiling పెట్టుతున్నారు అనుకోవచ్చు Hyderabad Agricultural Income Tax మూడు వేల రూపాయల ఆదాయము వచ్చివారి మీద వేయవచ్చునని చెబుతున్నారు ఆ విధముగ వేస్తే, అది ఎంతమంది మీదవడుతుందో

వివరాలు లేవు. ఇవి సేకరించవలసి ఉంటుంది ఆ వివరాలు తెలియకుండా ఈ Agricultural Income Tax ఎందువల్ల రద్దు చేయవలసివచ్చింది. అట్లా కాకుండా ఏ మూడువెల రూపాయల ఆదాయము వచ్చేవారికో, లేకపోతే మూడు వెల ఆరువందలు ఆదాయము వచ్చేవారికో పరిమితముచేసి ceiling పెట్టు తాము అని మంత్రిగారు చెబితే, ఇది పనిలో పని గనుక, యిది యిప్పుడు repeal చేస్తే మటుకు వచ్చేనష్టము ఏమిటి అని అనుకోవచ్చు అప్పుడు దానిని అంగీకరించవచ్చు అట్లా ఏమీ కన్పించడము లేదు అది చేయటానికి మంత్రివర్గము ముందుకు రాలేదు సీలింగు ఎంత ఆదాయముమీద పెట్టబోతున్నారో, అదిగూడ యీ సభ ఎదుటనైనా మంత్రిగారు తెలియజేయలేదు మంత్రివర్గము కూడ యీ విషయమును గురించి యింతవరకు ఏ నిర్ణయానికీ వచ్చినట్లు కన్పించదు అలాంటప్పుడు యిది యిప్పుడు repeal చేయవలసినంత అవసరము ఏమి వచ్చింది ? ఇప్పుడు మన గోపాలరెడ్డిగారు "ప్రభుత్వానికి చాలా తక్కువ ఆదాయమే వస్తున్నది, ఎక్కువ రావడము లేదని" చెప్పారు ఎంతో పెద్ద పెద్ద ఆస్తులు గలవారు ఎంత ఖర్చుచేసినను ఆదాయము తరగవటువంటి వారిమీద Agricultural Income Tax పడుతున్నదని అంటే, మనముమాత్రము ఎందువల్ల బాధపడాలో నాకేమి అర్థము కావడము లేదు. అందువల్ల యిప్పుడు repeal చేయటానికి basis ఏమీలేదని చెబుతున్నాను అందులో ఈSurcharge వస్తు యొక్క basis, Agricultural Income Tax యొక్క basis, రెండూ కూడ ఒకటే అని indirect గా మంత్రిగారు చెబుతున్నారు గాని, అది సరిఅయినది కాదని నా అభిప్రాయము Surcharge basis వేరే Surcharge basis ప్రతివారు కాకుండా, పది రూపాయల వారిని మినహాయించి మిగిలిన వారందరిమీద Gradation Tax వేస్తున్నాము. అందులో ఈgradation basis కూడ చాలా తక్కువగానే ఉన్నది దీనిని పెంచటానికి ఖచ్చితముగా యింత ఆదాయము వచ్చేవారికి ఇంత అని ఒక నియమము పెట్టి, మిగిలిన వారిమీద వేయటానికి ప్రయత్నిస్తే Progressive Taxation యొక్క principle ఇందులో ఇమిడిఉన్నదని నా అభిప్రాయము

ఇలాంటి చట్టాన్ని Hyderabad Legislatureలో pass చేశారు. అది హైదరాబాదు శాసనసభలో కొన్ని రోజులు ఆలోచించి రూపొందించారు ఆలాంటి దానిని ఒక నిమిషములో ఒక చిన్న clause తీసుకు వచ్చి దానిని repeal చేస్తున్నామంటే అది హైదరాబాదు శాసనసభను గౌర

వించడం కాదు వారుచేసిన చట్టాన్ని మన్నించడముకాదు ఈరోజు మన ముందు Hyderabad Agricultural Income Tax Act లేకుండా, ఆ provision తెలియకుండా మంత్రిగారు మనల నందరినీ చేతులెత్తమని కోరుతున్నారంటే దానికి తీవ్రమయిన అసంతృప్తి తెలియ చేయవలసివున్నది కనుకతెలియజెస్తున్నాను దానిని పునరాలోచించాలని కోరుతున్నాను

శ్రీ పి సుందరయ్య – అధ్యక్షా Hyderabad Agricultural Income Tax Act ను repeal చేయడంకంటె దారుణమైన విషయం యేమీ వుండదు ఇందాక మంత్రిగారు మాట్లాడుతూ "ఎట్లానూ భూమి శిస్తు మీద surcharge వేశాము కాబట్టి, gradation పద్ధతిలో యీ భారం పడుతుంది కాబట్టి Agricultural Income Tax కూడా వుంచితే, వేసిన వాళ్ళమీదే పన్ను వేయడం జరుగుతుంది కాబట్టి విరమించుకుంటున్నాం" అన్నారు నాకు జ్ఞాపకం వున్నంతవరకూ Hyderabad Agricultural Income Tax యొక్క సూత్రం ప్రకారం, మూడువేల రూపాయల ఆదాయం వచ్చే వారందరినీ మినహాయించి, తరువాత ఒక rate వేయడం జరిగింది ఇప్పుడు మనం 10 రూపాయలు శిస్తుకు మించిన వారందరిమీద surcharge వేస్తున్నాం అంటే ఒక ఎకరం లేక 8/4 ఎకరం, 1/2 ఎకరం మాగాణీ కావచ్చు, దానిమీద ఆదాయం వందరూపాయలు కంటె ఎక్కువ రాకపోవచ్చు వంద రూపాయలు నికరాదాయం వచ్చే వారిమీద పన్ను వేస్తున్నాం కాబట్టి మూడువేల రూపాయల నికరాదాయంవైన యిది వరకున్న Agricultural Income Tax రద్దుచేయ బోతున్నాం అని చెప్పడం కన్న దారుణమైన సంగతి యింకొకటి వుండదు చిన్నవాళ్ళమీద పన్ను వేసి పెద్దవాళ్ళను మినహాయించడమే ప్రభుత్వ పన్నుల విధానపు సారాంశమని మరింత స్పష్టంగా కనబడుతున్నది. ఈ విషయమే మేము పెట్టిన అనేక సవరణలను ప్రభుత్వంవారు నిరాకరించడం వలన విదిత మయింది

మిస్టర్ స్పీకర్ :-ఇప్పుడురెండుసవరణలుకలిపి move చేయకపోతే చిక్కువస్తుంది, ఒకసారి deleteకాక పోతే మిగులుతుందేమో. మిగిలినది 'extention'కు మళ్ళా ఓటుకు పెట్టవచ్చును. కాబట్టి రెండు సవరణలు ఛర్చకు పెట్టవచ్చును

*శ్రీ బి. రత్నసభాపతి (బద్వేల్) అట్లా కాదంటి అసలు clause ను delete చేయాలని బిల్లులో వుంది మిగతా ఆంధ్ర ప్రాంతానికంతా యిదివర్తించాలని ఒక సవరణ వుంది Delete చేయడం అంటే వర్తించడం కాదు రెండూ వేరువేరుగా వున్నాయి ఈ సవరణపైన వారు మాట్లాడుతున్నారు తరువాత శ్రీ శ్రీరామమూర్తిగారు కూడా పేరిచ్చారు కాబట్టి వారిని కూడా మాట్లాడ నియ్యండి

మిస్టర్ స్పీకర్ - I am taking technical view ఒకసారి 'delete' (కొట్టేయాల్సినది) అని మీరన్నారు అది repeal అయిపోతుంది Repeal అయిపోయిన దానిని extend చేయడానికి వీలుండదు అందుకు మీ attention ను draw చేస్తున్నాను అందువల్ల యిప్పుడే రెండూ కలుపు కోవాలి. ఒకసారి వారు "Hyderabad Agricultural Income Tax Act రద్దు చేశాము" అన్నారు మీరు, "రద్దు చేయకూడదు" అన్నారు 'రద్దుచెయ కూడదు' అనేది పోతే అది రద్దయి పోతుంది రెండో సవరణ రాదు. అందుకోసం రెండు సవరణలు కలిపి నేను allow చేస్తున్నాను ఇంకో యిద్దరు ముగ్గురు మాట్లాడ వచ్చును తరువాత ఓటుకు పెడదాము అందుచేత శ్రీ నరసింగరావుగారు వారి సవరణను ముందు ప్రతిపాదించవచ్చు

Sri P Narsing Rao (Hzurabad- General) - I beg to move 'That for the existing clause 9 substitute the following The Hyderabad Agricultural Income Tax Act, 1950 (Hyderabad Act XIII of 1950) is hereby extended to the whole of the State of Andhra Pradesh

Mr. Speaker -Motion moved

శ్రీ పి. సుందరయ్య - అధ్యక్ష అందుచేత యీ చట్టం రద్దుచేయడం చాలా దారుణ మైన విషయం Agricultural Income Tax ను రద్దుచేయడానికి ఎప్పుడూ అవకాశం వుంది. ఈనాటి బిల్లులో భూస్వాములకు తెలంగాణా అంతటిలోనూ వున్న ఆదాయమును లెక్కలోనికి తీసుకుని పన్ను వేయలేదు అడవి భూములను మాగాణీ భూములను మినహాయించారు కేవలం మెట్ట భూములను మాత్రమే తీసుకుని వేశారు కాబట్టి భూస్వాములకు Agricultural Income Tax ఏ రీతిగానూ భారం కాదు కాబట్టి అది రద్దుచేయ కూడదు ఇప్పుడు 10 రూపాయలు కిస్తు దాటితే surcharge

వేస్తున్నారు అతనిపై ఏ యితర పన్నులు తీసేస్తున్నారు? Land cess తీసేస్తున్నారా? Local Board Cess తీసేస్తున్నారా? Water rate తీసేస్తున్నారా? ఏమీ తీయలేదు ఇంకా ఎక్కువ చేస్తున్నాం వాళ్ళమీద యేమీ తగ్గించనపుడు 8 వేల పైగా నికరాదాయము వచ్చేవారిమీద Agricultural Income Tax ఎద్దుచేయడం దారుణమైన విషయం ఇది పక్షపాతంతో కూడిన దృష్టి తప్ప వేరేమీ కాదు ఇది రద్దుచెయడం కంటె ఆంధ్రలోని భూస్వాములకు దినికి extend చేయడం మంచిది, వారికెన్నో మినహాయింపులిచ్చారు కుటుంబ కమతంగా తీసుకోలేదు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని భూములన్నీ లెక్కవేసుకోలేదు తక్కువ gradation పెట్టారు అందుచేత ఆంధ్రప్రాంతానికి కూడా Agricultural Income Tax ను extend చేస్తూ సమన్వయపరచే బిల్లును తేవడానికి బదులు వున్నదానిని తీసివేయడం అంటే పై భూస్వాములకు సహాయం చేయడానికి తెచ్చిన పద్ధతి తప్పితే యింకొకటి కానేకాదు. అందుచేత Hyderabad Agricutlural Income Tax ను repeal చేసే Clause 9 యేరీతిగానూ న్యాయంకాదు అందుచేత ఆ Clause ను తీసివేసి Hyderabad Agricultural Income Tax Act ను వున్నది వున్నట్లుగా ఉంచాలని మాయొక్క ప్రతిపాదన దీనిని ఆంధ్రప్రాంతానికి extend చేయాలని కూడా కోరుతున్నాం కుటుంబ కమతము తీసుకోలేదు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో వున్న భూములన్నీ తీసుకోలేదు మాగాణీ మీద నాలుగోవంతు మాత్రమే శిస్తు వేస్తున్నాం అన్నారు ఇన్ని చేసిన తరువాత Agricultural Income Tax ఎందుకు యిచ్చుకోలేదు? అధ్యక్ష మీకు యింకొకటి గుర్తుకు తెస్తున్నాను 500 రూపాయల శిస్తుకు మించిన వాళ్ళమీద రూపాయికి రు 0-8-0 చొప్పున పన్ను వేస్తున్నారు అంటే 50 ఎకరాల మాగాణీ మించిన వాళ్ళమీద రూపాయికి రు 0-8-0 వేస్తున్నారు. ఎకరానికి 200 రూపాయలు నికరాదాయం వస్తుంది అంటే 10 వేల రూపాయలు వచ్చేవాళ్ళమీద Agricultural Income Tax ఎందుకువిధించకూడదు? 10 రూపాయలు శిస్తు కట్టేవాళ్ళ మీద వ్యయ కలిగింది అంతకు పైగా వున్నవాళ్ళమీద Agricultural Income Tax వేసుకోవడం యేరీతిగా కూడా అన్యాయం కాదు వాళ్ళకు భారం కాదు అందుచేత అవసరమైతే దీనిని extend చేయడం న్యాయం గాని వున్నదానిని తీసివేయడంకన్న ఘోరం యేమీలేదు అందుచేత శ్రీ

శ్రీరామమూర్తిగారు యిచ్చిన "extend చేయాలి అనే సవరణను బలపరుస్తూ దీనిని ఏ పరిస్థితులలో కూడా delete చేయకూడదని నేను కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి - అధ్యక్ష, లోటుబడ్జెటు వున్న పరిస్థితులలో అదనంగా ఆదాయమును రాబట్టవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది అందుచేత పన్ను లను పెంచుతున్నారు. కాని, పెంచేటప్పుడు ఏవిధంగా పెంచాలని ఆలోచించ వలసియున్నది సుబ్రహ్మణ్యంకమిటీవారు 'సర్చార్జికంటె ఎగ్రికల్చరల్ ఇన్‌కం టాక్సు వేస్తే హెచ్చు డబ్బు రాబట్టటానికి అవకాశంవుందని చెప్పారు ఇంతవరకు ఉన్న అనుభవాన్ని బట్టి, వేసిన కమిటీల రిపోర్టులను బట్టి సర్చార్జి కంటె ఇన్‌కంటాక్సు వేయటమే సరైన పద్ధతి అదే ప్రభుత్వానికి హెచ్చు ఆదాయము వచ్చే పద్ధతి అదనంగా డబ్బువచ్చే మార్గమును అరికట్టి సర్చార్జి వేయటం ప్రభుత్వమునకు సబబుకాదు ప్లానింగ్ కమిషన్ వారు కూడా ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు వ్యయమని సూచించారు ప్రతిదానికిప్లానింగ్ కమిషన్ ఇలాచెప్పినది అనిమాట్లాడే మన ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ చేసిన సూచనలనే తిరస్కరిస్తున్నదని మనవిచేస్తున్నాను రు 2000/- రు 3000 ఆదాయం వచ్చేవున్న వ్యక్తులపై ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు చేయటం, పరిశ్ర మలపై పెట్టి వ్యాపారాలపై పన్ను వేయటానికి సోపానం క్రింద వుంటుందని ప్లానింగ్ కమిషన్‌వారు సూచించారు కాని దానిని త్రోసిపుచ్చటం జరుగు తున్నది. Overall దృక్పథం ఈ ప్రభుత్వానికి లేదు సరైన integrated outlook లేకుండా compartmental దృక్పథముతో ప్రభుత్వము వ్యవ హరిస్తున్నది సరైన పద్ధతులలో ఆదాయాన్ని సంపాదించకుండా, చిన్న వారిపై, పేదవారిపై, 10 ఎకరాలు స్తుకట్టే వారిపై పన్ను విధిస్తూ డబ్బు సంపా దించే ప్రయత్నం చేయటం సరైన పనికాదు దీనిని ప్రతిపక్ష సభ్యులెవ్వరూ అంగీకరించరు ఉన్నప్రాంతాలలో ఈ ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును వేయటానికి వీలులేదు ఆంధ్రరాష్ట్రం అంతట కూడా ఇదివర్తించేటట్లు చేయాలి ఈ విధంగా చేయకపోతే ప్రభుత్వం అభిప్రాయాలు ఏవీ సానుకూలంగా నెరవేరటానికి అవకాశంలేదని మనవి చేస్తున్నాను నేనొక సవరణను, నాగిరెడ్డి గారు ఒక సవరణను ఉపసంహరించుకొన్నాము, మంత్రిగారు కూడా రాజీ మార్గానికి వచ్చి ఒక సవరణను అంగీకరించారు. కాని చిన్న విషయాలలో రాజీలు కాక ప్రధాన సూత్రాలపై రాజీకివచ్చినట్లయితే సంతోషం కనుక ఈ ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు సూత్రాన్ని మంత్రిగారు తప్పక అంగీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె ఎల్ నరసింహారావు అధ్యక్ష: హైదరాబాదు ప్రభుత్వం ప్రవేశపెట్టిన దానిని దురదృష్టవశాత్తు ఈనాడు రద్దుచేసే విధానంపై చర్చకు పూనుకొన్నాము ఈ విషయంలో మంత్రిగారికి, మంత్రివర్గానికి కూడా కొన్ని విషయాలను మీ ద్వారా చెప్పదలచుకొన్నాను

విశాలాంధ్ర ఉద్యమసమయంలో ఈ సమస్య చాలా మందిని ఎదుర్కొన్నది ఇక్కడ ప్రజలపైవున్న పన్నుల భారాలు విశాలాంధ్ర ఏర్పడితే తగ్గుతాయని ఆశించారు విశాలాంధ్ర ఏర్పడితే ఆక్కడి భూస్వాములు ఇక్కడి భూస్వాములు కలసి ప్రజాస్వామిక శక్తులను దెబగొట్టటానికి ప్రయత్నించినప్పటికి మనం బుద్ధిచెప్పవచ్చని, అందరు ఆశించారు కాని విశాలాంధ్ర ఏర్పడిన తరువాత అభివృద్ధికరమైన న్యాయ సమ్మతమైన కార్యక్రమమును ఈ ప్రభుత్వం చేయటములేదు పైగా భూస్వాములకు తోడ్పడే చట్టములనే తీసుకురావటం జరుగుతోంది 'కోఆపరేటివ్ సొసైటీలకు ఇది వర్తించకుండా చెయండి' అని చెప్పితే మంత్రిగారు అలాచేయటానికి నిరాకరిస్తున్నారు. కోఆపరేటివ్ సొసైటీలలోని షేర్‌హోల్డర్స్‌ను విడివిడిగ గుర్తించి, విడీవిడిగా tax వేయటానికి ప్రయత్నించండి అని చెప్పినా మంత్రిగారు నిరాకరిస్తున్నారు

పెనెన్సీ యాక్టునుండి తప్పించుకోడానికి భూస్వాములు భూమిని "పడావా" పెడుతున్నారు దానిమీదకూడా tax వెయండి అని చెప్పినా మంత్రిగారు అంగీకరించటము రేదు 10 రూలు చెల్లించే వారిని మినహాయించటం సరిపోదు కనీసం 20 రూలవరకైనా ఒప్పుకోండి అని అడిగినా దానికి కూడా ఒప్పుకోకపోగా ఇక్కడ భూస్వాముల ఆదాయానికి సంబంధించిన పన్నును కూడా రద్దు చేయటానికి మంత్రిగారు పూనుకున్నారు అధ్యక్ష: మీరు రూలింగ్ ఇచ్చారు కనుక దానికి వ్యతిరేకంగా చెప్పే అధికారం నాకు లేదు కాని సూత్రప్రాయంగా చూస్తే ఈ పర్చార్జిచట్టం

మిస్టర్ స్పీకర్: దానిగురించి మాట్లాడకండి

శ్రీ కె యల్. నరసింహారావు - నేను మాట్లాడటంలేదు. ఈ చట్టాన్ని repeal చేయటం ఏవరిస్థితిలోనూ సరైనదికాదు 2, 3 ఎకరాలు వున్న వాకికి, 20 ఎకరాలువున్నవారికి కూడా ఒకే రకంగా పన్ను విధించే విధానం సరైనది కాదు. పార్టీ విభేదాలు లేకండా, అన్ని పార్టీలు విశాలాంధ్ర కావాలని కోరినవి. అలా కోరినవారిపై దెబ్బతీయటానికే ప్రభుత్వం తెచ్చే ప్ర

చట్టము ఉపయోగపడియున్నది. తెలంగాణా ప్రజలు ఆశించిన కోర్కెలను నాశనంచేయడానికి, వారి ఉద్రేకాలను రెచ్చగొట్టడానికి ఈ సర్చార్జి బిల్లు ఉపయోగ పడుతున్నది హైదరాబాదు ప్రభుత్వం తెచ్చిన ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు ఎట్టమును రద్దుచేయకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటకు ఎరిపించేయాలనే మేము సవరణ ఇచ్చాము దానిని మంత్రిగారు అంగీకరించాలని కోరుచున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అధ్యక్ష, ఇప్పుడు మనం చాలా దారుణమైన పరిస్థితిలో వున్నాము. ఆంధ్రప్రదేశ్ ఏర్పడితే ఇక్కడ వున్న అభివృద్ధి కరమైన భూసంస్కరణలు పన్నుల విధానమును కూడ ఆంధ్రకు వస్తాయని ఆశించాము "తెలంగాణలో వున్న భూసంస్కరణల శాసనాన్ని ఆంధ్రలో కూడా అమలు జరిపితే integration తేలిక అవుతుంది" అని ఆంధ్రరాష్ట్ర శాసనసభలో తమరు సెలవిచ్చారు

మిస్టర్ స్పీకర్ - నానంగతి చెప్పకండి It won't look well "

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - మనం ఇక్కడకు రాగానే తెలంగాణలో వున్న Tenants Protection Act ను ఆంధ్రప్రదేశ్ అంతలో అమలు చేయాలనే ఒక amendment తెచ్చాను అప్పుడు చట్టంయొక్క scope విస్తృతం చేస్తారేమో అని ఆశించాను కాని భూసంస్కరణల సమస్య రాకుండా పన్నుల విధానంపై ఆలోచనవచ్చింది "ఈనాడువున్న taxes సరిగాలేవు ప్రొగ్రెసివ్ చాక్సులు తీసుకురావలి. ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు తీసుకురావాలని" టాక్సేషన్ ఎంక్వైరికమిషన్ చెప్పింది, బీహారు, అస్సాము, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, హైదరాబాద్, తిరువాన్కూరు, మదరాసు, రాజస్థాన్ ఎన్ని రాష్ట్రాలలో ఈ ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు వేశారు మనకు వేయలేదు ఎప్పుడు వేస్తారా అని మనం ఎదురుచూచాము ఆది రాకపోగా ఆంధ్ర రాష్ట్రములో సర్చార్జి ఎచ్చింది దానికి, ఇవాళ ఎచ్చినదానికి, తేడా ఉన్నది భూమిమీద ఎంత శిస్తు వసూలు చేస్తారో అంత సర్చార్జివేస్తామని అప్పటి బిల్లులో వుంది. నేటి పన్ను మినహాయించుకొని, కన్సాలిడేటెడ్ ఫండ్‌లో వున్న 4 వ వంతుకే వేస్తామని అందులో లేదు "ఆరోజు ప్రొగ్రెసివ్‌గా వున్నాము. ఇప్పుడు రిగ్రెసివ్‌బేసిస్ మీద ప్రొగ్రెసివ్‌టాక్సేషన్ తీసుకు వస్తున్నా "మవి రెవెన్యూ మంత్రిగారు చెప్పారు

ముఖ్యంగా దీనికంటే, base కూడా, regressive కాకుండా వుండేది. ఒక్క Agricultural Income Tax మాత్రమే ఇదివరకు హైదరాబాదు రాష్ట్రంలో వున్న చట్ట ప్రకారం వారు ఆదాయాన్ని బట్టి క్రమక్రమంగా పన్ను పెంచారు మొట్టమొదటి 15 ఎండలకు ఎదలి పెట్టారు 15 ఎండల నుంచి 6 పైసలు, 9 పైసలు - యీ విధంగా పెంచుకుంటూ వచ్చారు కాని యిప్పుడు మనం తీసుకువచ్చే బిల్లు ప్రకారం భూమిని ఎవరు చేస్తున్నారో శిస్తుమీద base అయి వేస్తారని చెప్పారు అది తప్పు Progressive taxation అనేదానిలో ఎచ్చే ఆదాయం మీద equality మీద ఆధారపడడం అనేది ప్రధానసూత్రంగా ఉంటుందని ఆరోజున చెప్పారు ఈనాడు యీ బిల్లులో ఒక క్లాజును తీసుకువచ్చి అతికించి పెడితేనే అది పోయిందని చెప్పడం చాలా దారుణమైన విషయం అవుతుంది. కళా వెంకటరావుగారు మద్రాసులో రెవెన్యూ మినిష్టరుగా ఉప్పన్నుడు కాబోలు రాఘవేంద్రరావు కమిటీని వేశారు లేకపోతే, అప్పటికే వారి రిపోర్టు ఎప్పుడు ఎచ్చిందో నాకు సరిగా తెలియదు అసెంబ్లీలో వారు క్షుణ్ణంగా చర్చచేసి Progressive Taxation కావాలంటే యీ విధంగా రావాలి పాత taxation system మారాలి అని స్పష్టంగా వ్రాశారు ఆ తరువాత సుబ్రహ్మణ్యం కమిటీ వచ్చినప్పుడు ఎంతో regressive గా పోయి తలక్రిందులుగా మార్చాడిన కమిటీ కూడ "దీనిని గురించి ఆదాయం వస్తుంది" అని చెప్పింది ఇక్కడ వేసినటువంటి tax వల్ల లక్ష ఏబదివేల రూపాయలు వస్తోందని చెప్పారు కాని నైజాము సుగర్ ఫ్యాక్టరీ వారు 3,70,000 రు లు ప్రభుత్వానికి చెల్లించామని క్రింటి సంవత్సరం లెక్కలలో చెబుతున్నారు మొత్తం యీ ఎరిస్థితులన్నింటినీ ఆలోచిస్తే యీ taxation విధానాన్ని యింకొక మార్గానికి తీసుకుపోవాలని తెలుస్తుంది ఇక్కడ భూస్వాములపై యిదివరకే tax ఉన్నది కనుక యిప్పుడున్న చట్టంలో దానిని తగ్గించే ప్రతిపాదనను పెట్టి, దానితో పాటు, ఆంధ్రజిల్లాలలో ఉన్నటుపంటి పెద్ద భూస్వాములకు రక్షణ కల్పించి, యీవేళ ఎక్కువ tax వేయడానికిఉన్న సావకాశాలను మినహాయించి,క్రిందిరైతాంగము పైన tax రుద్ది రాజగోపాలాచారి గారి time లో కంటే అన్యాయం చేశారు. 50 ఎకరాలవరకూ మినహాయింపు యివ్వాలని రాజగోపాలాచారిగారి time లో బిల్లు తీసుకువస్తే, యీ వేళ 10 ఎకరాల వరకు మినహాయిస్తున్నారు. ఇది కొంత వరకు న్యాయమే కాని తక్కిన ఆ 40 ఎకరాలవరకు

హెచ్చుపడదు చిన్న రైతాంగం మీద పూర్తిగా పన్నులు వేసి వారికి రక్షణ యిచ్చేటట్లు చేసే ఆర్థికవిధానం సామాన్య ప్రజానీకానికి ఉపయోగపడేదికాదు Planning కు కూడా డబ్బు సంపాదించేది కాదు ఇది ధనవంతులకు మాత్రమే రక్షణ యిస్తుంది దీనిని ఎంతమాత్రం సహించడానికి వీలులేదు దీనిని ఆంధ్రప్రదేశ్ అంతకూ అనువర్తించేటట్లు చేస్తే చాలా ఉపయోగ పడుతుంది ప్రభుత్వానికి డబ్బు వస్తుంది కేంద్ర ప్రభుత్వం కోరిక నెరవేరు తుంది ప్లానింగు ఆదర్శాన్ని అమలు చేసిన వాళ్ళం అవుతాము - ఎక్కువ ఆదాయం సంపాదించిన వాళ్ళం అవుతాము ఉన్నవారి మీద పన్నులు వేసిన వాళ్ళం అవుతాము లేనివారిని రక్షించిన వాళ్ళం అవుతాము అందువల్ల లేనివారిని రక్షించి, వున్నవారిమీద పన్నులు వేయాలి అంతేకాని వున్నవారిని రక్షించేందుకు లేనివారిమిద పన్నులు వేయవద్దని చెబుతున్నాను

శ్రీ పి నరసింగరావు - అధ్యక్ష, హైదరాబాదులో 7 సంవత్సరాల నుంచి ఉన్న Agri Cultural Income Tax ను repeal చేయాలని మంత్రిగారు యీ బిల్లులో తీసుకువచ్చారు Repeal చేయకుండా, మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు వర్తింపజేయాలని నా సవరణద్వారా నేను కోరుతున్నాను ఈ బిల్లులో exemption కు సంబంధించినంతవరకు, gradation కు సంబంధించినంతవరకు ప్రతిపక్ష సభ్యుల తరపునుంచి ఎన్నో సవరణలు తెచ్చి ఒత్తిడి చేసినా కూడా మంత్రిగారు ఒకటైనా అంగీకరించకుండా త్రోసిపుచ్చారు అంతేకాకుండా, తెలంగాణాలో progressive system ప్రకారంవుండే Agricultural Income Tax ను repeal చేస్తున్నారు దీనికి కారణమేమిటంటే దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయంలేదు అనేది మంత్రి గారి సమాధానం హైదరాబాదులో దీనిని అమలులోనికి తెచ్చిన మొదటి సంవత్సరం 11 లక్షల రుపాయల ఆదాయం వచ్చింది తదుపరి వెంటనే యిక్కడి జమీందారులు, పెద్ద భూస్వాములు ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తే అమలులోకి తీసుకురాకుండా అట్టేబెట్టి ప్రతి తాలూకాలోనూ ఒకరిద్దరి భూస్వాములనుంచి మాత్రమే పన్ను తీసుకొని, మిగిలినవారిని వదలిపెట్టి యిది పనికిమాలిన దనే అభిప్రాయానికి వచ్చే పరిస్థితిని కలుగజేశారు.కాని, వానివల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం రాదనే విషయం సమంజసమైనది కాదు హైదరాబాదులో land holding census జరిగాయి. Family నిర్వచనంలో అవి సరైనవి కావు అని ఎన్నో భేదాలున్నాయి వీటిని అలావుంచి land census ను baseగా తీసికొని అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు calculate చేసినట్లయితే

ఒక్క-తెలంగాణాలోనే దాదాపు 27,682 భూస్వాములు దానిక్రిందకు వస్తారు మనలెక్కలనే ఆధారంగా తీసుకుందాము. 100 standard acres అని నిర్వచనం జరిగింది 100 ఎకరాల భూమి కలిగినా, కనీసం వ్యవసాయోత్పత్తి లెక్క చూసుకున్నా కాని 5 వేల రూ॥ల వరకూ ఉంటుంది 5 వేల రూ॥లలో 3 వేల వరకు exemption తరువాత 2 వేల రూ॥ల మీద tax ఉన్నది ఆ 2 వెల రూపాయల మీద రూపాయికి 9 పైసల చొప్పున పన్ను ఉంటుంది

తరువాత 2 వేలమీద 18 పైసల చొప్పున, ఆ పిమ్మట 5 వెలమీద 36 పైసల చొప్పున యీవిధంగా యిదివరకు అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సుఉన్నది కాని ఈనాడు 2వందల ఎకరాల భూమి ఉన్నవాడు averageనఒక 50రూ లు మాత్రమే surchaige చెల్లించవలసి ఉంటుంది కాని అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును వర్తింపచేసినట్లయితే, అతను మొత్తం 304 రూ॥లు చెల్లించవలసి ఉంటుంది ఈ విధంగా 304 రూలు చెల్లించవలసిన భూస్వామి కేవలం 50 రూ లు మాత్రమే చెల్లించగా, 250 రూ లు exemption దొరుకుతోంది అదేవిధంగా, 500 stardaid acies గల ఎకరానికి 50 రూ ల చొప్పున ఆదాయం లెక్క చూసినట్లయితే, 25వేల రూ ల ఆదాయం ఉంటుంది దానిమీద అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు లెక్క ప్రకారం 1944 రూ.లు అవుతుంది కాని యిప్పుడు వారు చెల్లించే సర్చార్జి కేవలం 125 రూ లు మాత్రమే వారికి దాదాపు 1700 నుంచి 1800 రూ లు exemption దొరుకుతోంది అదేవిధంగా 300 ఎకరాలున్నవారిని చూచినట్లయితే, అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు ప్రకారంగా 913 రూలు చెల్లించవలసి ఉంటుంది. కాని యిప్పుడు దీనివల్ల 75 రూలు మాత్రమే చెల్లిస్తాడు మిగితా డబ్బు అంతా exemption దొరుకుతుంది మొన్న మంత్రిగారు మాట్లాడుతూ "ఆకాశంమీదనున్నవారిని క్రిందికి, క్రిందనున్న వారిని ఆకాశం మీదికి చేర్చి సమానత్వం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము" అన్నారు వారు చెప్పినమాటలకు, యిప్పుడు వారు తీసుకు వచ్చిన బిల్లుకు రెంటికీ ఏ మాత్రం పోలికలున్నాయో తమరే గమనించాలని మనవి చేస్తున్నాను. ఆ విధంగా ఆకాశంమీద ఉన్నవారిని అక్కడ ఉండనీయకుండా యింకా పైకి తీసుకు పోతున్నారు. క్రిందనున్నవారిని యింకా పాతాళలోకంలోనికి తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లుద్వారా యిదే స్పష్టమౌతున్నది కేంద్ర ప్రభుత్వంచేత నియమింపబడిన కమిటీ, ప్లానింగ్

కమీషన్‌కూడా యీ taxation గురించి కొన్ని స్పష్టమైన recommendations చేశాయి Agricultural Income Tax ను impose చేయుటకు recommend చేసినవి Surcharge ని కేవలం local bodies కే ఎవరి పెట్టాలని కూడా సూచించింది Taxation system ను ఎక్కడా, క్షుణంగా పరిశీలించిన తరువాత చేసిన యీ రికమండేషన్సును కూడా లేకుండా, ఉన్నదానిని కూడా తీసివేయడం అన్యాయం ఇది సమంజసమైన విషయం కాదని గమనించాలని మనవి చేస్తున్నాను ఒక వైపున డబ్బు కావాలంటున్నారు, Plan విజయవంతం కావాలంటారు ఇటువంటివన్నీ కావాలని చెబుతూ, ప్రభుత్వానికి ఆదాయంవచ్చే sources నన్నింటినీ కూడా తొలగించి, పెద్ద పెద్ద భూస్వాములకు, శ్రీమంతులకు exemption యివ్వాలని ప్రయత్నిస్తూండడం సరైనదికాదు తెలంగాణాలో వచ్చే Agricultural Income Tax కంటె ఆంధ్రలో ఎక్కువ వస్తుంది. ప్రభుత్వం వారిచ్చిన లెక్కలను బట్టి ప్రతి విషయంలోనూ అక్కడ double production ఉన్నట్లు తెలుస్తోంది ఎకరానికి ఆంధ్రలో 1228 పౌన్లు అయితే, తెలంగాణాలో 707 పౌన్లు మాత్రమే ఉన్నది అదే విధంగా ఏదికున్న చూచినా తెలంగాణాలో కంటె ఆంధ్రలో ఎక్కువ ఉత్పత్తి అవుతున్నట్లు స్పష్టమవుతున్నది అక్కడ ఆదాయం ఎక్కువ ఉన్నది కాబట్టి యీ Act ను అక్కడకూడా ఎర్పింపచేస్తే చాలా ఎక్కువ ఆదాయం వస్తుంది అక్కడి భూమి పంపకాలు జరిగి, భార్యపేర, పిల్లలపేర, వ్రాసిన తరువాత కూడా 50, లేక 100 ఎకరాలకుపైగా ఉన్నవారు కొన్ని వేలమంది ఉండి తీరుతారు కాబట్టి యీ Act ను repeal చేయకుండా ఆంధ్రకు కూడా extend చేయాలని మనవిచేస్తున్నాను ఎట్లా అయితేనేం సర్చార్జి బిల్లును pass చేస్తున్నారు. Agricultural Income Tax ను ఆంధ్రకు కూడా వర్తింపచేసినట్లయితే, యీ సర్చార్జి వల్ల పేదవారికి జరిగే అన్యాయం కూడా balance అయిపోతుంది దీనివల్ల progressive element వస్తుంది Surcharge ఎల్ల progressive element రాదు Slab rates gradation ప్రకారం ఒకెసారి 100 నుంచి 500 వరకూ 2½ నయాపైసలు చెల్లించవలసి ఉంటుంది, కాని Agricultural Income Taxను కూడా వర్తింపచేసినట్లయితే ఎక్కువ డబ్బు ఎస్తుంది ఎక్కువ సంపాదించేవారు ప్రభుత్వానికి ఎక్కువగా ఇవ్వవలసి ఉంటుంది చిన్నవారికి, నీటి వనరులను బాగు చేయడానికి, విద్య, వైద్య సౌకర్యాలను కలిగించి చిన్న రైతాంగం మీద పడే బరువును తగ్గించడానికి మంచి అవకాశం ఉంటుంది కాబట్టి నా సవరణను మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను,

శ్రీ కె. వెంకటరావు - అధ్యక్షా, మళ్ళీ ఒక general discussion జరిగింది ఈ విషయాన్ని గురించి ఇదివరకే గౌరవ సభ్యులందరూ ప్రస్తావించారు దానికి రెండు మాట్లు సమాధానాలు చెప్పుకోడం జరిగింది మళ్ళీ యీ clause కు amendment వచ్చినది ఇది వారి దృష్టిలో ముఖ్యమైనటువంటి clause కావచ్చు కాని మళ్ళీ దీనిపై కూడా అంత చర్చ జరగడం అవసరమైనదని తమరూ భావించారు, వారు కూడా భావించారు ఇప్పుడు ఈ వేళ జరిగిన చర్చలో ప్రొత్తిద్దైన విషయం ఏమీ రాలేదు మళ్ళీ బీద, సాద, ప్రభుత్వానికి వచ్చే డబ్బు పోగొట్టుకుంటున్నారు, అని చెప్పారు విశాలాంధ్ర, తెలంగాణా వాదం కూడా దీనిలో వచ్చింది వీటికి ఈ clause కి ఏమి సంబంధమో నాకు తెలియడం లేదు Clause No 9, ప్రకారం Hyderabad Agricultural Income - Tax ను రద్దు చేయాలని పెట్టాము దానికి ప్రధానమైన కారణములను మనవి చేశాను రెండు లైనులమీద లైలు నడుస్తుంది కాని, ఒంటిలైను మీదనే నడవదు ఇప్పుడు మనకు Planning Commission ను అధారిటీగా quote చేస్తున్నారు అవసరం వచ్చినపుడు Taxation Enquiry Committee కావలసి వస్తుంది, Planning Commission Report కావలసి వస్తుంది అవసరంలేనప్పుడు ఇంకా వేరే గ్రంధాలు కావలసి వస్తాయి సరే ఆ చర్చకు మళ్ళీ నేను కూడా దిగితే ఈ వ్యవహారం పొడుగౌతుంది ఇప్పుడు నేను మనవి చేసేదేమిటంటే, ఒక ప్రక్క Planning Commission వారు ceiling తక్షణం ప్రతిరాష్ట్రంలో ప్రవేశపెట్టమని చెప్పారు, హైదరాబాదులో ఉన్నటువంటి ceiling ప్రకారం 3,600 రూపాయలు ఆదాయం మీద Agricultural Income Tax ఉంది మొట్టమొదట 3,000 రూపాయల మీద తీసేసి, దానిపైన 3500 రూపాయల దాకా ఒక రేటు పెట్టారు 3500 minimum rate ఉంటే 3,600 రు.లు ceiling కు హైదరాబాదులో Agricultural Income-Tax ఏమి వస్తుంది ఎన్ని రకాల గుణింతాలు వేసినా నాకు కన్పించడంలేదు ఇంక ఉన్న విమర్శనలల్లా నేను ఏమీ విన్పించుకోకుండా ఉండడం ఇందాకా ఒక సూక్ష్మ బుద్ధిగల సభ్యులు "మీరు సీలింగ్ ఇంత పెడుతున్నామని చెప్పలేదు కాబట్టి మేము ఇవన్నీ చెపుతున్నాము" అన్నారు. Ceiling పెట్టడం నిశ్చయమైంది. Bill రానున్నది ఇవన్నీ ఆలోచించకుండానే మీ ముందర ఈ repealing bill పెట్టలేదు. ఏదో 3,600 రూపాయలనో,

ఏదో ఒకటి ceiling రావడానికి సిద్ధంగా ఉంది ఒక మూలేమో Agricultural Income Tax కావాలి. ఇంకొక మూలేమో land మీద ceiling కావాలి ఈ రెండూ అనుభవ పూర్వకంగా అమలులోకి వస్తే Planning Commission కానివ్వండి, Taxation Commission కానివ్వండి. వారు ఆ State యొక్క అవకాశాన్ని బట్టి చేసుకోవలసినదనే వ్రాశారు దానికి కారణం ఉంది వారు తెలివితక్కువవారు కారు కొన్నిచోట్ల పెద్ద పర్వతాలున్నాయి వాటిమీద తేయాకువేస్తారు Coffee వేస్తారు. ఇంకొక పంట కూడా వేస్తారు వాటినన్నింటిని వేసేవారికి ఎకరాలు మీద లెక్కవేయడానికి వీలులేదు ఇదివరకు జమీందారులు ఉండేవారు అందుచేత Agricultural Income tax అవసరం లాభం, దానికి ఆదాయం వచ్చేది. కనుక Agricultural Income Tax పని చేసేది. Agricultural Income Tax యొక్క conception ఒక 10, 15 సంవత్సరాలలో late గా వచ్చింది జమీందారీలను రద్దుచేశాము ఎక్కువ ఆదాయం వచ్చేవారెవరూ లేరు నేడు భూస్వాములు, పున్నవాళ్లు లేకపోలేదు, ఇంకా అందర్నీ పూర్తి చేయలేదు అది యిప్పుడు పూర్తి అవుతుంది అందుచేత మనం 30 ఎకరాలో, 25 ఎకరాలో, 20 ఎకరాలో ఏదో ఒకటి ceiling పెట్టామనుకోండి అటువంటి ceiling పై ఆదాయం వచ్చేటటువంటి వాడికి Income Tax యివ్వడానికి base మరీ తక్కువ పెట్టాలి 1000 రూపాయలు ఆదాయం ఉన్నవాడు Agricultural Income Tax యివ్వాలని పెట్టాలి. అలా పుచ్చుకోవడం మంచిదా? ఎకరంమీద పుచ్చుకోవడం మంచిదా? పండిన పంటను బట్టి పుచ్చుకోవడం మంచిదా? అనేటటువంటి విషయం వివరించి ఏ ఒకంగా మనం taxation మార్పు చేయాలనే విషయమై ప్రభుత్వం చర్య తీసుకుంటుందని, పదేపదె మనవిచేస్తున్నాను అందువల్ల నేను చెప్పినటువంటి ఈ విషయాలు ఆలోచించుకున్నట్లయితే ఈ వేళ ఈ 9వ clause ఉండవలసినటువంటి ఆవశ్యకత ఏర్పడుతుంది మేము, మా మనస్సులో land ceiling తెలంగాణాలోనే కాదు, ఆంధ్రకు కూడా పూర్తిగా apply చేయాలని చాలా దృఢంగా ఉన్నాం Ceiling ఎప్పుడైతే apply అయినదో అప్పుడు high ceiling పనికి రాదు. ఏదో moderate ceiling కావాలి ఆ సీలింగ్ ద్వారాకూడా income tax తీసుకొనేటటువంటి ఆవశ్యకత మన అనుభవంలో ఎక్కడా కన్పించడం లేదు. కనుక యీ Agricultural Income Tax Act ఊరికే పెట్టుకొని సంతోషం కోసం దానిని నడిపించు

కొవలసిన అవసరం లేదు అయినా ఒక విషయం మనవి చేస్తాను రెవు వెయబొయే కమటీవారు ఆలోచించేటప్పుడు, మిగిలిన అన్ని taxes కలిపి ఒక simple Agricultural Income Tax with a low base పెట్టుకుంటే మంచిదా అనేటటువంటి విషయం ఆలోచించుకోవాలి. Punjab లో sliding scale system ఉన్నది 4 ధాన్యపు బస్తాలు అమ్మితే ఆ ధరపైన అర్ధ రూపాయి, 8 రూపాయలు అయితే రెండు రూపాయలు చొప్పున యిలాంటి sliding scale మీద tax వేస్తారు భూమిమీద ధాన్యం పండించకపోతే మీకు తిండి, తిన్నంత వరకు పన్ను లెదు Market లో ఒక బస్తా అమ్మితివా పావలా ఈ విధంగా అయితే 5 వేల రూపాయలు యియ్యి అని పుచ్చుకొవచ్చు ఈ రకంగా alternatives అనేకం ఉన్నాయి. ఆ progression అనేక రకాల పెట్టటానికి ఆలోచించడానికి మొత్తం basic tax structure ను మార్చడానికి యత్నం చేసేటపుడు యివన్నీ అవసరం కావచ్చు కాని దీనిలో ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఏదో హిమాలయ పర్వతాలలోకి పైకి ఎత్తాలన్నా అది నాకు చేతకాదు పాతాళంలోనికి తొక్కాలన్నా నేను వామనావతారం కాదు అందుచేత ఈ రెండూ లేవు మేము ఈ భూమిమీద బ్రతకదలచుకున్నాము ఆ హిమాలయాలకు, సముద్రానికి మధ్యగల భారత ఖండంలో ఉన్నటువంటి ప్రజలయొక్క, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి జనం యొక్క అభ్యుదయం మాకు కావాలి మా కంటికి పేదవాడు, భాగ్యవంతుడు, ఒక్కటే ఈ యిద్దర్నీ కలిపి ఏ రకంగా మన దేశాన్ని భాగ్యవంతం చేయాలి అనేటటువంటి విషయాన్నే మనం ఆలోచించవలసి ఉన్నది కాని ప్రతిమాటు వాడు, వీడు అని మనస్సులోనో, లేకపోతే తమకున్న అనుభవాలను దీనిలోనికి తీసుకువచ్చి చర్చను దూరం తీసుకు వెళ్ళడం అనవసరమైన విషయమని ఖచ్చితంగా మనవి చేస్తున్నాను ఈ ప్రభుత్వం యొక్క ధర్మం, నిశ్చయం భూసంస్కరణలు తీసుకోవడంలో ceiling పెట్టాలని, అంతే కాకుండా ఈ వేళ ఉన్నటువంటి పన్ను వసూలు చేసే పద్ధతుల్ని అన్ని tax లను revise చేసి అందరికీ అర్థం అయేటట్లు, ఎక్కువగా ఆదాయం వచ్చేటట్లు, పేదవాళ్ళకు కష్టం కల్గనటువంటి రీతిని ఒకే taxation system ను తీసుకు రావడానికి నిర్ణయించుకున్నాం. ఆ నిర్ణయాన్ని మేము ఎవరు వ్యతిరేకించినప్పటికీ దీనిని తీసుకు వెళ్ళగలం దానికి ప్రజల ఆమోదం మా యొక్క పద్ధతిమీద ఆధారపడి

ఉంటుంది అది తరువాత విషయం అందువల్ల నేను ఈ amendmentను మొగతా వాటినికూడా పూర్తిగా oppose చేస్తున్నాను

మిస్టర్ స్పీకర్ - 9 వ క్లాజును తీసెయాలనేది మొదటి సవరణ

'For the existing clause 9, substitute the following

'9 The Hyderabad Agricultural Income Tax Act,1950 (Hyderabad Act XIII of 1950) is hereby extended to the whole of the State of Andhra Pradesh'" అనేది రెండవ సవరణ దానిని ఇపుడు ఓటుకు పెడతాను

Sri R. Lakshmnarasimham Dora (*Tekkali*) - On point of order, Sir!

(శ్రీ పి సుందరయ్య - ఓటింగుకు వచ్చేముందు point of order ఎలా వస్తుందని నేనే point of orderను raise చేస్తున్నాను

Sri R Lakshmnarasimham Dora – Sir, this amendment requires the sanction of the Governor as it is for levying a new tax. There is no such tax in the former Andhra State The Opposition want to introduce by an amendment a new tax which requires the sanction of the Governor I do not think it requires to be voted upon At any stage, a point of order can be raised The Speaker has an inherent right to rectify any mistake

Mr. Speaker-I agree that I have a right to decide at any stage when a question, or point of order is raised ఇప్పుడున్న question ఏమిటంటే అసలు Hyd Agricultural Income Tax ను repeal చేయడానికి అధికారం ఉందా లేదా అనేది. Repeal చేయడానికి యీ బిల్లులో పెట్టిన ప్రొవిజన్ intra vires అనే ruling ఇచ్చాను.

కొన్నిజిల్లాలలో ఉన్న అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును అన్ని జిల్లాలలోనూ విధించవలెనని యీ సవరణ అందువల్ల అది ఆర్డరులో లేదని అనుకుంటున్నాను

శ్రీ కె యల్ నరసింహారావు - శ్రీ లక్ష్మీనరసింహంగారు చెప్పిన అభ్యంతరం సరియయినది కాదు ఈ చట్టము ఇప్పుడు మన స్టేటులోని కొన్ని జిల్లాలకు వర్తిస్తుంది దానిని ఇతర జిల్లాలకు కూడా వర్తింప చేయాలనేదే మా సవరణ ఉద్దేశ్యము ఇది కొత్తపన్ను కాదు అందువల్ల యీ సవరణ ఆర్డరులో ఉన్నదని మనవిచేస్తున్నాను

మిస్టర్ స్పీకర్ - శ్రీ నరసింహారావుగారు చెప్పిన దానిలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమీలేదు లీగల్ పొజిషన్ ఏమో వాడు సరిగా చెప్పలేడు శ్రీ సుందరయ్యగారి అభిప్రాయము తెలుపగోరుతాను

శ్రీ పి సుందరయ్య అధ్యక్ష, ఇది కొత్త టాక్సు కాదని నా అభిప్రాయము. ఇదివరకే మన రాష్ట్రంలో కొన్ని జిల్లాలకు వర్తిస్తున్న యీ చట్టాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వర్తింపజేయమనే మా సవరణ ఇప్పుడున్న టాక్సు రేటును పెంచవలసిఉంటే ముందుగా గవర్నరుగారి ఆమోదము పొందవలసి ఉంటుంది కాని ఒక ప్రాంతములో అమలులోనున్న దానిని రాష్ట్రములోని తక్కిన ప్రాంతాలలోకూడా అమలు చెయమని చెప్పేందుకు గవర్నరు గారి ఆమోదం పొందనక్కరలేదు ఇది మనీ బిల్ క్రిందకు రాదు అందువల్ల మా సవరణ ఆర్డరులోనే ఉన్నదని మనవిచెస్తున్నాను

శ్రీ కె వెంకటరావు - ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పుడు మన ఉభయప్రాంతముల లోని శాసనములను సమన్వయం చేసుకొనే విషయమై కొన్ని నిర్ణయాలు చేసుకొన్నాము కాన్‌స్టిట్యూషన్ చట్టం ప్రకారము యీ ఉభయ ప్రాంతాల లోని శాసనములను సమన్వయం చేయడానికి కాని విడదీయడంగాని శాసన సభవారి ఆమోదముతోనే చేయవలసియున్నది కాని మా అంత మేము ఎక్స్టెన్డు చేయడానికి వీలులేదు అదికూడా గవర్నమెంటు మాత్రమే చేయ వచ్చును కాని అనధికార సభ్యులకు ఆ అవకాశం లేదు ఒక ప్రాంతము లోని చట్టాన్ని మరొక ప్రాంతానికి వర్తింప చేయాలంటే గవర్నరుగారి శాంక్షన్ పుచ్చుకోవాలి. మేము గవర్నరుగారి విశ్వాసాన్ని చూరగొని వారి మంత్రులము అయినప్పటికి ఒక అర్ధణా పెంచుదామన్నా తగ్గిద్దామన్నా గవర్నరుగారి పెర్మిషన్‌ను తీసుకోకుండా బిల్లును ప్రవేశపెట్టటానికి వీలులేదు. ప్రతిదానికి గవర్నరుగారి శాంక్షన్ పుచ్చుకొనే మేము మీ దగ్గరకువస్తున్నాము శ్రీ అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు నిన్నను 25 నయాపైసలు వున్నను 50 నయాపైసలు పెంచవలెననే సవరణను ముందుగా గవర్నరుగారి ఆమోదము

పొందరేవనే కారణంచెత త్రోసివేశారు అంతకంటే విస్తృతమైన సవరణ యిది హైదాబాదులో ఉన్న పన్నులను కొన్నిటిని తీసివేసేటటు ఏంటి హక్కు. యీ సభయొక్క అమోదముతో, ప్రభుత్వానికి ఉన్నది. ఐతే పన్నును తగ్గించాలన్నా, హెచ్చు చేయాలన్నా గవర్నరుగారి ఆమోదము పొందవలెనని ఇదివరకే చెప్పాను అందువల్ల ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును ఆంధ్రలోకూడా విధించడానికి అవకాశములేదు దానికి వెరే బిల్లు తీసుకొని రావలసి యున్నది అందుపెల్ల యీ అమెండుమెంటు ఎర్రదుగో లేదని మనవిచేస్తున్నాను

Sri E. Ayyapu Reddy (Nandikotkur-General) Sir, yesterday on a point of order raised by the Minister for Social Welfare in connection with the discussion of the very same bill, the Speaker was pleased to rule out on amendment suggested by Sri Basava Manaiah (or by some other hon Member) increasing the table of charges Even that was ruled out as out of order as the amendment required the sanction of the Governor This, all the more, requires the sanction of the Governor because it is a direct tax on the Andhra area where there is absolutely no such tax now. Yesterday's ruling of the Speaker applies to the facts of this amendment also.

[*Sri Pillalamarri Venkateswarlu rose in his seat*]

Mr Speaker - Will the hon Member resume his seat?

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అధ్యక్ష, నేను ఈ విషయంలో law point చెప్పదలచుకున్నాను నాకు అందుకు అవకాశమీయాలి

[*Sri Vavilala Gopalakrishnaiah* rose in his seat]

Mr. Speaker :- I have a right to call whomsoever I want, If I feel that if Sri. Ayyapu Reddy knows law better than Sri Venkateswarlu I can call him Now it is a question of law Therefore, hon Members Sri Venkateswarlu and Sri Vavilala Gopalakrishnaiah cannot

question my discretion Hence I request them to resume their seats unless some other new law point is raised

Sri Pillalamarri Venkateswarlu - I am rising on a point of Order

Mr. Speaker - Order, Order

Sri G. Yellamanda Reddy (Kanigiri) - I rise on a new point of Order

* శ్రీ జి యల్లమంద్రా రెడ్డి - అధ్యక్ష, ఒక సభ్యునకు లా తెలియదు మరొకరికి లా తెలుసును అందువల్ల ఆ సభ్యుని మాట్లాడమంటున్నాను అని చెప్పడము సరికాదనుకుంటాను లా పాస్ అయినంత మాత్రముచేత లా తెలుసునని కాని రెవెన్యూ మంత్రిగా ఉన్నంతమాత్రాన రెవెన్యూ వట్టాలన్నీ తెలుసునని కాని అనుకోనక్కరలేదు కాబట్టి యీ విషయమై రూలింగు ఇవ్వవలసినదని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ - దీనిని గురించి అంత పట్టించుకోరు అనుకుంటాను సాధారణంగా పార్టీలీడర్లను పిలుస్తూ ఉండడం పరిపాటి అంతమంది సభ్యులను మాట్లాడ నిచ్చినట్లయితే కార్యక్రమాన్ని తొందరగా ముగించుకోలేము లా తెలిసిన వారికి తెలుస్తుంది, లేనివారికి లేదు అదికాదు ముఖ్యమైన ప్రశ్న యీ సవరణ సరిగా ఉన్నదా లేదా అనే విషయమై అనుభజ్ఞులైన న్యాయవాదుల అభిప్రాయాలు తెలుసుకొనుటకై నేను ప్రయత్నించాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - ఇప్పుడు దొరగారు raise చేసిన పాయింట్

మిస్టర్ స్పీకర్ - గవర్నరుపర్మిషన్ కావలెనా, లేదా, చెప్పండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - Tax పెంచ్చిస్తే (raise) చేస్తే కావాలి.
మిస్టర్ స్పీకర్ - Extend చేస్తే అక్కర లేదంటారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - అధ్యక్ష, 1953 లో ఆంధ్ర రాష్ట్రంఏర్పడిన తరువాత మంత్రుల జీతాలు increase చేస్తూ గవర్నరుగారి పర్మిషన్ తీసుకోకుండానే, బిల్లును ప్రవేశపెట్టారు దొరగారికి కూడ గుర్తు. అప్పుడు

నేను point of order తెచ్చాను గవర్నరుగారి పర్మిషన్ లేకుండా అమెండింగ్ బిల్లు తీసుకు వస్తున్నారు కాబట్టి వీలుకాదని చెప్పాము అప్పుడు పర్మిషన్ అక్కర్లేదని రూలింగ్ యివ్వటం జరిగింది ఇప్పుడు కొత్తగా పన్ను increase చేస్తూ ఏమీ ప్రవేశపెట్టరేదు మేము లాయర్సుము కాక పోవచ్చును, కాలేజీలలో ఏమి 'లా' చెపుతారో మాకు తెలియుక పోవచ్చును కాని మా అనుభవములో చూస్తే అమెండింగ్ బిల్ ప్రవేశపెట్టినప్పుడు గవర్నరుగారి పర్మిషన్ తీసుకొనలేదు ఇప్పుడు మేము Point of order raise చేస్తే rule out చెయుట జరిగింది హైకోర్టుకు పోయి రిట్ వేసినాకూడా, స్పీకరు యిచ్చిన రూలింగునే uphold చేశారు అందువల్ల హైకోర్టు decision కూడ యిప్పుడు మేము ప్రవేశ పెట్టిన దానికి అనుకూలంగా ఉన్నదని చెపుతున్నాను ఇప్పుడు అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును రద్దు చేయాలని ఒక బిల్లు తెచ్చారు అది extend చేయాలని మేము కోరుతున్నాము. అందులో money provision గురించి ప్రత్యేకంగా ఎంత ఖర్చు అవుతుందనేటటువంటి విషయాలు deal చేయుటలేదు. కాబట్టి దీనిలో money matters involve అయిఉన్నందున గవర్నరుగారి పర్మిషన్ తీసుకొనవలెనని వారుగారు raise చేసిన Point of order యిక్కడ మా అనుభవంలో చూసిన పూర్వపు practice ను బట్టి, వ్యతిరేకంగా కనపడుతున్నది అందువల్ల దీనిమీద రూలింగ్ యిచ్చేటప్పుడు పూర్వపు రికార్డులుకూడా refer చేయమని కోరుతున్నాను ఇందులో గౌ సభ్యుల యొక్క fundamental right, involve అయిఉన్నది మేము finance question లోనికి పోకుండా extend చేయమని మాత్రమే అడుగుతున్నాము కాబట్టి ఆ విషయం దృష్టిలో ఉంచుకొని మాకు అనుకూలంగా రూలింగ్ యివ్వమని కోరుతున్నాను

Sri R Lakshmanarasimham Dora – Sir, I am afraid my friend Sri Pillalamarri Venkateswarlu has not quoted us correctly as regards the previous precedent But whatever it is, by a precedent we cannot overlook the Constitution itself This is a financial measure It is provided in the Constitution itself that on bill dealing with finance can be introduced in a House without the previous sanction of the Governor If the Bill is not introduced, it cannot be passed. Even in the initial stage, the Bill cannot be

introduced without the previous sanction of the Governor A Bill also includes a provision therefor My hon Friend Sri Pillalamarri Venkateswarlu wants to quote a precedent and on the strength of that precedent he wants the Chair to give a ruling in his favour I submit, whether he is right or wrong or whether there was a precedent or not, it is immaterial for us Any precedent which contravenes the provisions of the Constitution cannot be taken into account Even if there be such a precedent, it cannot be admitted by the Chair now, Sir

Mr Speaker - Now the amendment is that that law which imposes a tax on some portion of the State should be extended to the other area also It is imposing a new tax on people of the erstwhile Andhra area I am upholding the point of order raised by Sri Lakshminarasimham Dora, and therefore I rule this amendment out of order

Amendment No 54 is for the deletion of Clause 9 The Clause may be voted down when it is put to vote if the House is in favour of its deletion.

Mr Speaker - The question is

"That Clause 9 stand part of the Bill"

The motion was adopted

Sri P. Sundarayya - I demand a division, Sir

The House then divided

Ayes 100, Noes 45

The motion was adopted

Clause 9 was added to the Bill

Clause 2

Sir K. Venkata Rao – Sir, I beg to move that

'In clause 2 for sub clause (v), substitute the following

"Revenue Divisional Officer means the Revenue Divisional Officer in whose jurisdiction the taluk in question is situate or an Officer of the Revenue Department not lower in rank than a Revenue Divisional Officer empowered by the Governament in this behalf' "

Mr Speaker Amendment moved

(Pause)

Mr Speaker - The question is

"In Clause 2, for sub-clause (v), substitute the following

'Revenue Divisional Officer means the Revenue Divisional Officer in whose jurisdiction the taluk in question is situate or an officer Of the Revenue Department not lower in rank than a Revenue Divisional Officer empowered by the Government in this behalf.'

The motion was adopted

Sri B Sankaraiah - (Buchireddipalem - General) Sir, I beg to move

"Delete completely Explanation I of Clause 2 "

Mr. Speaker Amendment moved

*శ్రీ బి శంకరయ్య - అధ్యక్ష: Explanation I లో సర్చార్జి కొన్నింటిమీద వదులుందని చెప్పాము. Explanation II లో యీ సర్చార్జి కొన్నింటి

మిన పడదని చెప్పారు "ఏ ఇనాం గ్రామాలైతే ఎస్టేట్లు అవుతాయో, అటువంటి ఎస్టేటు గ్రామాలమీద యీ పన్ను పడదని Explanation II లో చెప్పారు Explanation I లో ఎస్టేట్లు కానటువంటివి ఇదివరకు మనం రైత్వారీ full assessment మినహాయించబడినటువంటి ఎస్టేట్ల మీద కూడా యీ సర్చార్జి పడుతుందని చెప్పారు మామూలు assessment కూడా వేయకుండా, మినహాయించినటువంటి ఎస్టేట్లు అనేకం ఉన్నవి చాకిరి ఇనాములుగా ఉన్నటువంటి చిన్నచిన్న ఇనాములు యీ విధంగా మినహాయించబడినవి ఉన్నవి

"Provided also that no assessment under this sub section shall be leviable where a service inam belongs to the following class of inams viz, Village carpenter, village blacksmith, village barber, village vetti, village purohit etc," అని చెప్పడం జరిగింది

ఇటువంటి సర్వీసు ఇనాములన్నింటిని మినహాయించాము. అందులో ఒక కండిషన్ కూడ పెట్టాము ఆ సర్వీసు ఇనాములు సర్వీసుదారులక్రింద ఉన్నప్పుడే, ఇటువంటి మినహాయింపు వస్తుంది ఆ సర్వీసుదారుక్రింద లేనప్పుడు ఎటువంటి మినహాయింపు ఉండదని ఒక కండిషన్ ఉన్నది ఎవరైతే ప్రత్యేకంగా చాకిరీ చేసుకొని, ఆ ఇనాములు అనుభవిస్తున్నారో, వారిమీద full assessment వేయకుండా మినహాయించాము ఆవిధంగా మినహాయించిన ఇనాములను ఇప్పుడు సర్చార్జి క్రిందకు తీసుకు రావటం న్యాయమా, అని అడుగుతున్నాను

ఇంకొక సంగతి ఉన్నది ఎస్టేటు కాకుండా, ఇటువంటి మినహాయింపులు లేకుండా ఉండేటటువంటి ఇనాములు ఉన్నాయి ఇప్పుడు వాటిమీద సర్చార్జి ఏ విధంగా వసూలు చేస్తారు? ఎవరినుండి వసూలు చేస్తారు? కాబట్టి ఇందులో చాలా చిక్కులు ఉన్నవి ఇదివరకే గవర్నమెంటుకు కొన్ని తీర్పులు వచ్చాయి. "రైతులమీద ఇనాందార్లు పన్ను హెచ్చుచేయటానికి వీలులేదు, కొన్ని వందల సంవత్సరాలనుంచి ఇనాందార్లకు ఎటువంటి హక్కులున్నాయో వాటిని ఇప్పుడు మార్చటానికి వీలులేదు" అని తీర్పులు వచ్చాయి అటువంటప్పుడు, ఇనాందార్లు రైతులమీద పన్నువేసి వసూలు చేయటానికి వీలు ఉందా? లాండ్‌హోల్డర్ మీదనే గవర్నమెంటు పన్ను వేయాలని ఉంది

అందుచేత ఆ రైతులమీద పన్ను వెయటానికి వీలులేదు ఇదివరకు ఆ రైతులమీద full assssement వెసినదానికే చాలా చిక్కులతో గందర గోళంతో ఇప్పుడు అది అమలు జరుగకుండా ఉంది అసలు మనకు ఎక్కువ ఆదాయం వచ్చేందుకు వీలున్న ఎస్టేట్లను Explanation II లో చూపు యించారు కాని ఒకవే, అర, ఎకరాలను చేసుకొనే చాకరీ ఇనాముల మీద ఇదివరకే ప్రభుత్వం full assessme t వెయటం న్యాయంకాదని మినహా యించి వాటిమీద ఇప్పుడు సర్చార్జి వెస్తున్నారు. అందుచేత ఈ విష యాన్ని గురించి ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి Explanation II లో ఉన్న వాటిమీద పన్ను వేయాలి Explanation I లో ఉన్న వాటిమీద పన్ను వెయకూడదు అందువల్ల Explanation I పూర్తిగా తీసివెయాలని కోరుచున్నాను

శ్రీ వి యల్లమందా రెడ్డి - అధ్యక్ష, ఇప్పుడు 'not taken over estates' లో మన ప్రభుత్వము Rent Reduction Act క్రింద శిస్తు వసూలుచెసి, మన ప్రభుత్వానికి జమిందారులకు రావలసింది, వారికి చెల్లిస్తోంది మన ప్రభుత్వమే బాధ్యతవహించి శిస్తులు వసూలుచేసి జమీందార్లకు ఇస్తున్నప్పుడు, వారు ప్రభుత్వానికి ఇస్తున్నటువంటి, జోడి, క్విట్ రెంట్, పెష్‌కుష్‌ల మీద సర్చార్జి లెకుండా ఉండవలసిన అవసరమేమిటో బోధపడటం లేదు గ్రామ సాముదాయకంగా, గ్రామస్థుల ప్రయోజనాలకు పనికొస్తాయి కాబట్టి, ఏ పౌరోహిత్యానికో ఏ కొయ్యపని చేసెవారికో ఇవ్వబడినటువంటి చాకిరీ ఈనా ములమీద రెగ్యులర్ రైత్వారీ రెటు వేయకుండా మినహాయించాము ఈ నాడు అటువంటి వాటిమీద మాత్రం సర్చార్జి వేయబోతున్నారు అసలు వారు ఎంత కిడిచున్నారు? వారు కట్టె క్విట్ అండ్ జోడి ఎంత ఉన్నది? ప్రభుత్వం అటువంటి పెద్దవారిపై సర్చార్జి వెయకుండా, చిన్నవారిపై సర్చార్జి వేయటం గుడ్డాన్ని వెనుక, బండి ముందు పెట్టిన విధంగా కనబడుతోంది. ఇది తలక్రిందులుగా కనుపిస్తోంది 'Not taken over estates' మీద మనం ఎలాగూ పన్నువేసి వసూలు చేస్తున్నాము అట్లా వాళ్ళమీద వేస్తె ప్రభుత్వానికి ఓ వదిరూపాయలు ఎస్తాయి అటువంటి వాళ్ళమీద పన్ను వేయాలి కాని, మనం full assessment మినహాయించిన పేదవర్గాల మీద ఇవ్వాళ సర్చార్జి వేయటం పరస్పర విరుద్ధంగా ఉన్నది. ఈ రెండు explanat ons పరస్పర వైరుధ్యంగా ఉన్నవి కాబట్టి ప్రభుత్వము మొదటి Explanation లో సర్చార్జి వేయటాన్ని తీసివేసి, రెండవ

Explanation లో ఉన్నవాటికి సర్చార్జి వేయాలని చెబుతున్నాను మంత్రి గారు దానిని ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను

శ్రీ కె వెంకటరావు - అధ్యక్ష, రెండవ Explanation క్రింద not taken over estates మీద పన్నువేస్తే ఎంత ఎక్కువ ఆదాయం ఎస్తుందో అందులో నూటికి 90 వంతులు జమిందారుకు చెందుతుంది అందుచేత వాటిమీద సర్చార్జి వేయటం లేదు "మొదటి Explanation లో ఉన్న వాటిమీద ఇదివరకే తక్కువపన్ను ఉంది, ఇప్పుడు దానిమీద సర్చార్జి వేస్తే స్వల్పంగా ఆదాయం వస్తుంది" అన్నారు దేశంలో అందరిమీద పన్ను వేస్తూ, వారిమీద వేయక పోవటం న్యాయం కాదుగనుక, యీ రెండు Explanations ఇలాగే ఉండవలసి ఉంటుంది.

శ్రీ బి శంకరయ్య Full assessment వేయటానికి వీల్లేనటువంటి, ఎస్టేట్లు కానటువంటి ఇనాము గ్రామాలు ఉన్నాయి వాటిమీద ఏ విధంగా సర్చార్జి వసూలు చేయటానికి వీలుంది? ఎవరినుండి వసూలు చేస్తారు?

శ్రీ కె వెంకటరావు - ఇప్పుడు ఎవరు పన్ను చెల్లిస్తున్నారో, వారినుంచి వసూలు చేస్తారు

Mr Speaker The question is

"Delete completely Explanation I of Clause 2"

The motion was negatived

Mr Speaker - The question is

"Caluse 2, as amended, stand part of the Bill."

The motion was adopted

Clause 2, as amended, was added to the Bill.

Clause 1

Sri P Narasinga Rao – I beg to move

"In sub-clause (3) of clause I, for the words 'at once', substitute the words 'from the date of its publication in the Government Gazette'"

Mr. Speaker - Amendment moved

నరసింగరావు - అధ్యక్షా, ఈ సవరణ పెట్టడములో ఒక ఉద్దేశ్యము ఉన్నది ఎప్పటికైనా ప్రభుత్వము దీనిని ఒప్పుకున్నట్లయితే, ఒక వారము రోజులలోనో, పది రోజులలోనో దీనిని పబ్లిష్ చేసుకునే అధికారము నాకు ఉన్నది ఆ సంగతి గూడ నాకు తెలుసును అయినను యీ బిల్లును ప్రతిపాదించినప్పటి నుంచి సెలెక్టుకమిటి లెవెల్‌లో వారు దానిని క్లాజు బై క్లాజు తీసుకునేటప్పుడు ఇటు ప్రతిపక్షమునుంచి, అటు ప్రభుత్వపక్షమునుంచి కూడ గౌరవసభ్యులు యీ బిల్లులో ఉన్నటువంటి ప్రమాదములను, లోపాలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడము జరిగింది అయితే దీనిలోని లోపాలను ప్రభుత్వము వెంటనే అంగీకరించక పోయినప్పటికినీ, వీటిని గురించి ఆలోచించటానికి కొంతకాల వ్యవధి యిచ్చినట్లయితే బహుశ యీ లోపాలు ఏమిటో తెలుసుకుని వాటిని అంగీకరించటానికి వీలు అయ్యేది పైగా యీ సంవత్సరము పంటలు పూర్తిగా చెడిపోయినవి ఇలాంటి పరిస్థితులలో పన్నులు వేయడమనేది సమంజసమైన విషయము కాదు అటు ప్రభుత్వ పక్షమువైపు నుంచి కూడ, యిదె అభిప్రాయము వెలిబుచ్చారు అందువల్ల యీ అవకాశము కలుగ చేయటానికి, ప్రభుత్వము దీనిని వెంటనే అమలులోనికి తీసుకొని రాకుండా కొంచెము ఆలోచించటానికి అవకాశము ఉండాలి అనే ఉద్దేశ్యముతో యీ సవరణను తీసుకుని వచ్చాను మంత్రి గారు యీ సవరణను అంగీకరిస్తారనిఆశిస్తున్నాను

శ్రీ కె వెంకటరావు - ఈ సవరణ ఒక ఆలోచనవల్ల తీసుకుని వచ్చారు గాని, అంతకుమించి వేరె ఏమీ కాదు అందులో "at once" అని ఉంటే, దానిని గవర్నరుగారి assent అయి గజెట్ నోటిఫికేషన్ ఎప్పుడైతే అవుతుందో, అప్పటినుంచి అని. "At once" అంటె అర్థము అంతే కాని యీ రోజున యీ బిల్లు ప్రవేశపెట్టి నప్పటినుంచి అని కాదు అందువల్ల "from the date of gazetting" అన్నా, "at once" అన్నా, రెండూ ఒకటే భేదము ఏమీ లేదు అందువల్ల యీ సవరణ అనవసరమని మనవి చేస్తున్నాను

Mr. Speaker - Then, it will come into force after receiving the assent of the Governor and getting it published in the Gazette Does the hon Member want to press his amendment now?

Sri P Narsinga Rao No Sir I beg leave of the House to withdraw my amendment

The amendment was, by leave of the House, withdrawn

Mr. Speaker - The question is

"That Clause 1 stand part of the Bill

The motion was adopted

Clause 1 was added to the Bill

PREAMBLE

Mr Speaker - The question is

"That Preamble stand part of the Bill"

The motion was adopted

Preamble was added to the Bill

Sri K Venkata Rao - I beg to move

"That the Andhra Pradesh Land Revenue (Surchaige) Bill, 1957 as reported by the Select Committee be passed into Law"

Mr. Speaker - Motion moved

* శ్రీ బి రత్నసభాపతి - అధ్యక్ష, ఈ బిల్లును గురించి చాలా రోజులుగా చర్చ జరిగింది చాలామంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు Select Committee వారు సుదీర్ఘంగా క్లాజువారీగా కూడ చర్చించారు కాని ఇన్ని రోజులుగా నేను యీ చర్చలలో పాల్గొనలేక పోయినందుకు విచారిస్తున్నాను అందువల్ల కొన్ని observations యీ బిల్లును గురించి, ప్రభుత్వము అనుసరిస్తున్నటువంటి యీ పన్నుల విధానము వల్ల నేను మంత్రిగారి దృష్టికి కొన్ని సందర్భాలు తీసుకుని వస్తున్నాను అసలు 1954 వ సంవత్సరములో ఆంధ్రప్రాంతములో elections అయిపోయిన తరువాతనుంచి కూడభూమి శిస్తు విధానములో చాలా మార్పులు తీసుకుని వచ్చారు చాలా బిల్లులు తీసుకుని వచ్చారు ప్రతిసారికూడ భూమిపైన అదివరకు పెంచిన పన్నునే ఎక్కువ చేయడము జరిగింది మొత్తముమీద 1954వ సంవత్సరమునుంచి యింత

పరిమి భూమిశిస్తు విషయములో ప్రభుత్వము ఎంత పన్ను పెంచిందిా దాని ద్వారా మొత్తము సొమ్ము ఎంత వచ్చిందిా అనేదానికి లెక్కలు సక్రమంగా లేవు సభ్యులకుగూడ లెయకుండ చెయడము జరుగుచున్నది అంతే కాకుండా యీ సమావేశములో కూడ రెవిన్యూ మంత్రిగారు మూడు బిల్లులను పన్నులద్వారా ప్రభుత్వముయొక్క ఆదాయమును పెంపుజేసుకోటానికి తీసుకుని వచ్చారు ఈసారి అయినా ఈమూడు బిల్లుల విషయములో ఒక్కొక్క బిల్లు ద్వారా ప్రభుత్వానికి ఎంతవరకు ఆదాయము పెరుగుతున్నది అనేది అయినా లెయిదములేదు కాకపోతే సభ్యులకు సుందరయ్యగారు తెలియజేసిన లెక్కలను బట్టి తెలుసుకోవలసిందేకాని, అధికారరీత్యాకూడ ఎంత తేడాలు ఉన్నాయో లెయిదు బహుశ కొంచెము తక్కువగా కూడ ఉండి ఉండవచ్చు కాని ఎక్కువగ రావటానికే అవకాశము ఉన్నది ఒక్క భూమి శిస్తులు పెంపకము ద్వారా ఎంత ఎక్కువ పెంచడమైనది అనేది తెలియకపోవడము చాలా విచిత్రముగా ఉన్నది ఈ పన్నులు కేవలము రైతులకు ఉన్న ఆస్తి పాస్తులపైననే వేస్తున్నారు. ఆదాయముపైన పన్ను వేయడము కాదు ఒక్క స్థిరాస్తిపైననే అంటే capital పైననే పన్ను వేస్తున్నారు ఆర్థికశాస్త్రమును బట్టి చూస్తే Capital పైన పన్ను వేయడము అనేది చాలా regressive method, ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలకు ఇది చాలా వ్యతిరేకముగ ఉన్నదని ఆర్థికశాస్త్రజ్ఞులు కూడ ఒప్పుకున్నటువంటి విషయము ఈ ఆధునిక ప్రపంచములో ఎవ్వరుకూడ యీ విధానము అవలంబించడములేదు కాకపోతే మన దేశములో మాత్రము అవలంబిస్తున్నారు ఇంక ఏ దేశములోగాని, అమెరికా దేశములోగాని అవలంబించేది ఒక్క Land Revenue విధానము తప్ప, మిగిలిన ఏ దేశములో కూడ capital పైన, అంటేవ్యక్తికి ఉంటున్న స్థిరాస్తి పైన, ఆదాయము పైన కాకుండా కేవలం ఉత్పత్తి సాధనములపైననే పన్ను వేయడము మనదేశములో ప్రత్యేకంగా కన్పిస్తున్నది ఇది మొట్ట మొదటిగా సృష్టించిన వారి ఉద్దేశ్యము ఏమైనప్పటికినీ ఈ నాడు ప్రజా ప్రభుత్వాలు అని అనిపించుకుంటున్న ప్రభుత్వాలు ఈ విధానమును మార్చవలసిన అవసరము ఎంతైనా ఉన్నది మనకు స్వాతంత్ర్యమువచ్చిన యీపది సంవత్సరములనుంచి కూడ యింతవరకు ఈ పన్నుల విధానమును మార్చుకుండా ప్రతిసారి కూడ యిదే సిద్ధాంతమును, యిదే విధానమును మేము వ్యతిరేకిస్తూ వస్తున్నప్పటికినీ, ప్రభుత్వమువారు Opposition party వారికి చెబుతూ వస్తున్న సమాధానము ఒక్కటే.అందులో ఏమార్పు కన్పించడములేదు.Land

Revenue Commission వస్తుంది. ఈ విషయమును గురించిన వివరాలు అన్నీ వారే విచారిస్తారు, అ కమిషన్ తరువాత మనకు చెయవలసిన సదుపాయాలు ఎమిటో అదే చెస్తుంది, అనె ఉద్దేశముతో ఈ బిల్లు తప్ప మిగతా విషయాలు ఏమీ మాట్లాడ రావడము లెదు ఇప్పటికి ఇలాంటి Land Revenue Commissions చాలా వచ్చినవి మనము అడిషనల్ మద్రాసు రాష్ట్రములో ఉండగా, ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంతవరకు ఆ కమిషనువారు చేసిన సిఫారసులు అన్నీ పెరె కాని capital లైన పన్నులెని విధానముతప్ప ఆధ్యాయకరమైన ఎన్నిల విధానము రూపొందించె ప్రయత్నము ఎమి జరుగ లేదు ఇది చాలా విచారకరముగ ఉన్నది ఇప్పుడు యీ బిల్లుకు సంబంధించినంత వరకు కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను అందులో పది రూపాయలకు లోపల శిస్తుకు మాత్రమే యిది వర్తించకుండ ఒ పైన పన్నుకు వర్తించెటట్లుగా మాత్రమే యీ బిల్లు ఉన్నదని అన్నారు ఆంధ్ర రాష్ట్రములో మనము ఉన్నప్పుడు ఈ బిల్లును తెచ్చారు దానికి దీనికి ఉన్న తేడా ఎమిటంటె పది రూపాయలు అని కనిష్ట పరిమితి తప్పించి అంతకుపైన శిస్తుమీద surcharge చేయబడింది అని సవరించడము తప్ప, మిగిలిన పన్నులు అన్నీ, (అంటే quitrent ను సర్కారు వారి assessment చేశారు Wet assessment మీద యింకను పన్నులు) పెంచారు ఈ విధముగ అన్ని విధాలా పన్నులు పెంచినందువల్ల ఆంధ్ర రాష్ట్రములో తెచ్చినటువంటి సర్చార్జి పన్నుల బిల్లు ద్వారా నిర్ణయించిన కనిష్ట పరిమితి అనేదా నికి, దీనికి ఏమీకూడ తెడా కన్పించడము లేదు ఆఖరుకు Basic Land Revenue పూర్తిగ పోయింది పది రూపాయల land revenueకు తగ్గినవారికి యీ సర్చార్జి అన్వయిస్తుందా అని అంటే ఆ బిల్లుకు యీ బిల్లుకు ఏమీ తేడా లేదు ఏ వ్యక్తికి అయినా ఒక ఎకరము భూమిఉన్నను, ఆ భూమిమీద వేసే పన్ను యీ సర్చార్జి వర్తించకుండ తప్పిపోయే మార్గము ఏమి కన్పించడము లేదు. ఇది ఇట్లా ఉండగా ఒక్కొక్క కుటుంబానికి ఎన్ని ఎకరాలుఉంటే, ఆ కుటుంబానికి దానిమీద ఎంత ఆదాయము వస్తే, ఆ కుటుంబము స్వయం పోషకంగా జీవించగలదు అనేది పరిశీలించి చూచారు. ఈ విషయమును గురించి చాలా వివరాలలోనికి పోయి కొన్ని కొన్ని experiments కూడ చేసి చూశారు. ఉదాహరణ చెప్పాలంటే, మా కడపజిల్లాలోని ఒక మార్కెటింగు సొసైటీవారి యొక్క అను

భవమును తీసుకుని, Agriculture Depratment వారి సలహా తీసుకుని కొంతవరకు experiment చేశారు దానివల్ల కడపజిల్లాలోని సారవంతమైన భూమి 20 ఎకరాలు ఉంటే, అందులో వచ్చే ఆదాయములో నుంచి వ్యవసాయ ఖర్చులు, ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు వగైరాలు, తప్పని సరిగ కట్టవలసిన పన్నులు అన్నీపోను ఆ కుటుంబ ఖర్చులుపోగా, నికర ఆదాయము నుంచి మిగిలినది ఏమీ ఉండదని తేలిపోయింది ఈ విధముగ 20 ఎకరాలు కలిగిన 17,18 కుటుంబాలను ఉదహరణగ తీసుకున్నాము ఒక్కొక్క కుటుంబానికి వచ్చే ఆదాయము కూడ లెక్క కట్టి చూచాము అన్నింటి ఆదాయములు తీసుకుని ఖర్చులు వగైరాలు అన్ని లెక్క కట్టి average తీసుకుంటే, ఒక్కొక్క కుటుంబానికి 20 ఎకరాలు భూమి ఉంటే, ఆ కుటుంబము ఖర్చులు, తిండి వగైరాలు అన్నీ పోగా, మిగుల్చుకోటానికి ఏమీ ఉండదని తేలింది ఇక ఏ ఖర్చులు చేయవలసి వచ్చినా, capital అమ్ముకోవలసిందే నన్నట్లు కూడ తేలింది కాబట్టి 20 ఎకరాలు గల కుటుంబాలు దేశములో ఉంటున్నప్పుడు వారు ప్రభుత్వానికి పన్ను ఎంత చెల్లిస్తున్నారు అనేది ఆలోచించవలసి ఉంటుంది పది రూపాయలు పన్ను కట్టేవారిపైన సర్చార్జి వేస్తున్నారు ఈ సర్చార్జి పన్ను కాకుండా యితర పన్నులు కూడ కట్టుతున్నారు ఈ పన్నులు అన్నీ కట్టాలంటే, పది రూపాయల శిస్తు కట్టే కుటుంబాలకు ఎంత భూమి ఉంటుంది, ఎంత ఆదాయము వస్తుంది అనేది ప్రభుత్వము విచారించినట్లు లేదు ఆ పొలములో కుటుంబ ఖర్చులు పోను ఎంతమిగిలితే, యీ పన్ను కట్ట గలుగుతున్నాడు, ఏ విధముగ కట్టగలుగుతున్నాడు అనేది పరిశీలించితే, ఆ ఆసామి యీ పన్నులు కట్టటానికి ఎంత కష్టపడుతూ కట్టుతున్నాడో గూడ ప్రభుత్వము ఆలోచించ వలెనని నా అభ్యర్థన కాబట్టి అలాంటి పేదకుటుంబాల మీద కూడ యీసర్చార్జి పడుతున్నదన్నమాట ఇటువంటిసందర్భములో యీపన్నుల భారము ఏ వ్యక్తికైనా ఎక్కువ అయినప్పుడు capital ఆస్తిని తాకట్టుపెట్టో, అప్పుచేసో, మరేదో విధముగానో కట్టుతున్నాడన్న మాట. ఈ విషయము మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ విషయమునే మరల clarify చేస్తున్నాను. 20 ఎకరాలు కలిగిన ఒక కుటుంబము మీద ఏ విధమైన పన్ను వేసినను, అది ఆ కుటుంబము యొక్క ఖర్చులు తగ్గించుకుని, ordinary minimum standard of living తగ్గించుకుని ప్రభుత్వానికి పన్ను చెల్లించవలసిందే కాని, వేరే విధముగ కట్టలేదు ఆదాయములో నుంచి మిగిలేది ఏమీ ఉండదని యిదివరకే మంత్రిగారికి విశద పరచాను.

కాబట్టి ఇది social justice అవుతుందా అనేది ఒక ప్రశ్న ఇందులో సాంఘిక న్యాయము ఏమీలేదని చెప్పక తప్పదు ప్రభుత్వము యీ విషయములు ఏవీ పరిశీలించకుండానే పన్నులు వేయడము ప్రారంభించారు దీనివల్ల రైతులు, అందులో అనేకమంది పేదరైతులు ఉంటున్నారు వారు యీ పన్నుల భారము ఏ విధముగ మోయగలుగుతున్నారు అనేది పరిశీలించమని మంత్రిగారికి మరొక పర్యాయము విజ్ఞప్తి చేస్తున్నాను

తరువాత యీనాడు ప్రభుత్వము N S C స్కీమును పల్లె ప్రాంతములో ప్రారంభింప జేసింది అధికార్లు పోయి పేద రైతులమీద పడి ఏ విధముగ ఒత్తిడి చేస్తున్నారో, అది ఎంత ఘోరముగ ఉన్నదో మంత్రిగారిని ఒక సారి ఆలోచించమని అంటున్నాను పన్నుల భారము ఒకవైపున బాధిస్తూంటే, యిది ఇంకొక వైపున వాళ్ళనెత్తిన రుద్దడము న్యాయముగ లేదు ఇవ్వగలిగిన భూస్వాముల వద్దనుంచి వసూలు చేయడము న్యాయధర్మము ప్రతి వ్యక్తి, ప్రతిరైతు certificates తీసుకుని తీరవలసిందేనని నిర్బంధము చేయడము తగదు ప్రభుత్వానికి పంచవర్ష ప్రణాళిక ఖర్చుకొరకు డబ్బు కావాలంటే, యిదికాదు అవలంబించవలసిన విధానము డబ్బు దొరికేచోట్లు వేరే ఉన్నవని ప్రభుత్వానికి మాత్రము తెలియదా ? పేదవారే ప్రభుత్వ దృష్టిలో ఉన్నారా అని అడుగుతున్నాను కనుక ప్రభుత్వమువారు యీ నిర్బంధ విధానమునుంచి పేద ప్రజలను, రైతులను మినహాయింప జేయవలసిందని కోరుతున్నాను ప్రభుత్వము వెనువెంటనే ఉత్తరువులు పంపుతారని ఆశిస్తున్నాను

ఇకపోతే Agricultural Income Tax గురించి సభ్యులుచెప్పారు నేను దీనినిగురించి యిదివరకే చెప్పాను ఏ దేశములో చూచినా, ఒక్క మన దేశములోనే Land Revenue విధానము ఉన్నది కాని, చివరకు అమెరికా దేశములో కూడ లేదు. అక్కడ Land Revenue విధానము చూస్తే మన దేశముమాదిరి ప్రతి అర ఎకరమునకు ప్రతి పది సెంట్లకు Land Revenue వసూలు చేయడమనేది లేదు ఇది ఏ దేశములోను కూడ లేదు ఆదాయము మీదనే పన్ను వసూలు అమలులో ఉన్నది

కనుక యీ దేశంలో కూడా ఆదాయంపైన పన్ను ఎందుకు వేయకూడదు? ఆ సిద్ధాంతాన్ని వారు ఒప్పుకున్నా ఆది అమలులో పెట్టడానికి యింత

కాలం ఎందుకు పట్టిందో అర్థం కావడం లేదు మనకు ఒక ప్రమాదమైన పరిస్థితి ఏర్పడుతుంది ప్రతి తడవ land revenue అభివృద్ధి చేసుకోడానికి Bills తీసుకు వస్తున్నారు ప్రణాళిక విజయవంతం కావాలంటే డబ్బు ఎక్కువ కావాలంటున్నారు దానిని సాంఘిక న్యాయం అమలు జరిగే రీతిగా వసూలు చేసుకోవాలి ఇప్పుడు కాకపోయినా యికమీదటనయినా Land Revenue Enquiry Commission ను త్వరగా appoint చేసి సంపూర్ణంగా భూమి శిస్తు విధానాన్ని విచారణ చేసి దానిని మార్చి capital పైన పన్ను వేసే విధానం తొలగించి ఆదాయంపైన పన్ను వేసే విధానం అనుసరించినప్పుడుగాని, సాంఘిక న్యాయం స్థాపించడానికి అవకాశం లేదని తెలియజేస్తూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ పి సుందరయ్య - అధ్యక్షా! చర్చ అంతా జరిగిన తరువాత మూడవ reading లో కూడా యీ బిల్లును వ్యతిరేకించక మేము చేయగలిగింది యింకోటి యేమీలేదు. మంత్రిగారు నిన్న నాలెక్కలు పొరపాటని రెవిన్యూశాఖ నుండి ఏచ్చిన పెద్ద నోటీసు చదివారు వారి లెక్కలే నేను అంగీకరిస్తాను నేను చెప్పిన రీతిగా 12 కోట్ల రూపాయలు కాకపోతే, వారు చెప్పినరీతిగా 8 కోట్ల శిస్తు వస్తుందంటున్నారు నేను చెప్పిన 10 ఎకరాలు దాటినవాళ్లు 5 కోట్ల రూపాయలు పన్ను కడుతున్నారు ఈ 5 కోట్ల మీద నేను చెప్పిన రీతిగా surcharge వేస్తే 2,40,00,000 రూపాయలు వస్తుంది 100 ఎకరాలు దాటిన వాళ్ళ దగ్గర నుంచి రు. 86 లక్షలు వస్తుందని వుంది అది కూడికలలోని పొరపాటు నేను చెప్పినరీతిగా అంగీకరిస్తే 1,00,00,000 రూపాయలు వస్తుంది గవర్నమెంటు లెక్కలప్రకారం మొత్తం రు 8 కోట్లేనంటున్నారు ఆ దామాషా ప్రకారం 3/4 కడతారనుకున్నప్పటికీ నిజముగా ఎక్కువ కడతారనుకోండి - యీ అదనపు పన్ను 2 40,00,000 రూపాయలు కాకపోయినా 1,80,00,000 రూపాయలవుతుంది నేను చెప్పిన లెక్కలకు వారు చెప్పిన లెక్కలకు తేడా కొద్దిగా వుంటే వుండవచ్చు. ఇప్పుడున్న లెక్కల ప్రకారం ప్రభుత్వం ఖచ్చితంగా వసూలు చేస్తే 1,80,00,000 రూపాయలు రావడానికి అవకాశం వుంది వసూలు చేయలేకపోతే అది వేరే సంగతి మేము చెప్పిన రేట్లు అంగీకరించలేదనేది స్పష్టం అది వేరే సంగతి అందుచేతనే యీ బిల్లును వ్యతిరేకిస్తున్నాము. ఈ బిల్లుయొక్క సారాంశమంతా యేమిటి? పెద్ద భూస్వాములు వచ్చేటప్పటికీ వాళ్ళ కుటుంబాన్ని ఒక unit గా తీసుకోలేదు

కుటుంబంలో ఎంతమంది పేర్లుంటే అంతమంది పంచుకోడానికి, ఎక్కువ రేట్లు కాకుండా చేయడానికి నిర్ణయించు కున్నారు ఆంధ్రప్రదేశం అంతటికీ కాకుండా మొట్టమొదట ఒక ఫిర్కాకు, తరువాత కొంతవరకూ తాలూకా వరకూ మాత్రమే అంగీకరించారు గాని ఆంధ్రదేశం అంతటిలో వారి కుటుంబానికున్న భూమిని తీసుకుంటే ఈ సర్చార్జి ఆదాయం యింకా అదనంగా అవుతుంచిగాని తక్కువేమీ కాదు దానినక్కడ మినహాయించారు Fallow lands ను మినహాయించారు Agricultural Income Tax కూడా రద్దుచేశారు అందుచేత భూస్వాములకు అనేక రకాలుగా పన్ను రేటు పడకుండాను, వున్న భారం కూడా తగ్గడానికి కావలసిన సౌకర్యాలన్నీ చేసిపెట్టారు తెలంగాణాలో యీ surcharge rate ప్రకారం 7 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది దానిలో Agricultural Income Tax వల్ల 3 లక్షల చిల్లర వస్తుంది 7 లక్షలు తీసుకుని 3½ లక్షలు తిరిగి వాళ్ళకు యిస్తున్నారన్నమాట అందుచేత యీ surcharge వల్ల తెలంగాణాలోని భూస్వాములమీద యేమీ పెరగడం లేదు ఆంధ్ర భూస్వాములకు మిగతా మినహాయింపులతోపాటు Agricultural Income Tax extend చేయలేదు అందుచేత 20 ఎకరాలకు పైబడివున్న భూస్వాములపై వాళ్ళ ఆదాయమునుబట్టి చూస్తే నామమాత్రంగా పన్నువేసి, పేద ప్రజల మీద 5 ఎకరాల మాగాణీ భూములున్నవారిని కూడా మినహాయించకుండా వారందరిమీద, surcharge వేయడం జరిగింది "పోనీ, కనీసం Field Labour Co-operative Societies కు Scheduled Castes and Backward Classes Tenants Co-operative Societies కయినా surcharge rate చొప్పున వేయవద్దు. వారెంత భూమయితే చేసుకుంటున్నారో ఆ భూమి ప్రకారం వేయండి" అంటే ఆ మినహాయింపు అయినా యివ్వలేదు పైగా "మేము ceiling పెట్టబోతున్నాం Ceiling పెట్టినప్పుడు ఆదాయం ఎక్కడనుంచి వస్తుంది? ఎట్లాగూ ceiling 6 నెలల లోపల తేబోతున్నాం అప్పుడు Agricultural Income Tax వల్ల ఉపయోగం వుండదు కాబట్టి surcharge వల్ల ఉపయోగం వుంటుంది" అంటున్నారు. నిజమే, మేము ఒప్పుకుంటాము. ప్రభుత్వం ceiling ఎంత పెట్టదలచుకుంది? తెలంగాణాలోనికి 8,600 రూపాయలకు ceiling పెట్టదలచుకుందా? 6,400 రూపాయలనీ, 10,000 రూపాయలనీ మంత్రుల ముఖంలోంచి చెప్పినట్టుగా పత్రికలలో పడుతున్నది. పేద ప్రజలకు భూములు

రావడానికి ఏరీతిగానూ యీ ceiling ఉపయోగ పడదని స్పష్టపడింది పోనీ ceiling పెట్టినప్పుడు పంచవర్ష ప్రణాళికలో చెప్పిన రీతిగా ప్లానింగు కమీషను panel లో చెప్పిన రీతిగా కుటుంబ పరిమితిని తీసుకుంటారా అంటే "కుటుంబ పరిమితిని తీసుకోము, వ్యక్తినే తీసుకుంటాము" అని ఖచ్చితంగా చెప్పారు అందుచేత రాబోయే ceiling మనస్సులో పెట్టుకో తగిన ceiling Ceiling లు పెడతామనే పేరుతో, పన్ను యివ్వకుండా పెద్దవాళ్ళను దాటించడానికి చెప్పే మాటలు కేవలం బూటకం తప్పితే ఇంకేమీ కాదు దానివల్ల ఒక ఎకరం కూడా ఏ భూస్వామి దగ్గరనుంచీ తీసుకునే స్థితి లేకుండా పోతుంది దానికి కావలసిన లెక్కలు తీసుకోమంటే నిరాకరించారు పన్ను లకయినా ceiling పెడదాం, పన్నుల కైనా కుటుంబ పరిమితి అంగీకరించమంటే దానికి నిరాకరించారు అందుచేత ceiling పెడతాం అని ఒక ప్రక్క చెబుతూనే మరొప్రక్క దానికి కావలసిన సదుపాయాలు చేయకుండా, దానికి కావలసిన లెక్కలు గుణించకుండా యీ లోపల తెలంగాణాలో ఉన్న Agricultural Income Tax ను రద్దుచేసి, surcharge rate పై వాళ్ళకు లేకుండా చేసి క్రిందివారిమీద పన్ను వేసేది తప్పితే యింకోటేమీకాదు ఏదో "Revenue Commission ను ఏర్పాటు చేస్తాం అది వచ్చి యివన్నీ తలక్రిందలు చేస్తుంది పేదవాళ్ళమీద భారం తగ్గించి మిగతా వాళ్ళమీద వెస్తాం"అని చెబితే ఎవరూ సంతృప్తి చెందరు అది వేసినప్పుడు చూసుకుందాం ఇన్ని ఉదాహరణలు ఆచరణలో చూస్తున్నప్పుడు, రేపు మంత్రిగారేదో స్వర్గలోకం తేబోతానంటే మాత్రం ఇది స్వర్గలోకానికి మార్గం కాదని, పేదప్రజలపై బాధలు పెంచి నరకలోకంగా చేస్తున్నారు అనే సంగతి గుర్తుంచుకోవలసి వుంటుంది కాబట్టి యీ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

(శ్రీ కె. వెంకటరావు :- అధ్యక్ష, గౌరవనీయులైన సోషలిస్టుపార్టీనాయకులు ఇన్నాళ్ళ నుంచీ సభలో లేకపోవడంవల్ల వారు విన్న విషయాలన్నీ యివ్వాళ మనవి చేశారు వారు ఒక విషయం మాత్రం చెప్పారు. శ్రీ సుందరయ్యగారు విన్నారో లేదో, "20 ఎకరాల భూమి వున్నట్టి వారిది కూడా marginal lifeయే అని మా investigationలో తేలింది" అని చెప్పారు 20 ఎకరాలున్న వారంతా భూస్వాములే నని శ్రీ సుందరయ్య గారంటున్నారు

శ్రీ పి సుందరయ్య - అవును 20 ఎకరాలపైన మాగాణి వున్న వారందరి standard of life హెచ్చు

శ్రీ కె వెంకటరావు - కనుక వీటన్నిటినీ కలిపి నేను విమర్శించదలచుకోలేదు

శ్రీ బి రత్నసభాపతి - వారు చెప్పింది standard acre, నేను చెప్పింది ordinary acre

*శ్రీ కె వెంకటరావు - రెండింటి మధ్య ఆట్టే తేడా యేమీలేదు ఇప్పుడు మొత్తం బీదవాళ్ళు ఎక్కువవున్నారు ఈ Surcharge బిల్లులో తీసుకు వచ్చిన alterations ఎల్ల పన్నుల విధానం మారదు అసలు పునాది మారితే యిదికూడా మారవచ్చును అంతేగాని structure కు వెల్ల వేయడంవల్ల ముంచరగా అందం తీసుకువస్తాం అంటే కొంత అందం వచ్చేమాట నిజమేకాని అసలు గోపురం అందంగా వుంటే కదా, వెసిన వెల్లకి అందం రావడం? అందుచేత దానియొక్క పునాది దగ్గర నుంచి వున్న విషయం చర్చకు వచ్చినప్పుడు వారు చెప్పిన సిద్ధాంతాలన్నీ పనికి వస్తాయిగాని యివ్వాళ Surcharge Billకు సంబంధించి నంతవరకు మాత్రం అది అమలులోకి రాదని పదే పదే ఎన్నిమాట్లో యీ చర్చలో చెప్పడం తటస్థించింది మళ్ళా మూడో reading లో ఎందా చెప్పిన ఉపన్యాసాలన్నీ మళ్ళా చెబితే చాలా ఆలస్యానికీ, కష్టానికీ కారణమవుతుంది అంతకంటె యేమీ లేదు ఒక విషయానికి నేను సమాధానం చెప్పుకోవాలి "ప్రభుత్వం చెప్పేవి అన్నీ బూటకాలు" అంటున్నారు దానికి ఒకటే సమాధానం ప్రతిపక్షానికి సత్యంమీద అసలు నమ్మకం లేదు, వారి సిద్ధాంతం అదే కనుక వారి కంటికి ఇవి బూటకాలు గానే కనిపిస్తాయి.

శ్రీ పి. సుందరయ్య - ప్రభుత్వానికి హింసమీదనూ అబద్ధాలమీదనూ ఎంత విశ్వాసముందో మాకు సత్యంమీద అంతకన్న ఎక్కువ విశ్వాసంవుందని చెబుతున్నాను

శ్రీ కె. వెంకటరావు - చెప్పినా, నేను గట్టిగా చెబుతున్నాను. ఇంతవరకు ప్రచురించ బడిన పుస్తకాలవల్ల వారి యొక్క నమ్మకం ప్రపంచంలో అసలు సత్యం అనేది లేదని, అది ఒక relative thing గాని fundamental thing కాదని .

శ్రీ పి సుందరయ్య - ఏ పుస్తకాలు చూచారు మంత్రిగారు మంత్రిగారయినంత మాత్రాన యిష్టం వచ్చినట్లు మాట్లాడితే ఉపయోగం లేదు

శ్రీ కె వెంకటరావు - నాయిష్టం వచ్చినది కాదు ఇదివర కున్నవి

శ్రీ పి సుందరయ్య - ఏమి వున్నది?

శ్రీ కె వెంకటరావు - Ends and means మీద వున్న పుస్తకాలు కావలసి నన్ని వున్నాయి ప్రపంచంలో.

శ్రీ పి సుందరయ్య - ఏ కమ్యూనిష్టయినా వ్రాశాడా 'Ends and Means' అని లేక, మంత్రిగారే వ్రాశారా

శ్రీ కె వెంకటరావు - నేనేమీ గ్రంథకర్తను కాదు చిన్నప్పుడెప్పుడో ఆరు పేజీల గాంధీ జీవితం వ్రాసినది తప్ప నేను యేమీ కవిత్వం చేయలేదు మళ్ళా చెబుతున్నాను, ఈ ప్రభుత్వానికి సత్య, అహింస, ధర్మం, యీ మూడూ ఆధారమైన విషయాలు ఆ సిద్ధాంతాల మీద పని చేస్తున్నాము దానిమీద నమ్మకం లేనివారు . .

శ్రీ పి. సుందరయ్య - అనత్య, హింస, అధర్మాలమీద ప్రభుత్వం ఆధార పడి వుంది.

శ్రీ కె వెంకటరావు - శ్రీ సుందరయ్యగారి అదర్శం లేకపోయినట్లయితే యిది వరకు జరిగిన చరిత్ర జరిగి వుండదు తెలంగాణాలో వున్నటువంటి విష యాలు జరిగే వుండవు.

శ్రీ పి సుందరయ్య - తెలంగాణాలో యేమి జరిగింది? జైలులో వున్నవారిని తీసు కెళ్ళి కాల్చి పారేశారు, అదీ వారు చేసిన పని

శ్రీ కె వెంకటరావు - పోనీ, జైలులో వున్నవాళ్ళను కాలిస్తే, తల్లుల చంకలలో పిల్లలుంటే, పిల్లలను కాల్చారు

శ్రీ పి సుందరయ్య - అవి పచ్చి ఆబద్ధాలు

Mr. Speaker - Order, order I am on my legs All hon. Members kindly resume their seats (Pause)

The hon Minister may now go on with his speech

శ్రీ కె. వెంకటరావు - అధ్యక్షా! వారు బూటకాలు అనునప్పుడు మీరు older అని అనకపోవటంవల్ల ఇదంతా వచ్చింది మళ్ళీ మరొకసారి 'ఈ దేశంలో ఈ ప్రభుత్వానికి తప్ప ఏ ఇతర రాజకీయ పార్టీకి సత్యం, ధర్మం, అహింసలపై నమ్మకం లేదని ఖచ్చితంగా చెబుతున్నాను

శ్రీ పి సుందరయ్య - అధ్యక్షా! కాంగ్రెస్ పార్టీకి హింస అధర్మ, అసత్యాలతప్ప మరేమీ లేవని మేము చెబుతున్నాము

శ్రీ కె వెంకటరావు - వారు ఎన్ని కేకలు వేసినా నిజం దేశానికి తెలుసు,

శ్రీ పి సుందరయ్య - దేశానికి కాంగ్రెస్ పార్టీ సంగతి కూడా తెలుసు.

శ్రీ కె వెంకటరావు - ఈ ప్రభుత్వములో బూటకం అనేది లేదు బూటకం అన్నవారి పార్టీలోనే వుంది వ్యక్తినిగురించి నేను మాట్లాడటం లేదు

శ్రీ పి. సుందరయ్య - కాంగ్రెస్ అంతా బూటకము భూస్వాముల ప్రభుత్వం తప్పితే ఏదీ కాదని మరీమరీ చెబుతున్నాను.

శ్రీ కె వెంకటరావు - ప్రతిపక్షంవారికి బూటకం తప్ప వేరే లేదు, లేదు, లేదని గట్టిగా చెబుతున్నాను

శ్రీ పి సుందరయ్య - ధర్మం అనేది ఈ ప్రభుత్వపక్షానికి లెదు, లేదు, లేదని నేనూ గట్టిగా చెబుతున్నాను

శ్రీ కె వెంకటరావు - ఏది నిజమో ఇప్పుడే జరిగే ఓటింగ్ ఫలితమే చెబుతుంది నేను, వారు మాటలు అనుకోవటం వలన లాభం లేదు.

శ్రీ బి శ్రీరామమూర్తి - On a point of order అధ్యక్షా! కాంగ్రెస్ పార్టీ తప్ప మిగతా అన్ని రాజకీయ పార్టీల సిద్ధాంతాలన్నీ అసత్యాలతోను, అధర్మంతోను నిండియున్నాయని మంత్రిగారు చెప్పారు హింస, అధర్మ అసత్యాలకే అహింస ధర్మ, సత్యాలని మారుపేరు పెట్టి ఈ కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని మేము అభిప్రాయపడుతున్నాము కాని మంత్రిగారు ఈ విధంగా ఇక్కడ విమర్శించవచ్చా?

మిస్టర్ స్పీకర్ - 'వారెప్పుడూమాట తప్పుతారు. చెప్పినవి చేయరు. వారు చెప్పేదంతా మోసమే' అవి సభ్యులు చెప్పారు కనుక అవి అబద్ధమని మంత్రిగారు అన్నారు. రెండింటిలో ఏది నిజమనే విషయంతో నాకు ఏమి సంబంధం లేదు

That is the end of the matter You take it in a sportive manner, Mr Sreeramamurthy

Now, I shall put the Motion to vote The question is

శ్రీ పి సుందరయ్య - అధ్యక్షా పేర్లు కావాలి ముఖ్యమైన బిల్లులపై, controversial Bills పై ఒక్కసారి మేము పేర్లు కోరినప్పుడు మీరు అంగీకరించక పోవటం న్యాయం కాదు అది శాసనసభా సాంప్రదాయంకాదు

మిస్టర్ స్పీకర్ - Yes, పేర్లు చదువుతారు

Mr Speaker - The question is

"That the Andhra Pradesh Land Revenue (Surcharge) Bill, 1957, as reported by the Select Committee be passed into law"

The motion was adopted

Sri P Sundarayya - I demand division, Sir,

The House then divided

Ayes 80

1 Sri K Venkata Rao
2 Sri V B Raju.
3. „ P Thimma Reddi
4. „ S. B. P. Pattabhi Rama Rao,
5 „ Mehdi Nawaz Jung
6. „ G. Venkata Reddi Naidu.
7 „ K Brahmananda Reddi
8 „ M Narasing Rao
9. „ K Subba Rao
10. „ K. Vijayabhaskara Reddi
11 „ M Pallam Raju

12 Sri T Anjayya
13 „ Y Audinarayana Reddi.
14 „ Appaiao Shetkar
15 „ E Avyapu Reddi
16 „ M Baga Reddi
17 „ E Basappa
18 „ A Bhagavantha Rao
19 „ A Chidambara Reddi
20 „ J Chokka Rao
21 „ P Gopalu Reddi
22 „ P Gunnayya
23 „ P Gurraju
24 „ K Janardana Reddi
25 „ S K V Krishnavatharam
26 „ D Kondiah Chowdary
27 „ L Lakshmana Das
28 „ T Lakshminarayana Reddi
29 „ M N. Lakshminarasayya
30 „ A. B Nageswara Rao
31 „ Shaik Md. Rahamtullah
32 „ P Mahendranath
33 „ Manda Sailu
34 „ Mirza Shukur Baig
35 „ J B Muthyal Rao
36 „ Di Naganna
37 „ M Nageswara Rao
38 „ S Narayanappa.
39 „ R Nathamuni Reddi
40 „ Padmanabha Reddi
41 „ M Potha Raju
42 „ B Rajaram
43. „ M Rajaram
44 „ B Rajayya
45. „ P Ramachandra Rao
46 „ T Ramachandra Reddy
47 „ P Ramacharlu

48 Sri H. Ramalinga Reddi
49 ,, G Ramaswami Reddi
50 Srimati C Ammanna Raja
51 ,, Jayalakshmi Devamma.
52 ,, B Rukmini Devi
53 ,, Santabai
54 Sri Ranga Reddy
55 ,, A Ratnam.
56 Srimati Vani Rama Rao
57 ,, T Lakshmikantamma
58 ,, Y Seethakumari
59 Sri Ch Satyanarayana
60 ,, B Satyanarayana Rao
61. ,, Shaik Moula Saheb
62 ,, P Singarayya
63 ,, Mir Ahmed Ali Khan
64 ,, Konda Lakshman Bapuji
65 ,, P Narasimhappa Rao
66 ,, B P Sesha Reddi.
67. ,, T G Thimmiah Setty
68 ,, S Ranganatha Mudaliar
69 ,, V K Naik
70 ,, T V Raghavulu.
71. ,, G. Veeriah.
72. ,, M. Venkata Raju
73 ,, Venkataswami
74 ,, P.V Narasimha Rao.
75 ,, P. Venkatasubbayya
76 ,, P Venkataswami Reddi
77. ,, E. Venkatarama Narsayya.
78. ,, Venkatarama Reddi
79. ,, K Venkata Reddi.
80 ,, Chinnappa.

NOES 40

1 Sri P Sundarayya
2 „ B Ratnasabhapathi
3 „ P Narasinga Rao
4 „ G Ganga Reddi
5 „ M Satyanarayana Raju
6 „ B Sreeramamurthi
7 „ K V S Padmanabha Raju
8 „ A Yeruku Naidu
9 „ Pillalamarri Venkateswarlu
10 „ Ch Rajeswara Rao
11 „ K.L Narasimha Rao
12 „ S Vemayya
13 „ G Yellamanda Reddi
14 „ B Sankariah
15 „ V Visweswara Rao
16 „ M Nagi Reddi
17 Srimati A Kamala Devi
18 Sri D Naisiah
19 „ C Venkata Reddi
20 „ K Ramachandra Reddi
21 „ B Dhaimabhiksham
22 „ L Venkata Reddi.
23 „ Uppala Malsur
24 „ S V.K Prasada Rao.
25 „ G. Gopalu Reddi
26 „ Ananta Reddi
27 „ Amritlal Shukla
28. „ K Narsiah
29. „ B Narasimha Reddi,
30 „ A Venkatarama Raju
31 „ G Nageswara Rao
32 „ P Satyanarayana
33 „ G. Sreeramulu.
34 „ Vavilala Gopalakrishnayya.

35 Sri Jaganmohana Reddi
36 ,, C Somayajulu
37 ,, Bannappa
38 ,, Madhava Rao
39. ,, Basava Maniah
40 ,, Md Tahseel.

The motion was adopted

శ్రీ జె బి ముత్యాలరావు (గజ్వేల్-జనరల్) - అధ్యక్ష! మీరు మొదట ఒక రూలింగ్ యిచ్చారు తరువాత కొంతమంది గౌ॥ సభ్యులు insist చేయగా permission యిచ్చారు ఈ పద్ధతి మంచిది కాదనుకుంటాను దీనిపైన మీరు రూలింగ్ యివ్వాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ :- ఏమి చెప్పాలి?

శ్రీ జె బి ముత్యాలరావు - మీరు ఏమైనా చెప్పండి

మిష్టర్ స్పీకర్ - మీరు చెప్పినది సరైనది కాదని చెబుతున్నాను

THE ANDHRA PRADESH COMMERCIAL CROPS (ASSESSMENT) BILL, 1957

Sri K. Venkata Rao - I beg to move

"That the Andhra Pradesh Commercial Crops (Assessment) Bill,1957, as reported by the Select Committee be taken into consideration at once"

Mr. Speaker - Motion moved

*శ్రీ కె వెంకటరావు - ఇది సెలక్టు కమిటీకి వెళ్ళే ముందర సభవారు దీనిని గురించి దీర్ఘంగా చర్చలు చేశారు సెలక్టు కమిటీ రిపోర్టు కూడా సభ్యులకు యివ్వబడింది ఇందులో సెలక్టు కమిటీవారు అట్టే మార్పులు చేయలేదు.

Clause 5 లో

"and such notification shall specify the year from which it shall take effect,"

అనే మాటలు చేర్చారు తరువాత proviso II తీసివేసి, 3వ proviso రెండవ proviso క్రింద మార్చడం జరిగింది Clause 9 కు Explanation II చేర్చడం జరిగింది

"*Explanation II* - Where cotton is raised on any land mixed with korra and the proportion of korra to cotton so raised is not less than two to one, the special assessment for the entire area shall be levied at the rate of 75 naye paise per acre"

ఇవే ఈ బిల్లులో చేసిన మార్పులు మిగిలిన విషయాలన్నీ యీ బిల్లును introduce చేసేటప్పుడే మనవి చేశాను అందుచేత ఈ బిల్లును సభవారు తక్షణం ఆలోచనలోకి తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను

శ్రీ బి రత్నసభాపతి అధ్యక్షుడు: ఈ సమావేశంలో పన్నులను ఎక్కువ చేస్తూ తీసుకువచ్చిన బిల్లులలో యిది మూడవది ఈ పంటలపై యీ విధంగా పన్నులను హెచ్చుచేసినందువల్ల ప్రభుత్వానికి మొత్తం ఎంత ఆదాయం వస్తుందో మంత్రిగారు మొదట మాట్లాడినప్పుడు గాని, తరువాత చర్చ సందర్భంలో గాని తెలియజేయలేదు ఒకవేళ సెలెక్టు కమిటీలో తెలియజేశారేమోనని చూస్తే — అక్కడ జరిగిన చర్చలలో కూడ తెలియజేసినట్లు యిప్పుడు మాకు అందచేసిన సెలక్టుకమిటీ బిల్లులో పొందుపరచలేదు కాబట్టి commercial crops పై assessment వల్ల ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుందో మంత్రిగారు యిప్పుడైనా మాకు తెలియజేయవలసి యున్నది కొన్ని (brackets) ఉన్నాయి, ఒక్కొక్క కుటుంబానికి లేక ఒక్కొక్క విస్తీర్ణానికి ఎంత పన్ను వేయవలసి వస్తుంది? అని ఈ బిల్లు వల్ల ఎకరం లోపుగా ఉన్నవారి మీద ఎంతపన్ను వేయవలసివస్తుంది? 1 ఎకరం నుంచి 5 ఎకరాలవరకూ ఉన్నవారిమీద ఎంతపన్ను వేయవలసి వస్తుంది? అనే లెక్కలు చాలా ఆవసరం ఇటువంటి విషయాలన్నీ ఈ బిల్లు చర్చ సందర్భంలో గాని, సెలెక్టు కమిటీకి వెళ్ళిన సందర్భంలో గాని తెలియకుండా పోవడంవల్లనూ చర్చకుకూడా కొంతలోపం కలుగుతోంది మిగతా బిల్లుల వలె కాకుండా ఈ బిల్లులో ఒక ప్రత్యేకత ఉన్నది 1, 2 సెంట్లు భూమి ఉన్నవాడు మొదలుకొని ఎన్నో వేల ఎకరాలు ఉన్నవాడైనా సరే, యీ commercial crops వేసే వారికి, యీ పన్ను విధానం వర్తిస్తుంది

దీనిలోఉన్న ముఖ్యాంశం, land revenue తో పాటు ఈ commercial crops assessment కూడ కట్టి తీరాలి అని. దాంట్లో చిన్న, పెద్ద అనే తేడా ఏమీ చూపించలేదు, పన్ను కట్టుకోగల శక్తి గలవాడు, కట్టుకోలేనివాడు అనే విచక్షణ కూడ ఏమీ చూపించలేదు ఏ ఉద్దేశంతో ఈ విధంగా చేశారో తెలియదు ప్రతి commercial crop లో కూడ భూవిస్తీర్ణం ఎక్కువవుంటే అక్కడ పైర్లు పెట్టినపుడు ఎక్కువ ఆదాయం రావడానికి అవకాశం ఉంది కాని కొద్ది భూవిస్తీర్ణం ఉన్నపుడు ఎంత ఆదాయం వస్తుందో అంత ఖర్చుకూడ ఉంటుందనే విషయం గమనించక పోవడం చాల శోచనీయం ఈ బిల్లు చూస్తే దీనిని draft చేసినవారికిగాని, ప్రభుత్వానికి గాని, అగ్రికల్చరల్‌కు సంబంధించిన వ్యవహారాలు తెలిసినట్లు కనిపించుట లేదు

ఇపుడు "సరుగుడు" ఉంది దీనిలో కూడ 10 సెంట్లలోగాని. 1 సెంటు భూమిలో గాని, ఒకటి రెండు ఎకరాలలోగాని వేసుకున్న వాళ్ళకు కూడ ఈ పన్ను వర్తిస్తుంది. Casuarina వంటి పంట సుమారు పది సంవత్సరములు పెంచితేనే గాని ఫలితానికి రాదు. దాని ఫలితం అంతా ఒక సంవత్సరమే, కాని, ఒకటి, రెండు ఎకరాలు వేసుకున్న వారిదగ్గరనుంచి కొన్నివేల ఎకరాలు వేసుకున్న వారి వరకూ ఈ పది సంవత్సరాలూ casuarina ను పెంచుతూ ఈ commercial crop assessment కూడ కట్టాలి. ఈ పది సంవత్సరములు పన్ను కట్టి తరువాత ఫలితం అనుభవించాలి ఫలితం ఉన్నా, లేక పోయినా పది సంవత్సరములు పన్నుకట్టవలసినదే దీంట్లోఉన్నఅర్థం ఏమిటో బోధపడలేదు పెద్దభూవిస్తీర్ణం ఉన్నవాళ్ళను ఈ పన్నుకట్టితీరాలని నిర్బంధం చేసినప్పటికి, వారికి లాభాలు వస్తాయి కనుక, కట్టగల శక్తి ఉన్నది కనుక, పన్నుకట్టగలరు అనుకోవచ్చు. కానికొద్ది భూవిస్తీర్ణంలో సరుగుడు వేసుకున్న వాళ్ళను పన్ను కట్టాలంటే ఎంత భారమో ప్రభుత్వం ఆలోచించాలి. మా ప్రాంతంలో ఒక అయిదు, ఆరు ఎకరాల్లో ఈ casuarina వేశారు. పది సంవత్సరములు కూలీలను పెట్టి కష్టపడి పెంచారు. కాని ఫలితం చూచేసరికి కూలీఖర్చు కూలీ చార్జీలు పోను, export charges పోను లెక్కలు వేస్తే వాళ్ళు ఖర్చుపెట్టిన దానికంటె చాల తక్కువ ఆదాయం వచ్చింది. కనుక కొద్ది భూవిస్తీర్ణం కలవాళ్ళకు ఈ casuarina వల్ల లాభం లేదని అనుభవ పూర్వకంగా తెలుస్తోంది. పెద్ద భూవిస్తీర్ణం కలవారికి, నీటి వనరులు మొదలయిన అవకాశాలు ఉన్నవారికి లాభకరంగా ఉండవచ్చు. వాళ్ళకు స్వతహాగా

శక్తి ఉంటుందికనుక వారికి వేరే దాంట్లో ఆదాయం పొంది ఈ పన్ను కట్టుకునేందుకు అవకాశం ఉంటుంది కాని ఈ బిల్లులో minimum area కు exemption ఏర్పాటు చేయకుండా ఈ బిల్లును ఈ విధంగా తీసుకు రావడం చాల అన్యాయంగా కనిపిస్తోంది

తరువాత "Citrus" విషయం ఇది నిమ్మకు సంబంధించిన విషయం దీని విషయం చాల మందికి తెలిసినట్లు కనిపించదు మా ప్రాంతంలో ఈ పంట పండిస్తున్నారు దీనికి కూడా 'Seedling' కాపుకు రావటానికి పది సంవత్సరాలు అవుతుంది పది సంవత్సరాలు కష్టపడి చాల డబ్బు ఖర్చుపెడితే ఇది పదవ సంవత్సరం ఆఖరుకు ఫలితానికి వస్తుంది ఇపుడు ధరలు తగ్గిపోయినాయి. 4,5 సంవత్సరాలనుంచి ఏ విధమైన ఆదాయం రాకుండా ఉన్నది చిన్నచాళ్ళను అంటే ఒక ఎకరంలోపు వాళ్ళము పంట వేసిన రొజునుంచి పన్ను కట్టాలి అని సూచించడం కేవలం ఆ పంటనుగాని, ఆ వ్యవసాయానికి సంబంధించిన వ్యవహారాలను గాని అర్థం చేసుకోకుండా చేసినట్లు కనిపిస్తోంది

కనుక ప్రతి పంటకు minimum area అనే దానిని exempt చేస్తూ, 1 ఎకరమో, 2 ఎకరాలో, 3 ఎకరాలో కనీసం ఈ citrus కు సంబంధించి నంతవరకు exempt చేయవలసిన అవసరం ఉంది దీనిని గురించి Select Committee లో కూడ చర్చ జరిగినట్లు కనిపించదు. కాబట్టి ప్రభుత్వం ఇపుడైనా, ఆలోచన చేసి minimum area ను crop కు సంబంధించినంతవరకు season ను బట్టి వాటి nature ను బట్టి నిర్ణయిస్తారని నేను ఆశిస్తున్నాను

పోయిన తడవ, అసెంబ్లీ సమావేశంలో Sales Tax Bill తీసుకు వచ్చారు. Turmeric, chillies మొదలైన అన్నింటిమీద పన్నులు వేశారు. ఇపుడు పంట పండే భూమిపైనా పంటపైనా వేస్తున్నారు ప్రతి దానికి రైతును నిరుత్సాహపరచడమే గాని, పంటలు పండించే దానికి ప్రోత్సాహమిచ్చే దోహదం ఏమీ ప్రభుత్వం చూపించడం లేదు Turmeric వ్యవహారం చూస్తే ఒకప్పుడు సుమారు 5,6 సంవత్సరముల క్రితం ఎక్కువగా ధరలు ఉండి గొప్ప ఆదాయం పొందినటువంటి రోజులున్నాయి. అయినప్పటికీ ఆ రోజుల్లోవే statistics చూస్తే రైతుగా పండించి పెద్ద లాభం పొందినట్లు కనిపించదు. పెద్ద వ్యాపారస్థులకు" రైతులకు మధ్య

మన్న దళారీ వ్యాపారస్తులు ఎక్కువగా సంపాదించుకున్నారు పోతే chillies మొదలయిన వాటిల్లో Permits సంపాదించుకున్నవారు, పెర్మిట్లు తీసుకుని export చేసి ఆ స్టీమరులు వచ్చినపుడు వాళ్ళ దగ్గర ఉన్న పర్మిట్లలో లాభం చూసుకున్న వారికే లాభకరంగా ఉన్నది కాని పండించే రైతుకు ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు కూడా లాభం కనిపించదు ఆ రోజుల్లో ఉన్న ధరల్లో పండించిన రైతుకు అయిన ఖర్చుకు, వచ్చిన ధరకు మధ్యనున్న difference పూర్తిగా రైతుకు మట్టుకు రాలేదు అదే విధంగా చూస్తే ఇపుడు chillies కు, turmeric కు ధరలు చాలవరకు తగ్గిపోయినాయి 4, 3 సంవత్సరాలనుంచి ఆ పంటలు పండించడం కూడ తగ్గిపోయింది. దానికి ముఖ్య కారణం ధరలు steady లేకపోవడం. ప్రభుత్వం ఒక నిర్ణీతమైన policy ని అవలంభించక పోవడమే ఈ సంవత్సరం acreage లెక్కలు సక్రమంగా తీసుకున్నారు ఆ లెక్కలు చూస్తే turmeric క్రింద నిరుటి సంవత్సరానికి, అంతకు ముందు సంవత్సరానికి ఇప్పటికీ ఉన్న acreage ను చాల తగ్గించినట్లు కనిపిస్తుంది దానికి కారణం స్థిరమయిన ధరలు లేకపోవడమే ఒక వైపు cultivation యొక్క extent తగ్గిపోతుంది మరొకవైపు పన్నులు పెంచుతున్నారు. వాళ్ళకు వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా పన్నులు వేసినందువల్ల పంటలు అదృశ్యం అయిపోవడానికి అవకాశం పుంది, క్రొని రైతు ఎక్కువగా పండించేదానికి ప్రోద్బలం జరగదని తెలియచేస్తున్నాను. ఈ రూపంలో వచ్చిన ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ పి యన్ అప్పారావు (పాలకొండ) :- అధ్యక్ష, మంత్రిగారు తెచ్చిన యీ బిల్లును గురించి మాట్లాడుతున్నాను వాణిజ్య పంటలమీద పన్ను వేయడం చాలా అన్యాయం. మా శ్రీకాకుళము, విశాఖపట్టణం జిల్లాలలో వేరుశనగ, గోగు మొదలయిన పంటలు వేస్తారు ఈ పంటలు చాలా వరకు వర్షాలమీద ఆధారపడి సాగుచేస్తున్నారు ఈ మధ్యన వర్షాలు లేక పంటలు దెబ్బతిన్నవి. చెరువులకు కూడా మరమ్మతులు సరిగా చేయనందున యీ పంటలు దెబ్బతింటున్నవి ఈవేడు వేరుశనగపంట సగముభూమిలోనే ఉండిపోయింది కాపళ్ళతో నీళ్ళు మోసుకునివచ్చి భూమిని త్రవ్వి వేరుశనగ కాయలను పైకితీయవలసిన పరిస్థితి ఏర్పడింది ఈ కారణం చేత రైతులకు ఎంతో ఖర్చవుతున్నది. అందువల్ల యీ పన్నులు వేయడం న్యాయం కాదు ఈ ప్రభుత్వము ఎప్పుడు చూచినా రైతులమీదనే పన్ను వేస్తున్నది అది సరైన పనికాదు ఈ విధంగా

పన్ను విధించేకన్నా తలకొక రూపాయి చెల్లించ వలెననే పద్ధతి అనుసరించినా బాగుంటుందేమో వారివారి ఆదాయాలను బట్టి పన్ను విధించడం న్యాయమైన పద్ధతి. 100 రూపాయల ఆదాయముంటే ఇంత చెల్లించాలనీ, ఇంకా హెచ్చు ఆదాయముంటే హెచ్చు చెల్లించాలని అన్నట్లయితే ప్రభుత్వానికి ఇంకా హెచ్చు ఆదాయము వస్తుంది ఆవిధంగా పన్ను విధించినట్లయితే మనమిన్ని బిల్లులు పాస్ చేయనక్కరలేదు మన సమావేశము కూడా తొందరగానే ముగించుకొని ఇళ్ళకు వెళ్ళవచ్చు అలవెన్సుల నిమిత్తము టి.ఎ నిమిత్తము హెచ్చుగా ఖర్చువద్దు జలాధారాలు ఉన్నచోట పన్నులు వేయవచ్చును గాని వర్షాధారము మీద పైరు చేసే చోట అదనపు పన్నులు వేయవద్దని మనవిచేస్తున్నాను ఈ వాణిజ్య పంటలపై పన్ను హెచ్చు చేయవద్దని కోరుతున్నాను

(శ్రీ పి రాజగోపాలునాయుడు (తవనంపల్లి) - అధ్యక్ష, ఈనాడు రెవన్యూ మంత్రిగా ఉన్న శ్రీ కళా వెంకటరావుగారు జమీందారీ బిల్లును రద్దుచేశారు కాని ఆయనకాలంలోనే జమీందారీలనేవి మరొక రూపంలో పునర్దర్శనము ఇస్తున్నాయనేది చాలా విచారకరమైన విషయము జమీందారీ విధానము పైర్ వారీ తీరువలు విధించడమనే పద్ధతి ఉండెడిది కాబట్టి జమీందారీలను రద్దు చేయవలెనని నైతాంగము పోరాడినది ఆనాడు కాంగ్రెసువారు యీ పైర్ వారీ విధానాన్ని ఒక కారణముగా తీసుకొని జమీందారీలు రద్దుకావాలని చెప్పారు ఐనప్పటికీ యీనాడు మరల పైరువారీ తీరువలు వస్తున్నాయి అందువల్ల జమీందారీ విధానము మరల కనిపిస్తున్నదని మనవి చేస్తున్నాను. జమీందారీలను రద్దు చేయడమువల్ల చిత్తూరు జిల్లాలో శిస్తులు కొంతవరకు తగ్గించడం జరిగింది కాని యీనాడు తిరిగి యీ బిల్లువల్ల హెచ్చు చేయబడుతున్నాయి ఇది చాలా అలజడికి కారణమవుతుంది కనుక యీ విషయమై పునరాలోచింపవలెనని కోరుతున్నాను పన్నులను వేసే విషయంలో ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకొనకపోయినట్లయితే చాలా నష్టము జరుగుతుంది వ్యాపార పంటలమీద యీ పన్నులను ముగిస్తామని చెపుతున్నారు వ్యాపారపంటలంటే ఏవిఁ ఆ పదాలకు నిర్వచనము ఏమిటిఁ బజారుకు అమ్మకమునకు వచ్చే పంటనంతనూ వ్యాపారపు పంటగా పరిగణిస్తారాఁ లేక ఫుడ్ గ్రెయిన్సు అని నాన్‌ఫుడ్ గ్రెయిన్సు అని విభాగిస్తారాఁ వ్యాపారం నిమిత్తము అందరూ పంటలు వేస్తూనే యున్నారు. సాధారణంగా మనము ఉత్పత్తి చేసే దానిలో కొంతభాగము మార్కెటుకు వస్తుంది. ఆహార ధాన్యాలు కూడా అమ్మకానికి మార్కెటుకు వస్తాయి. ఆకారణంచేత అవి కమర్షియల్ క్రాప్సు

అనబడినవి అలాగే అన్ని పంటలు కూడా అమ్ముడు పోవలసినవే. రైతు తను పండించినదంతా స్వంత ఉపయోగమునకు వినియోగించుకోలేడు కాబట్టి వాణిజ్యపంటలనేదానిని ఆహారపంటలనేదానిని విడదీయడం కష్టము రైతుకువచ్చే నికరాదాయాన్ని దృష్టిలో పెట్టుకొని యీ పన్నును విధించవలసినదే కాని యీ పంటకింత పన్ను అని రైరు వారీగా పన్ను విధించడము సబబుకాదు ఈనాడు ఉత్పత్తి ఖర్చులు విపరీతముగా పెరిగిపోయాయి రైతు పండించే పంటలకు హెచ్చు ధర ఏస్తున్నానే అంటున్నారే కాని అతడుఎంత ఖర్చు చేయవలసివస్తుందో ఎవరూ గుర్తించుటలేదు ఉత్పత్తి ఖర్చులకు సంబంధించినలెక్కలు ప్రభుత్వముదగ్గర ఉన్నట్లయితే వాటిని మంత్రిగారు చదివి వినిపిస్తారా అని అడుగుతున్నాను అంతే కాకుండా రైతుల జీవన వ్యయసూచిక సంఖ్యలు ఎలా ఉన్నాయో ప్రభుత్వమువారు గమనించవలసియుంది కార్మిక తరగతులవారి జీవన వ్యయసూచిక సంఖ్యలను మాత్రమే తెలియజేస్తున్నారు గాని రైతులకు సంబంధించినంతవరకు వాటిని తయారు చేయటంలేదు ఈ ఇండెక్సు లెక్కలకు 1939 వ సంవత్సరాన్ని బెసిస్‌గా పెట్టుకొన్నారు ఐతే ఏ విధముగా అనాటినుంచీ ధరలు పెరుగుతున్నాయో ఉత్పత్తి ఖర్చులు ఎలా పెరుగుతున్నాయో గమనించకుండా ధరలు ఎక్కువగా ఉన్నాయని అనడంలో న్యాయం ఏమి ఉన్నది కాబట్టి రైతులకు ఏస్తున్న నికరాదాయాన్ని లెక్కచేసి పన్నులు విధించడం సబబు అవుతుంది ధరలలోని హెచ్చు తగ్గులకు రైతులు గురి కావలసి ఏస్తున్నది. ఈనాటివరకూ ధరల స్థిరీకరణ జరగలేదు యీనాడు పసుపుధర ఎలా ఉన్నదో కొంత మంది గౌరవ సభ్యులు తెలియచేశారు బెల్లం ధరకూడా తగ్గినది. ఈవిధంగా ఉన్నప్పుడు ప్రభుత్వము ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను ఈనాడు వేరుశనగకు ఒక రూపాయి, పసుపు 5 రూపాయలు, చెరుకు 5 రూపాయలు అంటూ పన్నులను హెచ్చు చేస్తున్నారు. ఐతే ఏ లెక్కలను ఆధారము చేసుకొని యీరేట్లు అదనంగా విధిస్తున్నారని అడుగుతున్నాను. ఇండ్ల మీద పన్నులు విధించబోతున్నామని, అందుమూలముగా వచ్చే డబ్బును ఆయన పట్టణాల అభివృద్ధికి వినియోగిస్తామని చెబుతున్నారు అదేవిధముగా చెరుకు మొదలైన పంటలమీద హెచ్చు పన్ను వేసినపుడు ఆ డబ్బునుకూడా ఆయా పంటల అభివృద్ధి నిమిత్తము ఖర్చు చెయరా అని అడుగుతున్నాను. ఈనాటివరకూ ఆటువంటి ఆదాయాన్ని జనరల్ రెవెన్యూస్‌లోనే కలిపివేస్తున్నారు. ఈనాడు పట్టణ ప్రజల మీద పన్నులు వేయవలసివస్తే వారిచ్చే డబ్బును పట్టణములు అభివృద్ధి నిమిత్తమై ఖర్చుచేస్తామని చెబుతున్నారు కాని గ్రామీణ ప్రాంతాల్లోని రైతులపై

విధించే పన్నులను గ్రామముల అభివృద్ధికి వారి పంటల అభివృద్ధికి ఖర్చు పెడతామని మంత్రిగారు హామీ ఇవ్వవలెనని కోరుతున్నాను పంటలు పాడై పోయినట్లయితే రెమిషన్ ఇస్తామని అంటున్నారు పంటలు పాడైనవని ఏ పరిస్థితులలో అనుకుంటారు. రెండణాల పంటకు కూడా తగ్గినది అని కర్ణము వ్రాసినప్పుడే రెమిషన్ ఇవ్వడము జరుగుతున్నది ఆ విధంగా సాధారణంగా కర్ణాలు వ్రాయరు రెమిషన్ ఇస్తామనే మాట రైతులను బుజ్జగించటానికి మాత్రమే ఉపయోగింపబడుతున్నాయేకాని అవి క్రియారూపములోనికి రావని మనవిచేస్తున్నాను ఐతే ధరలు తగ్గినప్పుడుకూడా రెమిషన్ ఇస్తారా ఐతే ఏ స్థాయికి ధరలు తగ్గవలసియున్నదో ప్రభుత్వమువారు తెలియచేస్తారా అని అడుగుతున్నాను యీనాడు పసుపు, బెల్లము మొదలయినవాటికి ధరలు విపరీతముగా తగ్గాయి రైతుకు గిట్టుబాటైన ధర రావడములేదు రైతుకు గిట్టుబాటు ధర రావడములేదు దానికి ప్రభుత్వము ఏమైనా చర్యలు తీసుకున్నదా అని అడుగుతున్నాను అటువంటి రైతులను ఏదో విధముగా ఒప్పించటానికి యీ బిల్లులలో కొన్ని మాటలను చేర్చినారే కాని రైతులకు నిజంగా ఉపయోగం కలుగదనే మనవిచేస్తున్నాను ఇదివరలో భూమి శిస్తుపైన సర్‌చార్జి విధించినపుడు అది ఒక సంవత్సరమునకు మాత్రమేనని ప్రజలకు చెప్పడము జరిగింది కాని అది ఇప్పుడు శాయం చేయబడుతున్నది

కరువు కాటకాలువస్తే రెమిషన్ యిస్తాముకదా అంటున్నారు కరువు కాటకాలువస్తే, ఆ లెక్కలు ఎప్పుడు తయారు అవుతవో, కలెక్టర్ల దగ్గరకు ఎప్పుడు వస్తవో, అసలు కరణాలు వ్రాసే లెక్కలు ఎట్లా ఉంటాయోచూస్తే, రెమిషన్‌వచ్చే అవకాశం కనపడదు పన్నులు వసూలు చేస్తారు కాబట్టి యీ విషయాలు తీవ్రంగా ఆలోచించవలెనని కోరుతున్నాను

ఈ పంటల అమ్మకం విషయంలో ప్రభుత్వం సహాయం చేయుటకు, ఎటువంటి చర్య తీసుకొనుటలేదు. ఈ పంటలు అమ్ముడుపోవుటకు ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంమీద ఏమి వత్తిడి తీసుకొస్తున్నదిఁ ఈనాడు బెల్లం ధరలు పడిపోయినాయి. ఇది foreign marketలో ఎక్కువ అమ్ముడు పోతుంది సింగపూర్‌లో, ఇండోనేషియాలో, హాంగ్‌కాంగ్‌లో, పాకిస్తాన్‌లో, అరబ్‌దేశాలలో మన బెల్లము కొంటున్నారు. ఇతర మార్కెట్సులోకూడ దీని అమ్మకమునకు ప్రయత్నం చేయాలి. చక్కెర మిల్లులలోకొనే చెరకుకు, బెల్లముగా వండబడే చెరకుకు భేదము ఉన్నది. చక్కెర మిల్లులకు పంపబడే

చెరకుకు assrued income ఉన్నది బెల్లము తయారుచేసే చెరకుకు assured market లేనందున ఖర్చులు గిట్టుబాటు కావటం లేదు పసుపు ధరలు పడిపోయినట్లు దీని ధరలుకూడ పడిపోయినవి అటువంటి దానిమీద రు 5/-లు వేయుట అక్రమమని మనవి చేస్తూ విరమిస్తున్నాను

శ్రీ జి రామస్వామిరెడ్డి(పెనకూరపాడు):-అధ్యక్షా గత రెండు మూడు దినముల నుంచి, రైతాంగం భరించవలసిన యీ పన్నుల విషయమై అనేకమంది గౌ సభ్యులు అనేక సూచనలు చేశారు ముఖ్యంగా ఈ వాణిజ్య పంటల విషయంలో పన్నులు వేసేముందు, యీ పంటలకు సరైన ధరలు రాబట్టేందుకు ప్రభుత్వం తోడ్పడవలసి యున్నదనే విషయం గుర్తించాలి వాణిజ్య పంటలు పండించే రైతాంగం యొక్క పరిస్థితి యీనాడు చాలా దీనంగా ఉన్నది ఏ పన్ను వేసినా- water assessmentగాని, సర్‌చార్జిగాని, పర్సేజ్ టాక్సుగాని, పొగాకుమీద Excise tax గాని- రైతు భరిస్తూనే ఉన్నాడు భారముతో కూడిన యిటువంటి పన్నులు రైతులమీద వేసేముందు, వారికి ప్రభుత్వం కలుగచేయవలసిన facilities చాలా ఉన్నవి ఈనాడు పొగాకు, మిరపకాయ, ఉత్పత్తిదారుల సహకార సంఘాలు పెట్టారు ఈ వాణిజ్య పంటల ఉత్పత్తిదారులకు సరైన ధరలు రాబట్టేందుకు ప్రభుత్వం ఎంతవరకు సహాయం చేస్తున్నదనేది ఒకపెద్ద సమస్యగా ఉన్నది. మిరపకాయలు ఎగుమతి చేయుటకు ఆ కోఆపరేటివు సొసైటీలకు లైసెన్సులు ఉన్నవి ఆ సహకార సంఘాలు రైతులకు ఎంతవరకు పనిచేస్తున్నాయో చూస్తే, సరిగా పని చేయుటలేదు సామాన్యంగా 10, 15 ఎకరాలు ఉన్నరైతుకు వ్యక్తిగతంగా (individual) కోటాలు యివ్వటం ఉచితంగా ఉంటుంది అసలు ఈ వాణిజ్య పంటలలో చాలా mixed crops ఉన్నవి. కొర్రలు, సజ్జలలో కూడ పత్తి వేస్తారు. గుంటూరు జిల్లాలో 12 furrowsకు ఒక furiow పత్తివేసే ఆచారం ఉన్నది కాని ఈబిల్లులో పత్తి, కొర్ర 12 ratio పెట్టి 75 నయాపైసలు special assessment వేస్తున్నారు ఇది సరైనదికాదు గుంటూరుజిల్లా మెట్ట ప్రాంతాలలో పత్తిని కొర్ర, సజ్జ, వేరుశనగ పంటలలో 1.12 రేషియోలో వేస్తారు. కాబట్టి గుంటూరు జిల్లాలో సజ్జలు, కొర్రలలో వేసే పత్తిని, యిందులో మినహాయించాలని కోరుతున్నాను

ఎన్ని పన్నులు వేసినా రైతాంగం మౌనం వహించి యున్నదంటే, వారిలో చైతన్యం లేక కాదు ఈనాడు విద్యార్థులలోగాని, బస్ ఓనర్సులోగాని

అనేక సంఘాలు ఉన్నాయి ఏదైనా పన్నుల ప్రతిపాదనవస్తే వారు రైలులో ఫస్ట్ క్లాస్‌లో ప్రయాణంచేసి ప్రభుత్వం వద్దకు రాయబారాలు వస్తారు కాని రైతులకయితే హైదరాబాదు ఏ చ్చే ం దు కు చార్జీలుకూడా లేని పరిస్థితిలో ఉన్నారు. ఇటీవల బస్సులు జాతీయం చేయాలనే సమస్య వచ్చినప్పుడు బస్-ఓనర్సు జట్టుజట్లుగా ఫస్టు-క్లాసులలో ప్రయాణంచేసి వచ్చారు ఆ విధంగా రైతులు రాలేదు రైతుయొక్క ఆర్థిక పరిస్థితి చాలా దీనంగా ఉన్నది. ఇప్పటికే రైతు ఋణభారంతో అనేక విధాల బాధపడుతున్నాడు. పంటలు నష్టమైపోయినాయి గుంటూరు, సత్తెనపల్లి తాలూకాలలో వాణిజ్య పంటలు సమూలంగా నాశనమైపోయాయి మిడతల బాధవలన పైరు పూర్తిగాపోయింది వర్షాలు లేక బొ గా కు ప్లాంటేషన్ చేయలేదు అటువంటి పరిస్థితులలో ఈ బిల్లుపెట్టి యింకా కష్టాలపాలు చేయవద్దని, గుంటూరు, సత్తెనపల్లి తాలూకాలలో పూర్తిగా రెమిషన్ యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ, యింతటితో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి ఒశ్వేశ్వరరావు (మైలవరం) - అధ్యక్ష, ఈ శాసనసభా సమావేశంలో యిప్పుడు పన్నులు వెయుటకు తలపెట్టిన బిల్లులలో యిది మూడవది ప్రభుత్వమునకు బడ్జెటు లోటు వచ్చిందని అనుకొన్నవెంటనే పన్నులు వెయాలనే సిద్ధాంతంతో రైతులమీద పన్నులు వేయుటకు తయారవుతున్నాడు ఎక్కువ పంటలు పండించేవారిమీద, తద్వారా ఎక్కువ ఆదాయం వచ్చేవారిమీద పన్నులు వేయటానికి పూనుకుంటున్నామని చెపుతున్నారుగాని, యీ సిద్ధాంతం అన్నిరకాల ఆదాయాలకూ వర్తింపచేయుటలేదు ఇతరంగా ఎక్కువ ఆదాయం వస్తున్నవారిమీద ఎక్కువపన్ను చెల్లించుకొనగలిగిన వారిమీద పన్నులు వేయుటకు పూనుకొనుటలేదు

నా ముందు మాట్లాడిన సభ్యులు "కనీసం స్వంత ఉపయోగం కొరకు పంట పండించుకొనే వారినైనా యీ పన్నులనుంచి మినహాయించాలని" కోరారు పచ్చిమిర్చికి మాత్రం పది పెంట్లు భూమిగలవారిని మినహాయించారు మిగతా వాటికి మినహాయించలేదు ప్రభుత్వానికి ఆదాయం రావాలంటే, రైతులనుండి పన్నులు సరాసరి రాబట్టుకోవటంలో అర్థం ఉన్నది ప్రభుత్వం తనకువచ్చే ఆదాయాన్ని పెంచుకోవటం కోసం పన్ను వేస్తోంది కాని యీ విషయంలో నాకొక అనుమానము ఉన్నది ప్రభుత్వ ఉద్యోగులకు, చిన్న చిన్న ఉద్యోగస్తులకు కొంత ఆదాయం సంపాదించి పెట్టటం కొరకు యీ

పన్నులను పెస్తునట్లు అర్థం అవుతుంది రేపు రైతు ఎన్ని ఎకరాలమీద ఎంత పంట వేశాడు అన్నది తెలుసుకోవాలంటే, గ్రామాల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగస్తులు తయారుచేసే లెక్కల మీద ఆధారపడవలసి వస్తుంది రైతులను ప్రభుత్వ ఉద్యోగస్థుల దయాదాక్షిణ్యాలమీద వదిలిపెట్టటం జరుగుతుంది. రైతులకు అనేక అవకతవకలు, చిక్కులు కలుగజేసే బిల్లు ఇది ఈ బిల్లు గురించి చాలామంది మాట్లాడారు కాని ఎవరు యీ పన్నులను బలవర్చటం లేదు ఈ పన్నులను ప్రజలు ఎందుకు బలపర్చలేని స్థితిలో ఉన్నారన్నది గమనించాలి కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు చేసింది ఇదివరకు శాసనసభలో యీ సర్చార్జి బిల్లు ఒక సంవత్సరం పరికుమాత్రమే ఉంటుందని చెప్పారు, సర్చార్జి ఒక సంవత్సరం మాత్రమే వేస్తామని శాసన సభలో చెప్పారు, బయట ఉపన్యాసాల్లో చెప్పారు ఆ ఒక సంవత్సర• అయిపోయింది, ఇప్పుడు పర్మినెంటుగా సర్చార్జి పన్ను వేసేరీతిగా బిల్లు తీసుకువచ్చారు ఈ ప్రభుత్వం నీతి ధర్మం అహింసతో పరిపాలన చేస్తున్నట్లు చెబుతారు ఆ విధంగా చెప్పే ప్రభుత్వం వాటిని సరిగా ఆచారిస్తోందా అని అడుగవలసి వస్తున్నది "ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయలు లోటు ఉన్నది కాబట్టి యీ ఒక సంవత్సరానికి సర్చార్జి వేయబోతున్నాము" అని ఆ రోజున ఆపద్ధర్మంగా ఆ సంవత్సరానికి అంగీకరించమని చెప్పారు ఆ ఆపద్ధర్మం అన్నది ఇప్పుడు ఏమయింది? ఒక సంవత్సరం మాత్రమే ఉంచి తామని ప్రభుత్వం చెప్పిన వాగ్దానం ఏమయింది? ప్రభుత్వం చెప్పేదానికి, అనుసరిస్తున్న విధానానికి సంబంధం లేకుండా ఉన్నది మనం ప్రోగ్రెసివ్ టాక్సెస్ తీసుకురావలెననేదానిని అందరూ అంగీకరిస్తున్నారు 'ప్రోగ్రెసివ్ టాక్సేషన్ తీసుకురావటమే మా ఉద్దేశమని' ప్రభుత్వం కూడ చెప్పింది. ఎవరి దగ్గర ఎక్కువ పంట పండుతుందో వారినుండి ఎక్కువ పన్నులు వసూలు చేయాలని చెబుతున్నారు కాని ఆచరణలో మాత్రం ఆ విధంగా అమలు జరపటం లేదు. ఈ బిల్లులో ప్రోగ్రెసివ్ టాక్సేషన్ సూత్రం ఎక్కడ ఉన్నదని అడుగుతున్నాను?

ప్రభుత్వం చెలుకు పండించే రైతులకు అనేకసార్లు వాగ్దానాలు చేసింది. కాని ఈ రోజున చెలుకురైతులమీద అనేక రూపాల్లో పన్ను వేశారు ఇది ఏరకు ఉన్నటువంటి శి రు. సెస్‌ఖండ్‌ను, ఇప్పుడు 5 రు చేశారు. మొదట రెండు రూపాయలు ఉండేది. తర్వాత శి రు చేశారు తర్వాత 4 రు చేశారు ఇప్పుడు 5 రు చేశారు "ఈ డబ్బు మేము తీసుకొంటున్నామంటే,

చెరకుయొక్క అభివృద్ధికే ఆ డబ్బును వినియోగిస్తాము చెరకు యొక్క ఎక్స్‌పెరమెంటల్ ఫారముల కొరకే ఉపయోగిస్తాము చెరకు ఫ్యాక్టరీలు ఉన్న ప్రాంతాలలో గల రోడ్ల కొరకు ఖర్చుపెడతాము" అని ప్రభుత్వంవారు చెప్పటం జరిగింది ఆ విధంగా అనేక వాగ్దానాలు ఆ రైతులకు చేయటం జరిగింది కాని, నేను నాలుగు సంవత్సరాలుగా చూస్తున్నాను ఈ ప్రభుత్వం ఒక్క దమ్మిడికూడ ఆ రోడ్ల మెరమ్మతులకోసం ఖర్చుపెట్టటం జరగలేదు రైతులకు చేసిన వాగ్దానాలను ప్రభుత్వంవారు అమలు జరుపుతున్నారా లేదా అన్నది గ్రహించాలి సత్యంగా ప్రవర్తిస్తున్నామని యీ ప్రభుత్వం అంటున్నది ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు ఎచ్చని ప్రభుత్వం తాను సత్యంగా ప్రవర్తిస్తున్నదో, అసత్యంగా ప్రవర్తిస్తున్నదో గ్రహించాలని చెబుతున్నాను సెస్‌ఫండ్‌ద్వారా 80 లక్షల రూపాయలు ప్రభుత్వానికి వచ్చాయని చెప్పారు ఆ డబ్బు ఆ రైతాంగానికి వినియోగించవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను అనేక ప్రాంతాల్లో చెరకుకు రోగాలు, తెగుళ్ళు వస్తున్నాయి వాటి నివారణకు ప్రభుత్వంవారు ఏమి చేశారు? ఇవాళ చెరకు ధరలు పడిపోతున్నాయి చెరకు ధరలు పడిపోకుండా ప్రభుత్వము ఏమి రక్షణలు కలుగజేస్తోంది? బెల్లం చెరకు పండించే రైతులను దీంట్లోనుంచి ప్రత్యేకంగా మినహాయించాల్సిన అవసరం ఉందని చెబుతున్నాను గుడ్డిలో మెల్లగా, పంచదారు రైతులకు ఒక రక్షణ అనేది ఉంది కాని బెల్లం తయారు చేసే రైతులకు ఎటువంటి రక్షణ లేదు ధరలు విపరీతంగా తగ్గిపోతున్నాయి రైతులు ప్రభుత్వం దగ్గరకు అనేకసార్లు రాయబారం వస్తున్నారు. కాని ప్రభుత్వం వారికి రక్షణ కలుగజేయటం లేదు

పసుపుమీద ఎకరానికి ఐదు రూపాయలు వేశారు పుట్టి 322 రు. అమ్మే పసుపు యీనాడు 88 రు అమ్ముతూంటే, ఆరైతుల గతి ఏమిటి? ఆ రైతులు ఎక్కడకు పోయి అమ్ముకోవాలి? వారికిచ్చిన సౌకర్యాలు ఏమిటి? అన్నది ఆలోచించకుండా వారిపైన ప్రభుత్వంవారు విపరీతమైన పన్నులు వేస్తున్నారు

పొగాకు విషయం చూడండి నాటుపొగాకు ధర విపరీతంగా పడిపోయింది ఈ పొగాకు ఎగుమతి విషయం ఆలోచిస్తున్నారా, అని అడుగుతున్నాను. అసలు ఉత్పత్తి ప్రతి సంవత్సరం తగ్గిపోతోందని ప్రభుత్వం ఇచ్చిన స్టేటస్టిక్స్‌లోనే తెలియజేశారు, ఎకనమిక్ బులెటిన్‌లో కూడ తెలియజేశారు సాగు చేసుకుంటున్నట్టువంటి మాములో ప్రతిసంవత్సరం

పంటలు తగ్గిపోతున్నాయిఅని వారు తెలియజేశారు. ఎందువల్ల పంటలు తగ్గిపోతున్నాయి, అన్నది ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని అడుగుతున్నాను ఒక ప్రక్క, ప్రణాళికల కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు కాని రెండవ ప్రక్క పంటలు తగ్గిపోతున్నాయి ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి , ఈ రెండింటినీ ప్రభుత్వం సమన్వయ పర్చలేకపోతే అది ఆపులు జరిపే ప్రణాళికలవల్ల లాభం లేదు, ప్రజల డబ్బుమాత్రం వేస్ట్ అవుతుంది ప్రభుత్వం యీనాడు వసూలు చేస్తున్న డబ్బును ప్రజల కొరకు ఉపయోగించకుండా అనవసరంగా ఖర్చుపెడుతున్నది. కాబట్టి, యీ పన్నులను వేయవలసిన అవసరం లేదని చెబుతూ, యీ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను

శ్రీ బి రామారెడ్డి (మైదుకూరు) - మాననీయ అధ్యక్షి, మన రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన వాణిజ్య పంటలపైన వేసే పన్నుల బిల్లును ఆలోచించే ముందు, మన ఎదుట కొన్ని ప్రశ్నలు ఉత్పన్నం అవుతాయి మనం నడుపుతున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమని మన పెద్దలు చెబుతూ ఉన్నారు, ప్రజామోదమైన పద్ధతిలో, ప్రజలకు మేలుచేసే పద్ధతిలో, నడుపుతూన్న రాజ్యము ప్రజాస్వామ్యరాజ్యమని పిలువబడుతుందని నేను అభిప్రాయపడుతున్నాను కాని. ఈనాడు రైతు బృందంమీద వేస్తున్న పన్నులను ఒకసారి మనం సమీక్ష చేసుకొంటే, అవి నిజంగా ప్రజామోదం పొందాయా, ప్రజలతో సంప్రతించిన తర్వాతనే యీ పన్నుల బిల్లులు తేబడినవా అని ఆలోచిస్తే, యీ బిల్లులు ప్రజల ఆమోదంతో తేబడలేదని విస్పష్టంగా తెలుస్తున్నది ఈ పన్నుల బిల్లులు తెచ్చినపుడు ప్రజలతో సంప్రతించ లేదు ప్రజలకు ఆ అవకాశం ఇవ్వలేదు అన్నది మనం ఘంటాపథంగా చెప్పవచ్చును. దీనినిబట్టి చూస్తే, యీ ప్రజాస్వామ్యం అన్నది నేతిబీరకాయలోని నేతివలె నున్నదనే ఆసుమానానికి తావిస్తున్నది. ప్రభుత్వ చర్యలగురించి ఆలోచిస్తే సామాన్యంగా ఒక విషయం తెలుస్తుంది. పూర్వం సామాన్యమైనటువంటి వీధిమానిసి ఒకడు, ఆడినమాట తప్పినపుడు, పరియాచికంగా, ఒక కవి ఆడినమాట తప్పినవానిని గురించి ఒక తమాషా అయిన పదం చెప్పినాడు

"ఆడిన మాటను తప్పిన గాడిదకొడుకా యటంచు ఘనులాడగ, వీడా నా కొడుకని గాడిసి వీడ్చెగదన్న ఘననంపన్నా" అని చలోక్తి ఉంది. ఇది మానవుని గురించి చెప్పినటువంటి సామాన్య పదం

ఒక గౌరవసభ్యుడు — అది ఏ కవిగారు చెప్పారో, దయచేసి ఆ కవి గారి పేరు కూడ చెబితే బాగుంటుంది.

శ్రీ బి రామారెడ్డి - ఇది నేను స్వయంగా చెప్పిన పద్యం కాదు. పూర్వనుంచి ఉన్న పద్యమే

శ్రీ కె వెంకటరావు - సభ్యులు చెప్పిన మాదిరే నేను కూడ ఒక కొశ్చన్ చెప్పగలను శాసనసభలో మాట్లాడెటప్పుడు గాడిదలను, కొడుకులను తగ్గించుకోవటం మంచిది నన్ను అనకపోయినా, కొంచెం restricted గా మాట్లాడటం నేర్చుకోవటం మంచిది

శ్రీ బి రామారెడ్డి - ఈ ప్రభుత్వము మూడుకోట్ల ప్రజానీకానికి బాధ్యత వహించి నటువంటిది మూడు కోట్ల ప్రజలయొక్క భవితవ్యాన్ని తమ చేతుల్లో పెట్టుకొని, యీ ప్రభుత్వం ఒకసారి చెప్పిన మాటలను వదేవదే మార్చు కోవటంవల్ల, ఆ ప్రభుత్వంయందు నమ్మకము, భక్తి కలిగినటువంటి ప్రజా నీకంయొక్క హృదయాలు ఎంత సంక్షోభం పడుతున్నాయో, గ్రహించాలి. ఇప్పుడు పదేపదే పన్నులు వేస్తున్న మహానుభావులు 'ప్రజామోదమైన పనులు మనం చేస్తున్నామా,' అని ప్రజలకేసి ఒకసారి కన్నులు విప్పిచూస్తే బాగుం టుందని నేను హృదయపూర్వకంగా, హృదయవిదారకమైన ఆవేదనతో మనవి చేసుకొంటున్నాను.

ఇది వారియందు ఉన్న భక్తితోను, అభిమానముతోను చెప్పేమాటే. ఎందుకంటే, పెద్దలతో సామాన్య ప్రజానీకమునకు సంబంధము లేకపోతే పోవచ్చునుగాని, సామాన్య సంబంధము ఉన్నటువంటి వారి యందు భక్తి విశ్వాసములు లేకపోయినా, మాబోటివారు వారు అనుకున్నటువంటి మాటలు వినడమువల్ల కలిగిన సంక్షోభముతో చెప్పచున్న మాటే. ఇది. వారియందు భక్తి విశ్వాసములు, నమ్మకము ఉంటె, చెప్పేమాటేకాని, వేరే ఏమీ కాదని మంత్రిగారు గుర్తించాలంటున్నాను. ఇదివరకు అనేక సార్లు కర్నూలులోను, యిక్కడకూడ వింటూనే ఉన్నాము. పేదలుగా ఉన్నవారికి పది రూపాయల లోపల ఉన్న శిస్తు కట్టేవారికి పన్నుఅనేది లేకుండా చేస్తామని చెప్పినమాటలు గంటాపథముగానే చెప్పారు—కమ్యూనిస్టులు, సోషలిస్టులు మున్నగువారందరు జిల్లాబోర్డులకు ఎన్నికలు జరిపేటట్లయితే, మేము ప్రజల ముందుకుపోయి ఓట్లు అడగటానికి భయపడుతున్నామని చెబుతున్నారు Election పెట్టి

నట్లయితే ప్రజలకు ఎవరియందు విశ్వాసము ఉన్నదో నిరూపిస్తామని గూడ గంటాపథముగ చెప్పగలను కాని యీనాడు దానినుంచి వెనుకకు పోయాము అంటే, అది అగౌరవప్రదముగ ఉంటుందేమోనని నాకు సందేహముగ ఉన్నది అందువల్ల వాగ్దానము చేసిన ప్రకారము శిస్తు లేకుండా చేయమని అంటున్నాను —

ఇక పోతే వాణిజ్యపు పన్నులను గురించి ఒక్క విషయము మంత్రిగారికి చెబుతున్నాను. మంత్రిగారు యీ పన్నులను గురించి చెప్పినప్పుడు సామాజిక క్షేమము దృష్ట్యా, సాంఘికాభివృద్ధి దృష్ట్యా మేము ఖర్చు చేయదలచిన పనులకు డబ్బు అవసరము వచ్చింది గనుక, యీ పన్నులు వేస్తున్నాము, ఈ పన్నులు ప్రజలు అందరు, ఆవిన్ని తరగతుల వారు భరించి తీరవలసిందేనని చెబుతున్నారు సాంఘికాభివృద్ధి కాకూడదు అని మా ఉద్దేశ్యము కానేకాదు. ఇప్పుడు యీ బిల్లు యొక్క Statement of objects and Reasons లో ప్రభుత్వము యొక్క బొక్కసము పెంపొందించుకోటానికే యీ పన్నుల బిల్లులు తీసుకుని వచ్చామని అంటున్నారు కాని సాంఘికాభివృద్ధి ఆక్కరలేదు అనేవారు ఇక్కడ కాసనసభలో మూడువందల మంది మెంబర్లలో ఒక్కరైనా ఆది అక్కరలేదు అని చెప్పేవారు లేరని నా దృఢ నమ్మకము కాని సాంఘికాభివృద్ధి అనేది, సాంఘిక దురాచార మనేది రెండు సమస్యలు ఉన్నవి. సంఘము అభివృద్ధి చెందాలంటే మనము ఆర్థికంగా బలిష్టము కావాలి సంఘములో దురాచారము నిర్మూలింప జేయా అని అంటే, డబ్బు ఖర్చు చేయాలి. ఉదహరణ చెప్పాలంటే మిద్దె, మేడ రెండున్నూ ఒకే సారి కట్టడమనేది దుర్లభము. ఆలాగే సాంఘికాభివృద్ధి. సాంఘిక దురాచార నిర్మూలన, యీ రెండు ఒకే సారి చేయలేము ముందు మిద్దెకట్టి, ఆటుతరువాత మేడ కట్టాలిగాని, రెండూ ఒకేసారి కట్టలేము. ఆలాగే ప్రభుత్వ బొక్కసము అభివృద్ధి చేసుకోవాలంటే, ఆది అభివృద్ధి పరచ వీలులేకుండా అమితమైన నష్టముమ కలుగజేసే మద్యపాన విషేధము ఎందువల్ల ప్రవేశపెట్టారో వాకు ఆర్థము కావడము లేదు కాబట్టి మంత్రిగారు చెప్పేది చూస్తే కొత్త పన్నులు ఏమీ వేయడము లేదు కాని, యిప్పుడు ఉన్న పన్నులనే, యింకా కొంచెము ఎక్కువ చేస్తున్నామని చెప్పారు ఇది ఎట్లా ఉన్నదంటే, సామెతచెప్పినట్లు పేదతట్ట, నెత్తిన పెట్టుకుని బరువుమోసుకొని పోతూంటే, ఒరేయి, నీ తట్టలో రాళ్ళు వేయడము లేదు కాని, యింకా కొంచెము పేడవేస్తున్నాను అన్నాడట రాళ్ళు వేసినా బరువే పేడవేసినా

బరువే తట్టలో అదివరకు ఉన్నదానికంటే ఏమాత్రము ఎక్కువ వేసినా అది బరువే అవుతుంది అలాగే ఇప్పుడు ఉన్న పన్నుల భారముకు కొత్తపన్నులు వేయకపోయినా, ఉన్న పన్నుకు యింకా ఏమాత్రము ఎక్కువ చేసినా, అది ఉన్న బరువుకంటే ఎక్కువే అవుతోంది. కాబట్టి పన్నులు ఏమాత్రము ఎక్కువ వేసినా ప్రజానీకము భరించలేని పరిస్థితులలో ఉన్నారు పైగా వాణిజ్య పంటలవల్ల రైతులకు సామాన్యముగ ఆహార ధాన్యాదులు కంటే ఎన్నో రెట్లు ఎక్కువగ లాభము వస్తున్నదని అందువల్ల వారు భరించగలరని మంత్రిగారు అన్నారు కాని దానికి అయ్యే ఖర్చుకూడ మంత్రిగారు దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది ఇదిగూడ ప్రభుత్వ దృష్టిలో పెట్టుకునే ఉన్నదని కూడ మంత్రిగారు చెప్పారు కాని కొన్ని విషయాలు వారిదృష్టికి నేను తేదలచుకున్నాను పసుపుపంట తీసుకుంటే, పూర్వము ఉన్న ధర కంటే, యీ సంవత్సరము ఆహారధాన్యముల యొక్క ధరకంటె గూడ తగ్గిపోయింది గత సంవత్సరము పసుపు పుట్టి ఒకటికి 400 రూపాయలు ఉంటే, యీ సంవత్సరము అది యాభై రూపాయలకు దిగింది ఈ విషయములో రైతులు ఎంతనష్టపడి ఉన్నారో ఆలోచించినట్లు కనబడదు

తరువాత మిరపకాయల విషయము ఉన్నది మిరపకాయల మీద కూడ పన్నువేస్తున్నారు బహుశ ఒట్టి మిరపకాయలకు ఏదైనా కొద్దిగ ధర తగ్గిఉంటే, అది కొద్దిరోజులవరకే రైతులు తట్టుకోగలరు మా తాలూకా పేరు బడ్వేలు అక్కడ పచ్చి మిరపకాయలు మాత్రమే అమ్ముకుంటారు. ఎండినవి అమ్మడము చాలాతక్కువ ఈ బిల్లులో 'Chillies' అని వ్రాశారు. దీనికి అర్థము మిరపకాయలు అని. అయితే పచ్చి మిరపకాయలు కూడ యీ "Chillies" అనే నిర్వచనము క్రిందకు వస్తాయా అనేది మంత్రిగారు clarify చేయవలసి ఉంటుంది. పచ్చి మిరపకాయలు కూడ " chillies " క్రిందకు వస్తే, అది కేవలము perishable articles క్రిందకు వస్తుంది కనుక, ఈ పచ్చిమిరపకాయలు అనేది యీ బిల్లునుంచి మినహాయింపు చేస్తే బాగా ఉంటుందేమో ననుకుంటాను

తరువాత ఉల్లిపాయలు దీనికి వేరే పేరు ఎర్రగడ్డలని అంటారు ఇవి పండినప్పుడు సరియైన ధర రాకపోతే, వచ్చేలోపల అవి చెడిపోతే అవిచివరకి పొలములలో తొక్కడమే అవుతుంది గనుక, దీనినుంచి లాభము రావడము అరుదు, కాబట్టి దీనిని గూడ మినహాయించాలని అంటున్నాను.

తరువాత మిశ్రమ పంటలగురించి మంత్రిగారు చెప్పారు వాటినిగురించి బిల్లులో గూడ నమోదు చేయబడియున్నది మిశ్రమ పంటలు అంటే కొర్ర వెసిన చేనులో పత్తికూడ వేసినప్పుడు, పత్తికొంచెము హెచ్చుతక్కువ సగముకంటె ఎక్కువ ఉంటే దానికి పన్ను తక్కువ చేస్తామని మంత్రి గారు చెప్పారు కాని ఆవిధముగ చేస్తే, దానియొక్క లెక్క కట్టేటప్పుడు కరణములు రైతులను అనేక చిక్కులు పెట్టుతూఉంటారు పైగా ఉద్యోగస్థుల ఆజ్ఞాయిషీ, అధికారము, అధిక్యత ఎక్కువగా ఉంటుంది గనుక ఈ కరణములకు, అధికార్లకు యిలాంటి ఆవకాశము కలుగజేస్తే, రైతుల మీద అనవసరపు లెక్కలు మోపి పన్నులు ఎక్కువ చేయడము కూడ కద్దు ఈ లెక్కల విషయములు రైతులను అన్యాయముగ బాధించే అవకాశములు ఉన్నవి కాబట్టి ఈ మిశ్రమపంటలు విషయము వచ్చినప్పుడు ఇంత proportion ఉంటే పన్ను అనో, లేకపోతే మినహాయించడమనో, ఏదో నిర్దుష్టమైన రీతిలో పన్నువేయడము మంచిది లేకపోతే రైతులు ఎక్కువగ నష్టపడి, అనవసరముగ, అక్రమముగ, అన్యాయముగ పన్నులు విధించడము వారు బాధపడడము, నష్టపడడము సంభవిస్తుంది అధిక పన్నులు వెయ్యడము న్యాయము కాదు గనుక, మంత్రిగారు యీవిషయాన్ని పునరాలోచించి రైతులకు ఉపయోగముగ ఉండేరీతిలో పన్ను నిర్ణయించవలసిందిగ మంత్రిగారిని అభ్యర్థిస్తూ, అధ్యక్షులవారు నాకు యీ అవకాశము యిచ్చినందులకు వారికి నా అభివందనములు తెలియజేస్తూ విరమిస్తున్నాను

శ్రీ పి. సత్యనారాయణ(సామర్లకోట) - అధ్యక్ష, ఈ బిల్లులో ప్రధానమైన అంశములు 'Exemption,' 'gradation' అని రెండు ఉన్నవి. ఈ రెండింటిలోను కూడ మన ప్రభుత్వం చివరకు Taxation Enquiry Committee వారియొక్క సలహాలు సరిగా పాటించినట్లు కన్పించదు. ముఖ్యంగా యీ Taxation mechanism అనే దానిని చాలా బలవత్తరముగ ప్రభుత్వం ప్రయోగించడమే కాని, మన దేశములో అవసరముగా ఉన్న జాతీయ ఆర్థికాభివృద్ధిని మనము సాధించలేమని నేను మంత్రిగారికి పదేపదే చెబుతున్నప్పటికిని, మన దేశములో ఉండే ప్రజలు, ప్రతిపక్షము పార్టీవారు ప్రభుత్వము పైపున ఉన్న పార్టీలో ఉండే పలుపురు ప్రముఖులు కూడ ప్రభుత్వానికి చెబుతున్నప్పటినీ, ప్రభుత్వము దానిని ఎంతమాత్రము పాటించడము లేదు. అందుకు చాలా విచారముగా ఉన్నది. అయితే ఇంతకుముందు చర్చించిన Surcharge Bill విషయములో "నేడో, రేపో మనము

Land Reforms ను ప్రవేశ పెట్టబోతున్నాము గనుక, యిందులో basic changes తీసుకుని వస్తున్నాము గనుక అలాంటి విషయాలన్నీ మనము ఎక్కువగా యీ బిల్లుకు సంబంధించి పాటించనక్కరలేదు, ఆ Reforms వచ్చిన తరువాత మన దేశములో అసలు Landlordism అనేదే లేకుండా పోతుంది, అందువల్ల మీరు ఇప్పుడు అంతగా బాధపడ నక్కరలేదు" అని మంత్రిగారు వాదించారు కాని Commercial Crops ను Tax చేసే విషయములో minimum exemption limit అనేది పెట్టడము, అప్పటివరకు gradation పద్ధతి మీది Tax వేయడము, ఒక వేళ Land Reforms వచ్చినప్పటికినీ, అమలు జరుపవలసిన principles అని అంటున్నాను అందువల్ల దీని విషయములో కొంచెము జాగ్రత్తగాను, సానుభూతితోను, మంత్రిగారు ఆలోచించి కొంతవరకైనా ఆ principles ను ఈ బిల్లులో incorporate చేయవలసిందిగా కోరుతున్నాను

ఇంకొక విషయము ఉన్నది ఒక ప్రధానమైన మూల సిద్ధాంతమును నేడు యీ చర్చల సందర్భము లో మన రెవిన్యూమంత్రిగారు అంగీకరించారు మొత్తమ్మీద మన జాతీయ ఆర్థిక విధానములో ఒక రకమైన సంక్షోభము ఉన్నది అయితే "ఆ సంక్షోభములోనే, war crisis వచ్చినప్పుడు మాత్రమే, ఈలాంటివి ఉండాలి కాని, వాటిని గురించి మనము ఆలోచించ నక్కరలేదు" అని, మరొక విషయములో శ్రీ పి సుందరయ్య గారు అంటే "రామరాజ్యమును మనము సృష్టించుకో బోతున్నాము గనుక, అదిగూడ ప్రస్తుతము క్లిష్ట పరిస్థితులలో ఉన్నది గనుక heavy taxation ను సామాన్య ప్రజలందరు కూడ భరిస్తేనేగాని వీలులేదు" అనే వాదన మంత్రిగారు తీసుకుని వచ్చారు. అయినప్పటికినీ heavy taxation అనే principle కు మేమేమీ వ్యతిరేకము కాదు కాని, "Taxes plus grade", అని మేముఅంటూంటే, "Taxes minus grade" అని మంత్రిగారు వాదిస్తున్నారు. కాని వాస్తవముగ చూస్తే మేము చెప్పిన సిద్ధాంతాలను అంగీకరిస్తే, ఇది రామరాజ్య crisis అయినప్పటికినీ, లేకపోతే war economy crisis అయినప్పటికినీ, ఎక్కువగ ప్రభుత్వానికి ఆదాయము రావటానికి అవకాశము ఉన్నది అందువల్ల economy లో వచ్చే crisis ప్రధానము కాదని యీ బిల్లులో మన రెవిన్యూ మంత్రిగారు ఆ వాదన తీసుకుని వస్తున్నట్లుగా మనకు కన్పిస్తున్నది కేవలము రెవిన్యూనే

పాటించుకోవడము ప్రధానము అయితే, ఈ gradation అనే principle ను మంత్రిగారు అంగీకరించినందువల్ల మేము సూచించిన సూత్రము వల్ల ఇంకను ఎక్కువగ Revenue రావటానికి అవకాశము ఉంటుంది మన రాష్ట్రములో ఉన్న దౌర్భాగ్య పరిస్థితి కూడ ఒకసారి జ్ఞాపకము చేసుకోవాలి ఒక వైపున భారతదేశములో ఉండే మొత్తము భూమిలో వ్యవసాయమునకు వచ్చిన శాతం 43% అయితే, ఆంధ్రప్రదేశ్‌లో 43% మాత్రమే ఉంది. Ratio చూస్తే All India కంటె average మీద బాగా తగ్గిపోయింది కాని మంచినీటి వనర్లు భారతదేశము మొత్తము మీదచూస్తే, మన ఆంధ్ర ప్రదేశములోనే చాలా ఎక్కువగ ఉన్నవి సహజముగ ప్రకృతి యిచ్చినటువంటి నీటివనర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతములో సాగుబడి ప్రాంతం మన రాష్ట్రములోనే చాలా ఎక్కువగ ఉండవలసినది, కాని అది చాల తక్కువగా ఉన్నది అందువల్ల మనము వ్యవసాయము విషయములో పునాది plan ఒకటి వేసుకొని ఏ విధముగా మనకు సాగు బాగా ఉంటుంది అనే ప్రాతిపదిక మీద మనము వెళ్ళడమునకు బదులు, ఎప్పటికప్పుడే మాసికలు వేసుకునే పద్ధతిలో పరిపాలన సాగించడం బాగాలేదు. ఒక కోటి రూపాయలలోటు యీ రోజున వచ్చింది గనుక ఆ నష్టము పూడ్చుకోటానికి దేనిమీద పడదామా, రేపు ప్రొద్దున మరి అయిదుకోట్ల నష్టము వచ్చింది అనేటట్లయితే, "ఈ కనబడే నలుగురి మీద పడదాము" అనే పద్ధతిలో యీ ప్రభుత్వ విధానము జరుగుతున్నదేగాని మరొక పద్ధతిలో జరగడము లేదు. అందువల్ల ఒకసారి మంత్రిగారిని ఈ విషయములో కొంతవరకు పునరాలోచించ వలసిందిగ కోరుతున్నాను

Mr. Speaker :- The hon. Member will resume his speech tomorrow. In the meanwhile the House stands adjourned for lunch till 4. P M today.

The House then adjourned for lunch till four of the Clock

Th e House reassembled after lunch at Four of the Clock

(Mr Depnty Speaker In the Chair)

THE ANDHRA DOWRY PROHIBITION BILL, 1956
(L A Bill No. 11 of 1955)

Clause 3

Mr Deputy Speaker - శ్రీ సుందరయ్య గారు యింకో సవరణకు ఇప్పుడే నోటీసిచ్చారు అయితే 24 గంటల పూర్వం నోటీసు యివ్వలసి వుండెను. కాని ప్రత్యేక పరిస్థితులలో యివ్వజాలకపోయినారని చెప్పారు కావున time limit condition ను నేను waive చేస్తూ సవరణను ప్రతిపాదించడానికి అనుమతిస్తున్నాను

Sri P Sundarayya - I beg to move

"Add thefollowing as Explanation III in clause 3-

"*Explanation III* :- Any immovable property given by a registered document to the bride and any movable property or valuable security given to the bride with a declaration to that effect filed before a Sub-Registrar either at the time of marriage, before or after by any person, without power of alienation by her for 5 years from the time of marriage, shall not be considered as dowry "

Mr Deputy Speaker - Amendment moved

*శ్రీ పి. సుందయ్య - ఈ సవరణ యిదివరకు యిచ్చిన దానికన్న wording లో కొద్దిగా మారుతుంది అయినా ఆ wording మార్చటానికి కూడా మీరు అనుమతించారు. పదాలలో కొంచెం మార్పు చేయడమే యీ సవరణయొక్క ఉద్దేశ్యము వీటిని గురించి యీ బిల్లును శాసనసభలో pilot చేసిన శ్రీమతి అమ్మన్న రాజాగారు, శ్రీ లక్ష్మణదాసుగారు, వివిధ పార్టీల తరపున వారందరూ కలిసి అంగీకరించడం జరిగింది.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ .- ఇంతకు పూర్వం మీరిచ్చిన సవరణలున్నాయి. వాటిమీద మీ stand ఏమిటి?

శ్రీ పి. సుందరయ్య:- వాటిని నేను ప్రతిపాదించడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ఆ సవరణలు explanation 3,4 లకు యిచ్చారు వాటిని withdraw చేసుకున్నారా?

శ్రీ పి సుందరయ్య - ఇదివరకు ఒక సవరణ ప్రతిపాదించాను దాని స్థానే ఇది ప్రతిపాదిస్తున్నాను దానిని ఉపసంహరించుకోడానికి అనుమతి కోరుతున్నాను మిగిలిన సవరణలను ప్రతిపాదించడం లేదు "Dowry" అనే దానికి యిక్కడ యిచ్చిన నిర్వచనాన్నిబట్టి, ఒక పార్టీ మరొక పార్టీకి పెండ్లి సందర్భంలో, పెండ్లిచేసుకోడానికి వరకట్నం ఏ రూపంలో యిచ్చినా, ఎంత యిచ్చినా వరకట్నం క్రింద వస్తుందని అర్థం "In consideration of marriage" షరతు క్రిందగాని, పెండ్లిచేసుకునే అర్థంలోగాని వరుడికి యిస్తే అది వరకట్నం క్రింద వస్తుందనే వుంది "In consideration of the marriage" అనేది ఆ పెండ్లి సందర్భంలోగాని, ముందుగాని వెనుకగాని వరుడికిచ్చినట్లయితే పెండ్లి సందర్భంలో యిచ్చారు కాబట్టి అది "in consideration of the marriage"అనే అర్థం రావడానికి అవకాశం వుంది కొంతమంది లాయర్లు ఆ అర్థం రాదని చెప్పవచ్చు. పెండ్లి చేసుకోడానికి షరతుగా పెట్టి బేరం ఆడితీసుకుంటేనే అది వరకట్నం క్రిందకు వస్తుంది, లేకపోతే రాదు అని కొంతమంది వాదించవచ్చు కాని, సామాన్యంగా పెండ్లి సందర్భంలోగాని, ముందుగాగాని, కొంత వెనుకగాని యిచ్చినట్లయితే "ఆరకంగా కాదు, ఇంకో ఉద్దేశ్యంతో యిచ్చాను" అని చెప్పకపోతే బేరం ఆడి యిచ్చినట్లేనని వాదించడానికి prima facie గా case తీసుకోడానికి అవకాశం లేకపోలేదు ఏమయినా,కోర్టులకువెళ్ళి క్రిందా, మీదా పడేదానికన్న మన శాసనసభ యొక్క అభిప్రాయం స్పష్టంగా తెలియడం అవసరం కాబట్టి " Dowry " యొక్క నిర్వచనం కదిలించకుండానే ఆ 'Dowry' క్రింద స్త్రీధనం అనేది రాదు అని implicit గా వుందని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు Legal opinionలో యీ explanation అనవసరమని చెప్పారు. ఒకవేళ Legal definition అవసరం లేకపోవచ్చు. కాని కోర్టులు తమయిష్టం వచ్చినట్టు తీర్పులు చెప్పకుండా వుండడానికి మన శాసనసభయొక్క అభిప్రాయం ఖచ్చితంగా ఉండేనిమిత్తం

"Any immovable property given by a registered document to the bride and any movable property or valuable security given to the bride with a declaration

to that effect filed before a Sub-Registrar, either at the time of marriage, before or after by any person, without power of alienation by her for 5 years from the time of marriage, shall not be considered as dowry"

అని ప్రతిపాదించడం జరిగింది. ఈ రకంగా అయితే స్త్రీధనంగా పరిగణించబడాల్సి వుంటుంది, వరకట్నం క్రింద పరిగణించబడదు అనేది దీని యొక్క ఉద్దేశ్యం ఎలాంటి వరకట్నం కూడా వరుడికి యివ్వకూడదని నిషేధించి వున్నప్పుడు వధువు పేర యిస్తే మామూలుగా యీ సాంప్రదాయం జరిగిపోతుంది కదా అని కొంతమంది వాదించవచ్చు, నేను దానికి విన్నవించుకోగలిగింది ఒకటే వరకట్నం క్రింద యివ్వకూడదని నిషేధిస్తున్నాం, ఏ రకంగాకూడా యివ్వకూడదని అంటున్నాం ఒకప్రక్క స్త్రీధనం దీని క్రింద రాదని మన ఉద్దేశ్యం స్త్రీలు కోరేదీ మనందరం కోరేది, స్త్రీకి యివ్వడంలో తప్పేమీ లేదని కాని పెండ్లి చేసుకొనడానికి నాకింత యిస్తేనేకాని పెండ్లాడను అనే వరుడికిచ్చేది కట్నం అవుతుంది కాబట్టి దానిని నిషేధించాలని వుద్దేశ్యం అయినప్పుడు, మన చట్టంలో అటువంటిదానికి తావులేకుండా వుండాలనే ఒకవాదం ఉన్నది వరుడికి కొంత కట్నంయిస్తేనే కాని పెండ్లికాదు, పెండ్లి చేసుకోడానికి తయారు కావడం లేదు, అదొక దురాచారంగా వుంది నీతిబాహ్యమైనపని అని నిషేధించాలనుకుంటున్నాం.

నిషేధిస్తున్నామని చట్టంచేసి వూరుకోకుండా ఆచరణలోనికి వచ్చే విధంగా మన మంతా ప్రయత్నించాలి. వరునిపేర ఏ విధమైన ఆస్తిగాని, డబ్బుగాని వుండరాదని ఈ క్లాజులో వుంది. వధువు పేరున డబ్బు ఇస్తే అది ఆమె హక్కులో వుంటుంది నాకు లేక పోయినా, నా భార్యకు అయినా వుందని వరుడు అనుకోటానికి అవకాశం వుంటుంది దీనివల్ల స్త్రీకి రక్షణ వుంటుంది స్త్రీపేర immovable property వున్నారిజిష్టరు కావలసి వుంటుంది. లేక నగదు రూపంలోనో నగల రూపములోనో లేక యింకేదో రూపంలో స్త్రీకి ఇచ్చినప్పుడు అవి ఆమెకే ఇచ్చినట్లు డిక్లరేషన్ ఫారమును రిజిష్ట్రారుముందు రిజిష్టరు చేయాలి వరుడి చత్తిడివల్ల నగలుగాని, డబ్బుగాని ఇవ్వటం జరగటంలేదు స్త్రీకి ఇచ్చామనే దానికి ఆ డిక్లరేషన్ సాక్ష్యంగా వుంటుంది. అలా డిక్లరేషన్ రిజిష్ట్రారు ముందు చేయలేక పోయినట్లయితే అది ధారి క్రిందకు

వస్తుందేమోనని నేను అభిప్రాయపడతున్నాను రిజిష్టరు చేయకుండా స్త్రీ పేర ఇస్తే, అది స్త్రీ పేర ఇచ్చినట్లు రుజువు చేయటం కష్టం "స్త్రీ పేర ఇచ్చామని చెబుతున్నారు కాని వరుని వత్తిడి వల్ల ఈ నగలు డబ్బు స్త్రీకి ఇవ్వటం జరిగింది, అని చెప్పటానికి అవకాశం వుంటుంది అందుచేత స్త్రీకి ఇచ్చినట్లు డిక్లరేషన్ ఫారం రిజిష్టరు చెస్తే అది "స్త్రీ ధనము" అవుతుంది అలా రిజిష్టరు అయిన దానిపై స్త్రీకి పూర్తి హక్కువుంటుంది పెండ్లయాక భార్యను బలవంతపెట్టి "నీ పేర వున్న నగలు, డబ్బు నా పేర ఇస్తేనే కాపురం చేయి లేకపోతే పుట్టింటికి వెళ్ళిపో" అని పరుడు అంటే దానికి protection గా వుండటానికి "5 సంవత్సరముల వరకు భర్తకు గాని మరి ఎవ్వరకు కూడా స్వాధినము చేయటానికి వీలులేదు, అని వుంది ఈ నగలవల్ల, డబ్బువల్ల ఆదాయాన్ని తన పేర అభివృద్ధి చేసుకోటానికి స్త్రీకి ఏ ఆటంకములేదు తనకువున్న నగలను అమ్ముకొని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ల ద్వారానో లేక షేర్స్ ద్వారానో ఆదాయాన్ని స్త్రీ తన పేరుతోనే అభివృద్ధి చేసుకోవచ్చును ఆస్తి విషయంలో స్త్రీకి పురుషునితో పాటు సమాన హక్కులు రానంతకాలము ఆస్తివున్నవాడు తన కుమార్తెకు ఇవ్వకున్నా తప్పులేదు ఆ హక్కును తీసివేయటం న్యాయంకాదు స్త్రీ హక్కు కాపాడటానికి స్త్రీ పేర ధనం వుంచే దానివల్ల వరకట్నాలు కూడా తగ్గటానికి అవకాశం వుంటుంది అందుచేత ఇది ఈ Explanation లో పెట్టటం జరిగింది ఉదయం స్త్రీ సభ్యురాండ్రతో కలసి చర్చించినప్పుడు మాకు హక్కు వుండాలి. వరకట్నం అనేది వుండకూడదని అన్నాము కాని కూతురికి ఇచ్చుకొంటామంటే అది కూడా నిషేధించటం మా అభిప్రాయం కాదు. అలా Explanation లో వుండటం అవసరమే" అని వారు ఏకాభిప్రాయాన్ని వెల్లడించారు. వరుడు వత్తిడి చేసి డబ్బు తీసికోకుండా వుండటానికి - స్త్రీ హక్కును కాపాడటానికి ఈ సవరణ ఉపయోగపడుతుంది అందుచెత నేను దీనిని ప్రతిపాదిస్తున్నాను. ఇచ్చిన వారిపై కేసుపెడితే సాక్ష్యంరాదని మనవి చేస్తున్నాను. సాక్ష్యం ఇచ్చే మనిషి కోర్టుకు వస్తాడనేది అనుమానమైన విషయం అల్లుడిపై మామ సాక్ష్యం ఇవ్వటం కూడా అపురూపంగా వుంటుంది. Circumstantial evidence బట్టి రుజువు కావాలి తప్పితే, ఇచ్చినవాడు ఇచ్చాడని తీసుకొన్నవాడు తీసుకొన్నాడని రుజువు కావటం కష్టం కనుక నేను ఈ సవరణను ప్రతిపాదించటం లేదు.

"ఇచ్చిన దానిని తల్లి దండ్రులు 2 సంవత్సరాలలో కేసుపెట్టి రాబట్టుకో వచ్చును" అనివుంది ఇచ్చినవాడు ఇచ్చినదానికొరకు దావా చేయటానికి ముందు 6 నెలల శిక్షకు తయారయ్ పుండవలసివుంటుంది అల్లుడిపై దావా వేయటం కష్టము పెండ్లి సమయంలో బలవంతంగా ఇప్పించారు నాది తిరిగి ఇప్పమని దావా వేయటం అసందర్భంగా వుంటుంది కనుక ఆ ప్రతిపాదన సరిగాలేదు

ఇప్పుడు ఇచ్చిన నా మొదటి సవరణ స్త్రీ హక్కులను కాపాడటానికి, indirect గా కూడా పురుషుడు వత్తిడిచెయటానికి వీలు లేకుండా వుపయోగపడుతుంది కనుక దీనిని నేను ప్రతిపాదిస్తున్నాను ఇది అందరికి ఆమోదయోగ్యంగా, అంగీకారంగా వుంటుందని ఆశిస్తున్నాను గత పర్యాయం ప్రతిపాదించిన సవరణను ఉపసంహరించుకొంటూ ఆ సవరణ స్థానంలో ఈ సవరణను ప్రతిపాదించటానికి ఈ House అనుమతిని కోరుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్, క్రిందటి sitting లో move చేసిన సవరణ Explanation No. III ని ఉపసంహరించుకోడానికి వారు House యొక్క leave అడుగుతున్నారు వారు దానిని withdraw చేసు కొనేందుకు permission యివ్వబడినది

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య గారు move చేసిన amendment to Explanation No 2 పీటి పైన ఎవరైనా మాట్లాడదలచుకుంటే మాట్లాడవచ్చు.

శ్రీమతి పి సీతాకుమారి(భాన్సువాడ) -అధ్యక్ష, ఇప్పుడు సుందరయ్యగారు ప్రతిపాదించిన సవరణను నేను బలపరుస్తున్నాను. 2,3 విషయాలను ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను అమ్మన్నరాజాగారు ఉపపాదించిన బిల్లు ఉపయోగకరంగానే ఉన్నప్పటికినీ, దీనివల్ల ఏమి జరుగుతుందోనని మేము భయపడుతున్నాము. వివాహసమయంలో స్త్రీలకుగాని, పురుషులకు గానియిచ్చిన ఏ విధమైన ధనం అయినా dowry క్రిందనే వస్తుందన్నప్పుడు స్త్రీలకు యిచ్చే స్త్రీధనం అట్లాపరిగణింపబడదు. కానిఎవరైనా కొంతమంది దుర్దుదేశంతో ఇందులో వధువుకు ఏమీ యివ్వడానికి వీలులేదు అనే చెడ్డ అభిప్రాయమును కలిగించవచ్చును. ఈ సవరణ వల్ల అట్లాంటి దురుద్దేశాలకు అవకాశం లేకుండా స్త్రీలకు తమ తల్లిదండ్రులు యివ్వదలచుకున్నదంతా యివ్వడానికి అవకాశం కల్గుతుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇప్పుడు మిసం సవరణలని వీసేస్తున్నాము.

ఇప్పుడు మన ఆచారం ప్రకారం ఆడపిల్లలకు ఏమీ యిచ్చుకోడంలేదు అత్తవారింటికిపోయినతరువాత, పుట్టింటి ఆస్తి లేక, స్త్రీ ధనంలేక మనం pass చేస్తున్న యీ "Dowry Prohibition Bill' ద్వారా ఆమెకు ఆర్థికంగా అనేకచిక్కులు కలుగుతాయని ఊహించబడుతున్నది ఈ సవరణ వల్ల తల్లి దండ్రులు యిచ్చిన స్త్రీ ధనం కదలించుండా ఉండడానికి వీలుంటుంది దానిని భర్తవైపువారు ఒత్తిడిచేసి మార్చడానికి వీలులేకుండా 5సంలు వరకూ మార్చడానికి వీలులేదు అనే నిబంధనకూడా చాలా బాగాఉన్నది దానినికూడా నేను బలపరుస్తున్నాను

5 సంలు తరువాత సంసారం చక్కబడిన తరువాత వారిద్దరి అన్యోన్యం మీద ఆ ఆస్థిని వారు ఏమిచేసుకొన్నా ఫరవాలేదు. వారసత్వపు అధికారంలేక, మరే యితరవిధంగా గాని ఆర్థికస్థోమతలేని స్త్రీలకు యీ సవరణవల్ల కొంచెం లాభంకల్గుతుందని నేను అనుకుంటున్నాను. ఆస్తి యివ్వలేనివారు, ధన రూపంగా యివ్వలేవి వారు వేరే ప్రయత్నాలు చేసుకుంటారు. పిల్లలకు చదువు చెప్పించుకుంటారు, చదువు చెప్పించి, ఉద్యోగంచేసి వారి స్వశక్తి మీద ఆధారపడేటట్లు చేసుకుంటారు ఆ విషయంలో కూడా యిది కొంచెం ప్రయోజనకరంగా ఉంటుంది అందువల్ల నేను యీ సవరణను బలపరుస్తున్నాను

స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు, (*శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి) - అధ్యక్ష, సుందరయ్య గారు యిచ్చిన amendment ను సరిగా ఆలోచిస్తే అసలు యీ బిల్లు స్వరూపం యొక్క రూపురేఖలనే మార్చేసేటట్లున్నది. ఈ బిల్లును చర్చించేటప్పుడు అన్ని పక్షాలవారు కూడా పార్టీ దృక్పథంతో చూడకుండా "యీ dowry ని సమర్థంగా ఎట్లా నిషేధించగలం" అనే ఉద్దేశంతోనే ఆలోచించి శీఘ్రంగా కావడం చేయాలనే దృష్టితో మాట్లాడారు కాని యిప్పుడు కేవలం సుందరయ్యగారిచ్చిన amendment ను House అంగీకరించినట్లయితే, అసలు బిల్లు నిరర్థకమైనదిగా అయిపోతుంది ఎంతో మంది శ్రమచేస్తున్నారు, కాబట్టి ఏదో ఒక చట్టం తీసుకురావచ్చుననే పేరుకు తప్ప యింకొక ప్రతిఫలం శూన్యం అని ధైర్యంగా చెప్పడం తప్పదు అసలు తీసి నడకకు మొదటినుంచీ గమనించినట్లయితే కాశీకృష్ణారావు పంతులుగారు మొదట యిచ్చిన బిల్లు యొక్క స్వరూపమే సెలక్ట్ కమిటీలో మారింది. అసలు మొట్ట మొదట వారు బిల్లు ప్రవేశ పెట్టడంలో ప్రకటన్నం నిషేధం వరకే ఉద్దే

శించారు తదుపరి, కొంతమంది సభ్యులు కలిగిన Select Committee కి పెళ్ళింది అందులో శ్రీ యన్ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య గారలు అప్పుడు మంత్రులుగా ఉన్నవారున్నారు తరువాత, కాశేశ్వరరావు పంతులు గారు, లక్ష్మణదాస్‌గారు, జగన్నాధరాజుగారు, అమ్మన్నరాజాగారు, శ్రీమతి వెంకటరత్నమ్మగారు, అయ్యర్‌దాస్‌గారు, పప్పూరి రామాచారిగారు, విజయ భాస్కరరెడ్డిగారు, రంగనాధ ముదలియార్‌గారు, సి వి సూర్యనారాయణ రాజుగారు, బి రత్నసభాపతిగారు, డి వి సుబ్బారావుగారు, వి విశ్వేశ్వర రావుగారలతో కూడిన 15 మంది సభ్యులు వెలక్టు కమిటీలో కూర్చొని ఆలోచించి ఏకగ్రీవ నిర్ణయానికి వచ్చింది ఏమిటంటే "పెండ్లి సమయమందుగాని, పెండ్లి తరువాత గాని, ముందుగాని ఏదైనా marriage కి ప్రతిఫలంగా--Marriage కి ప్రతిఫలంగా అనే దానిని మనం వదేవదే మనస్సులో పెట్టుకోకపోతే మనం చాలా తప్పులుచేసిన వారము అవుతామని మనవి చేస్తున్నాను Marriage కి ప్రతిఫలంగా వధువుకు యిచ్చినా, వరునికి యిచ్చినా అది నిషేధించాలనేది ఏకగ్రీవమైన నిర్ణయమని నేను మనవి చేస్తున్నాను. అసలు యీ బిల్లు "Andhra or Andhra Pradesh Dowry Prohibition Bill" అని ఉన్నది అయినా Dowry అంటే అర్థం ఏమిటో అని నేను Oxford English Dictionary తెప్పించి చూచాను దాంట్లో "Dowry is a present given by a man to, or for, his bride" అని ఉన్నది. Dowry అంటే యీ అర్థం వస్తున్నది కాబట్టి అసలు దీనిని Dowry Prohibition Bill అనడానికి వీలులేదు Bridegroom Prohibition Bill అనవలసివస్తుంది (నవ్వులు) నేను Encyclopedia Britannica కూడా తెప్పించి చూచాను, దాంట్లో కూడా "Dowry is the property which a woman brings with her, or is given to her at her marriage" అని ఉన్నది. కాబట్టి బహుశా యీ amendment ను House అంగీకరించ దనుకుంటాను ఒక వేళ accept చేసే సందర్భం వస్తే దీని పద్ధతి మారిపోతుంది ఇది Dowry Prohibition Bill కాదు Select Committee వారు ఆలోచించి, ఏకగ్రీవంగా నిశ్చయించి పట్టికి కూడా alter చేసివట్లుగా ఉంటుందని నేను House కు హెచ్చరిక చేయక తప్పదు

ఈ బిల్లునుగురించి మనం దృష్టిలో పెట్టుకోవలసిన ముఖ్యమైన విషయం నేను మొన్ననే మనవిచేశాను అసలు యీ బిల్లు మొత్తానికి Clause 3(a) ముఖ్యాధారం Dowry కి యిచ్చే definition దానిపైననే ఆధారపడినది తక్కిన penalties, punishments వగైరాలన్నీ ఉన్నాయి తప్ప అసలు ముఖ్యమైనవి ఏదైనా "పెండ్లి సమయమందుగాని ముందుగాని తరువాత గాని marriage కి ప్రతిఫలంగా డబ్బు, ఆస్తి యిచ్చినట్లయితే అది dowry క్రింద ఉన్నది అది నిషేధింప బడేదని" దాని సారాంశం. అయితే marriage సమయమందు ఏదైనా పెండ్లికూతురికి యిస్తే అది dowry కాదు, అది నిషేధింపబడదు సుందరయ్యగారు కొంచెం తెలివి తేటలుగా "మీకెమీ ఫరవాలేదు, పెండ్లి సమయంలో మీకు ఆస్థి ఫస్తున్నది కదా, ఎందుకు ఆక్షేపణ చెబుతారు" అనే కారణలుచూపి స్త్రీలకు కొంచెంనచ్చ చెప్పి ఉండవచ్చుగాని, నిజంగా ఆలోచించినట్లయితే, సంఘంలో వుండే యీ వరకట్నదురాచారాన్ని పోగొట్టాలంటే యీ బిల్లు Select Committee మంచి వచ్చిన తరువాత ఏ రీతిగా ఉందో అదే accept చేయవలసి వుంటుంది. ఈ సమయంలోనే ఇంకొక్క విషయం హెచ్చరిక చేయవలసి ఉన్నది. ఈ విషయం బహుశా ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన సభ్యులకు, సభ్యురాండ్రకు తెలిసే ఉంటుంది Anti Bigamy Bill ఉన్నది దాంట్లో "ఒకరు రెండవ పెండ్లి చేసుకొనేందుకు మొదటిపెళ్ళం యిష్టమైనప్పటికీ కూడా" అది నిషేధించాము దానికి కారణమేమిటో తెలుసా భర్త ఒత్తిడిచేసి ఏదో కారణాలవల్ల భార్యయొక్క అంగీకారాన్ని తీసుకొంటాడు. అది న్యాయం కాదు కాబట్టి భార్య అంగీకారం ఉన్నప్పటికి కూడా అది చెల్లకూడదు, లేకపోతే అది bigamy అయిపోతుందని అట్లా చేశాము.

స్త్రీల హక్కును కాపాడడానికి అట్లా చేశాము ఇక్కడ పెండ్లి కాలమందు భార్యపేర సొమ్ములు పెట్టించుకొని, మళ్ళా సాయంత్రంపూట భర్తపేర మార్పించుకోడానికి అవకాశం ఉంటుంది. బహుశా, అందుచేతనే 5 సంవత్సరాల వరకూ యిది తీరిగి యివ్వడానికి వీలులేదని సుందరయ్యగారు చెప్పవచ్చు. అంటే దీనివల్ల పెండ్లి అయినప్పటినుంచి ఆ కుటుంబంలో తగాదాలు పెట్టి, ఇంటివాళ్ళపెట్టి తగాదాలు రెచ్చగొట్టబడుతున్నారన్నమాట భార్య ఆస్థితో కుటుంబంలోకి వచ్చినప్పటినుంచి, భర్త ఇవ్వమంటాడు, అత్తమామలు ఇవ్వమంటారు. భార్య నేను యివ్వను అంటుంది. లేకపోతే ఇంటికిపోవలసి వస్తుంది.

పెండ్లి అయిననాటినుంచి ప్రతి కుటుంబంలోనూ బ్రహ్మాండమయిన తగాదాలను కల్గించినట్లవుతుందని మనవిచేస్తున్నాను ఇటువంటి Social Legislation చేసేటప్పుడు నిజంగా దీనిని define చేయడం కొంచెం కష్టం అందువల్ల సాధ్యమైనంతవరకూ ఉన్నదానిని అమలులోనికి తీసుకోవాలే. తప్ప, ఏదో రుజువుచేయడానికి కష్టమనీ, యింకొక కారణం వల్ల కష్టమనీ అనుకుంటే ప్రయోజనంలేదు అనేక శాసనాలలోకూడా 'in consid ration' అనేమాట ఉన్నది ఇది ఈ శాసనానికి కొత్త విషయమేమీ కాదు Transfer of property మొదలైన అనేక చట్టాలలో ఉన్నది ఏదైనా ఒక case కోర్టు ముందుకు వచ్చినప్పుడు ఉన్నటువంటి facts పైన, ఉన్నటువంటి సందర్భాలను పురస్కరించుకొని మాత్రమే కోర్టు ఒక నిర్ణయానికి రావలసి ఉంటుంది. ఇక్కడ, 'in consideration of marriage, యిచ్చినదా, లేదా అనేటటువంటిది ఉన్నది. ఈ సందర్భంలోనే సభ్యురాండ్రకు ఒక్క విషయం మనవిచేస్తున్నాను పెండ్లికి ప్రతిఫలంగా పెట్టిన ఆస్తి మాత్రమే నిషేధింపబడినది, గాని ప్రేమపూర్వకంగా యిచ్చినది, స్త్రీ ధనమన్నా, మరేపేరు పెట్టినా - నిషేధించబడలేదు ఇప్పుడు ఒకాయనకు ఇద్దరు ఆడపిల్లలున్నారనుకోండి ఆయనకు కొంత ఆస్తి ఉన్నది, ఆయన తప్పకుండా ఆ ఆస్తిని బిడ్డలకు యిచ్చుకుంటాడు అట్లా యిచ్చుకున్నంత మాత్రాన అది, 'in consideration of marriage' కాదు డబ్బుగాని, ఆస్తిగాని యివ్వకపోతే పెండ్లి జరగదు అన్నప్పుడే అది-in consideration of marriage" అవుతుంది తప్ప తల్లిదండ్రులు ఆస్తి యిచ్చినంతమాత్రాన, బంధువులు ఏమైనా ఆస్తి వ్రాసి యిచ్చినంత మాత్రాన అది in consideration of marriage కాదు. ఈ సంగతి మనం ప్రతి ఒక్కరం కూడా జ్ఞాపకం పెట్టుకోవాలి అందువల్ల, ఏ విధంగా చూచినప్పటికీనీ యీ సవరణను ఒప్పుకోడానికి వీలులేదని నేను మనవిచేస్తున్నాను. ఒక వేళ ఒప్పుకుంటే లాభం ఉండదేమో కూడా. అందువల్ల మానుకుంటే మంచిదేమో అనే సలహాకూడా సభ్యురాండ్రందరకు చెబుతూ, వారు ఆలోచించవలసినదని చెబుతున్నాను

సుందరయ్యగారు చెప్పినదాంట్లో 5 సం॥ వరకూ తిరిగి యివ్వడానికి వీలులేదని యింకొకటి కూడా ఉన్నది బహుశా అదికూడా చట్ట విరుద్ధమేనని నేను మనవిచేస్తున్నాను. Transfer of Property Act (Central Act) దానిప్రకారం, ఒక ఆస్తిని ఎవ్వరైతే ఒక స్త్రీకి యిచ్చినామో- దాని

ైన మళ్ళీ condition పెట్టడం సాధ్యమైన విషయంకాదు ఏ కారణాలను బట్టి చూచినప్పటికినీ ఈ amendment ను వారు ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను ఈ House ప్రత్యేకంగా ఆలోచించి సక్రమంగా చేయాలి సమగ్రమైన opinion తీసుకోవాలి మళ్ళా సుందరయ్యగారు, సభానాయకుడు మళ్ళా కలిసి మాట్లాడాలి Legal opinion కావాలి కనుక దీనిని వచ్చే session కో, sitting కో తప్పకుండా వాయిదా వేయండి సమగ్రంగా విచారించి మన ఉద్దేశాలకు అనుగుణంగా ఉండేటట్లు చేయాలే తప్ప కేవలం, clause (a) లో ఒక definition యిచ్చి, clause (b) లో దానికి వ్యతిరేకంగా యింకొక definition యిస్తే దాని వల్ల ఈ House యొక్క ప్రతిష్టకు భంగం కల్గుతుందని నేను వినయ పూర్వకంగా మనవి చేస్తున్నాను ఇనాళ్ళనుంచీ వున్నది, యిది దురాచార మైనా, మంచి ఆచారమైనా ఏమైనప్పటికీ ఇంక కొద్దిరోజులు ఆగినంత మాత్రాన వచ్చే ప్రమాదమేమీ లేదు ఇందులో ప్రాణం పోయేది ఏమీ లేదు కాబట్టి, Leader of the Opposition, Leader of the House తిరిగి ఆలోచించి, యింకా పెద్దల యొక్క, సెలక్టు కమిటీ యొక్క సలహాలను తీసుకొని మన ఉద్దేశానికి అనుగుణంగా చేయండి సెలక్టు కమిటీ వాళ్ళు తమ ఉద్దేశం స్పష్టంగా చెప్పారు, మళ్ళా ఆ ఉద్దేశాలకు వ్యతిరేకంగా వెళ్ళడం న్యాయం కాదు Amendments పెట్టడం న్యాయం కాదు మన వారందరూ అన్ని పక్షాల సభ్యులు కూడా ఈ దురాచారాన్ని పోగొట్టాలి, పోగొట్టడానికి కొంత ప్రయత్నం చేయాలి, Legislation చేయాలి అంటున్నారు. మన ఉద్దేశానికి అనుగుణంగా legislation చేయాలనేది అందరి ఉద్దేశం కాబట్టి యీ సవరణను ఒప్పుకోడానికి వీలులేదని మనవి చేస్తున్నాను. ఇంకా సుందరయ్యగారి అంగీకారం, ఇతరుల అంగీకారం వుంటే వచ్చే sitting వరకూ వాయిదా వేయవచ్చు. ఈనెలా పదిహేను రోజులలోనే దేశమంతా బ్రహ్మాండంగా మారిపోయే స్థితి లేదు కాబట్టి పెద్దలందరూ దీనిని తిరిగి ఆలోచించవల్లయితే, వారినుంచి సలహాలను తీసుకొని amendment తీసుకురావటానికి అవకాశం ఉంటుందని నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. మనం దీనిని మొదట ఏ ఉద్దేశంతో తీసుకు వచ్చామో అదే ఉద్దేశం నెరవేరేటట్లు సభ్యులందరూ ఆలోచించాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker - The hon Member Sri Ayyapu Reddi has given notice of an amendment. I think it is too late; I am sorry I cannot waive notice.

Sri E Ayyapu Reddi - Mr. Deputy Speaker, Sir

Mr. Deputy Speaker - I have given my ruling The hon Member will kindly resume his seat

Sri E. Ayyapu Reddi - May I submit a word to the Chair before the amendment is ruled out

Mr Deputy Speaker - I have already ruled it out.

Sri E Ayyapu Reddi - The amendment has not been even read to the House to know if there is any one who is prepared to support the amendment

Mr. Deputy Speaker - There is no question of supporting or taking any opinion of the House There is no question of reading the amendment before the House. First notice has to be waived, and I am unable to waive it

Sri E Ayyapu Reddi - My only submission is this.

Mr Deputy Speaker - I have already given my ruling

Srimati C Ammanna Raja (Attili) - Without moving any amendment, the hon Member can say whatever he wants to say

Mr. Deputy Speaker Now, Sri Basava Maniah will speak

శ్రీ బసవ మానయ్య (అంధోల్) - అధ్యక్ష, వరకట్న నిషేధపు బిల్లునుగురించి యిప్పుడు బాగా చర్చింపబడినది. ఈబిల్లు చాలా అవసరమైనదని అన్ని పక్షాలనుంచీ ఒప్పుకోబడ్డది కాని, ఇప్పుడు యీ సవరణలలోనే కొంచెం భేదాభిప్రాయం ఎస్తున్నది నేను శ్రీమాన్ బ్రహ్మానందరెడ్డిగారి భావాలతో ఏకీభవిస్తున్నాను కొన్ని ముఖ్యమైన విషయాలను సభముందు పెట్టదలచుకొన్నాను. మనదేశానికి యీబిల్లు అవసరమని యీసభలో వుండే ప్రముఖులంతా ఒప్పుకున్నారు. 'Dowry' అనే శబ్దానికి ఏమి అర్థం ఉంటుందోయని ఎన్ని dictionary లు చూచి, ఎంత వాదించినా, 'పెండ్లిపేర యిచ్చుట' అనే వ్యాపారంవస్తు అని అంతా ఒప్పుకున్నారు. పెండ్లిలో పిల్లపేరనైనా, పిల్లవాని పేరనైనా- సొమ్ముపుచ్చే అందులో బలవత్తరమైన శక్తిగల పార్టీ

వారు దానిని లాక్కోడానికి ప్రయత్నం చేస్తారు పిల్ల పేరుమీద ఆస్తి యిచ్చి నట్లయితే, పిల్లవాని తరపువారు ఆ ఆస్తి యివ్వమని, కొట్లాటలు జరుగు తాయి కొన్ని సందర్భాలలో పిల్లను విడిచిపెట్టేస్తారు- పిల్లకు పెట్టినటువంటి సొత్తులు మాకిస్తేనే మాయింటికి రావాలి, లేకపోతే లేదు అంటారు ఇది సంఘ దురాచారమని ఒప్పుకోబడినది మన ప్రధాన సమస్యలలో యిదికూడా ఒకటి అనే దృష్టితో ఆలోచిస్తూంటాము రష్యా, ఇంగ్లండు అమెరికా మొదలైన దేశాలలో చూచినట్లయితే, పిల్లకుగాని పిల్లగానికిగాని యివ్వలనే వ్యవహారం, ఇటువంటి యిబ్బందులులేవు మనదేశంలో దీనినిగురించి యీనాడేకాదు, వీరేశలింగం పంతులుగారి కాలంనుంచీ దీనికొరకు ప్రయత్నం చేయబడుతున్నది స్వామి దయానందసరస్వతి, మొదలైన మహానుభావు లంతా దీనినిగురించి ప్రయత్నాలుచేశారు. తెలంగాణా ప్రాంతంనుంచి యీబిల్లు నూటికి నూరుపాళ్ళు బలపరచబడినది తెలంగాణాపక్ష సభ్యులెవ్వరూ దీనిని వ్యతిరేకించి చెప్పలేదు. ఇదివరకు హైదరాబాదులో 'ఆంధ్ర మహాసభ' అనే పేరుతో జరిగినప్పుడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు, యం శ్రీ నర్సింగరావుగారు యీ సమస్యపై మాట్లాడుతూ మనకు బాధ్యతాయుత ప్రభుత్వం వచ్చిన తరువాత యిటువంటి సంఘ దురాచారాలన్నింటినీ తొందరగా దూరంచేసే ప్రయత్నం చేయవచ్చునని చెప్పారు. ఇప్పుడు యీసవరణల ద్వారా రిజిస్టరు లోబడి యీరీతిగా రిజిస్టరు చేయండి, పెండ్లిలో స్త్రీపేర పెట్టిన movable or immovable property- ఏదైనాగా స్త్రీ,చర స్థిరాస్తులను తీసుకోవచ్చును అనే విధంగా పెడితే యీ బిల్లుయొక్క ఉద్దేశమే సంపూర్ణంగా మారిపోతుంది తరువాత, పిల్లగానిపేర జరిగే వ్యాపారం పిల్లపేరుమీద నడుస్తుంది అయితే, అది స్త్రీధనంలోకి వస్తుందా అంటే మనదేశంలోని స్త్రీకి ఆటువంటి స్వాతంత్ర్యం ఉంటేగా ; దీనిని పరుడు తీసుకోడానికి ప్రయత్నం చేస్తాడు మన బ్రహ్మానందరెడ్డిగారు చెప్పినట్లు పెద్ద కుంపటి రాజేసినట్లు అయిపోయి, కొట్లాటలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది ఈ బిల్లుయొక్క నిజమైన ఉద్దేశాన్ని బలపరచేందుకు నా అభిప్రాయంలో Cognizable, bailable యారెండూ చాలా ముఖ్యమైనవిషయాలు తీసుకోడం జరిగితే, ఎవరైనా పోలీసు స్టేషనులో information చెబితే అది Cognizable వారు చర్యతీసుకోవాలి. Bailable అంటేవారిదగ్గర జామీను పుచ్చుకొని విడుదల చేస్తారు. Courtకు వెడితే ఆలస్యం అవుతుంది. కాని, యిటువంటిలో ఎవరైనా ఒకరు Case వెడితేనే దాన్ని నడిపించాలంటే ఎవరు కేసువెడతారు? వివాహం అంటే—పిల్ల తరపువారికీ, పిల్లగాడివారికీ,

వారి బంధువులకూ సంవత్సరాలకొలదీ పరస్పర సంబంధం ఉంటుంది బంధువులు ఎవ్వరూ వరకట్నం యిచ్చారనీ, తీసుకున్నారనీ కోర్టుకుపోయి చెప్పుకొనే స్థితిలో ఉండరు పిల్లవాని పార్టీవారుగాని, పిల్ల పార్టీవారుగాని, ఎవ్వరూ కోర్టులకుపోయి చెప్పుకోరు, దీనిని cognisable అంటే చాలా బాగుంటుంది Bailable అంటే జామీను యిచ్చి మళ్లా కేసు నడుస్తుంది మనం లాభకరమైన, ప్రగతి యుక్తమైనటువంటి ఆలోచనలు ఆలోచించాలే కాని, practicalగా దొడ్డిదారి తీసే ప్రయత్నం చేస్తే బాగుండదు. ఈ కారణాలను బట్టి బ్రహ్మానందరెడ్డిగారి అభిప్రాయాలను అంతా బలపరచాలని కోరుతున్నాను

*శ్రీ కె యల్ నరసింహారావు - అధ్యక్ష, శ్రీ సుందరయ్య గారు ప్రతిపాదించిన సవరణ గురించి మాట్లాడుతూ, శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు ఒక కొత్త పాయింటును తీసుకువచ్చారు, వారు వకీలుగారు, వ్యవహారాలన్నీ వారికి బాగా తెలుసు బ్రహ్మానందరెడ్డి గారు ఒక విషయాన్ని మాత్రం ఒప్పుకుంటారనుకుంటాను సమాజంలోని కుళ్ళును నిర్మూలించవలెననే విషయంలో సుందరయ్యగారిని వారు అనుమానిస్తారనుకోను ఈ సవరణలోని మాటలలో లోపం వున్నట్లయితే న్యాయశాఖకు పంపి, దానినిసరిచేయవచ్చు .అబ్బాయిగారు పుచ్చుకోకపోయినా, రేపు అమ్మాయి గారినుంచి తీసుకొనే అవకాశమున్నది. దానిని నేను కాదనను. పసుపు కుంకుమ క్రింద పెండ్లి కూతురుకు తలిదండ్రులుగాని, మాతా మహిలుగాని, మేనమామలుగాని, తదితర బంధువులుగాని పెండ్లి సమయంలో వధువుకు చరస్థిరాస్తులను చదివించే ఆచారమన సంఘంలో ఉన్నది.వివాహసమయంలో ఉత్సాహంతో ప్రేమపురస్సరంగా యిచ్చే కానుకలను నిషేధించడం ఆడబిడ్డకు ఆస్తిని సంక్రమింప జేయడాన్ని అరికట్టడ మవుతుందేమో గమనించవలసియున్నది ఏ బంధువు వధువుకు కానుక లిచ్చినా, ఉత్సాహంతో పెండ్లి సందర్భంలోనే యీయడం జరుగుతుంది. పెండ్లి అయిన తరువాత యిచ్చేవారిలో అనాటి ఉత్సాహం వుండకపోవచ్చును ఆడవాళ్ళకు ఆస్తి హక్కు కలుగజేయాలని మొసలి కన్నీళ్ళు కారుస్తూ కూడా ఆడబిడ్డలకు యిచ్చే పసుపు కుంకం చదివింపులను నిషేధించడం మంచిది కాదనుకుంటాను. ఇట్టి నిషేధవ లేకుండా చేయడమే మా చట్టముయొక్క ఉద్దేశం. కట్నం పుచ్చుకోవటం అనే దురాచారాన్ని యీ దేశంలో కొనసాగించే ఉద్దేశంతో తెచ్చిన సవరణ కాదిది స్త్రీలు ఏ కారణంచేతనో దీనిని అంగీకరించారని, ఆడవాళ్ళను సుందరయ్యగారు బుట్టలో వేసుకున్నారని అనుకోనక్కరలేదు

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి - ఆ మాట నేను ఎప్పుడూ అనలేదు వాళ్ళను బుట్టలో వేసుకోవడానికి వీలు అయినటువంటి మనుషులు లేరు ఆడవాళ్ళకు ఆస్థి వస్తుందని అంటే వస్తుంది కాబోలు అని వాళ్ళు అనుకుంటారేమో అది పొరబాటు అని చెప్పాను

(శ్రీ) కె. యల్. నరసింహారావు - ఆడవాళ్ళకు ఆస్థిలో హక్కులు కల్పించాలని అందరూ అంగీకరిస్తున్నారు అటువంటి సందర్భంలో కనీసం వసుపు కుంకాల నిమిత్తమై యిచ్చినవాటిని నిషేధించరాదని కోరుతున్నాను ఇటువంటి చదివింపులకు అవకాశం కల్పించవలసిందని. యీ సవరణను అంగీకరించ వలసిందని మనవి చేస్తున్నాను

(శ్రీ) యన్ కె వి. కృష్ణావతారం (తాడేపల్లిగూడెం - జనరల్) - అధ్యక్ష. ముందు (శ్రీ) సుందరయ్యగారు యిచ్చిన అమెండుమెంటును గురించి మాట్లాడతాను తరువాత (శ్రీ) గోపాలకృష్ణయ్యగారు యిచ్చిన అమెండుమెంటును గురించి మాట్లాడతాను గౌ (శ్రీ) బ్రహ్మానందరెడ్డి గారు చెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను డౌరీ అనే పదానికి యిచ్చిన నిర్వచనం కిఫెక్టివ్‌గా ఉందని చాలా మంది అనుకుంటున్నారు. కాని అది చాలా కిఫెక్టివ్ లేదని నేను అనుకుంటున్నాను డౌరీ అనే పదానికి నిర్వచనం యీ విధంగా వుంది.

"dowry" means any property or valuable security given or agreed to be given to one party to a marriage or to any other person on behalf of such party by the other party to a marriage or by any other person on behalf of such other party either at such marriage or before or after such marriage as consideration for any betrothal or marriage between the said parties, but does not include Dower or Mahar in the case of persons to whom the Muslim Law applies.

ఇందులో యిద్దరు పార్టీలు ఉంటారు.- 1) మగపెళ్ళివారు. 2) ఆడపెళ్ళి వారు. ఒకపార్టీ తరపున కట్నమనిగాని, కుల్కమనిగాని, రెండవ పార్టీవారికి పెళ్ళి నిమిత్తం ప్రతిఫలంగా యిచ్చిన దానిని డౌరీక్రింద యిందులో నిర్వచించారు. "On behalf of such party by the other party to a

marriage" అనే దానిలో యీపదము ఉండటంవల్ల, యిందులో చాలా సందేహాలు ఏర్పడ్డాయి ఒకపార్టీ తరపున యింకొక పా ర్టీ కి యివ్వటం అంటే- వరుడు తరపున వరుడు మైనరు అయితే యింకొకరెవరైనా పెత్తనం చేసేవారు—యిచ్చినట్లయితే—"One party to a marriage or to any other person on behalf of such party by the other party to a marriage"—వరుని తరపున ఎవరికు వధువు తరపున వరునికి, కట్నము రూపేణాగాని, ఖల్కుము రూపేణాగాని యిచ్చినట్లయితే, అది డౌరీ అవుతుందని స్పష్టంగా నిర్వచించారు అంతేగాని పెళ్ళికొడుకు తరపువారు పెళ్ళికొడుకునకు, పెళ్ళికూతురు తరపువారు పెళ్ళికూతురునకు యిచ్చినటువంటిది డౌరీక్రింద రాదు ఆ ప్రకారంగా యిచ్చిన వాటికి నిషేధం లేదు అవి presents క్రింద వస్తాయి.అంతేగాని, మిత్రులు సుందరయ్యగారు, నరసింహారావుగారు చెప్పినట్లు "యితరులు ఎవరు ఏమి యిచ్చినా యీ నిషేధం వర్తిస్తుంది, దీనివల్ల చాలా చిక్కులు వస్తాయి" అనే అభిప్రాయం సరైనదికాదు ఇందులో లేని విషయాలు మనం అనవసరంగా ఆపాదించుకొని, అనుమానాలకు గురి అవుతున్నామేగాని, యిందులో అలాంటివి ఏమీలేవు సుందరయ్యగారి అమెండ్‌మెంట్ యీ విధంగా ఉన్నది -

any immovable property given by a registered document to the bride and any movable property or valuable security given to the bride with a declaration to that effect...

దీనినిబట్టి ఎవరు ఎవరికి యిచ్చేది? ఒక పార్టీవారు రెండవ పార్టీవారికి యిచ్చేదా? ఏది నిషేధించబడుతోంది? దేనిని రిజిస్టరు చేయాలంటున్నారు? ఒక వేళ పిల్లవాని తరపున పిల్లకు యిచ్చేది, పిల్ల తరపున పిల్లవానికి యిచ్చేది, స్థిరాస్థిరూపేణా యిచ్చేదయితే అది రిజిస్టరు చేయాలంటే, మిత్రులు బ్రహ్మానందరెడ్డిగారు చెప్పినట్లు, యీ డౌరీచట్టము భగ్నం అవుతుందేగాని, యింకొకటేమీ జరగదు. ఒక పార్టీవారు, యింకొక పార్టీవారికి పెళ్ళికి ప్రతిఫలముగా "as a consideration for the marriage" యిచ్చినట్లయితే అది డౌరీక్రిందకు వస్తుంది అది పనికిరాదు సుందరయ్యగారు యీ అర్థముతో తెచ్చినట్లుంది. వారి అమెండ్ మెంట్ స్పష్టముగా లేదు ఎవరు ఎవరికి యిచ్చేది? వారు ఏమంటున్నారంటే— ఏ సైడునుంచి,

ఏ మొత్తాలు ఎవరికి యిచ్చినాపరే— అనగా పెళ్ళికొడుకు తరపువారు పెళ్ళి కొడుకునకు యిచ్చినాపరే, పెళ్ళికూతురి తరపువారు పెళ్ళికూతురికి యిచ్చినా పరే, డౌరీ కిందకు వస్తుందనే అభిప్రాయముతో యిలాంటి అమెండ్ మెంట్ తీసుకు వచ్చివుండాలి, లేక, ఒకవేళ రిజిస్టరు చేసుకొన్నట్లయితే యిలాంటి డౌరీ యిచ్చినా ఫర్వాలేదు అనే ఉద్దేశంతోనైనా తీసుకువచ్చి యుండాలి రెండవ ఉద్దేశంతో తీసుకువస్తే — డబ్బురూపేణావస్తే declaration యిస్తారు, స్థిరాస్థిరూపేణావస్తే రిజిస్టరు చేస్తారు— అంటే యీ వ్యాపారము సాగుతూనే వుంటుంది కాబట్టి యీబిల్లును పాస్ చేసినందువల్ల ప్రయోజనం ఉండదు లాలోచీగా, దొంగదాటుగా జరుగుతుంది—అంటే, యిటువంటి సాంఘిక దురాచారాన్ని అరికట్టలేము ఆంధ్రప్రదేశ్‌లోని యింతమంది ప్రజానీకానికి ప్రతినిధులుగా వచ్చి యీ విధాన సభలో అవిధంగా శాసనం పాస్ చేసినట్లయితే, అంతకంటే వీతి బాహ్యమైన విషయం మరొకటుండదు (Interruption) కాబట్టి స్థిరాస్థి అయితే రిజిస్టరు చేయాలని, చరాస్థి అయితే declaration యివ్వాలని పెట్టితే, యీ వరకట్నాలను, కన్యా శుల్కాలను అంగీకరించినట్లవుతుంది కాబట్టి దీనిని ఎంతమాత్రం అంగీకరించుటకు వీలులేదని నేను మనవిచేస్తున్నాను

గోపాలకృష్ణయ్యగారు యిచ్చిన సవరణ "Rs 500 at the time of marriage"అనేదికూడ అనవసరమే Dowry has got a technical and legal significance దీనికి ప్రత్యేకమైన అర్థము వున్నది. కాబట్టి యీ అమెండ్‌మెంట్స్ అనవసరమని మనవిచేస్తున్నాను,

శ్రీ అవందరావు (మెట్‌పల్లి) :- అధ్యక్షమహోదయా! ఈరోజున డౌరీ బిల్లు మీద చర్చ పునఃప్రారంభమై జరుగుతున్నప్పుడు నాకు ఒక అనుమానం వేస్తున్నది. మంత్రిగారు చెప్పినట్లు-ఒక విధంగా సుందరయ్యగారి సవరణకు అంగీకరిస్తే— తల్లిదండ్రులకు వరకట్నం యిచ్చే విషయంలో compulsion అవుతుందేమోనని, లేక అవిధంగా యివ్వాలని వరుని పక్షంవారు బాధిస్తారేమోనని, దీనివలన అనుమానం కలుగుతుంది అయితే వారు చేపే legal కారణాలు ఏ విధము పద్ధతులు చేసుకొనవచ్చును అనలు డౌరీకి అర్థం ఏమిటో నిర్వచనం చేసుకొని మన యిష్టప్రకారం mould చేసుకొను అవకాశం యున్నది. మన అనుభవాన్నిబట్టి యీ విషయం చాలా జాగ్రత్తగా చూడవలసి యున్నది. 'దాంపత్యం' అంటే రెండుమూడు లక్షణాలు

ప్రాముఖ్యం వహిస్తాయి దాంపత్యానికి ప్రధానమైనది ప్రేమ అదివుంటే ఎన్ని కష్టాలున్నా, దారిద్ర్యం ఉన్నా, ఆ దాంపత్యం అవిచ్ఛిన్నంగా సాగిపోతుంది రెండవ విషయం, ఆ భార్యాభర్తలకు సమాజములో ఒక గౌరవ స్థానం ఉండి, మర్యాదగా బ్రతుకుటకు ఒక స్టేటస్ ఉండాలి ఆ విధంగా గౌరవ ప్రతిష్టలు కలిగియుండేవారి జీవితం వాగానే గడిచిపోతూ ఉంటుంది ఒకవేళ భార్యాభర్తలు ఏకారణం చేతనైనా ఒకరినొకరు అసహ్యించుకొన్నా, సమాజ వాతావరణానికి వెరచి అయినా తమలోతాము సర్దుబాటు చేసుకొని జీవితము గడుపుతారు ప్రేమ, సమాజంలో status— యీరెండే కాకుండా మూడవది డబ్బు విషయం ఉన్నది మనది classless society కాదు ప్రేమ, గౌరవ ప్రతిష్టలు కాంక్షించికాదు ఆర్థిక స్థాయిని పరిజలంగా చూస్తున్నాము ఆర్థిక విషయాలలోకూడ, స్త్రీ లకు equal rights లేవు Hindu code ను సవరించినప్పుడుకూడ, కొన్ని పరిమితులతో స్త్రీలకు సౌకర్యాలు యివ్వబడినాయి కాని పురుషులతోబాటు స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కులు రాలేదు స్త్రీలకు ఆర్థిక స్థాయి లేకుండా ఉన్నది మనము socialistic pattern of society— కమ్యూనిజమనో, సోషలిజమనో— ఏపేరు పెట్టినప్పటికీ—వర్గరహిత సమాజం ధ్యేయంగా పెట్టుకుని సాగిపోతున్నాము

అలాంటి సమాజంలానప్పుడు, దాంపత్యంలో ఆర్థికమైన చిక్కులుఉంటాయి ఆర్థిక అసమానత్వం, ఆస్తి విషయంలో చిక్కులువల్ల భార్యాభర్తలకు తగాదాలు ఏర్పడటానికి అవకాశం ఏర్పడుతున్నది సుందరయ్యగారు ప్రవేశ పెట్టిన సవరణను అంగీకరిస్తే కొంతవరకు ఆ చిక్కులు తొలగిపోతాయని నేను అనుకొంటున్నాను కొన్ని సంవత్సరాలవరకు, స్త్రీకి ఇవ్వబడు ద్రవ్యం ఆమె అధీనంలో ఉండాలి. ఆ డబ్బు ట్రాన్స్‌ఫరబుల్ కాకుండా ఉండాలి అప్పుడు ఆ స్త్రీకు ఒక ప్రత్యేకమైన స్టేటస్ ఉంటుంది ఐదారు సంవత్సరాలు జీవితం గడిచాక, ఆ భార్యాభర్తలలో దాంపత్యానురాగం కలుగుతుంది అందుచేత స్త్రీకు ఇవ్వబడు ద్రవ్యం ఆమె ఆధీనంలో కొంతకాలమువరకు ఉంచునట్లు ఒక పరిమితం పెట్టవలసిందిగా సుందరయ్యగారు తమ సవరణలో తెలియజేశారు కాని కొంతమంది సభ్యులు అపోహపడుతున్నారు. ఆ విధంగా అవకాశం యిస్తే, స్త్రీకు డబ్బు ఇవ్వమనటం ఒక కంపల్షనో అయిపోతుందేమో! వరుడి పక్షంవారు తప్పకుండా స్త్రీ ధనం ఇవ్వాలని పత్తిడి చేస్తారేమో, మనం చేస్తున్న [illegible] వెనుదీయకుండా ప్రవర్తించినట్లు అవుతుం

దేమోననే భయాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ హౌసులోని సభ్యులందరు డౌరీ సిస్టమ్‌ను వ్యతిరేకిస్తున్నారు డౌరీ సిస్టమ్ ఇవాళ సంఘంలో ఉన్న ఒక దురాచారమని చెప్పారు కాని ఇప్పుడు ఉన్నది వర్గరహితమైన సమాజము కాదు సమాజంలో డబ్బు చాలా ప్రాముఖ్యత వహించి ఉన్నది ఈనాడు ఆర్థిక సమస్య చాలా ప్రాముఖ్యత వహించి ఉంది సమాజంలో ఎకనమిక్ ఈక్వాలిటీ లేనప్పుడు స్త్రీలను గౌరవంగా, సమాన స్థాయిలో ఎంత చెప్పినప్పటికీ వాస్తవంలో అది జరగదు అంటే వాస్తవంలో చెడే జరుగుతోందని కాదు మంచీ జరుగుతోంది, చెడూ జరుగుతోంది అందువల్ల ఈక్వాలిటీ ఆఫ్ స్టేటస్ ఉండటంకొరకు, తల్లిదండ్రులు తమ కుమార్తెకు ప్రేమపూర్వకంగా ఏదైనా ఇస్తే, ఆ ద్రవ్యం ఆ స్త్రీకే గ్యారంటీగా ఉండేలాగున చేస్తే, ఆ స్త్రీకి కొంత ఆర్థికస్థాయి పెరుగుతుంది దానిని గుర్తించి ఆమెకు గౌరవం ఇవ్వటం జరుగుతుంది. అందుచేత యీ సవరణను ఒప్పుకొంటే బాగుంటుంది యీ సవరణను మంత్రిగారు అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి - అధ్యక్ష, ఈ బిల్లులో డౌరీ అన్న పదాన్ని నిర్వచించారు ఆ నిర్వచనంపై శ్రీ గోపాలకృష్ణయ్యగారు, శ్రీ సుందరయ్యగారు రెండు సవరణలు ప్రతిపాదించారు శ్రీ కృష్ణవతారం గారు డౌరీ అన్న నిర్వచనం గురించి విపులంగా వివరంగా విశదీకరించారు వాస్తవానికి ఇక్కడ ఉన్న డౌరీ అన్న పదంయొక్క నిర్వచనాన్ని బాగా ఆలోచన చేస్తే, వారు ప్రవేశ పెట్టిన రెండు అమెండ్‌మెంట్స్ అవసరము డౌరీ అన్నది ఎప్పుడు అవుతుంది? వివాహానికి, ఒక పార్టీవారు ఇంకొక పార్టీవారికి ఏదైనా ఇస్తేనే డౌరీ అవుతుంది.

As an inducement for marriage, as a consideration for the marriage ఇస్తేనే డౌరీ అవుతుంది. అలా ఇవ్వనప్పుడు డౌరీ కాదు, ఒక పార్టీవారు ఇతర పార్టీవారికి ఏదైనా ఇచ్చినప్పుడే డౌరీ అవుతుంది. ఒక పార్టీవారు వాళ్ళ పార్టీవాళ్ళకు ఏమి ఇచ్చినా డౌరీ కాదు ఒక తండ్రి తన కుమార్తె వివాహ సందర్భంలో ఏ కానుకలు, అది డౌరీకాదు ఒక తండ్రి తనకు మారువి వివాహసందర్భంలో ఎలాంటి ఆస్తిపాస్తులు చదివించినా అదిడౌరీకాదు. ఆ వివాహానికి వచ్చిన బంధుమిత్రులు ఏదైనా చదివించినా,అది డౌరీకాదు. బంధుమిత్రులు వివాహ సందర్భంలో ఇచ్చినటువంటి కానుకలు

డౌరీకాదు ఎందుకంటే, వివాహానికి వచ్చిన బంధుమిత్రులు ఉత్సాహంతో వరుడిపైన వధువుపైన ఉన్నటువంటి అభిమానంతో, ప్రేమతో అవి ఇచ్చి నట్లు అవుతుందికాని, అది డౌరీ కాదు అది ఈ వివాహం నిమిత్తం ఇచ్చి నది కాదు కాబట్టి అది డౌరీ కాదు ఆ విధంగా ఇచ్చినవారిని ఏ కోర్టు ప్రాసిక్యూట్ చేయటం అన్నది జరగదు, ఒకవేళ సుందరయ్యగారి ఉద్దేశం ఇది అయి ఉంటుంది 'In consideration of ma riage' అంటే 'i ,du_emen!' అని అర్థం అవుతుంది 'In consideration of marria e' అంటే "వివాహంనిమిత్తం ఇవ్వబడింది" అని అర్థము ఇప్పుడున్న పదనిర్వచనాన్నిబట్టి డౌరీ సంపాదించాలని ఉద్దేశం గల వరుడు ఇంకో ఎత్తు వేయవచ్చును "నాకివ్వకపోతే ఇవ్వకపోయావు నీ కూతురు పేర ఏదైనా వ్రాసి ఇవ్వవచ్చును" అని అడగవచ్చును రేపు డౌరీబిల్లు పాస్ అయ్యాక, వివాహపు రాకపోకల సందర్భంలో వరుడు, "నాకేమిస్తావని" ప్రత్యక్షంగా అడుగడు నీ కూతురికి ఏమి ఇస్తావయ్యా అని అడుగుతారు "నీ కూతురికి బ్యాంక్‌లో ఎంతడబ్బు ఉందిr నీ కూతురిపేర ఎంత ఆస్థి ఉందిr" అని అడుగుతారు ఆ విధంగా డౌరీయాక్ట్‌ను ఎవాయిడ్ చేయ టానికి ప్రయత్నాలు జరుగుతాయి నీ కూతురు బరువు ఎంత అని అడుగు తారు "కూతురు దేనితో కూడుకొన్నదిr నీ కూతురు ఏ వైభవంతో, ఏ ఐశ్వర్యంతో కూడుకొన్నది" అని అడుగవచ్చును అప్పుడు యీ డౌరీబిల్లు యొక్క ఉద్దేశమే ఎగిరిపోయే దానికి అవకాశం ఉన్నది కాబట్టి, దానిని అరికట్టటానికి ఏదైనా పద్ధతులు ఆలోచిస్తే బాగుంటుంది. నేను ఒక చిన్న అమెండ్‌మెంట్ ఇచ్చాను దురదృష్టవశాత్తు అది నేను సకాలంలో ఇవ్వలేక పోయాను దానియొక్క అభిప్రాయం యీ సభవారికి వెల్లడించుచున్నాను ఏ వరుడికైన మూడువేలకంటె ఎక్కువ ఆస్తి లేనప్పుడు, పదివేల రూపాయల ఆస్థిగల మామగారు ఆ వరునికి ఏదైనా ఇస్తే పాపమా, అని అడుగు తున్నాను చాలా కులాల్లో చాలామంది ఉన్నారు. ఒక పెద్ద కులంలోనే...

Sri K Brahmananda Reddi - On a point of Order, Sir It does not arise

Mr Deputy Speaker - I hope the hon Member will realise

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి - ఒక ఉదాహరణ చెబుతాను ఒక పెద్ద షావుకారు ఉంటాడు. అతనికి ఒక కుమార్తె ఉంటుంది తన కులంలోనే అతనికి ఒక వరుడు కావాలి వరుడు చాలా బీదవాడుగా ఉంటాడు కాని బాగాచదువు

కొని ఉంటాడు ఆతని కూతురిని వివాహం చేసుకోటానికి సిద్ధంగా ఉంటాడు కాని ఆతడు బీదవాడు ఆతని జీవితం గడవటానికి ఎవరైనా దండిగా డబ్బు వున్నమామగారుడబ్బుఇస్తే అది సాంఘికంగా ఏవిధంగా అన్యాయ మవుతుం దని అడుగుతున్నాను నాస్నేహితుడు ఒకడు ఉన్నాడు ఆతడు బి ఎ బి.యల్ చదువుకొన్నాడు. ఆతనికి ఏమాత్రం ఆస్తిలేదు ఒక జమీందారు ఆతనికి తన కుమార్తెనుఇచ్చాడు ఆతనికి ఒక కారు ఇచ్చాడు ఆస్తి ఇచ్చాడు ఒకపెద్ద బంగళాఇచ్చాడు, అది ఏ విధంగా సాంఘికంగా తప్పు అవుతుంది ? అది ఏవిధంగా అన్యాయము అవుతుందని అడుగుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అమెండ్‌మెంటు మీద మాట్లాడండి

శ్రీ ఇ. అయ్యపురెడ్డి - అమెండ్‌మెంట్సు గురించి చర్చించినపుడు, డెఫినిషన్ గురించి చర్చించటం ఒక ఆచారము. అందుచేత నేను ఆ విషయం గురించి చెబుతున్నాను మనం వరకట్నాన్ని నిషేధించి ఏ సాంఘిక అన్యాయాన్ని ఆరికట్టాలని అనుకొన్నామో, ఆ అన్యాయాన్ని ఆరికట్టి, సాంఘికన్యాయం చేకూర్చటానికి వీలుగా యీ డెఫినిషన్‌ను మార్చాలని చెబుతున్నాను ఇప్పుడు ఉన్నటువంటి నిర్వచనంద్వారా, మనం అనుకొన్న సాంఘికన్యాయం చేకూర్చటం సాధ్యంకాదు ఇప్పుడున్నటువంటి యీ నిర్వచనంద్వారా ఒక పెడదారికి తీయకుండా, యీడౌరీకు ఉన్న నిర్వచనంలో నేను చెప్పిననసూత్రాన్ని వివిధీకృతంఅయ్యేట్లు విస్తృతంచేయాలని కోరుతూఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ పి. వి నరసింహారావు (మంథాని) - అధ్యక్ష, శ్రీ పి సుందరయ్యగారు ప్రతిపాదించిన సవరణయొక్క ఉద్దేశ్యముతో నేను సంపూర్ణముగ ఏకీభవించ లేక పోతున్నాను. ఆ ఉద్దేశ్యము ఏ విధముగ నెరవేరుతుందని వారు భావిస్తున్నారోగాని, దానిని నేను మాత్రము అర్థము చేసుకోలేకుండ ఉన్నాను ఇది వరకేమో చాలామంది మిత్రులు మాట్లాడినారు. ఈ బిల్లులోని సెక్షన్సులో Dowry అనే పదానికి ఇవ్వబడిన నిర్వచనమునకు వ్యతిరేకముగ ఏదైనా ఉంటే ఆనిర్వచనములోనికి రాకుండ ఏమైన వధువుకు యివ్వబడివట్లయితే అది ఏమాత్రము శిక్ష పాత్రము కాదని చాలా స్పష్టముగ ఉన్నది. ఆలాం టప్పుడు ఇది ఒకే redundant గాను, అర్థరహితముగాను superfluous గాను ఈ రెండు explanations మ తీసుకుని రావశమువల్ల ఏమి లాభమో నాకు అర్థము కావడములేదు. ఇదివరకే చెప్పినట్లు ఈ నాడు "నీవే తీసుకుని మచ్చి ఇవ్వవయ్యా." అనే మార్గము మూసివేయండి "నీ కూతురు

ద్వారా నాకేమి ఇస్తావు" అనే మార్గము మరల తెరవబడుతుంది ఇది నిస్సం దేహమైన విషయము కాబట్టి సుందరయ్యగారి ఉద్దేశ్యము అసలు ఈ బిల్లులో ఉన్న నిర్వచనమువల్ల ఎవో కొన్ని irregularities గాని లేకపోతే చాటున మాటున జరిగేటటువంటి దుర్వవహారములు గాని అరికట్టాలనే దాని యొక్క ఉద్దేశ్యము కాని అది ఏ విధముగాను సాధ్యముకాని విషయము అది ఇంకొక విధముగ విప్లవము అవుతుంది గనుక యీ సవరణ అనవసర మని నేను భావిస్తున్నాను అయితే యీ బిల్లుయొక్క ఉద్దేశ్యము మాత్రము చాలా బాగానే ఉన్నది అది తప్పకుండా నెరవేరవలసిందే కాని దానికి ఒక social sanction అనేది తప్ప యింకొక మార్గము ఏమీ కన్పించ డము లేదు

ఇంకొక విషయము ఇది ఆచరణయోగ్యము కాదని నా భావన వివాహ సమయములో ఎవరైనా వధువు పేరట కొంత భూమికాని, నరసింగరావు గారు చెప్పినట్లు మాతామహులు ఏదైనా immovable property, గాని యివ్వాలని అనుకుంటే వారు చక్కగా వచ్చి ఆ సమయములో యివ్వ టానికి బదులు ఏ రిజిస్ట్రారు వద్దకు వెళ్ళడమో, లేకపోతే మరల ఏ registered document ను వ్రాయడమో, జరగవలసి వుంటుంది కాని ఆ సమయములో ఆలాంటిది జరగడము సాధ్యము కాని పని. ఆ విధముగ జరగవలసిందని మనము insist చేస్తే అది జరగకుండా పోతుందేమోనని నా అనుమానము కాబట్టి వివాహసమయములో మాత్రము ఇది ఆచరణ యోగ్యము చేయాలని షరతులు పెట్టడమువల్ల ఆ అమ్మాయికి దొరికే కట్నము కాస్త దొరకకుండా పోతుందే కాని, ఆ షరతులు పూర్తిగా పాటించి, వధువు పేరట కట్నము రూపములో "ఈ నూరు రూపాయలు ఇస్తాను" అని అంత పట్టుదలతో వస్తే, అప్పటికప్పుడు Registrar వద్దకు వెళ్ళి అవసరమైన కార్యక్రమము నడిపించటానికి సాక్షులు వగైరాలతో వెళ్ళి జరిపించటానికి ఎవ్వరుకూడా సిద్ధపడేవారు ఉండరు ఈ కష్టము అంతా నా కెందుకు, యీ నూరు రూపాయలు నాకే ఉంటవి అని వెళ్ళిపోతారు. ఈ కారణముచేత ఇది సాధ్యముకాని పని అవుతుంది. దానివల్ల ఈ సవరణ అనవసరమనుకుంటాను పైగా ఆ వధువుకు నష్టమే తప్ప లాభకరము కానేరదు ఇది ముఖ్యంగా మహిళలు గ్రహించుకోవలసి ఉంటుంది. హిందూ ధర్మశాస్త్రము లో స్త్రీధనము అంటే ఏమిటో దానికి నిర్వచనము ఇవ్వబడింది సుందరయ్యగారి సవరణవల్ల లాభము లేకపోవడమే గాక, స్త్రీ ధనము అనేదానిని చాలా

మట్టుకు restrictచేసినట్లుఅవుతుంది The term "Sthree Dhanam" denotes not only a specific kind of property enumerated in the Smrities but also other species of properties acquired or owned by a woman over which she has absolute control. అయితే స్త్రీ ధనము అనేది ఎన్నో విధములుగ స్మృతులలో చెప్పడము జరిగింది ఈ నాటివరకూ కూడ దానికి వెరే శాసనము లేదు కనుక స్త్రీధనము యొక్క నిర్వచనము అమలులో ఉన్నది, దానికి వేరు వేరు పేర్లు ఉన్నవి 'అధ్యగ్ని'అంటారు 'అధ్యవాహనికం' అంటారు " స్త్రీ చిత్తము " అంటారు " అన్వధేయము " అంటారు "పాదవందనికము " అంటారు ఈవిధముగా ఎన్నో రకాలుగ ఇచ్చే టటువంటి స్త్రీ ధనము ఇది ఇది ఈనాటి వరకు అమలు జరుగుతునే ఉన్నది కాబట్టి ఈ స్త్రీధనము అనేది యింతవరకు registerd document రూపములో యివ్వడము అనేది ఏదీ జరగలేదు. వివాహసమయములో ఏదైనా ఊరకనే ఇస్తే అది స్త్రీ ధనము అవుతుంది ఇది వివాహ సమయములో ఇవ్వడమే కాదు. ఆ సమయములో ఏది ఇచ్చినా అది స్త్రీ ధనమే అవుతుంది దానిమీద వధువుకు absolute control కూడ ఉంటుంది ఇప్పుడు సుందరయ్య గారి amendment accept చేస్తే వధువుకు ఆ స్త్రీధనముమీద absolute Control పోవడమే కాకుండా ఏ అయిదు సంవత్సరాలో, పది సంవత్సరాలో దానిని ఇంకొకరికి సంక్రమింప చేయటానికి వీలు ఉండదు సుందరయ్య గారికి ఉన్న భయమల్లా ఏమిటంటే తన భర్తకో, మామగారికో ఆ property సంక్రమింప జేస్తుందేమోననే భయము ఉందనుకుంటాను దీనిని inalienable property గా చేయడము అంటే అది illegal అవుతుంది Law అంతా తగలబెట్టుకొన్నట్లుగా ఉంటుందే కాని, దానివల్ల ప్రయోజనము ఏమీ ఉండదు ఈ రోజున హిందూధర్మ శాస్త్రములో ఎంతో wide గా define చేయబడిన యీ స్త్రీ ధనమును కుదించి కుదించి ఏదో registered document ద్వారా ఇస్తేనే, అది స్త్రీధనము అవుతుంది, లేకపోతే కాదు అని చెప్పడమువల్ల మహిళలకు యిది నష్టమే అవుతుంది కాని వారికి ఏ మాత్రముకూడ లాభదాయకముకాదు

ఇంకొక విషయము ఈ రోజున హిందూ ధర్మశాస్త్రములో స్త్రీ యొక్క ఆస్తి రెండు విధములుగ ఉన్నది. మొదటిది, ఇది ఒక limited estate అని అంటున్నాము. ఇప్పుడు కొంతకాలానికి ఆ limited Estate

abolish అయిపోయే పరిస్థితిలోకి వస్తున్నది.రెండవది అసలు property ఈరెండూకూడ కాకుండా మూడవ concept సుందరయ్యగారి amendment ద్వారా ప్రవేశ పెట్టబడుతున్నది It is neither an absolute estate nor a limited estate known to Hindu Law It is partly absolute and partly limited, limited in the sense that she cannot alienate the property for five or ten years and absolute in the sense that her power to alienate the property is deferred ఇలాంటి concept ఏది అయితే వారు తీసుకొని వచ్చారో, it is strange to Hindu Law దీనివల్ల యిదివరకు Women's Right to Property Act వల్లగాని, లేకపోతే ఇతర వారసత్వము మొనలైన హక్కులు గాని సంక్రమింప జేసే శాసనములను బట్టి, అవి వారికి వచ్చే హక్కులే గాని, అవి చాలా మట్టుకు mitigate అయిపోతాయి వాటికి వ్యతిరేకముగ యీ provision ఉంటుంది గనుక, యీ provision వల్ల లాభము లేకపోగా నష్టము మాత్రము కలుగుతుంది అంతేకాకుండా ఇదివరకు ఉన్నటువంటి శాసనములకు ఇది విరుద్ధముగ పరిణమించే అవకాశము కూడ ఉన్నది ఈ కారణములవల్ల సుందరయ్యగారి ఉద్దేశ్యముతో నేను ఏకీభవించ లేకపోతున్నాను వారు ఏ ఉద్దేశ్యముతో ఈ సవరణను ప్రవేశ పెట్టుతున్నారో గాని, అది శాస్త్రీయముగ, technical గా సదోషముగ ఉండడము వల్ల ఆ ఉద్దేశ్యమును పూర్తిచేసే సమర్థత దానిలో లేకపోవడము వల్ల, అది కేవలము ఏదో ఒక సవరణ ద్వారా బిల్లులో ఒక provision పెట్టామని సంతృప్తిపడటానికి మాత్రమే ఉపయోగిస్తుంది అందువల్ల ప్రతిపాదించిన సవరణలు ఏవైనా ఉంటే, అవి అన్నీ ఉపసంహరించుకుని యీ బిల్లులో ఉన్నది ఉన్నట్లుగానే పాస్ము చేయడము మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ యమ్. సత్యనారాయణరాజు (చీపురుపల్లి-జెనరల్) - అధ్యక్ష, Anti-Dowry Bill విషయములో చాలామటుకు చర్చ సాగింది సభ్యులు గూడ చాలామంది వారివారికి ఉంటున్న అభిప్రాయాలు చెల్లడి చేశారు ముఖ్యంగా 'Dowry' పుచ్చుకోవడమనేది నిజముగ సంఘములో దురాచారము అనండి, అన్యాయము అనండి,ఏది అయినప్పటికినీ, ఇలాంటి practices ముఖ్యంగా educated classes లోనే ఎక్కువగా ఆచరణలో ఉంటున్నవి. సంఘములో education అనేది ఎప్పుడైతే ఎక్కువ అవుతున్నదో,ఈ dowry

కూడ ఎక్కువగ కోరడము కన్పిస్తున్నది ఇది రాను రాను వ్యాపార లక్ష
ణములోకి ప్రబలముగా దిగిపోయింది ఈ దురాచారమును పోగొట్టా
లంటే, ఈలాంటి శాసనములు ఏ విధముగాను పనిచేయవు అది ఆత్మ
పరివర్తన జరిగితేనే గాని పోదు అని నాకు గట్టి నమ్మకము ప్రజలలోగూడ
ఇవి సీచము అనే స్వభావము ప్రవేశించాలి అప్పుడే ఈ dowry system
నిర్మూలమై పోగలదు. అంతవరకూ ఎన్ని శాసనములు చేసినా, ఎన్ని కట్టు
దిట్టములు చేసినా ఉపయోగము లేదని నా అభిప్రాయము. ఇది ఇతర దేశ
దేశములలోకంటె, మన దేశములో ఎక్కువ వాడుకలో ఉంటున్నది వివాహ
విషయము వచ్చేటప్పటికి, డౌరీ అనేదే ముఖ్యంగా చూచుకుంటున్నారు
కాని, కుటుంబ గౌరవము, సాంప్రదాయము, కులము, గోత్రము, గుణములు,
ఇవి ఏవీ లెక్కలోనికి తీసుకోవడము లేదు డౌరీ వుంటే చాలు అనేవారు
అనేకులు ఉంటున్నారు దీనికి కారణము ముఖ్యంగా ఆర్థిక అసహనత్వము
అని కూడా చెప్పవచ్చు, నిజానికి వివాహము అంటే, మన దేశములో సాంప్ర
దాయ పిద్ధముగా జరుగుతున్నది. ఏమిటంటే వివాహసమయములో వధు
వును వరునికి, వధువుయొక్క తల్లితండ్రులు కాళ్ళు కడిగి, ధారపోయడము
అన్నమాట ఆ క్షణమునుంచి ఆ వధూవరుల యొక్క జీవిత బాధ్యత
అన్యోన్యముగ జరుపుకోటానికి, వరునిమీద వేస్తున్నారన్నమాట. వివాహ
సమయము వారివువురి జీవితములలో చాలా పవిత్రమైనదిగ భావించాలి. వధూ
వరులకు పాణిగ్రహణ సమయములో వారికి gift గా తల్లిదండ్రులు ఆశీర్వ
దించి యిస్తూ ఉంటారు ఇప్పుడు యిలాంటి నిర్బంధములు యీ శాసనము
ద్వారా పెట్టడమువల్లనే యీ సాంఘిక దురాచారము పోతుందనే నమ్మకము
నాకు కలగడము లేదు అందువల్ల మనము ఈలాంటి శాసనము ద్వారా ఎన్ని
restrictions అయితే పెట్టుతామో, అని అంత దావరికముగ జరగటమే
సంభవిస్తుండిగాని, దీనిని ప్రజలలో హృదయ పరివర్తన లేకుండా మాత్రము,
నిర్మూలింప జేయలేము. దీనిని నిర్మూలించాలంటే ముందు ప్రజలలో ప్రచా
రము సాగించాలి. ఇవి ముఖ్యంగా educated classes లోనే ఉంటు
న్నది గనుక Information and Publicity Bureau ద్వారా, ప్రభు
త్వము యొక్క ధనసహాయముతో ప్రచారము చేసి, ప్రజలలో హృదయ
పరివర్తన కలుగజేస్తే కొంతవరకు యీ dowry system తగ్గిపోవచ్చు
నేమోగాని, ఇలాంటి ఆంక్షలు, కట్టుదిట్టములు ఎన్ని చేసినను ప్రయోజనము
ఉండదు.

అందుచేత వధువును వరుడికి కన్యాదత్త చేసే శుభసమయమందు ఏమిచ్చినప్పటికినీ దానిని "వరదక్షిణ" అంటారు. అది ఒక రూపాయనుండి వెయ్యి రూపాయలవరకు కావచ్చును. ఎంత యిచ్చినా అది దక్షిణ క్రింద లెక్కకు వస్తుంది, పెద్ద మొత్తం అయితే వరవిక్రయం అవుతుంది చిన్న మొత్తమయితే వరదక్షిణ క్రింద వుంటుంది, అందుచేతనే ఆ సమయంలో ఎవరికి ఏదిచ్చినప్పటికి ఆ పవిత్రత పోగొట్టకుండా వుంచడమే మనమంతా ఆలోచించవలసిన విషయం, అయితే ఏ విధంగా చేయాలి? కొంతమంది, "వరుడికి యేమీ యివ్వకుండ మానేసి వధువుకే కొంత మట్టుకు ధన రూపంగానో, చరాస్తి రూపంగానో స్థిరాస్తి రూపంగానో యిస్తే బాగుంటుందని" సలహా యిస్తున్నారు

"ఇది ఎంతమాత్రం జరిగేది కాదు వరుడికి ఏదో కొంత పరిమితి పెట్టి ఆ పరిమితి లోవుగా కట్నం ఉండాలి" అని మరికొంతమంది చెబుతున్నారు ఏది చెప్పినప్పటికీ మనం రెండు విధాలా ఆలోచించినట్లవుతుంది ఆది న్యాయంగా యివ్వవలసి వచ్చినప్పుడు వ్యాపార లక్షణంగా సాగుతుందా, పారమార్థిక లక్షణంగా సాగుతుందా అనేది ఆలోచించవలసి వుంటుంది. అది ఉభయులకు జరిగిన సంబంధబాంధవ్యాలను బట్టి వుంటుంది, కాబట్టి పై ఆంక్షలవల్ల తేలే వ్యవహారం కాదు శ్రీ సుందరయ్యగారు పెట్టిన సవరణ ప్రకారం వధువు పేరను కొంతవరకు లిఖిత పూర్వకంగా వ్రాసినట్లయితే బాగుంటుందన్నారు వరుడికి యేమీ యివ్వకపోతే అతని మనస్సు ఎలా ఉంటుంది? ఆయిచ్చినదేదో తనకు కూడా కొంత కావాలనే కోరిక కలుగుతుంది, అందుచేత ఆ బాంధవ్యంలోని harmony కొనకు పెడదారి పడుతుందేమో నని నా భయం. అందుచేత ఆ పవిత్ర సమయంలో వరుడికిచ్చే వరదక్షణకు కొంత పరిమితి పెడితే చాలా బాగుంటుంది గాని, బొత్తిగా యేమీ లేకుండా ఒక dead line గీసి చేద్దాం అనేది ఎంత మాత్రం సాగదు కాబట్టి ఆ విధంగా కొన్ని limits పెట్టి ఆ limits ప్రకారంగా యిది చేసినట్లయితే చాలా బాగుంటుందని నా అభిప్రాయం ఆ సంగతి చెప్పి సెలవు తీసుకుంటున్నాను

(శ్రీ) ఈగూరు చిన్నప్ప (మహబూబ్‌నగర్) అధ్యక్ష, ముఖ్యంగా శ్రీసుందరయ్య గారిచ్చిన సవరణవల్ల నేడు ఆచరణలో వున్న పద్ధతి అనగా "మీరింత ఎవర్ణం పెడితే మేమింత వరదక్షిణ యిస్తాం" అనడానికి బదులు కొంత ధనాన్ని ఆ కన్యకు యివ్వడం,దానిని ఒప్పుకోవడం, registration

చేసుకోవడం, మేకల వరదక్షిణ దురాచారాన్ని దొడ్డిదర్వాజాను ప్రవేశపెట్టినట్లవు తుంది ఈ నాడున్న వరట్ను మనే సాంఘికదురాచారాన్ని అరికట్ట డానికి యీ శాసనం రావలసి వచ్చింది కారదా చట్టం, బహు భార్యా నిషేధ చట్టం మున్నగు సాంఘిక శాసనాలు అమలులోకి రావడానికి చాలా కాలం పట్టింది అట్లాగే వరకట్న నిషేధ చట్టం సరిగా అమలులోకి రావ డానికి చాలాకాలంపడుతుంది. "లంఖనానికి పెడితేగాని పద్యానికిదిగదు" అనే సామెత ప్రకారం శాసనం గట్టిగా వున్నప్పుడే అది కొంతవరకైనా ఆచరణలోకి వస్తుంది కొన్నేళ్ళ తరువాత పూర్తిగా అమలులోకి రావచ్చు బాల్య వివాహ నిషేధ చట్టం వున్నప్పటికీ ఒక Police Sub Inspecter బాల్య వివాహానికి హాజరవుతాడుగాని వచ్చినట్లు చెప్పడు అటువంటివి రోజు కూడా జరుగుతున్నవి. అయినప్పుడు, రేపే యీ వరకట్న నిషేధ చట్టం అమలులోకి వస్తుందనుకోడానికి వీలులేదు కొన్ని సంవత్సరాలు పడుతుంది చేసే శాసనం కఠినంగా వున్నప్పుడే ఆచరణలో యీ దురా చారాన్ని క్రమేపీ అయినా నిర్మూలించడానికి వీలుంటుంది ఈ సవరణలతో నేను ఏకీభవించ లేనని సవినయంగా మనవిచేస్తున్నాను రాను రాను యీ వరకట్నాలు విద్యావంతులలోనే ఎక్కువయినవని మనవి చేస్తున్నాను బిందరు ఎడ్లు, ఖమ్మం ఎడ్లు, ఒంగోలు ఎడ్లు మాదిరిగా 20 వేలకు, 25 వేలకు 50 వేలకు వరులు విక్రయింపబడే దురాచారాన్ని అరికట్టాలంటే కఠినమైన శాసనం అత్యవసరము శాసనంలోని కాఠిన్యాన్ని ఏ మాత్రం తగ్గించినా వున్న దురాచారం తిష్టవేసుకుని కూర్చుని కదలమన్నా కదలదు దొడ్డిద్వారా ప్రవేశిస్తుంది ఉదాహరణకు కౌలుదారీశాసనం వచ్చినప్పటికీ అయివాన్ వ్రాయించుకుని రిజిష్టరు చేయించుకుంటున్నారు కాని శాసనం లేకపోతే రావలసిన హృదయ పరివర్తన దృఢంగా రాదు. ఈనాడు మనం శాసనం చేసేటప్పుడు కొంచెం నందిచ్చినా యీ వరకట్న దురాచారం విజృంభించడానికి అవకాశం కలుగుతుంది అందుచేత శాసనం కఠినంగా వుండాలి ఆచరణలో శాంతంగా, నెమ్మదిగా విధానంగా రావచ్చును. విజ్ఞానవంతులైన తల్లిదండ్రులు సహితం యేమిచేస్తున్నారు: ఒక అమ్మాయి Intermediate, B. A., ప్యాసయిన అబ్బాయిని ప్రేమిస్తే, ఆ అబ్బాయి ఆమెకంటె ఓదవాడుగా వున్నందువల్ల తల్లిదండ్రులు వారి వివాహమున కంగీకరించరు ధనవంతుడైన వరునికోసం ఎంత డబ్బయినా కట్నం యివ్వడానికి సిద్ధపడతారు. ఈ శాసనం కఠినంగా వుంటే అటువంటి వరుల హరాజ్ వ్యాపారం వాగదు 500 రూపాయల వరకు పరిమితి పెట్టే నవ

రణ అంగీకరించడానికి వీలులేదు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, చెప్పినట్లు, శ్రీ నరసింహారావుగారు చెప్పినట్లు 500 రూపాయలవరకూ పరిమితి పెడితే రు. 500 లతో తృప్తి పడక ఎక్కువ అడగడానికి దారి ఏర్పడుతుందని సవినయంగా మనవి చేసుకుంటున్నాను ఆవిధంగా వుండకుండా శాసనం కఠినంగా వుంటేనే బాగుంటుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను

మిస్టర్ డిప్యూటీస్పీకర్ - పేర్లు పంపిన సభ్యులలో ఎవరైనా మాట్లాడదలచుకోలేక పోతే వారు తమ పేర్లు ఉపసంహరించమని చెప్పవచ్చును అట్లు పంపిన వారి పేర్లను నేను పిలువను

శ్రీ పి యస్ అప్పారావు - ఉపాధ్యక్ష, వరకట్న నిషేధ బిల్లును తీసుకు రావటం జరిగింది దానిపై శ్రీ సుందరయ్యగారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు రెండు ఎమెండ్‌మెంట్సు ఇచ్చారు కాని ఈ బిల్లు, ఈ amendments కూడా అవసరం లేదని నేను మనవిచేస్తున్నాను. ఈ బిల్లువల్ల వచ్చే ప్రయోజన మేదో నాకు తెలియలేదు

Mr Deputy Speaker - Let the hon Member speak only on amendment and the concerned clause, and not on the whole Bill

శ్రీ పి.ఎస్ అప్పారావు - Amendments మీదనే మాట్లాడుతున్నాను క్రిందటి సారి నాకు అవకాశం ఇవ్వలేదు కనుక వివరంగా మాట్లాడుతున్నాను. మ్యారేజి అంటే చేసుకుంటున్నారు డబ్బు ఇవ్వగల్గిన శక్తివున్న వారితో చేసుకొంటున్నారు డబ్బు యివ్వకపోయినా చేసుకొంటున్నారు. అసలీ సమస్య డబ్బు వున్నవారిలోను, చదువుకున్నవారిలోను వస్తున్నది డబ్బు ఉన్నవారు తమ కుమార్తెకు మంచి ఉద్యోగస్తుడు, భర్తగా రావాలని కట్నం ఇవ్వటానికి సిద్ధపడతారు. రేపు సీలింగ్ పెడతారేమోనని ఇప్పుడే, 30,40 ఎకరాలు పిల్లవాడి పేర వ్రాసుకొంటున్నారు ఇదివరకు మారటోరియం బిల్లు పెట్టారు రు 100/-కి 0-8-0 వడ్డీఅంటారు కాని ఇప్పుడు నూటికి3-0-0 ఇచ్చి అవసరం కోసం డబ్బు తీసుకొంటున్నారు. రేపు పెళ్ళి చేసుకొనేవారు ఈ బిల్లువల్ల పెళ్ళికి నాల్గు రోజుల ముందే కట్నం తీసుకొంటారు. ఈ బిల్లు వలన విరోధాలు రావటానికి కూడా అవకాశములు వున్నాయి. ముందు ఒక పిల్లను చూచి 4,5 వేలకు 'బేరం' చేస్తాడు. తరువాత యింకొకరు, అందంగా

లేకపోయినా యింకో రెండు వేలు ఎక్కువ ఇస్తానంటే దానికి ఒప్పు కుంటాడు

Mr Deputy Speaker - Kindly concentiate on clause and amendments only

శ్రీ పి ఎస్ అప్పారావు - అందువల్ల ఈ బిల్లువల్ల ప్రయోజనము లేదు బ్రిటిష్ వారు ఇండియాకు వచ్చినపుడు విక్టోరియా మహారాణి మీ మతసాంప్రదాయములలో మేము inteifeie కామని ఒక శాసనం చేశారు ఈనాటి పరిస్థితులను చూడకుండా, ఈ బిల్లు తెచ్చి సంసారాలను పాడుచేసి తగవులలో దించటంకన్న ఈబిల్లును పూర్తిగా wiihdraw చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను ప్రొహిబిషన్ పెట్టిన తరువాత 0-4-0 వుండే ద్రవాన్ని 1 0 0 పెట్టికూడా కొందరు కొని త్రాగుతున్నారు కట్నం తీసుకునేవాడు కూడా వేరే విధంగా తీసికొంటాడు పూర్వంనుండి వున్న సాంప్రదాయాలను భగ్నం చేయకూడదని నేను మనవిచేస్తున్నాను బ్రిటిష్‌వారే మన సాంప్రదాయాలలో interfere కాలేదు అందువల్ల దీనివల్ల ఏమీ ప్రయోజనం లేదు కనుక పూర్తిగా stop చేయాలి, లేకపోతే కనీసం రేపు సీలింగ్ వచ్చేవరకైనా postpone చేయాలని మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను

శ్రీమతి సి అమ్మన్నరాజా - ఉపాధ్యక్షా! ఈడౌరీ ప్రొహిబిషన్ బిల్లుపై చాలామంది సభ్యులు శ్రద్ధ వహించి దీనిలోని లోపాలోపాలను చక్కగా విమర్శించారు సాంఘిక విషయానికి సంబంధించిన ఈ బిల్లుపై ఇంత శ్రద్ధ తీసుకోవటం విశేషమైన సంగతి ఇదివరకు ఇటువంటి బిల్లులు pass అయినా ఇంత మంది సభ్యులు ఇంత శ్రద్ధ తీసుకోలేదు ప్రతి కుటుంబానికి యిది effect అవుతుందనే అభిప్రాయంతో పాస్ చేసే ఈ Bill కు విలువ వుంటుంది సదుద్దేశ్యంతో శ్రీ సుందరయ్య గారు ఒక సవరణ తెచ్చారు

అమ్మాయి పార్టీ అబ్బాయి పార్టీకి గాని, అబ్బాయి పార్టీ అమ్మాయిపార్టీకి గాని తబ్బు ఇస్తే డౌరి అని definition లో వుంది. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు డౌరి అనే పదానికి డిక్షనరి నుండి యింకో definition తెచ్చారు, అది వేరే అర్థం యిస్తున్నది కాని మనబిల్లుకు సంబంధించినంతవరకు పరిపాటిగా వాడుతున్నడౌరి అనే మార్కుకు వరకట్నం అని అర్థం కాని నాకు ఒక సందేహం వచ్చింది శ్రీమతి మాసుమాబేగం వాళ్ళ భాషలో డౌరి అంటే అమ్మాయికి ఇచ్చేసొమ్ము అని చెప్పారు ఏమైన ఇబ్బంది వస్తుందేమో అను

రణ అంగీకరించడానికి వీలులేదు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, చెప్పినట్లు, శ్రీ నరసింహారావుగారు చెప్పినట్లు 500 రూపాయలవరకూ పరిమితి పెడితే రు. 500 లతో తృప్తి పడక ఎక్కువ అడగడానికి దారి ఏర్పడుతుందని సవినయంగా మనవి చేసుకుంటున్నాను ఆవిధంగా వుండకుండా శాసనం కరినంగా వుంటేనే బాగుంటుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను

మిస్టర్ డివ్యూటీస్పీకర్ - పేర్లు పంపిన సభ్యులలో ఎవరైనా మాట్లాడదలచుకోలేక పోతే వారు తమ పేర్లు ఉపసంహరించమని చెప్పవచ్చును అట్లు పంపిన వారి పేర్లను నేను పిలువను

శ్రీ పి యస్ అప్పారావు:- ఉపాధ్యక్షి, వరకట్న నిషేధ బిల్లును తీసుకు రావటం జరిగింది దానిపై శ్రీ సుందరయ్యగారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు రెండు ఎమెండ్‌మెంట్సు ఇచ్చారు కాని ఈ బిల్లు, ఈ amendments కూడా అవసరం లేదని నేను మనవిచేస్తున్నాను ఈ బిల్లువల్ల వచ్చే ప్రయోజన మేదో నాకు తెలియలేదు

Mr Deputy Speaker - Let the hon Member speak only on amendment and the concerned clause, and not on the whole Bill

శ్రీ పి.ఎస్. అప్పారావు - Amendments మీదనే మాట్లాడుతున్నాను క్రిందటి సారి నాకు అవకాశం ఇవ్వలేదు కనుక వివరంగా మాట్లాడుతున్నాను. మ్యారేజి అంటే చేసుకుంటున్నారు డబ్బు ఇవ్వగల్గిన శక్తివున్న వారితో చేసుకొంటున్నారు డబ్బు యివ్వకపోయినా చేసుకొంటున్నారు అసలీ సమస్య డబ్బు వున్నవారిలోను, చదువుకున్నవారిలోను వస్తున్నది. డబ్బు ఉన్నవారు తమ కుమార్తెకు మంచి ఉద్యోగస్తుడు, భర్తగా రావాలని కట్నం ఇవ్వటానికి సిద్ధపడతారు. రేపు సీలింగ్ పెడతారేమోనని ఇప్పుడే, 30,40 ఎకరాలు పిల్లవాడి పేర వ్రాసుకొంటున్నారు ఇదివరకు మారటోరియం బిల్లు పెట్టారు రు. 100/-కి 0-8-0 వడ్డీఅంటారు కాని ఇప్పుడు నూటికి8-0-0 ఇచ్చి అవసరం కోసం డబ్బు తీసుకొంటున్నారు రేపు పెళ్ళి చేసుకొనేవారు ఈ బిల్లువల్ల పెళ్ళికి నాల్గు రోజుల ముందే కట్నం తీసుకొంటారు. ఈ బిల్లు వలన విరోధాలు రావటానికి కూడా అవకాశములు వున్నాయి ముందు ఒక పిల్లను చూచి 4,5 వేలకు 'బేరం' చేస్తాడు. తరువాత యింకొకరు, అందంగా

లేకపోయినా యింకో రెండు వేలు ఎక్కువ ఇస్తానంటే దానికి ఒప్పుకుంటాడు

Mr Deputy Speaker - Kindly concentrate on clause and amendments only

(శ్రీ పి ఎస్ అప్పారావు - అందువల్ల ఈ బిల్లువల్ల ప్రయోజనము లేదు బ్రిటిష్ వారు ఇండియాకు వచ్చినపుడు విక్టోరియా మహారాణి మీ మతసాంప్రదాయములలో మేము interfere కామని ఒక శాసనం చేశారు ఈనాటి పరిస్థితులను చూడకుండా, ఈ బిల్లు తెచ్చి సంసారాలను పాడుచేసి తగవులలో దించటంకన్న ఈబిల్లును పూర్తిగా withdraw చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను ప్రొహిబిషన్ పెట్టిన తరువాత 0-4-0 వుండే ద్రవాన్ని 1 0 0 పెట్టికూడా కొందరు కొని త్రాగుతున్నారు కట్నం తీసుకునేవాడు కూడా వేరే విధంగా తీసికొంటాడు పూర్వంనుండి వున్న సాంప్రదాయాలను భగ్నం చేయకూడదని నేను మనవిచేస్తున్నాను. బ్రిటిష్‌వారే మన సాంప్రదాయాలలో interfere కాలేదు అందువల్ల దీనివల్ల ఏమీ ప్రయోజనం లేదు కనుక పూర్తిగా stop చేయాలి, లేకపోతే కనీసం రేపు సీలింగ్ వచ్చేవరకైనా postpone చేయాలని మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను

(శ్రీమతి పి అమ్మన్న రాజా:- ఉపాధ్యక్షా! ఈడౌరీ ప్రొహిబిషన్ బిల్లుపై చాలామంది సభ్యులు శ్రద్ధ వహించి దీనిలోని లోపాలోపాలను చక్కగా విమర్శించారు సాంఘిక విషయానికి సంబంధించిన ఈ బిల్లుపై ఇంత శ్రద్ధ తీసుకోవటం విశేషమైన సంగతి ఇదివరకు ఇటువంటి బిల్లులు pass అయినా ఇంత మంది సభ్యులు ఇంత శ్రద్ధ తీసుకోలేదు ప్రతి కుటుంబానికి యిది effect అవుతుందనే అభిప్రాయంతో పాస్ చేసే ఈ Bill కు విలువ వుంటుంది సదుద్దేశ్యంతో శ్రీ సుందరయ్య గారు ఒక సవరణ తెచ్చారు.

అమ్మాయి పార్టీ అబ్బాయి పార్టీకి గాని, అబ్బాయి పార్టీ అమ్మాయిపార్టీకి గాని డబ్బు ఇస్తే డౌరి అని definition లో వుంది. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు డౌరి అనే పదానికి డిక్షనరి నుండి యింకో definition తెచ్చారు, అది వేరే అర్థం యిస్తున్నది కాని మనబిల్లుకు సంబంధించినంతవరకు పరిపాటిగా వాడుతున్న డౌరి అనే మాట్లకు వరకట్నం అని అర్థం కాని నాకు ఒక సందేహం వచ్చింది శ్రీమతి మానుమాబేగం వాళ్ళ భాషలో డౌరి అంటే అమ్మాయికి ఇచ్చేసొమ్ము అని చెప్పారు ఏమైన ఇబ్బంది వస్తుందేమో అను

కొన్నాను కాని వరకట్న నిషేధమే మన బిల్లు ఉద్దేశ్యమని అభిప్రాయ పడినాను.

పెళ్ళి సమయములో వరునికి కట్నమని ఇవ్వకూడదనే ఈ బిల్లు ఉద్దేశ్యము

శ్రీ కె సుబ్బారావు (హిందూపూర్-జనరల్) - కన్యా శుల్కముకూడా

శ్రీమతి సి అమ్మన్న రాజా - కన్యాశుల్కంకూడా అమ్మాయి పార్టీ వారు అబ్బాయి పార్టీకి కాని, అబ్బాయి పార్టీవారు అమ్మాయి పార్టీకి కాని ఇవ్వటం నిషేధించు టయే "dowry" అనే మాటకు definition అని మనవి చేశాను. ప్రస్తుతం కన్యాశుల్కము గురించి ఎవరు ఎక్కువగా మాట్లాడటం లేదు శ్రీ సుందరయ్యగారు, శ్రీ అయ్యపురెడ్డిగారు వివరంగా మాట్లాడిన తరు వాత ఇటువంటి amendments అవసరం లేదేమోనని అనుకొంటున్నాను అమ్మాయికి ఇచ్చే డబ్బును బలవంతంచేసి తీసుకోవటానికి వీలులేకుండా ఆమెకే ఉండేటట్లు రిజిష్టరుచేస్తే కొంత protection వుంటుందని వారి అభిప్రాయం కాని Immovable property ని రిజిష్టరు చేయక తప్పదు కాని రిజిష్టరు అయిన తరువాత "ఇంతకాలం వరకు" ట్రాన్స్‌ఫర్ చేయటానికి వీలులేదు అని చెప్పటానికి వీలులేదు దానిని గురించి ప్రత్యే కంగా amendment పెట్టవలసిన అవసరం లేదు ఇప్పుడు ఆ సవరణ పెట్టి దానిని అమలులోనికి తీసుకురావాలని వీరి ఉద్దేశ్యం దీనివల్ల కొంచెం చిక్కులు వస్తాయని అనుకొంటున్నాను. Movable property అంటే నగలు, డబ్బు, బట్టలు furniture, ఇత్తడి సామాను, వెండిసామాను, బంగారు సామాను అంతా ఉంటుంది వాటన్నింటినీ రిజిష్టరు చేసి మా అమ్మాయికి యింత యిచ్చుకుంటున్నాము, ఒంటిమీద యిన్ని నగలున్నాయి, ఇంత వెండిసామాను ఉన్నది, ఇంత బంగారం సామాను ఉంది, అని Sub Registrar దగ్గరకు వెళ్ళి లెక్కలు చెప్పి రిజిష్టరు చేసి inalienable చేయాలంటే అదినామనస్సుకు అంత ఉచితంగా తోచడం లేదు వారు అందరికీ అర్థమయ్యేలాగ వివరంగా చెప్పిఉంటారు. కాని Original Bill పరిపోతుందని నేననుకుంటున్నాను స్త్రీధనం అంటే యింకొక నిర్వచనం కూడా ఉన్నది. పెండ్లి అయిన తరువాత భర్త భార్య పేరున పెట్టిన సొమ్ము, అది యింకొకరికి చెందదు, అని ఉంటుంది దానికి

ఏ పేరైనా పెట్టవచ్చును తల్లిదండ్రులుగాని పుట్టింటి వారుగాని అమ్మాయికి యిచ్చిన డబ్బును స్త్రీ ధనం అనండి, యింకేదైన అనండి.. అది అత్తవారింటికి వెళ్ళిన తరువాత ఆమె యిష్టం వచ్చినట్లు చేసుకోవడం, కాపురానికి వెళ్ళిన తరువాత అక్కడి వారితో కష్ట సుఖాలను-సమానంగా భరించుకోవాలిగాని "మీకు ఎంత నష్టం వచ్చినా సరే, నా డబ్బు నేను యివ్వను, నేనే అట్టే బెట్టుకుంటాను, ఏ సం॥ ల వరకూ ఎవ్వరూ ముట్టుకోడానికి వీలులేదు" అంటే అది అంత సక్రమంగా నాకు కనబడుటలేదు (నవ్వులు) ఈ నిర్బంధాలు పెట్టి ఆ అమ్మాయి అత్తవారింట్లో కష్టపడేలాగ, దుఃఖపడేలాగ చేయడం మంచిదికాదు వారి బుద్ధికి తోచినట్లు, న్యాయం అనుకొనేటట్లు వారికే వదలి పెడితే బాగుంటుందని నేననుకొంటాను కాబట్టి యింతకంటే ఎక్కువగా దీనిని గురించి మాట్లాడ వలసిన అవసరం లేదనుకొంటాను బహుశః, యీ సవరణను సుందరయ్యగారు ఉపసంహరించుకొంటారని ఆశిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మరి వావిలాల గోపాలకృష్ణయ్యగారి సవరణ విషయంలో:

శ్రీమతి సి అమ్మన్నరాజా - వారుకూడా అడగరు అనుకొంటాను అవసరమైతే, మీరు వారిని కనుక్కోవచ్చు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- నేను యీ విషయం గురించి మిత్రులతో మాట్లాడినాను గుడ్డలు పెట్టినప్పటికీ జైలులో పెడతారేమో నని నాకు కొంచెం అనుమానం ఉన్నది. నాకు ఎవరిమీదనైనా కోపం ఉండవచ్చు మా యింటి ప్రక్కనే marriage జరుగుతూండవచ్చు కోపం చేత నేను petition పెడితే వారిని జైలులో పెడతారేమో. కట్నం యిచ్చి నందుకు కాదు బట్టలు యిచ్చినంతమాత్రాన జైలులో పెడతారేమో నని నా అనుమానం. ఇది ప్రభుత్వపు బిల్లు కాదనుకోండి, అయినప్పటికీ, అట్లాంటి ప్రమాదమేమీ లేదని ప్రభుత్వం వైపునుంచి చెపితే, మాకు ప్రభుత్వం యొక్క దృష్టికూడా అర్థం అయి, బాధ ఉండదు. వారు యిది వివరించినట్లయితే నా సవరణను withdraw చేసుకోడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఈ విషయం కృష్ణావతారంగారు clearగా చెప్పారు. పెండ్లి కాలమందు వధువుకు బట్టలు యిచ్చినా, వరునికి బట్టలు

కొన్నాను కాని వరకట్న నిషేధమే మన బిల్లు ఉద్దేశ్యమని అభిప్రాయ పడినాను.

పెళ్ళి సమయములో వరునికి కట్నమని ఇవ్వకూడదనే ఈ బిల్లు ఉద్దేశ్యము.

శ్రీ కె సుబ్బారావు (హిందూపూర్-జనరల్) - కన్యా శుల్కముకూడా

శ్రీమతి సి అమ్మన్నరాజా - కన్యాశుల్కంకూడా అమ్మాయి పార్టీ వారు అబ్బాయి పార్టీకి కాని, అబ్బాయి పార్టీవారు అమ్మాయి పార్టీకి కాని ఇవ్వటం నిషేధించు టయే "dowry" అనే మాటకు definition అని మనవి చేశాను ప్రస్తుతం కన్యాశుల్కము గురించి ఎవరు ఎక్కువగా మాట్లాడటం లేదు శ్రీ సుందరయ్యగారు, శ్రీ అయ్యపురెడ్డిగారు వివరంగా మాట్లాడిన తరువాత ఇటువంటి amendments అవసరం లేదేమోనని అనుకొంటున్నాను అమ్మాయికి ఇచ్చే డబ్బును బలవంతంచేసి తీసుకోవటానికి వీలులేకుండా ఆమెకే ఉండేటట్లు రిజిష్టరుచేస్తే కొంత protection వుంటుందని వారి అభిప్రాయం కాని Immovable property ని రిజిష్టరు చేయక తప్పదు కాని రిజిష్టరు అయిన తరువాత "ఇంతకాలం వరకు" ట్రాన్స్‌ఫర్ చేయటానికి వీలులేదు. అని చెప్పటానికి వీలులేదు దానిని గురించి ప్రత్యేకంగా amendment పెట్టవలసిన అవసరం లేదు ఇప్పుడు ఆ పవరణ పెట్టి దానిని అమలులోనికి తీసుకురావాలని వీరి ఉద్దేశ్యం. దీనివల్ల కొంచెం చిక్కులు వస్తాయని అనుకొంటున్నాను Movable property అంటే నగలు, డబ్బు, బట్టలు furniture. ఇత్తడి సామాను, వెండిసామాను, బంగారు సామాను అంతా ఉంటుంది. వాటన్నింటినీ రిజిష్టరు చేసి మా అమ్మాయికి యింత యిచ్చుకుంటున్నాము, ఇంటిమీద యిన్ని నగలున్నాయి, ఇంత వెండిసామాను ఉన్నది, ఇంత బంగారం సామాను ఉంది, అని Sub Registrar దగ్గరకు వెళ్ళి లెక్కలు చెప్పి రిజిష్టరు చేసి inalienable చేయాలంటే అదినామనస్సుకు అంత ఉచితంగా తోచడం లేదు. వారు అందరికీ అర్థమయ్యేలాగ వివరంగా చెప్పిఉంటారు. కాని Original Bill సరిపోతుందని నేననుకుంటున్నాను. స్త్రీధనం అంటే యింకొక నిర్వచనం కూడా ఉన్నది. పెండ్లి అయిన తరువాత భర్త భార్య పేరున పెట్టిన సొమ్ము, అది యింకొకరికి చెందదు, అని ఉంటుంది. దానికి

ఏ పేరైనా పెట్టవచ్చును తల్లిదండ్రులుగాని పుట్టింటి వారుగాని అమ్మాయికి యిచ్చిన డబ్బును స్త్రీ ధనం అనండి, యింకేదైన అనండి ..అది అత్తవారింటికి వెళ్ళిన తరువాత ఆమె యిష్టం వచ్చినట్లు చేసుకోవడం, కాపురానికి వెళ్ళిన తరువాత అక్కడి వారితో కష్ట సుఖాలను సమానంగా భరించుకోవాలిగాని "మీకు ఎంత నష్టం వచ్చినా సరే, నా డబ్బు నేను యివ్వను, నేనే అల్లే బెట్టుకుంటాను, ఏ సం॥ ల వరకూ ఎవ్వరూ ముట్టుకోడానికి వీలులేదు" అంటే అది అంత సక్రమంగా నాకు కనబడుటలేదు (నవ్వులు) ఈ నిర్బంధాలు పెట్టి ఆ అమ్మాయి అత్తవారింట్లో కష్టపడేలాగ, దుఃఖపడేలాగ చేయడం మంచిదికాదు వారి బుద్ధికి తోచినట్లు, న్యాయం అనుకొనేటట్లు వారికే వదలి పెడితే బాగుంటుందని నేననుకొంటాను కాబట్టి యింతకంటే ఎక్కువగా దీనిని గురించి మాట్లాడ వలసిన అవసరం లేదనుకొంటాను బహుశః, యీ సవరణను సుందరయ్యగారు ఉపసంహరించుకొంటారని ఆశిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మరి వావిలాల గోపాలకృష్ణయ్యగారి సవరణ విషయంలో!

శ్రీమతి సి అమ్మన్నరాజా - వారుకూడా అడగరు అనుకొంటాను అవసరమైతే, మీరు వారిని కనుక్కోవచ్చు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- నేను యీ విషయం గురించి మిత్రులతో మాట్లాడినాను. గుడ్డలు పెట్టినప్పటికీ జైలులో పెడతారేమో నని నాకు కొంచెం అనుమానం ఉన్నది నాకు ఎవరిమీదనైనా కోపం ఉండవచ్చు మా యింటి ప్రక్కనే marriage జరుగుతుండవచ్చు కోపం చేత నేను petition పెడితే వారిని జైలులో పెడతారేమో కట్నం యిచ్చినందుకు కాదు బట్టలు యిచ్చినంతమాత్రాన జైలులో పెడతారేమో నని నా అనుమానం. ఇది ప్రభుత్వపు బిల్లు కాదనుకోండి, అయినప్పటికీ, అట్లాంటి ప్రమాదమేమీ లేదని ప్రభుత్వం వైపుమంచి చెపితే, మాకు ప్రభుత్వం యొక్క దృష్టికూడా అర్థం అయి, బాధ ఉండదు వారు యిది వివరించినట్లయితే నా సవరణను withdraw చేసుకోడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఈ విషయం కృష్ణావతారంగారు clearగా చెప్పారు. పెండ్లి కాకమందు వధువుకు బట్టలు యిచ్చినా, వరునికి బట్టలు

పెట్టినా, సొమ్ములు యిచ్చినా అది in consideration of marriage కాదు పెండ్లి కూతురికి బట్టలు పెట్టకపోతే, పెండ్లి కొడుకుకు ధోవతులు పెట్టకపోతే పెండ్లి చెడిపోతుందా, ఎప్పుడూ చెడదు వావిలాల గోపాల కృష్ణయ్యగారు లైబ్రరీకి వెళ్ళి Indian Contact Act తీసుకువచ్చినారు ఆయనకు సెక్షన్ (2) చదివి వినిపించాను Consideration అంటే ఏమిటి? మనం బిల్లులో గాని, శాసనంలో గాని ఒక పదం వాడామంటే ఆ పదానికి law ప్రకారం ఏమి అర్థం వస్తుందో ఆ అర్థం తప్ప ఏదో భావంగా అనుకొనే అర్థాలు రావు. అందులో consideration అనే పదాన్ని చక్కగా define చేశారు 1872లో Act చేస్తే, యింతవరకు amendment అవసరం లేకపోయే టట్లు చాలా చక్కగా define చేయ బడ్డది అందువల్ల యిది in consideration of marriage కాదు Wearing apparel 500 కావచ్చు, 1,000 కావచ్చు కాని, it never becomes in consideration of marriage కాబట్టి వారు దానిని ఉపసంహరించు కోవడం చాలా మంచిదని మనవి చేస్తున్నాను

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య - House యొక్క అనుమతితో ఉపసంహరించుకుంటున్నాను

Sri Vavilala Gopalakrishnaiah - I beg leave of the House to withdraw my amendment.

The amendment was, by leave of the House, withdrawn

(శ్రీ) పి. సుందరయ్య - అధ్యక్ష, నా సవరణవల్ల వరకట్న నిషేధం నీళ్ళు కార్చే సమస్య ఏ మాత్రం కాదని అమ్మన్నరాజాగారు ఒప్పుకున్నందుకు చాలా సంతోషం నా సవరణ ఒత్తిడితెచ్చి యిదివరకు భర్తకు వచ్చేది యిప్పుడు భార్యపేర తెచ్చుకోడానికి ఉపయోగపడుతుందని బ్రహ్మానందరెడ్డి గారు చెప్పినదంతా కూడ పూర్తిగా బోగసాటు. ఆ రీతిగా ఒత్తిడి తీసుకొని రావడానికి అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ డిక్లరేషను, sub-registrar దగ్గర, తహశిల్దారు గారి దగ్గర చేసుకోవచ్చును 5 ఏండ్లు గడిచే వరకూ alienation చేయడానికి వీలులేకుండా చేస్తే, స్త్రీ హక్కును protect చేయగలమనే ఉద్దేశం ఉన్నది దాని ఉద్దేశం వరకట్న నిషేధాన్ని తగ్గించడం కాదు దానికి ఉన్న loop-hole ను తగ్గించి, స్త్రీ

హక్కును కాపాడి, వరకట్న నిషేధాన్ని నీరు కార్చే పద్ధతి కాకుండా ఒక గట్టితనం కలిగించడానికి చేశాము కాని ఆ బాధలు అనుభవించే వారు స్త్రీలు, "ఇది మాకు ఎద్దు యివి లేకపోతే మంచి అవకాశమే ఉంటుంది "అను కొన్నప్పుడు మధ్య నేనెవరిని చెప్పడానికి (నవ్వులు) ఈ బాధ్యత అంతా పూర్తిగా స్త్రీల మీదనే పడలిపెట్టి, యీ సవరణ వద్దు అన్నారు కాబట్టి దీనిని ఉపసంహరించు కోడానికి House అంతా దయచేసి అంగీకారం యివ్వాలని కోరుతున్నాను

I beg leave of the House to withdraw my amendment

The amendment was, by leave of the House, withdrawn

Mr. Deputy Speaker - There is an amendment in the name of Srimathi Ammanna Raja to sub-clause (a) of Clause 3

Srimathi C Ammanna Raja - I am not moving that amendment, Sir

Mr Deputy Speaker.- So, the question is :

"That Clause 3 stand part of the Bill."

The motion was adopted

Clause 3 was added to the Bill

Clause 4.

Mr. Deputy Speaker – Does hon Sri P Sundarayya want to move his amendments?

Sri P Sundarayya - I do not want to move any amendments which the hon lady members do not want to accept, Sir

Mr. Deputy Speaker – So, the question is:

"That Clause 4 stand part of the Bill."

The motion was adopted

Clause 4 was added to the Bill.

Clause 5

Srimathi C Ammanna Raja - I beg to move·

"For the words 'and bailable' substitute the words 'bailable and non-compoundable' "

Mr. Deputy Speaker ·- Amendment moved

Srimathi C Ammanna Raja - I do not kuow whether my amendment needs any explanation, Sir If it requires any explanation, I hope hon Sri K Brahmananda Reddy will kindly explain

Sri K Brahmananda Reddi - The amendment is so very clear, Sir The hon Lady Member wants to make the offence under this Bill a non-compoundable offence, i e it cannot be settled out of court, When a case is filed before the Court it must go through the ordinary process and then a decision must be obtained I think it is legitimate because people may file frivolous complaints and then get them compounded I think it is advisable to accept the amendment

Sri E Ayyapu Reddi - I submit, Sir, I am sorry that I cannot accept the explanation given by the hon Minister for Local Administration .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ – తెలుగులో చెపితే బాగుంటుంది.

Sri E Ayyapu Reddi - Because the amendment is a technical phrase, I have to speak only in English However I shall speak in Telugu, Sir

Compoundable అంటే "కోర్టు బయట రాజీ చేసుకునేందుకు వీలుం దేది" అని మంత్రిగారు వ్యాఖ్యానించారు. Compoundableఅంటే 'Court లో ఎవరైనా దావాచేస్తే ఆ కోర్టు సమక్షంలో రాజీచేసుకునేందుకు అవకాశం కల్పించడం." కోర్టు ముఖమే చూడకుండా పోయిన తరువాత కోర్టులో కేసు పిలిచినప్పుడు ఫిర్యాది లేకపోతే ఒకటి, రెండు సార్లు చూచి మూడవసారి

తోసి వేస్తారు అది కోర్టు బైట రాజీచేసుకునేది దానికి "compoundable" "non-compoundable" అనే definition అవసరం లేదు తెలిసో తెలియకో ఎవరైనా, ఈAct క్రింద ఒక ఫిర్యాదుఇచ్చారంటే ఆఫిర్యాదుదార ఉభయ పార్టీలు-కలసి "అయ్యా ఏదో పొరపాటు చేశాము. ఇప్పుడురాజీ అవు తున్నాము ఈ రాజీని ఆ మో దించండి" అంటే ఈ సవరణవల్ల కోర్టు వారు ఆమోదించేదానికి వీలులేదు, కాదు, కూడదు, విచారించి తీర వలసిందేనని సాక్షులను కోర్టులకు పిలిపించి "నువ్వు do er ఇచ్చావా? లేదాచెప్పు"-అని,తరువాత ఇద్దరు ముగ్గురు సాక్షులను విచారించి వారు కోర్టులో సక్రమంగా, సరయిన పద్ధతిలో, న్యాయపద్ధతిలో అందరు పెద్దలు తీర్మానించిన ప్రకారం, కుటుంబంలో అంతఃకలహాలు రేకెత్తించే దానికోసం court లో సక్రమంగా రాజీచేసుకునేందుకు వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది Non-compoundable గా చేయడం బట్టి చాలానేరాలను ముఖ్యంగా సాంఘిక నేరాలను, మొట్టమొదట ప్రవేశపెడుతున్నాం ఇది చాల ప్రమాదమైనది. దాన్ని compoundable చేస్తే సంఘమే దెబ్బతింటుంది, తలక్రిందులై పోతుందనే ప్రమాదమేమీ లేదు. సాధారణంగా ఇటువంటి విషయాలు ఒక్కొక్క కుటుంబంలో వస్తవి. Dowry ఇచ్చిన వాడు, పుచ్చుకున్నవాడు విధిచాలక, ఖర్మంచాలక కోర్టుకి ఎక్కినపుడు కోర్టు సమక్షంలో రాజీచేసుకొ నేందుకు వారికి ఎందుకు permission ఇవ్వకూడదు? ఎందుకు com poundable గా చేయకూడదు? ఆవిధంగా చేయనందువల్ల సక్రమమైన రాజీని,కోర్టులో లిఖితపూర్వకంగా, రికార్డు రూపంలో ఉండవలసిన రాజీని ఆ విధంగా చేయకుండా, దొడ్డిదారిని పట్టించడం అవుతుందే కాని వేరే ధంకాదు

Non Compoundable offence చాల ప్రమాదమైన నేరాలలో ఉంటవి. ఒకరి సొత్తు అపహరించినా, Public money misappro-priate చేసినా. Crievens offences చేస్తేనో,దొంగతనంచేసినా, ఖూనీ చేసినా వాటిని non compoundable అంటారు. ఆటువంటి వాటిలో పార్టీ లకురాజీచేసుకునేందుకు అవకాశం ఉండదు కాని ఇది అటువంటిది కాదు.దీని వల్ల మూడవ వానికి వచ్చేనష్టమేమీ లేదు. State కు వచ్చే అపఖ్యాతి కూడ ఏమీలేదు కాబట్టి దానిని compoundable చేయవలెనని కోరుతున్నాను. non-compoundable గా చేయడం వల్ల ఏలాంటి ఉపయోగంలేదు. compoundable గా చేయడం ఉదాత్తము. ఉత్తమము పార్టీలు రాజీ అయి సక్రమంగా పోయేదానికి అవకాశం ఉంటుంది. దినిని మంత్రిగారు ఇంకొక విధంగా ఆర్గ్యుమెంటు చేయవచ్చును.

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి వారు చెప్పేది ముందు చెప్పమని కోరుతున్నాను

(శ్రీ) ఇ అయ్యపురెడ్డి - మంత్రిగారి argument ముందుగా తెలుసును కనుక చెబుతున్నాను ఏమనంటే "ఆ ఖూనీకేసులలో మాత్రం, ఇద్దరూ రాజీ అన ప్పుడు వారేదో సాక్ష్యంతొలగద్రోసి ఆనేరాన్ని త్రోసివెయ్యడం లేదా? ఇపుడు వారుకూడ అదే విధంగా చేస్తారంటే దానికి మనమేమి చేస్తాం? ఏదో Complaint ఇచ్చిన తరువాత బయటనే రాజీ అయిపోయే దానికి అవకాశం ఏర్పడుతుంది Compoundable, గా కాదు, non-compoundableగా చేయడం అనవసరమని" అనబోతారు

ఖూనీ కేసులకు కూడాprocedure అంతా follow కావలసిందే. ఒకడు ఫిర్యాదు ఇస్తాడు అది తప్పుడు ఫిర్యాదు అయినపుడు కోర్టువారు శిక్షించవచ్చు అట్లాగే అబద్ధ సాక్ష్యం చెప్పినందుకు కూడ కోర్టువారు శిక్షించవచ్చు పెద్ద పెద్ద నేరాల్లో ఆటువంటి provision ఉంది కాని ఇది అంత పెద్ద provision కాదు ఇటీవలCriminal ProceduIe CodeనుCentIal Government అమీన్ చేసి ఇంకా Compoundable offences యొక్కసంఖ్య ఎక్కువచేశారు.కనుక ఇపుడు Non-Compoundableఅన కుండా compoundable చేసేందుకు మంత్రిగారికి గాని, ఈబిల్లు draft చేసిన వారికి గాని ఒకవేళ ఇష్టంలేకపోతే "Compoundable with the peImission of the Court" అన్నట్లయితే లాభం ఉంటుంది ఎందువల్లనంటే, చాలహీనమైన పనిచేశాడని కోర్టువారు భావిస్తే, అటువంటి వానిని శిక్షించడం అవసరమని కోర్టువారికితోస్తే, వారు permission ఇచ్చే దానికి నిరాకరిస్తారు "ఏవో గృహకల్లోలాలువంటి స్వల్పవిషయాల్లో వచ్చి ఫిర్యాదుచేసినాడు తరువాత పెద్దమనుష్యులు చెప్పిన ప్రకారం వారంతా సర్దు బాటయినారు, ఇటువంటి నేరస్థుల్ని కూడా "మీరుకోర్టు ఎక్కండి. రాజీ ఆయేందుకు వీలులేదు" అని బాధించుతూ, "మీరు రాజీ చేసుకొండి, మేము అవకాశం ఇస్తున్నాం"అని అనకుండా ఉండడం అంతఘోరం మరొకటిలేదు

(శ్రీ) యల్. లక్ష్మణదాసు -(పాతపట్నం జనరల్)అధ్యక్ష. ఈ సవరణను నేను బల పరుస్తున్నాను (శ్రీ) అయ్యపు రెడ్డి గారితో నేను ఏకీభవించలేక పోతున్నాను ఇది Compoundable, offence."దీంట్లో అంత పట్టింపు అవసరంలేదని వారివాదన, ముఖ్యంగా ఇదిsocial evilఅని మనమందరము అంగీకరించిన పుడు,ఇది ప్రమాదమయిన తప్పుగాపరిగణించాలి.లేకపోతే అపుడపుడు తమాషా

తైనా ఆ కోర్టులకు వెడతారు అక్కడేదో రాజీ పడపచ్చును అనేఉద్దేశంతో గౌరవంగా బ్రతికే వాళ్ళు కూడా కోర్టులకు వెళ్ళే అవకాశాలుంటాయి. కనుక non - compoundable అనేసరికి అక్కడ రాజీ కుదరదు కాబట్టి దాని మంచి చెడ్డలను యోచన చేసే కోర్టులకు వెళ్ళడం జరుగు తుంది అందుచేత దానిని Non Compoundable అని చెప్పడం వల్ల ఈ బిల్లును సక్రమంగా అమలులో పెట్టే దానికి అవకాశం ఉంటుంది ఇది మామూలుగా చిన్న offence కాదు Social evil అనే విషయం వారు చెప్పిన murder, grieveous offence కంటే కూడా పరిమాద మైనది ఈ social evil దాన్ని ఏవిధంగా తగ్గించాలని మన సమాజం ఆలోచిస్తున్న సమయంలో దీన్ని తేలిగ్గా తీసుకుని, కోర్టుకి వెళ్ళిన తరువాత, రాజీ పడపచ్చును అందుచే కోర్టులో ఒక పిటిషను పెట్టుదాము" అనే ఉద్దేశం కలుగకుండా కోర్టులకు వెళ్ళిన తరువాత మళ్ళీ వెనక్కు తగ్గకుండా సక్ర మంగా విచారణ జరిగి, ప్రజానీకంలో ముందు ముందు ఇటువంటి నేరాలు జరుగకుండా ఉండేందుకు Court లో విచారణ జరగడం చాల అవసరం కాబట్టి ఈ amendment చాల అవసరం గాన దానిని అందరూ అంగీక రిస్తారని ఆశిస్తున్నాను

శ్రీ టి వి. రాఘవులు (కొవ్వూరు రిజర్వుడు) - అధ్యక్ష, అమ్మన్నరాజాగారు తెచ్చిన సవరణలను నేను వ్యతిరేకిస్తున్నాను న్యాయశాస్త్రంలో మంచి అనుభవం వుంది, ప్రతిదినం వృత్తి చేస్తున్నటువంటి గౌ సభ్యులు అయ్యపురెడ్డిగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను నాన్‌కాగ్నజబుల్, బైలబుల్, కాంపౌండబుల్ అనే పదాలు ఒకదానికొకటి సన్నిహిత సంబంధం కలిగినటువంటివి పీనల్‌కోడ్ రచయితలు న్యాయ శాస్త్రికోవిదులు, ఎన్నో విధముల పరిశీలించి, యీ పదములను ఒక సీరీస్‌గా ఏర్పాటు చేశారు వారు ఎందువల్ల యీ విధంగా చేశారో మనం తెలుసుకోవలసి వున్నది ఉభయ పక్షాలవారూ ఎప్పుడో ఒకప్పుడు రాజీపడి, సుఖించేవిధముగా మనం చట్టాలను చేయడం బాగుంటుంది ఒకసారి కోర్టుకువెళ్లిన తరువాత యిరు కక్షలవారూ రాజీపడకుండా గవర్నమెంటువారే దానిని చివరిదాకా నడిపించి తీరాలనేది న్యాయశాస్త్రము అంతో యింతో తెలిసిన నాబోటివానికి వరస్పర విరుద్ధంగా కనబడుతుంది. నాన్ కాంపౌండబుల్ అఫెన్స్‌గా చేసిన తరువాత శిక్ష విధింపబడుతుంది అందువల్ల యిరు పక్షములవారిలో పరోక్షత వుండడం కష్టమవుతుంది కాబట్టి దీనినికాంపౌండబుల్ అఫెన్స్‌గా

చేయడమే న్యాయం ఈ నాడు అమెరికాలో కూడా విడాకులకు సంబంధించిన అఫెన్సులన్నీ కూడా కాంపౌండబుల్‌గానే చేస్తున్నారు కోర్టులకు వెళ్లిన తరువాత పెద్దలు నచ్చజెప్పడం చేతనో, లేక విసుగువచ్చిన కారణం చేతనో మరే కారణంవల్లనో పశ్చాత్తాపపడి, రాజీపడతామనే అభిప్రాయం ఉభయతారి వుండవచ్చు కాని ఇది నాన్-కాంపౌండబుల్ అఫెన్స్ అయినట్లయితే సూదిపోయినా దారం కుట్టితీరాలి ఇటువంటి పరిస్థితి కల్పించడం న్యాయంకాదు గృహకల్లోలాలకు యిది దారితీస్తుంది కాబట్టి యీ సవరణను వ్యతిరేకిస్తున్నానని మనవి చేస్తున్నాను

శ్రీ పి గోపాలురెడ్డి (తిరుత్తని-జనరల్) - అధ్యక్ష, యీ సవరణపై మాట్లాడవలసిన ఆవశ్యకత ఏర్పడింది కొంత దూరదృష్టితో చూస్తే, యీ సవరణ అవసరం కాదేమోనని తోస్తుంది ఈ ఘోరమైన దురాచారాన్ని నిర్మూలించాలనే ఉత్సాహంతో సోదరీమణులు యీ సవరణలు ప్రతిపాదించి వుండవచ్చు ఈ నేరాన్ని నాన్-కాంపౌండబుల్ చేసినట్లయితే ఆ శిక్ష ఎవరు అనుభవించవలసి వస్తుందో ముందు ఆలోచించవలసివుంది. ఏదో ఒక కారణంవల్ల కట్నం పుచ్చుకోవడం అనే తప్పే చేశాడనుకోండి తరువాత బుద్ధితెచ్చుకుని రాజీపడే అవకాశం కల్పించకపోవడం బాగుండలేదు ఏదో తగాయిదా పడినతరువాత రాజీ పడడానికి మారుగా పట్టుదలతో వ్యవహారాన్ని నడిపించడానికే వీలు కల్పించబడుతున్నది కొద్దో గొప్పో అనుభవంవున్న మాజీటివారి సలహా కూడా వారు ఆలోచిస్తే బాగుంటుంది. శిక్ష పడిన తరువాత రాజీ కుదరదు అందువల్ల ముందుగానే రాజీ పడడానికి అవకాశం కల్పించాలి. కాబట్టి దీనిని కాంపౌండబుల్ అఫెన్స్‌గా వుంచితేనే మంచిదని సోదరీమణులకు తెలియజేస్తున్నాను

శ్రీ కె సుబ్బారావు :- అధ్యక్ష, ఈ సవరణ భార్యా భర్తలు కాపురం జేసుకొనడానికి అడ్డం వస్తుందేమోనని చెబుతున్నాను ఏదో ఒక కారణంవల్ల కోర్టుకు ఎక్కుతారు అనుకోండి. కాని తరువాత తల్లి తండ్రులు రాజీ చేసుకోవచ్చు, లేదా శిక్ష పడవచ్చు కాని, శాశ్వతంగా కాపురం చేయవలసిన భార్యా భర్తల మధ్య ఎట్టి సంబంధం వుంటుందో ఆలోచించాలి భర్తతో ఆ పిల్ల కాపురం చేయకుండా వుండడానికే యీ బిల్లు పనికివస్తుంది. తప్పు చేసినవానికి శిక్ష చెప్పవచ్చు, కాని శిక్ష చెప్పినారనే కోపంచేత, తాపంచేత పరితాపపడకుండా శాశ్వతంగా భార్యా భర్తలు విడిపడే ప్రయత్నం జరుగుతున్నది కనుక దీనిని ఆలోచించవలెనని చెబుతున్నాను.

(శ్రీ) కె పున్నయ్య (చీపురుపల్లి రిజర్వుడు) - అధ్యక్ష, ఈ నేరాన్ని నాన్ కాంపౌండబుల్ చేయవలెననే సవరణను వ్యతిరేస్తున్నాను (శ్రీ) అయ్యపు రెడ్డిగారు, (శ్రీ) రాఘవులుగారు చెప్పినట్లు యీ నేరాలకు శిక్ష చాల తక్కువగా వుండాలి నాన్‌కాగ్నయిజబుల్, బైలబుల్ అని చెబుతూ, తరువాత నాన్-కాంపౌండబుల్ అని చెప్పడం బాగుండలేదు సెలెక్ట్ కమిటీవారు కూడా యీ విషయము లన్నిటినీ ఆలోచించి, సంఘానికి సంబంధించిన యీ నేరాలను కొంత ఉదారతతో, తక్కువ శిక్షతో వుండేటట్లు చూడవలెనని చెప్పారు (శ్రీ) సుబ్బారావుగారు చెప్పినట్లు దాంపత్య జీవితంలో చిక్కులు తేవడానికి ఉపయోగపడేటట్లుగా యీ శాసనం వుండకూడదని నేను అనుకొంటున్నాను ఒకప్పుడు కాకపోతే, యింకొకప్పుడయినా పశ్చాత్తాపం కలిగే పరిస్థితి రావచ్చు రాజీ పడదామనే భావం ఉభయులలో జనించవచ్చు కాని ఎట్టి పరిస్థితులలోను వారు రాజీ పడకుండా వుండేటట్లు యీ శాసనంలోని క్లాజులో పుండుూడదు సాంఘిక శాసనాలు కొంతవరకు యిరుకక్షలవారూ రాజీ పడడానికి అనువుగా వుండాలి. అస్పృశ్యత అనేదికూడా కాంపౌండబుల్ అఫెన్సుగానే చేసినారు కక్షకు ప్రాధాన్యము యివ్వక, సామరస్యం కలగడానికే మనం పాటుపడాలి కాబట్టి దీనిని కాంపౌండబుల్ అఫెన్సుగా చేయవలయునని చెబుతూ మనవి చేస్తున్నాను

(శ్రీ) బసవమానయ్య - అధ్యక్ష, ఈ నేరాన్ని నాన్-కాంపౌండబుల్‌గానే వుంచవలెనినా అభిప్రాయం. కాంపౌండబుల్‌గా వుంచినట్లయితే, మనముచేసిన ప్రయత్నమంతా వృధా అవుతుంది ఇంతవరకు సుందరయ్యగారు, వుదారబుద్ధితో యీ బిల్లును ఆమోదిస్తూ వచ్చారు ఈ విషయంలో కూడా వారు అంగీకరిస్తారని నేను అనుకుంటున్నాను సార్వభౌమ ధర్మాలకు అంతర్దేశీయ ధర్మాలకు సంబంధించిన విధాన సభాధ్యక్షులైన యమధర్మ రాజుగారుకూడా శిక్షను వదిలివేయలేదు ఇటువంటి నేరాలకు శిక్ష తప్పనిసరి.

ఒక గౌరవ సభ్యుడు - శిక్షల విషయం యమధర్మరాజుగారికి చెప్పవచ్చు కాని ప్రస్తుతం శాసనసభలో మన ఎదుట వున్న బిల్లు విషయమై మంచి చెడ్డలను చెప్పవలసివుంది

(శ్రీ) బసవమానయ్య - నైతికంగా, ధార్మికంగా ద్వైత, అద్వైత, విశిష్టాద్వైత, వాంగీ చార్వాక మొదలైన మతాంతర దృక్పథములనుంచి సభ్యులు తమయొక్క అభిప్రాయములను తెలిపారు గనుక నేను సార్వభౌమ, అంత

ర్దేశీయ విధాన సభాధ్యక్షులైన యమధర్మరాజుగారిని గురించి పౌరాణిక దృష్టితో చెప్పినానేగాని, వేరు అభిప్రాయమేమీలేదు. వారు కూడా యీ శిక్షలను వదలలేదు. సతీ సావిత్రి సినిమాలో చూసే వున్నాం వధువును అమ్మినవానికి, వరకట్నం తీసుకున్నవానికి, ఏవిధమైన శిక్షలు విధిస్తున్నారో, చిత్రించబడే వున్నది అగ్నిలో వేల్చడంవంటి శిక్షలు విధింపబడినట్లుగా మనంచూస్తున్నాము Non Compondable అనేదియీ శాసనంలో ఉంటే, ఆ భయముతో యిటువంటి వ్యవహారం జరగటంకొంత తగ్గిపోతుంది అది లేకుండా వదిలివేసినట్లయితే అవినీతి ప్రబలి, విచ్చలవిడిగా యిష్టము వచ్చి నట్లుయిక్కడ పెళ్ళి చేసి, అక్కడ కోర్టుకు పోయి ఒప్పుకున్నాము అంటే సరిపోతుంది. బాంధవ్యం ఉంటుంది కాబట్టి, అల్లుడుగాని, కుమారుడుగాని, ఎవరికైనా శిక్ష పడుతుంటే-వ్యవహారం క్రిందా మీదా, చేస్తారు వారు కట్నం యివ్వలేదని, పుచ్చుకొనలేదని చెప్పుకుంటారు కనుక మనం చేసే శాసన ములో loose చేసి అటువంటి అవకాశం కలిగించకూడదు మద్యపాన నిషేధ చట్టం ఎట్లా అమలు జరుగుతున్నదీ మనం చూస్తూనే ఉన్నాము కాబట్టి మనం శాసనములు చేసేటప్పుడు ఎక్కువ కట్టు దిట్టములతో చేయ వలసి యున్నది. ఇందులో కాగ్నిజబుల్ అని పెట్టలేదు. కాగ్నిజబుల్ (cognizable) పెట్టి bailable అంటే బాగుంటుంది ఎందుకంటే పిల్ల తరపు వారైనా, పిల్లవాని తరపు నుంచయినా కోర్టుకు పోయి కేసు పెట్ట వలెనంటే కష్టముగా ఉంటుంది ఈ కారణాలవల్ల non-compoundable అని పెట్టాలని సహృదయంగా బలపరుస్తూ విరమిస్తున్నాను

(శ్రీ ఈగూరు చిన్నప్ప :- అధ్యక్షా, ఇప్పుడు మా మిత్రులు బనవ మానయ్యగారు ఒక విషయం చెప్పినారు కాని ఉర్దూలో ఒక సామెత ఉన్నది.

"మియా బీబీ రాజీతో క్యాకరేగా ఖాజీ"

అన్నట్లు, యిది హిందూ సంప్రదాయానుసారంగా, వేదకాలం నుంచి భార్య, అర్ధనారి అని చెప్పుకుంటూ, ఒకరి కర్మలో ఒకరు, వాలు పంచు కుంటూ, భార్య భర్తలిద్దరూ ఒకటేనని భావిస్తూ గృహస్థ జీవితం గడుప వలసిన వారు-రాజీ పడతామంటే, రాజీ పడవద్దని, కోర్టువారు నిర్ణయిస్తారు అనటం, దానిలో అర్థము లేదు వారికి ఆ అవకాశం యివ్వకపోతే అనేక చిక్కులు ఉంటాయి నూటికి దాదాపు 20,25 వంతులు విద్యావంతులు అయినప్పటికీ శాసనాలు అర్థం చేసుకొని అమలుపెట్టటలో పొరపాట్లు

జరుగుతుంటాయి అటువంటప్పుడు రాజీపడటానికి అవకాశం యివ్వాలి అటువంటి అవకాశం లేకుండా పూర్తిగా కోర్టుకు వెళ్ళి తీరాలి అంటే, దీని వల్ల వకీళ్ళు, పైరవీ కారులు బ్రతకటం జరుగుతుంది లంచగొండి తనం కూడా ప్రబలుతుంది తప్ప యింకేమీ కాజాలదు. రెండు పార్టీలవారూ యిష్టపడినప్పుడు, రాజీకి అవకాశం ఉండాలి అదిలేకుండా కేసు ఉప సంహరించుకొనుటకు వీలులేదని, కోర్టువారే నిర్ణయించాలని, అంటే, అర్థము లేదు కాబట్టి రెండు పార్టీలవారు రాజీ పడటానికి, సర్వకాల సర్వావస్థల యందు అవకాశం ఉండాలని సభవారికి సవినయంగా మనవి చేస్తున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి - అధ్యక్ష, "non-compounadable" గురించి గౌ సభ్యులు అపార్థము చేసుకున్నట్లు కనబడుతుంది రాజీపడుట ఘోర నేరమా అని "Compoundable" ఎందుకు కాకూడదని, చెప్పటన్యాయం కాదు ఇప్పుడే సభాధ్యక్షులు శ్రీ కాశేశ్వరరావు గారు నాకు వ్రాసిపంపారు- Compoundable ఉండటం న్యాయంకాదని, Non-Compounadable గా ఉండాలని వారు తెలిపినారు I P.C., C. P. C. చూస్తే, చిన్న theft కూడ Compoundable కాదు ఇది Compoundable గా ఉండటం న్యాయం కాదని పెద్దలు అనుకొన్నారు సాధారణంగా యిటువంటి కేసులలో భర్తగాని, భార్యగాని, కోర్టుకుపోరు మూడవవారెవరో కేసు file చేసినప్పుడు, blackmailing కొరకు కేసుపెడుతాడు అతని purpose ఏమిటంటే—భర్తనుంచో భార్యనుంచో ఒక వంద రూపాయలు ప్రతి ఫలంపొంది, case ను withdraw చేసుకుంటాడు. ముఖ్యంగా 1929లో పాస్‌చేసిన శారదా ఆక్టులో ఏమి ఉన్నదో గమనించమని సభ్యులను కోరుతున్నాను. దానిలో 14 సం॥ల వయస్సుకు తక్కువఉన్న పిల్లను వివాహము చేసుకొన కూడదన్నారు అది Non-Compoundable అని ఆక్టులో వ్రాశారు- ఏమిः 14 సంవత్సరములకు ఒక్క మాసము తక్కువ ఉన్న పిల్లను చేసుకుంటే పెద్ద ఘోరమైన నేరమాः అని అడుగుతున్నాను. Anti-bigamy బిల్లు ఉన్నదిः రెండవ భార్యను చేసుకొంటానంటే ఎందుకు చెడగొట్టాలిः అతని ఇష్టముः మొదటి భార్య యిష్ట పడినది, రాజీ పడతారు, ఇతరులు ఎందుకు అడ్డము రావాలిः కాని ఆ పట్టంలో కూడ, Non-Compoundable అన్నారు. ఇప్పుడు యీ బిల్లులో దానికి స్పష్టమైన నిర్వచన యివ్వబడింది. ఎవరూ యీ విషయంలో blackmailing చేయుటకు

అవకాశం ఉండకూడదని సహేతుకమైన కారణాలు లేకుండా రాజీపడుటకు వీలులేదనే సదుద్దేశంతోనే యీ "Non Compoundable" పెట్టబడినది ఇది సభ్యులు గమనించి యీ అమెండ్‌మెంటును accept చేయుట న్యాయమని మనవి చేస్తున్నాను

*శ్రీ ఇ. అయ్యపురెడ్డి:- అధ్యక్ష! ఈ నేరాలకు 6 నెలలుకంటె ఎక్కువ శిక్షలేదు C P C ప్రకారం 6 నెలలకంటె ఎక్కువ శిక్షలేనప్పుడు అది summary procedure క్రింద వస్తుంది ఆ procedure క్రింద Complainant కోర్టుకు రానియడల, ఆ కేసును magistrate తోసివేస్తాడు ఎవరో మూడవ పార్టీ కోర్టుకు పోయి ఫిర్యాదు చేస్తాడు తర్వాత blackmail చేసి డబ్బు సంపాదిస్తాడు, అటువంటి అవకాశం లేకుండా చేస్తామంటున్నారు అది సక్రమంగా లేదని చెపుతున్నాను. ఎందుకంటే యిప్పుడు కూడా ఫిర్యాదుచేస్తాడు, తరువాత రాజీఅయి కోర్టు ముఖము చూడడు సాక్షులను పిలుచుకురాడు కేసుదారిన కేసుపోతుంది అతను డబ్బు సంపాదించుకొనుటకు అవకాశం ఉంటుంది వారిదృష్టిలో third party యిచ్చినదే కనపడుతున్నది కాని ఏ చిన్ననాయనో, పిల్లవాడో, పొరపాటున తెలిసో తెలియకో, సరైన information ఉండిగాని, లేకగాని కోర్టుకు వెళ్లితే తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఉండాలి యాంటీ-బైగామీ ఆక్టునంగతి శారదా ఆక్టు సంగతిచెప్పారు ఆ యాక్టు ఏవిధంగా అమలు జరుగుతున్నవో, కేసులు ఏవిధంగా దొడ్డిదారి పట్టుతున్నాయో స్వానుభవముగా తెలుసు ఆ స్వానుభవమును పురస్కరించుకుని యికముందు యీ చట్టము క్రింద కూడా కేసులు దొడ్డిదారిని పట్టకుండా, సరైన మార్గములో రాజీ అయ్యే అవకాశం వుండునట్లు "Compoundable with the permission of the Court" అని యుంచే బాగుంటుందని మరొకసారి విన్నపము చేస్తున్నాను

*శ్రీయస్. కె వి, కృష్ణావతారం – ఉపాధ్యక్ష అసలు అమ్మన్నరాజాగారు యీ అమెండ్‌మెంట్ తీసుకురాకుండా ఉంచే బాగుండేది ఆ అమెండ్‌మెంట్ లేకపోతే "Non-Compoundable" అయ్యేది, ఒక సంవత్సరంశిక్ష అనిగాని ఫైన్ అనిగాని మనము specify చేయకపోతే non-compoundable అవుతుంది. ఇప్పుడు యీ అమెండ్‌మెంట్ తీసుకురావటం వల్ల, యిదంతా గందరగోళం అయి, సభవారి దృష్టికి వచ్చింది. ఇప్పటికే ఒక చిక్కు ఉన్నది పోలీసువారు వారంట్ లేకుండా అరెస్టు చేస్తే Cognisable offence, వారంట్ తీసుకొని అరెస్టుచేస్తే non-cognisable offence

అని చెప్పబడుతుంది ఇప్పుడు యిందులో 6 నెలలు శిక్ష అన్నారు C. P. C. (Central) Act అమెండ్ అయినది అందులో ఒక సంవత్సరం వరకు punishment ఉన్నాసరే, అది summons case అని చెప్పారు. ఒక సంవత్సరం కంటె ఎక్కువ punishment ఉంటే వారంట్ కేస్ అవుతుంది కాబట్టి non-compoundable అని పెట్టినప్పటికికూడ, యీ కేసు సునాయాశంగా withdraw చేసుకొనుటకు గాని Complainant, absent అయితే acquittal అవటంగానిజరుగుతుంది అది "autre fois acquit" అవుతుంది ఆ విధంగా ఒకసారి acquit అయిన తరువాత "On the same cause of action" తిరిగి యింకొక complaint lie కాదు. Child marriage Act క్రింద కూడా, యింకొక స్నేహితునో, బంధువునో పురమాయించి కేసుపెట్టించుకొని, కొట్టివేయించుకొనటం పరిపాటి అయినది అటువంటి loopholes ఉన్నాయి కాని ప్రతిదానికి అట్లా చేయుటకు సావకాశంలేదు మామూలుగా రెండు Contracting parties, వాళ్ళల్లో వైషమ్యాలు పెరిగినచాలా కేసులు చూస్తున్నాము.

ఈ పిల్ల కాపురం చెడుతుందన్నప్పుడు, ఆ పిల్ల తల్లి తండ్రులు "చెడితే చెడుతుందిలే" అని దానిని కోర్టుకు యీడ్చి, పిల్లను పంపమన్నప్పుడు ప్రతి రిజిష్టర్డ్ నోటీసులోను "మీరు తీసుకొన్న వస్తువులు మళ్లీ పెట్టినట్లయితే" అని వ్రాయిస్తూవుంటారు "నీకు వస్తువులు కావాలా, భార్య కావాలా" అని చెప్పినా అతడు వినడు. అందుచేత కొన్ని చిక్కులు వస్తూంటాయి ఆ సంబంధ భాంధవ్యములు చాలా డెలికేట్‌గా ఉంటాయి కాబట్టి "non-compoundable బదులు compoundable with the permission of the Court అని పెడితే సరిపోతుంది సెంట్రల్ గవర్నమెంట్ పాలసీ ఏమిటంటే, క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ సవరించుటకు పూర్వము, theft ఎంత మొత్తానికైన non-compoundable. Theft criminal breach of Trust, ఇవన్నీ non-compoundable. ఇప్పుడు అవి మార్చేశారు. ఇది డబ్బుకు సంబంధించింది కాబట్టి, ఇచ్చి పుచ్చుకోవటానికి సంబంధించింది కాబట్టి, "ఆ డబ్బు ఇంత పుచ్చుకొంటే రాజీ పడవచ్చును; compoundable with the permission of Court" అని అంటే, ఒకప్పుడు వాళ్లు రాజీపడి, డబ్బు ఇచ్చిపుచ్చుకోవటం మొదలగు adjustment చేసుకోవచ్చును అది బాగా ఆలోచించాలని

చెబుతున్నాను ఇది summons case procedure అవటం వల్ల non-compoundable అని పెట్టినా defect మాత్రం ఎలాగూ ఉంది అని మనవి చేస్తున్నాను

(శ్రీ పి. నరసింగరావు - మనము ఏ శాసనము తెచ్చినా, దానికి ఎక్కడో ఒక చోట దొడ్డిదారి ఉంటూనే ఉంటుంది ఇప్పుడు ఆ దొడ్డిదారి ఎక్కడ ఉంచటం అన్నది ప్రశ్న ఆ దొడ్డి దారి బయట ఉంచటమా, లేదా, యీ శాసనంలోనే ఉంచటమా అన్నది ఇప్పుడు ఉన్నటువంటి ప్రశ్న అది compoundable అని మనం అంటే, ఏ దొడ్డిదారి ఉంటుందని మిత్రులు భయపడుతున్నారో, ఆ దొడ్డిదారిని నేరుగా, లీగరైజ్ చేసి, రెగ్యులరైజ్ చేసి యీ యాక్టులోనే పెట్టటం అన్నమాట అంతకన్నా దానికి వేరు మార్గం లేదు ఎవరో third person వచ్చి, కంప్లయింట్ చేసిన తరువాత, అతడు absent అయి, ఆ కేసు కొట్టివేసే పరిస్థితి తీసుకువచ్చి blackmail చేయటానికి వీలుంటుందని మిత్రులు చెలిబుచ్చారు దానికి నేను ఒక చిన్న విషయం మనవిచేస్తాను. Criminal Procedure Code లో ఒక complaint కేవలం vexatious and frivolous grounds మీద ఉంటే, ఆ విషయం మేజస్ట్రేట్ పూర్తిగా convince అయ్యేట్టు ఉంటే, ఆ complainant ను కూడ శిక్షించేటటువంటి అవకాశం ఉంది. దానిని మీరు non-compoundable చేస్తేనే ఆ ప్రొవిజన్ క్రింద యాక్షన్ పుచ్చుకోటానికి వీలుంటుంది లేకపోతే compoundable చేస్తే వాళ్లు రాజీ పడతారు ఎక్కడిదక్కడే అయిపోతుంది ఈ blackmail మీనం రెగ్యులరైజ్ చేసినవాళ్లం అవు తాము కాబట్టి వాళ్ల balance of convenience ను విచారించినట్లయితే non - compoundable చేయటం వల్ల నష్టమేమీ లేదు. compoundable చేయటంవల్ల ఎక్కువ నష్టము ఉన్నది ఆదొడ్డిదారిని ఎట్లాగూ మూసివేయటానికి వీలులేదు గనుక, దానిని యీ చట్టంలోనే incorporate చేసేదానికన్నా, దానిని ఉన్నదిఉన్నట్లు బయటి వరకే ఉంచి, ఆయొక్క possibility ని minimise చేయటంమంచి దని మనవి చేస్తూన్నాను, ఈ అమెండ్‌మెంటును నేను బలపరుస్తున్నాను.

శ్రీమతి సి అమ్మన్నరాజా :- అధ్యక్ష, కొంతమంది ఇక్కడి మెంబర్సు మాట్లాడేటప్పుడు, 'మేముఏది చేసినా తెలివితక్కువవల్లనో, అమాయకత్వం వల్లనో చేస్తూవుంటామని " అనుకొంటున్నారు మేము 'లా' చదవక పోయినప్పటికీ, instinct వల్లనైన సరిగ్గానే పర్యవర్తించుకొంటాము.

నాకు 'లా' తెలియదు 'లీగల్‌టరమ్' కూడ తెలియవు. ఇక్కడ non-compoundable ఉండాలనే నా ఉద్దేశం డౌరీబిల్లు వచ్చినప్పటి నుంచీ, కల్లూరు సుబ్బారావుగారు "కుటుంబాలు పాడుచేస్తున్నారు, ఆడపిల్లలను పాడు చేస్తున్నారు, ఆడపిల్లలను కాపరాలు చేయనివ్వటంలేదు" అని చెబుతూఉన్నారు వారు చాలా ఎక్కింగా మాట్లాడుతున్నారనే నేను అనుకొంటున్నాను ఇది భార్యాభర్తల సంగతి కానేకాదు ఎవరో కట్నం తీసుకొన్నట్లు ఎవరికో తెలుసు సాధారణంగా మనకెందుకని ఊరుకొంటూఉంటారు ఎవరో పెద్దమనుష్యులు ఒక కేసు పెడతారు Compoundable అంటే ఎప్పటికప్పుడు రాజీ చేసుకోవచ్చును, అని అనుకుంటే రాజీ ఎక్కడ ఉన్నది? ఒకతప్పు చేశారని తెలిసినతర్వాత ఎవరితో రాజీ పడాలి? తప్పుతో రాజీ పడాలా? కేసు తీసుకురావటమే కష్టము కేసు తీసుకువచ్చిన తర్వాత రాజీ పడటం అన్నది ఎట్లా? కుటుంబాల్లో ప్రాపర్టీ విషయంలో తగాదా పడితే రాజీ పడొచ్చు. ఇంకా దేనికైన రాజీ పడొచ్చు ఒక తప్పు చేశారని నిరూపించిన తరువాత, రాజీ అన్న ప్రశ్న ఎట్లా వస్తుందో నాకు అర్థం కాదు అయితే cognizable అని పెడితే బాగుండేదేమో "కాని పోలీసువారువచ్చి, చాలా గొడవచేస్తారు యీ సంఘసంస్కరణల విషయంలో ఇప్పుడే అంత గట్టిగా తీసుకువస్తే బాగుండదు." అనే ఉద్దేశాన్ని సభ్యులు వెల్లడిచేశారు కాబట్టి ఆవిధంగా యీ బిల్లులో పెట్టలేదు ఇది తప్పకుండా non-compoundable గా ఉండాలని నా ఉద్దేశము బ్లాక్‌మెయిల్ చేయవచ్చును. లేదా వాళ్ల దగ్గర లంచం తీసుకొని కేసు లేకుండా చేయవచ్చును ఇలాంటి ఆశలేవీ కలగకుండా, న్యాయంగా కోర్టువారే ఆలోచించి, తప్పు ఉంటే శిక్షించటం, తప్పులేకపోతే శిక్షించక పోవటం జరగాలి అన్న ఉద్దేశంతో ఇది పెట్టాము లాయర్స్ ఒకే పాయింట్ మీద రెండు వైపులా అటూ సమానంగా వాదించగలరు. ఇటూ సమానంగా వాదించగలరు సభ్యులు వారి అలవాటు ప్రకారంగా అటూ సమానంగా ఉన్నారు, ఇటూ సమానంగా ఉన్నారు నాబుద్ధికి తోచిందేమిటంటే, ఇది non-compoundable అంటేనే మన ఉద్దేశం నెరవేరుతుంది. కాబట్టి ఇది ఆలాగే ఉంచాలని, దానిని యీ House accept చేయాలని కోరుతున్నాను

Deputy Speaker - The question is

"For the words 'and bailable' substitute the words 'bailable and non-compoundable' "

The motion was adopted

One hon- Member - I demand division, Sir

The House then divided

Ayes 42 Noes 29 Neutrals 4

The motion was adopted

Mr Deputy Speaker - The question is

"That clause 5, as amended, stand part of the Bill"

The motion was adopted

Clause 5, as amended, was added to the Bill

CLAUSE 6

Mr Deputy Speaker - The question is

"That clause 6 stand part of the Bill"

The motion was adopted

Clause 6 was added to the Bill

CLAUSE 7

*శ్రీమతి సి అమ్మన్న రాజా:- ఉపాధ్యక్ష, ఇందులో కొంత సందేహము కలిగితే కలగవచ్చు "Abetting" అనేదాని క్రింద శారదాబిల్లు మాదిరిగ పురో హితులు వగైరాలు రారు కట్నానికి బేరము పెట్టేవారు, కట్నము ఇచ్చేవారు, పుచ్చుకునేవారు మాత్రమే వస్తారు. కాబట్టి abetting ఉండాలనా, లేదా అనే సందేహము కలుగుతున్నది కాని ఈ క్లాజులో abetting అనేది ఉండాలి అని మాత్రము లేదు కాబట్టి యీ క్లాజు ఉన్నది ఉన్నట్లుగా ఒప్పుకో వలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker - Sri Sundarayya intimated me that he is not going to move his amendments to this clause Hence I shall put clause 7 to vote.

The question is:

"That Clause 7 stand part of the Bill."

The motion was adopted.

Clause 7 was added to the Bill.

CLASUE 8

Mr Deputy Speaker - The question is

"That clause 8 stand part of the Bill"

The motion was adopted

Clause 8 was added to the Bill

CLAUSE 1

Sri L. Lakshmana Das - Sir, I beg to move

"That for the word 'Andhra' wherever it occurs, substitute the words 'Andhra Pradesh'"

Mr Deputy Speaker Amendment moved

(Pause)

Mr Deputy Speaker - The question is

That for the word 'Andhra' wherever it occurs, substitute the words 'Andhra Pradesh'"

The motion was adopted.

Mr. Deputy Speaker :- The question is

"That Clause 1, as amended, stand part of the Bill"

The motion was adopted

Clause 1, as amended, was added to the Bill

PREAMBLE.

Smt. C. Ammanna Raja.- I beg to move

"That for the words 'Seventh Year', occurring in the Preamble the following words be substituted namely, 'Eighth Year'"

Mr Deputy Speaker - Amendment moved

(Pause)

Mr. Deputy Speaker - The question is

"That for the words 'Seventh Year', occurring in the Preamble the following words be substituted namely, 'Eighth Year'."

The motion was adopted

Mr. Deputy Speaker - The question is

"That the Preamble, as amended, stand part of the Bill"

The motion was adopted.

The Preamble, as amended, was added to the Bill

Smt. Ammanna Raja - I beg to move

"That The Andhra Pradesh Dowry Prohibition Bill, 1956 be passed into law"

Mr Deputy Speaker - Motion moved

*శ్రీమతి సి. అమ్మన్నరాజా :- ఉపాధ్యక్ష, ఈ బిల్లు పబ్లిషు అయి చాలాకాలము అయినది ఇది పబ్లిషు అయిన తరువాత మూడు నాలుగు చేతులు మారినది. అయినప్పటికినీ, దీనిని యింకా వాయిదా వేస్తే, మరిల ఎప్పుడు వస్తుందో, అసలు వస్తుందో రాదో అని గూడ ఆలోచించి, యిక మీదట దీనిని వాయిదా వేయకుండా సభ్యులందరి సహకారముతోను, సూచనలతోను ఈ రోజున ప్యాసు చసినందులకు సభలోని అన్ని పార్టీలవారికి నా అభివందనములు తెలియజేస్తున్నాను. సభవారికి తెలియజేసేముందు, మన సభాధ్యక్షులైన శ్రీ కాశేశ్వరరావుగారు, దీని విషయములో ఎక్కువ శ్రద్ధ వహించి, దీనిని సభయెదుటకు తెచ్చినందులకు, వారికే అందరికంటె ముందుగ నా అభివందనము తెలియజేయవలసివున్నది, గనుక వారికి తెలియజేస్తున్నాను ఈ బిల్లు చర్చించేసమయములో శ్రీ కాశేశ్వరరావుగారు దీనికి Party గా ఉన్నారుగనుక, వారు మన సభకు అధ్యక్ష పదవిని అలంకరించటానికి వీలు లేకుండా పోయింది. ఇది గాక వారు యింకా స్త్రీల అభ్యుదయము కొరకు చాలా బిల్లులు తీసుకొనివచ్చి ప్యాసు చేయించారు. ఈ రోజున ప్యాసు చేసిన Anti-Dowry Bill ప్యాసు అయినప్పటికినీ దీని విషయములో కొంతకాలము వరకు ఉల్లంఘనము జరిగినప్పటికిన్నీ, ఈ శాసనమున కనుకూలముగానే ప్రజలు తలఒగ్గి, కట్నము ఇచ్చిపుచ్చుకోవడము అనే దురాచారము ప్రజలలో లేకుండా పోతుందని నేను నమ్ముతున్నాను. శారదాయాక్టు ఎప్పుడో ప్యాసు అయి, అమలులో ఉన్నప్పటికినీ ఇప్పటికి యింకను కొన్ని గ్రామాలలో చిన్న చిన్న బిడ్డలకు తొమ్మిది, పది సంవత్సరాల వయస్సు గల వారికి కూడ పెళ్లిళ్లు జరుగుతునే ఉన్నవి

నేను ఒకనాడు ఒక గ్రామములో చిన్న పిల్ల మెడలో పెద్ద మంగళ సూత్రమును చూచి, "ఇదేమిటి అమ్మాయి! నీకు పెళ్లి అయినదా" అని అడిగితే, "అయిందని" జవాబు చెప్పింది ఇంత చిన్న వయస్సులో పెళ్లి చేశారే అని నాకు ఆశ్చర్యము కలిగింది. ఏమైనప్పటికినీ, కారదా బిల్లు కొంత వరకు ప్రజలలో మార్పు తెచ్చింది అని చెప్పక తప్పదు ఇప్పటికినీ ఎవరో చాటున చేస్తున్నారు కాని పోను పోను ఇది పూర్తిగ తగ్గి పోతుందని నా అభిప్రాయము ఆలాగే కట్నకానుకలు ఇచ్చి పుచ్చుకోడము కూడ తగ్గి పోతుంది ఉద్యోగస్థులు లంచము తీసుకోకూడదు అని చెప్పినప్పటికినీ ఇంకను తీసుకునేవారు ఉంటునే ఉన్నారు కాని కాలము జరిగిన కొద్ది ఇలాంటి దురాచారములు తగ్గిపోతాయనే నా నమ్మకము ఇప్పుడు ఈ బిల్లు ప్యాసు అయింది గనుక ఇది Act అయి, అమలులోనికి వచ్చిన తరువాత చాలమటుకు హిందూ కుటుంబాలు దీనిని అతిక్రమించటానికి భయపడుతారు, కాబట్టి త్వరలోనే ఈ దురాచారము పోయి ఆడపిల్లలు గల తల్లిదండ్రులు. అందులో ముఖ్యంగా పేదవాళ్లు సుఖపడతారు. ఇది వాళ్ళయొక్క పేదరికము కూడ పోగొట్టుతుందని నా అభిప్రాయము ఈ కట్నములు ఇచ్చిపుచ్చుకోవడము జరుగుతూ ఉన్నందువల్ల చాలా మందికి ఆడపిల్లలు కలగడముకూడ యిష్టములేదు ఆడపిల్లలు పుట్టి, పెళ్ళి వయస్సు దరిదాపుకు వచ్చేకొద్దీ, తల్లి దండ్రులకు దిగులు, విచారము ఎక్కువ అవుతూ ఉంటున్నది. దీనివల్ల, అది అంతా పోయి వాళ్ళు సుఖజీవనము చేస్తారని అనుకుంటాను ఇంతవరకు ఆడపిల్లలుగల తల్లిదండ్రులే, మా అమ్మాయిని పెళ్ళి చేసుకుంటావా అని, తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోయిన దాకా తిరిగినను, కట్నములు కోరకుండా ఉండే సంబంధము దొరకక కష్టపడుతున్నారు ఈ బిల్లు ద్వారానైనా ఆడపిల్లల తరపున వెళ్ళే బదులు, ఆడపిల్లలకే స్వాగతము చెప్పే పరిస్థితి కల్గుతుందని నా విశ్వాసము, ఈ విషయములో చాలామంది విమర్శించారు కాని, అది మంచి ఉద్దేశ్యముతో అయితే కావచ్చు కాని ఇదిమాత్రము జరగదనే నా అభిప్రాయము. ఇప్పుడు యీ బిల్లు ప్యాసు అయినా, దీనివల్ల ప్రయోజనము లేదు. కట్నములు యిప్పటివరకు open గా కోరడము, పుచ్చుకోవడము జరుగుతున్నను. యీ బిల్లువల్ల ఏదైనా ఇబ్బంది వస్తుందేమోనని భయపడినను, ఇకముందు కట్నాలవిషయములో అడగడము,ఇచ్చిపుచ్చుకొనడము black-market ద్వారా నడుస్తుంది. దీనిని ఆపలేరు, కాబట్టి యీ బిల్లు వృధాయేనని విమర్శించారు కొందరు వక్తలు,అదికొంతకాలమే జరగవచ్చు. గ్రామాలలో పార్టీలు ఉంటున్నవి గనుక, ఎవరైనా ఒకరు కేసుపెట్టకమానరు.

అది బైటకు రాకమానదు ప్రజలలో కొంత అలజడి కలగక మానదు కొంతవరకు కాకపోయినా కొంతవరకైనా ప్రస్తుతము యీ బిల్లువల్ల కొంత ఉపయోగమే కలుగుతుంది వరకట్నాలు తగ్గిపోవటానికి కేవలము మహిళల responsibility మాత్రమే కాదు, పురుషులు గూడ యీ responsibility వహించవలసి ఉంటుంది కొంతమంది తల్లి దండ్రులకు తమయొక్క ఆడపిల్లలకు త్వరలో వివాహము కావాలని ఆశ పడుతూ ఉంటారు ఆలస్యముకాకుండా కట్నము అయినా యిచ్చి పెళ్ళిచేసి ఆడపిల్లను అత్తవారియింటికి త్వరలో పంపవలెననే ఉద్దేశించి ఉండవచ్చు. అలాంటి కేసులలో కట్నము యిచ్చేది సహజముగ ఇష్టపడి కాదు పెళ్ళి త్వరలో చేయాలని అనుకోవడము, property rights అందరికి సమానముగ రానివ్వండి, రాకపోనివ్వండి, కాని దీనివల్ల అమ్మాయిలకు, అబ్బాయిలకు సమానముగ ఆస్తి రావటానికి అవకాశము ఉంటుంది ఈ రోజులలో చదువుకున్న అబ్బాయిలందరికీ ఒక ఉద్దేశ్యము ఉంటే ఉండవచ్చు. "మేము ఇంత వరకు చదువుకున్నాము గనుక మాకు ఇంత కట్నము కావాలి, అంతకట్నము కావాలి" అని ముందుగానే ఆలోచిస్తూ ఉంటారు ఆ విధముగ అనుకునే వారికి పేలకు పేలు కట్నముఱూపములో ఇవ్వవలసి వస్తున్నదంటే, ఏదో ఒక మాదిరిగ జీవించేకుటుంబాలు పేదరికములో పడడం తప్పదు ఇంతవరకు ఆడపిల్లల పెళ్లిళ్ళోనను, కుటుంబ మర్యాద నిలుపుకోటానికి పేదవాళ్ళము అయినను సరే అని విధిగా ఆస్తులు అమ్ముకొని అయినా ఇచ్చి పెళ్ళిళ్ళు జరుపుతున్నారు కాని ఇది ఎంతో ఘోరముగా ఉంటున్నది, ఈ రోజులలో కట్నము ముఖ్యంగా మాస్తున్నారే కాని, కుటుంబముయొక్క గౌరవము, కులము, గుణము, గోత్రము ఏమీ చూడడము లేదు. కుటుంబ మర్యాదలనే లెక్కపెట్టకుండా ముందు కట్నము ఎంత యిస్తారు అని బేరములోనికి దిగుతున్నారు పెళ్లికి ఆడపిల్ల ఉన్నదని తెలియగానే కట్నము ఎంత యిస్తారో కనుక్కోండి అని కబురుచేస్తారు ఇప్పుడు దీనివల్ల అలాంటి కబురు రావటానికి వీలులేదు, రాదు అనే నా నమ్మకము ఆలాచేస్తే జైలుకు వెళ్ళవచ్చు, కట్నాల సుఖము అక్కడనే అనుభవించవచ్చు. ఇకమీదట ఏదో సరిసమానమైన కుటుంబములలో వివాహములు చేసుకుంటే సరిపోతుంది ఈ జైలు వ్యవహారాలు, ఈ బాధ అంతా ఎవరు పడుతారు, అని యీ కట్నముల వ్యవహారము లేకుండానే వివాహము చేసుకుందాము అనే ధోరణిలోనికి వస్తారని అనుకుంటాము. అలా జరిగితే, ఇక మీదట చెప్పులు అరిగేటట్టు ఆడపిల్లలు కలవారి తిరగడముకూడ తగ్గిపోతుంది. ఇక మీదట మా అమ్మాయిని చేసు

కుంటావా అని అడిగించుకునే బదులు, మా అబ్బాయికి మీ అమ్మాయిని ఇస్తారా అనే పరిస్థితిరావాలి కొంతమంది ఆడపిల్లలను చూడడము, తరువాత వస్తామని చెప్పి వెళ్ళటము, తిరిగి రాకపోవడము కూడ జరుగుతున్నది ఆలాంటివి జరిగితే చాలా అవమానకరముగ కూడ ఉంటుంది పెళ్ళికి సంబంధము వచ్చింది కాని వారు ఎందువల్ల మరల రాలేదోనని, అందరు కూడ అనుమానించి, ఆ అమ్మాయిని చేసుకోకూడదు అనే వాడుక కూడ రావడముకద్దు కనుక ఇలాంటివి ఎన్నో రకాలుగ కట్నము కొరకు జరుగుతూ ఉంటున్నవి ఇక ఇలాంటివి అన్నీ discuss చేయటానికి పెద్ద ఉపన్యాసము అక్కరలేదు ఈ రొజున ఈబిల్లు ప్యాసుచేయటానికి అందరు సహకరించినందులకు నా ధన్యవాదములను అర్పిస్తూ, యీ బిల్లును Law చేయమని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎల్ లక్ష్మణదాసు - అధ్యక్ష, ఈ బిల్లు ఎప్పటికి pass అవుతుందని ఆంధ్ర ప్రజానీకమే కాకుండా దేశంలో అనేకమంది ఎదురు చూస్తున్న యీ బిల్లు చాలా ప్రశాంతమైన వాతావరణంలో pass అవుతున్నందులకు మీద్వారా సభ్యులకు అభినందనలు అర్పిస్తున్నాను ఈ బిల్లు మొదట ఆంధ్ర శాసనసభలో తీసుకువచ్చిన శ్రీ కాశేశ్వరరావు పంతులుగారు అభినందనీయులు ఆంధ్రదేశమంతా తమ అభివందనములు అర్పిస్తుందని ఆశిస్తున్నాను. వారు మొట్టమొదట మదరాసులో బహుభార్యానిషేధ చట్టం తీసుకు వచ్చారు. ఆ సాంఘిక చట్టం మూలంగా స్త్రీలకు ఎంతో మేలు కలిగించారు స్త్రీలకంటె పురుషులకు కూడా చాలా మేలు కలిగించారనే నేను మనవి చేస్తున్నాను అందుచేత యీనాడు Dowry Prohibition Bill వల్ల వారు కేవలం ఆడపిల్లల పెండ్లిండ్ల విషయంలో కాకుండా దేశంలో ఒక నూతన సాంఘిక వ్యవహారం సాగడానికి చేయూత నిచ్చారని నా సంపూర్ణమైన విశ్వాసము ప్రజానీకం కూడా దానిని అంగీకరించారనుకుంటాను. ఈ వరకట్నాల వల్ల సామాన్య కుటుంబాలు, పెద్ద కుటుంబాలు ఇంతకట్నం యిచ్చి పెండ్లి చేస్తున్నారని ఆ పెండ్లిని డాంబికముగా చేయాలని తమ ఆస్తులను తాకట్టు పెట్టి నాశనం అవుతున్నారు. ఈ వరకట్నాల వల్ల స్త్రీలు బంగారాన్ని, విలువగల ఆభరణములను ధరించుకుని దేశ భవిష్యత్తుకు ముప్పు తెస్తున్నారు. అందుచేత యీ శాసనంవల్ల కట్నాలు లేకపోవడమే కాకుండా, బంగారం మొదలయినవి హెచ్చుగా ఉపయోగించకుండా వుండాలనీ, స్త్రీ సభ్యులు ఆ విధంగా ప్రచారం చేస్తారనీ, యీ

బిల్లు వెంటనే అమలులోకి వస్తుందా రాదా అనే అనుమానాలు లేకుండా అన్ని వర్గాలు దీనిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను ఈ బిల్లును శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు తీసుకొని రావడం, యిది సెలెక్టుకమిటీకి వెళ్ళినప్పుడు మన ముఖ్యమంత్రిగారైన శ్రీ సంజీవ రెడ్డిగారు ఆ సెలెక్టు కమిటీకి Chairmanగా వుండడం, చాలా సంతోషమైన విషయం శ్రీ సంజీవరెడ్డిగారికి కూడా నా అభినందనలు సమర్పిస్తున్నాను ఇది చాలా ముఖ్యమైన బిల్లు దీనివల్ల సాంఘిక దురాచారమే కాకుండా ఆర్థికముగా దేశంలో పున్న చిక్కులుకూడా పొలగుతాయనీ, ఆర్థిక విప్లవం కూడా దీని మూలంగా వస్తుందనీ భావిస్తున్నాను అందుచేత యీ బిల్లును సత్వరముగా అమలులో పెట్టడానికి అన్ని వర్గాలవారు ప్రయత్నం చేయాలని మనవి చేస్తూ, యీ బిల్లును ప్రశాంతం అయిన వాతావరణంలో అందరూ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు సభ్యులందరికీ మి ద్వారా నా అభినందనలు అర్పిస్తూ మీకు నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ కె సుబ్బారావు - అధ్యక్ష, ఈ బిల్లు తెచ్చిన శ్రీమతి అమ్మన్నరాజాగారు, "సుబ్బారావుగారేదో వక్రంగా మాట్లాడతారు" అన్నారు పూర్వం ఒక అష్టావక్రుడుండే వాడట అతడు నడిచి పోతున్నప్పుడు సప్తమహర్షులు అతనిని చూచి పక పక నవ్వినారు. నవ్వితే, అందరికంటే ఎక్కువగా వాడు నవ్వినాడట నవ్వితే, "నువ్వెందుకు నవ్వినావు" అని ఒకరు, "నువ్వెందుకు నవ్వినావు" అని మరొకరు, ప్రస్తావన వచ్చింది "సప్త మహర్షులు జ్ఞానవేత్తలని ప్రపంచంలో ప్రఖ్యాతి చెందినవాళ్ళు అష్టావక్రుని లోని చండాలత్వం చూచి నవ్వినారే" అని ఆయన నవ్వినాడట మరి "చర్మ పరీక్ష చేసే కండ్లకు చర్మ పరీక్షే మిగిలింది గాని, జ్ఞానవేత్తలు అష్టావక్రునిలోని బుద్ధి యేమి, అని తెలుసుకోలేకుండా పోయారు గనుక నేను నవ్వుతున్నాను" అని ఆయన అన్నాడట. "దేవుడు నీకింత బుద్ధి యిచ్చినాడే, యింతబుద్ధి యిచ్చినవానికి యింత అందమైన శరీరం యిచ్చివుంటే ఎంత బాగుండేది, దేవునికి బుద్ధి లేదని మేము నవ్వినాము" అని చెప్పినారట అష్టావక్రు లెవరో, జ్ఞానవేత్తలెవరో, దానివిషయం కాదు. ఒక విధమైన సాంఘిక చట్టం వచ్చింది ఇది న్యాయమైన చట్టమని భావించే వాళ్ళలో నేను ఒకడిని. మేనమామగారు వచ్చి పిలుచుకునిపోతే అల్లుడు పారిపోయినా నరేవరకట్నం యివ్వకుండాపెండ్లి చేసిన వాడివి నేను. అల్లుడు పారిపోయినప్పటికీ, పెండ్లి నిలుపుదల చేసి, నాపరంగా డబ్బుయిచ్చేవాళ్ళు.

శ్రీ సంజీవరెడ్డిగారి మామగారు వుండినప్పటికీ "ఒక దమ్మిడీ కట్నం యిచ్చేది లేదు"అని చెప్పగా తరువాత అతనంతటతనే వచ్చి పెండ్లి చేసుకునే పరిస్థితి కలిగింది కాని పెండ్లిండ్ల విషయంలో చట్టాలు పనికి వస్తాయా అనే భావన మొదటినుంచి కూడా నాకుండేది అందులో ఇది దురాచారం, "దురాచారం" అంటే ఎన్నో దురాచారాలు ఈ పొద్దు సదాచారాలు అయిపోయినాయి పూర్వం దురాచారాలు యీపొద్దు సదాచారాలయిపోయినాయి ఇప్పటి దురాచారాలు రేపు సదాచారాలవుతాయి కనుక దురాచారాలను గురించి మాట్లాడేటప్పుడు, "ఇది ఒక పెద్ద దురాచారం" అంటే అప్పుడుండే సాంఘిక పరిస్థితిని అనుసరించి సంఘం ఒప్పుకుని దానిని నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తుంది ఇది పెద్ద దురాచారమని ఊరికే ప్రజలలో చెప్పడం తప్పని నేను చెప్పిందేకాని, దురాచారం సదాచారం అనేది కాదు ఈ బిల్లువల్ల ఒకటి జరిగింది

"Make Judas know he what is, the infamy is sufficient punishment"అని ఒక rule వుంది ఎవడైనా వరకట్నం యిచ్చి పెండ్లి చేసినట్లయితే court కి పోతే యేమి వస్తుందనే విషయం తరువాత చెబుతాను "అయ్యో, యిటువంటి దుర్మార్గం పని చేసినాడు" అని చెప్పడానికి యీ చట్టం పనికి వస్తుంది ఇది అవమానకరమైనదని ప్రజలలో చెప్పడానికి పనికి వస్తుంది కోర్టుకు పోతే యేమవుతుందో పెండ్లిండ్లు చేసుకొని భర్తలతో కాపురము చేసేవాళ్ళకు తెలుసును అయితే ఎందుకో స్త్రీలు, ఏదో ఉత్సాహంగా ఇది తీసుకురావాలని ఒక చట్టం తెచ్చారు దానిని ఒప్పుకోవడానికి మాకేమీ యిబ్బంది లేదు cognizable అయినా non-cognizable అయినా, ఏమి చేసినప్పటికి నరే మీకేమీ సంబంధంలేదు అయితే వారు చెప్పినట్లు ఎవరో మూడోవారు case పెడితే ఎట్లా? అంటే మూడోవానికి ఎవరికి కావాలి ఈ విషయం "ఈ అమ్మాయి పెండ్లి జరిగినందుకు గాను నేను చేసినటువంటి సహాయమో, సహకారమో, అపకారమో, ఉపకారమో, ఏదో చేసినాను" అనే కారణం చేత case పెట్టిన సందర్భంలో భార్యాభర్తలకు ఎడతెగని బాధ వస్తుందేమోననే కారణం చేతనే ఆ నవరణ నరైనది కాదన్నాను నేను. కొన్నాళ్లు సాంఘికమైన చట్టాలు యేమి చేసినప్పటికీ కూడా, సంఘంపైన విడిచిపెట్టి సంఘం ద్వారా సమాజంలో ఒక విధమైన మార్పుతెచ్చి పెట్టేదానికి చాలా అవసరమే యీ బిల్లు, నేను వరకట్నాన్ని యిచ్చేవాడివి కాదు. విరోధిని,

దాంపత్య ధర్మాన్ని గురించి ఆలోచనచేసి ఎందుకు వచ్చిందో తెలుసుకోకుండా ఎవరో ఆడపిల్లలు, మా అంతట మేము మాకు కావలసిన వాళ్ళను పెండ్లి చేసుకుంటాం" అంటే ఎద్దనే వాళ్ళు ఎవరైనా వున్నారా ఎంతవరకు తల్లి తండ్రుల మనస్సులు ఒప్పించి మెప్పించి వారందరు ఒప్పుకున్నటువంటి సంఘంలో లేదా సమాజములో పెండ్లి చేసుకోవాలి అనేటప్పుడే యివన్నీ వస్తున్నాయి ఎప్పుడయితే ఒక అంతస్తులో వుండి పెద్ద I C S. pass చేసిన అల్లుడు రావాలనే కోరిక ఉన్నప్పుడు ఇచ్చి తీరవలసినదె ఎందుకు కోరాలా ఆకోరిక తన సమాజానికి, తన సంఘంలో తనకుండే అంతస్తులో పెండ్లి చేసుకుంటే బాగుంటుంది కనుక ధర్మశాస్త్ర ప్రకారము నేను, "సపిండ శీల వ్రతయుతులకు, సమ ధనవంతులకు, సమ సుచారిత్రులకు దములో సఖ్యము వివాహము కావలెను" అని చెప్పినారని చెప్పియుంటిని, కనుక యిప్పుడైనా స్త్రీలు ఒకటి చేయండి స్త్రీలు ఆశ ఎక్కువ పెట్టుకుని B A, B L చదివినఅల్లుడు రావాలి, లేకపోతే భర్తకావాలి, M A pass అయిన భర్త కావాలి, I C.S భర్తే కావాలి అనే భావన లేకుండా మన సంఘంలో మన చుట్టుపట్ల వుండేటటువంటి వాళ్ళనే పేరంటానికి పిలిచి, లేదా అవసరం వచ్చినప్పుడు వారితో పెండ్లిండ్లు చేసుకోవడం అనే ప్రయత్నానికి ఒక ప్రచారం చాలా అవసరం కానికోరికలు ఎక్కువ అయ్యే దానినుంచి పిల్లలు పుడతారు కూతగాడా ఇవన్నీ లేకుండా దాంపత్య ధర్మానికి ఆపత్తు రాకుండా ఉండాలి కోర్టుకు వెళ్ళినట్లయితే మేనమామగారికి ఆపత్తు కలిగినా, పినతండ్రికి ఆపత్తు కలిగినా, కట్టకడపటికి ఆడపిల్లకే చిక్కు ఎచ్చేది, రాత్రికి రెండు పేట్లయినా పడుతుంది లేకుంటే యింట్లోంచి తరిమేదన్నా జరుగుతుంది. కాబట్టి దానిని ఆలోచన చేసి, అటువంటిది వుంటుంది కనుక, ఇటువంటిది యేమీ చేయకండి సంఘంలో ఏదో చట్టం చేసినందుకు చాలా సంతోషిస్తూ యీ చట్టం చక్కగా ప్రచారంలో చేసేటటువంటి బాధ్యత స్త్రీలది, స్త్రీలు ఎక్కువ కోరిక పెట్టుకుని పెద్ద ఉద్యోగంలో వుండి I C S. ఆఫీసరో, M A pass చేసినవారో కావాలని అనవద్దు ఎవరయినా సరే సంఘంలో వుండేటటువంటి వాళ్ళను పెండ్లి చేసుకుని అల్లారు ముద్దుగా ముచ్చటగా కాపురము చేసుకుంటూ, కష్టమో నిష్ఠురమో అర్థేచ, ధర్మేచ, కామేచ, కలిసివుందా మనేభావం కలిగేటట్లుగా ప్రచారం చేయాలి ఈ చట్టాన్ని యింత ఉత్సాహంతో స్త్రీ సమాజమువారు, మన సోదరీమణులందరూ చేసినందుకు వాళ్ళను అభినందిస్తూ వాళ్ళ కాలములో యింతమంది సోదరీమణులంతా చేరి చట్టం చేసినామని గర్వంతో చెప్పుకోడానికి అవకాశం

వుంది గనుక ఆ గర్వాన్ని గౌరవప్రదం చేసేటటువంటి ప్రయత్నం చేస్తారని నేను ప్రార్థన చేస్తున్నాను ఆ చట్టం అందరూ ఆమోదించినందుకు అభినందిస్తున్నాను.

శ్రీ పి సుందరయ్య ఉపాధ్యక్షా, ఈ చట్టం త్వరగా pass కావటమే నా అభిలాష కనుక నేను ఎక్కువ time తీసుకోదలచుకోలేదు నాకు చాలా సంతృప్తికరంగావుంది ఏరకట్నాన్ని నిషేధించాలని స్త్రీలంతా కోరుతున్నారు. ప్రజలందరూ కోరుతున్నారు చట్టంచ్చినంత మాత్రాన ప్రయోజనం లేదు. ఆచరణలోనికి వచ్చే విధంగా ప్రచారము చేయవలసిన అవసరంవుంది ఆస్తిపై, చదువుపై స్త్రీకి పురుషునిలో సమానహక్కులు వున్నప్పుడే పెండ్లికానియువతి కులట, ఆమె వివాహానికి పనికిరాదనే భావం ఈ సంఘంలో పోయినపుడే సంఘ సేవచేయటానికి, వృత్తి విద్యలు అభ్యసించటానికి వివాహంచేసుకొన్న చేసుకోకపోయినా గౌరవంగా సంఘంలో స్త్రీ బ్రతకడానికి ఈ బిల్లు పూర్తిగా ప్రయోజనంలోనికి వస్తుంది

సంఘంలో నీతి బాహ్యమైన పనులను ఆరికట్టే చట్టములను తెచ్చే శ్రీ కాశేశ్వరరావు గారు ఈ బిల్లును కూడా మొదట ప్రవేశ పెట్టి నందుకు వారికి నా అభినందనలు అందచేస్తూ ఈ బిల్లును త్వరగా pass చేయాలని సభ్యులను కోరుతూ సెలవుతీసికొంటున్నాను

శ్రీ చావిలాల గోపాలకృష్ణయ్య ఉపాధ్యక్షా మొదట ఈ బిల్లును తెచ్చిన శ్రీ కాశేశ్వరరావు గారికి నా అభినందనలు అందచేస్తున్నాను ఆంధ్రయువతీ లోకం దీనిని సవాలుగా తీసుకొని ఈ Act ను అమలుజరిపే అవసరం లేకుండానే తమకు తామే ప్రతిజ్ఞచేసికొని కట్నాలు లేకుండా వివాహం చేసుకొంటారని ఆశిస్తున్నాను. అదేవిధంగా యువతీమణులు కూడా తమతో సమానస్థితిలో ఉన్నవారినే (శ్రీ కల్లూరి సుబ్బారావు గారు చెప్పినట్లు అత్యాశకు పోకుండా, వివాహం చేసుకొంటారని ఆశిస్తూ మనమంతా ఈ సంగతి ప్రచారంచేయాలని కోరుతూ నేను దీనిని బలపరుస్తున్నాను.

శ్రీ పి. గోపాలరెడ్డి:-ఉపాధ్యక్షా, ఈ వరకట్న నిషేధబిల్లు సమంజసంగా pass అవుతున్నందుకు అంతఃకరణతోషిస్తున్నారు.కాని ఇందులో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టువుంటే బాగుండేదని నేను ఆశించాను Amendment గా మనసోదరీ మణులు దానిని తెస్తారని ఆశిస్తున్నాను, నాముందు మాట్లాడిన మిత్రులు చెప్పినట్లుగా

ఈ భారం అంతా నారీమణుల పైననే వుంది వరకట్నం నిషేధం కావాలని నారీ మణులు కోరుతున్నారు కాబట్టి గొప్పగొప్ప అంతస్తు కల్గిన వరులే మనకు కావాలి అనే కోరిక వదులుకొంటేనే ఈ బిల్లు తెచ్చిన ఆశయం సక్రమంగా నెరవేరుతుంది దీనిని ప్రభుత్వంకొద్దిగా వదిలిపెట్టింది వరకట్నం నిషేధించి వధువుకు ఆస్తిపాస్తులు ఇవ్వవచ్చునన్నారు కాబట్టి దానికి కొద్ది సర్చార్జి వేస్తే ప్రభుత్వమునకు ఆదాయంవచ్చి వుండేది

శ్రీ కె వెంకటరావు :- Income Tax వేయమంటారా ? surcharge వేయ మంటారా?

శ్రీ పి. గోపాలరెడ్డి - సర్చార్జి వేస్తే 1-0-0 కి 3-0-0 వస్తుంది ఇందులో అందరికి భయం కల్గించే విషయం ఒకటి వుంది. ఒకసెక్షన్ క్రింద 6 నెలల జైలుశిక్ష అని చెప్పారు జైలుశిక్ష కాకుండా అపరాధం వేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. కుమార్తె అల్లుడు సుఖంగా వుంటే, తండ్రి జైలులో వుండటం అన్యాయమని అనుకొంటున్నాను Abetting గురించి కూడా కొద్దిగా చెప్ప వలసి యుంది. దానిని ఎవరైన పెద్దమనిషి evidence తెస్తే, ఆయనకూడ ఇక్కడ వున్నట్లు చెప్పి శిక్షవేసే అవాంతరం ఈ బిల్లులో వుంది బ్లాక్ మార్కెట్టు జరుగుతుందని,శారదా బిల్లు వచ్చినప్పటికీ అదిఅమలు జరగలేదని అమ్మన్న రాజాగారు చెప్పారు 6,7 సంవత్సరాల పిల్లలు తాళి కట్టుకొనివుంటే తమాషాకు కట్టుకొన్నారా అని ఆమె అడిగినట్లుగా కూడా చెప్పారు వర కట్న బిల్లును pass చేయటం సంతోషమైన విషయమే అల్లుడు ఇంజనీరే వుండాలని అనుకోకుండా నారీమణులందరు ఈ బిల్లును ఆచరణలోనికి తేవాలి ఆంధ్రరాష్ట్రములో ఇటువంటి బిల్లు తెచ్చి ముందడుగువేసి ప్రోత్సహ మిస్తున్న నారీమణులను అభినందిస్తూ మొట్టమొదటగా ఈ బిల్లును ప్రతిపాదించిన శ్రీ కాశేశ్వరరావుగారికి కృతజ్ఞత తెలియజేస్తూ విరమిస్తు న్నాను

శ్రీ ఇ అయ్యపురెడ్డి :- ఈ బిల్లును ప్రతిపాదించిన శ్రీమతి అమ్మన్న రాజా గారిని అభినందిస్తూ వారికి మద్దతు ఇచ్చిన Local Administration శాఖ మంత్రిగారిని కూడా అభినందిస్తున్నాను ఆంధ్రులకు సంఘ సంస్కరణ అంటే చాలా ఇష్టం గురజాడ అప్పారావుగారు తమ "కన్యాశుల్కం" నాట కంలో గిరీశం అనే సంఘ సంస్కర్తను ప్రవేశ పెట్టారు గిరీశం "నేను నెపోలియన్ ఆఫ్ యాంటినాచ్" అని చెప్పుకున్నాడు ఈనాడు నెపోలియన్

ఆఫ్ యాంటి డౌరీ తయారు అవుతున్నారు గిరీశం వంటి ఆషాఢభూతి సంస్కర్త కాక మనకు మంచి సంస్కర్త ఒకరు వున్నారు వారు గురజాడ అప్పారావుగారి జిల్లాకు చెందిన L L. దాస్‌గారు ఈ బిల్లు ఆశయాలను పూర్తిగా నిర్వర్తించటానికి పూనుకొన్నవారినిహూడా నేను అభినందిస్తున్నాను

శ్రీ బసవ మానయ్య - ఉపాధ్యక్ష, ఈ బిల్లును ప్రతిపాదించిన శ్రీమతి అమ్మన్న రాజాగారిని పూజ్యులైన కాశేశ్వరరావుగారిని, దీనిని బలపరచిన సభ్యులందరిని సంఘ సంస్కర్తలైన శ్రీ కొండా లక్ష్మణ్‌గారిని అభినందిస్తున్నాను మేము షోలాపూర్‌లోవున్న రోజుల్లో శ్రీ కొండా లక్ష్మణ్‌గారి వివాహానికి 20,30 వెలు ఇస్తామన్నా నిరాకరించి ఏమీ తీసికోకుండా వివాహం చేసుకొన్నారు అటువంటి వారైన ఈ ఉపాధ్యక్షుల సమక్షంలో ఈ బిల్లు pass అవుతున్నది వారికి నా హృదయ పూర్వక అభివందనములు అర్పిస్తూ వెలవు తీసికొంటున్నాను

Mr. Deputy Speaker:- The question is

"That the Bill be passed into law"

The motion was adopted

మిస్టర్ డిప్యూటీస్పీకర్ - ముఖ్యమైన ఈ బిల్లును pass చేయటంలో సంపూర్ణ సహకారమిచ్చి, ఈ కార్యక్రమాన్ని చక్కగా నడిపిన గౌరవ సభ్యులందరిని అభినందిస్తున్నాను ఇప్పుడు 7 గంటలు అయినది అందుచే agenda లోని మరో item ను తీసుకొనటానికి time లేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - తీర్మానమును move చేసి ఆపుతే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ - ఇప్పుడు time అయిపోయిందని చెప్పాను అందువల్ల తరువాత చూచుకొందాము ఈ సభ రేపు 8-30 వరకు వాయిదా వేయబడినది.

The House then adjourned till Half Past Eight of the Clock on Thursday, the 21st November 1957